ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
5-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 276, పేజీలు : 10+4 వెల : 8.00

ఢిల్లీని కమ్మేసిన విషపూరిత పొగమంచు 5లో

నేపాల్‌లో భారీ భూకంపం: 128 మంది పైగా మృతి

## జగనన్న కాలనీల్లో ఇళ్లకు ఉచిత విద్యుత్తు



### సంక్రాంతి నాటికి లక్ష్యాల మేరకు పేదలకు ఇళ్లు

### ఆగస్టు నెలాఖరుకు 5 లక్షలు పైగా ఇళ్ల నిర్మాణం

### ఇంటింటికి మంచినీటి కుళాయి, భూగర్భ మురుగునీటి పారుదల: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్న కాలనీల్లో ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్తు అందిస్తున్నట్లు సిఎం జగన్ స్పష్టం చేసారు.ఈ విషయంలో అధికారులు అత్యంత శ్రద్ధ పెట్టాలన్నారు.ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణ పురోగతి,ఇతరంశాలపై సిఎం జగన్ గృహనిర్మాణ శాఖకు కీలకాదేశాలు ఇచ్చారు, వచ్చే సంక్రాంతి నాటికి అనుకున్నట్లు 15లక్షల ఇళ్లను లబ్దిదారులకు అందజేయాలి. ఇప్పటికే ఏడు లక్షలకుపైగా ఇళ్లలో గృహ ప్రవేశ కార్యక్రమం జరిగింది. జగనన్న కాలనీల పేరిట నిర్మించే ఆవాసిత ప్రాంతాల్లో ప్రతి ఇంటికి ప్రభుత్వ విద్యుత్తును ఉచితంగా అందుబాటులోకి తీసుకునివస్తోంది. ఇందు కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణ మయ్యే జగనన్న కాలనీల్లో ప్రత్యేక విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు రూ.6,475.41 కోట్లును కేటాయించింది,రాష్ట్రంలో ఇళ్లులేని పేదవారు ఉండకూడదనే లక్ష్యంతోనే సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అల్పాదాయం వర్గాలకు చెందిన ప్రతి కుటుంబానికి గృహసదుపాయాన్ని కల్పించేదిశగా సిఎం జగన్మోహనరెడ్డి కార్యచరణ నిర్దేశించారు. గృహ నిర్మాణంగా ముమ్మరంగా, వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశిస్తున్నారు.లబ్దిదారులు తాము ఇళ్లు కట్టుకోలేమని చెబితే ఆ బాధ్యత అంతా ప్రభుత్వమే తీసుకుని కట్టించమంటే,ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం ఇల్లు నిర్మించేందుకు అవసరమైన నిర్మాణ సామాగ్రిని సరఫరా చేస్తామన్నారు. దీంతో పాటుగా ఇల్లు నిర్మించేకునేందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు ప్రభుత్వమే దగ్గరుండి అందించి కట్టిస్తుందన్నారు.

జగనన్న కాలనీలను ప్రత్యేక ఆవాసిత ప్రాంతాలుగా శుద్దమైన మంచినీరు, భూగర్భడ్రైనేజీ వ్యవస్థ, ఇంటర్నెట్ సదుపాయం, విద్యా, వైద్యసదుపాయాలు ఏర్పాటుచేసే అంశంపై సిఎం జగన్ అత్యంత శ్రద్ధ తీసుకుంటు ≫2

## 21 నుంచి కులగణన

### - మంత్రి చెల్లుబోయిన



**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కులగణన ప్రక్రియను ప్రారంభిస్తున్నామని సమాచార, పౌరసంబంధాల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు) స్పష్టం చేసారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇందుకు మంత్రిమండలి ఆమోదం లభించిందన్నారు.ఈ నెల21 నుంచి కులగణన జరుగుతుందన్నారు.92 ఏళ్ల తరువాత కులాల వారీగా లెక్కలసేకరణ రాష్ట్రంలో జరుగనుందన్నారు. బిసి సంక్షేమానికి సిఎం జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. కులగణన అంశంలో గ్రామ,సచివాలయ వాంటీర్ల వ్యవస్థనను వినియోగించుకుంటామని తెలిపారు. విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, కర్నూలు నగరాల్లో కులగణనన అంశంపై అన్ని పక్షాలతో రౌండ్ టెబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. బిసి సంఘాల నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు. యాప్, మెయిల్ ద్వారా కూడా సూచనలు తీసుకుంటామన్నారు.కులగణన అంశంపై బడ్జెట్ సమావేశాల్లోనే ప్రభుత్వం కీలక నిర్ణయంగా తీసుకుందన్నారు. అసెంబ్లీలో ఈ అంశంపైన తీర్మానం చేసి కేంద్రానికి పంపామన్నారు. అక్కడనుంచి అనుకూల స్పందన రాకపోవడంతోను,కులగణనలో జాప్యత ఎక్కువ అవుతుందని గుర్తించామన్నారు.అందుకే రాష్ట్ర ప్రభుత్వమే కులగణన చేయాలని నిర్ణయించిందన్నారు.25వేల జనభా ఉన్న కులాలకు ఓ కార్పోరేషన్ ఏర్పాటు చేసామన్నారు. సిఎం జగన్ నిరంతరం రాష్ట్రంలోని అన్ని పేద కులాలకు న్యాయం జరగాలని తాపత్రయపడుతున్నారన్నారు. ఇదే సందర్భంలో రాష్ట్రంలో సుదీర్ఘకాలం నుంచి క్రైస్తవ మైనార్టీ సోదరుల కీలకంగా డిమాండ్ చేస్తున్న ఎస్సీ, క్రిస్టియన్ మైనార్టీ స్మశాన వాటికల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం తీసుకున్నారన్నారు.

## ప్రత్యేక రాష్ట్రం కోసం మణిపూర్‌లో ఎమ్మెల్యేల తిరుగుబాటు

**ఇంఫాల్, నవంబర్ 4:** ఈ యేడాది మే నెలలో మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. రిజర్వేషన్ల విషయంలో రెండు వర్గాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పెద్ద వివాదంగా మారింది. కుల హింస మంటల్లో ఆ రాష్ట్రం తగలబడిపోతోంది. ఈ వివాదమే ఆ రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారితే ఇప్పుడు ఆ ప్రభుత్వాన్ని మరింత ఇరకాటంలో పడేసే మరో కొత్త సమస్య వచ్చిపడింది. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ ప్రభుత్వంలోని కుకీ వర్గానికి చెందిన 10మంది మంత్రులు, ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేశారు. బీరేన్‌సింగ్ నాయకత్వాన్ని ముక్త కంఠంతో ఖండించిన వాళ్లు పార్టీకి శ్రేణికి దూరంగా ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండ్ చేశారు. కాంగ్‌పోక్పి జిల్లాకు చెందిన యునైటెడ్ పీపుల్స్ ఫ్రంట్, కుకి నేషనల్ ఆర్గనైజేషన్ అనే రెండు కుకీ సంస్థలు శాంతి చర్చల కోసం మధ్యవర్తులుగా కేంద్రం పంపిన ఎకె మిశ్రా, హోంమంత్రిత్వశాఖ అధికారులను కలిశాయి.

రాష్ట్రంలోని కుకీ ప్రాబల్యం ఉన్న జిల్లాలో ప్రత్యేక పరిపాలన ఉండాలని ఆ రెండు సంస్థలు కోరాయి. ఆ తర్వాత 10 మంది కుకీనేతల సంతకంతో కూడిన ప్రకటన వెలువడింది. వీరిలో ఇద్దరు మంత్రులు, ఇద్దరు కుకీ పీపుల్స్ అలయన్స్, ఒక స్వతంత్ర ఎమ్మెల్యేసహా ఏడుగురు బిజెపికి చెందిన వారున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం తమకు ప్రత్యేక అడ్మినిస్ట్రేషన్ ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.



శనివారం ఎస్.కోటలో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగసభలో మంత్రి బొత్స



బస్సుయాత్ర బహిరంగసభకు హాజరైన జనసందోహం

## దేశం మొత్తం ఎపివైపే చూస్తోంది

### జగన్ పాలన అన్ని రాష్ట్రాలకు ఆదర్శం

### రాజధాని పేరుతో ప్రజాధనం కొల్లగొట్టిన చంద్రబాబు: సామాజిక సాధికార బస్సుయాత్రలో మంత్రి బొత్స

### కుల, మత రహితంగా పేదల సంక్షేమం: మంత్రి ముత్యాల నాయుడు

**శృంగవరపుకోట, నవంబరు 4 ప్రభాతవార్త :** జగన్ పాలన దేశానికి ఆదర్శమని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా శనివారం ఎస్.కోట దేవి బొమ్మ జంక్షన్‌లో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీలు, మహిళలు, అగ్రవర్ణ పేదలకు ఇలా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందనానరు.

14 ఏళ్ల సిఎంగా చేసిన చంద్రబాబు దళితులకు ఏమేలు చేయలేదని అదే సిఎం జగన్ పాలనలో సామాజిక ధర్మాన్ని పాటిస్తున్నారని తెలిపారు. వైఎస్ జగన్ అందిస్తున్న పరిపాలన దేశానికి రోల్ మోడల్‌గా మారిందని దేశం మొత్తం మనవైపే చూస్తోందని తెలిపారు. పేదపిల్లల ఉచిత చదువులు కోసం, మహిళల అభివృద్ధి కోసం, ప్రభుత్వ వైద్యశా ≫2

## విశాఖలో ఎపిఇఆర్సీ విచారణ

**విశాఖసిటీ నవంబరు 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) ఆధ్వర్యంలో వివిధ ఆంశాలపై శనివారం విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎపి ఇఆర్‌సి చైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి, సభ్యులు ఠాకూర్‌రామ్ సింగ్, సివిఆర్ రెడ్డిల ఆధ్వర్యంలో నగరంలో ఎపిఇఆర్‌సి క్యాంపుకార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఇఆర్‌సి చైర్మన్ జస్టిస్ సివి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ బహిరంగ విచారణలో వివిధ సంస్థల లాయర్లు, ప్రతినిధులు తమ వాదనలను వినిపించేందుకు రాష్ట్రంలోని మూడు విద్యుత్ పంపిణీ సంస్థల పరిధిలోని వినియోగదారులతో పాలు ఢిల్లీ, హైదరాబాద్‌ల నుంచి కూడా పాల్గొన్నారని తెలిపారు. రెన్యూవబుల్ పవర్ పర్చేజ్ ఆబ్లిగేషన్ (ఆర్‌పిపిఒ) గ్రిడ్ సపోర్టు ఛార్జెస్, డిమాండ్ జెనరేషన్ ఛార్జెస్, ఓపెన్ యాక్సెస్, పవర్ పర్చేజ్, అగ్రిమెంట్ వంటి వివిధ అంశాలపై ఆ ంధ్రప్రదేశ్ ట్రిన్స్మిషన్ కార్పొరేషన్ (ఏపిట్రాన్స్‌కో) ఎపివిద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఇపిడిసిఎల్, ఎపిఎస్పిడిసిఎల్, ఎపిసిపిడీసిఎల్)లు, ఏపిపిసిసి, టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్, రైన్ సి, కార్బన్ (వైజాగ్) లిమిటెడ్, విష్‌విండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వలహాన్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్, వాయు (ఇండియా) పవర్ కార్పొరేషన్ సంస్థల లాయర్లు, అధికారులుపాల్గొని వారి వాదనలను కమిషనర్‌కి తెలియచేసారని తెలిపారు. కార్యక్రమంలో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం విలువరిస్తామని పేర్కొన్నారు.





## చంద్రబాబును పరామర్శించిన పవన్

### తాజా రాజకీయ పరిస్థితిపై చర్చలు

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబును జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొణిదెల పరామర్శించారు.శనివారం సాయంత్రం ఆయన తన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ నాదెండ్ల మనోహర్‌తో కలిసి జూబిల్‌హిల్స్‌లోని చంద్రబాబు నివాసానికి వెళ్లారు.ఆయన ఆరోగ్యస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులసూచనలకు అనుగుణంగా వ్యవహరించాలని పవన్ చంద్రబాబుకు సూచించినట్లు సమాచారం.ఆయన కంటి శస్త్రచికిత్స తదితరంశాలపైన పవన్ ఆరా తీసారు. దాదాపు గంటన్నరకుపైగా చంద్రబాబు ఇంటగడిపిన పవన్ తరువాత వెళ్లిపోయారు. వీరి మధ్య కీలకంశాలపై చర్చలు జరిగినట్లు ప్రచారం జరిగినప్పటికీ, ఇందుకు సంబంధించిన సమాచారం వెల్లడికాలేదు. స్కిల్ స్కామ్‌లో నిందితునిగా రాజమండ్రి సెంట్రల్ జైలులో 52రోజుల రిమాండ్‌లో చంద్రబాబు ఉన్నారు. అనంతరం ఇటీవల హైకోర్టు చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ అనారోగ్యకారణాలతో ఇచ్చింది.ఆయన ఇంట్లోనే ఉండాలని, అవసరతను బట్టి ఆసపత్రిలో వైద్య పరీక్షలు,కంటి శస్త్రచికిత్స చేయించుకోవాలని ఆదేశించింది.ఈ క్రమంలో ఆయన హైదారాబాద్‌లోని ఎఐజీ ఆస్పత్రిలో వైద్యులు అన్ని రకాల రక్త పరీక్షలతో పాటు గుండె, ఉపరితిత్తులు, చర్మ, అలర్జీకి సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. రెండు రోజుల్లో చంద్రబాబుకు ఎల్వీ ప్రసాద్ కంటిఆస్పత్రిలో నేత్రపరీక్షలతో పాటు ఐవోఎల్ చేసే అవకాశం ఉంది. టిడిపి,జనసేన ఉమ్మడి ఎన్నికలు ప్రకటిస్తాయనే అంశం.తెలంగాణ ఎన్నికల్లో జనసేనకు టిడిపి మద్దతు, ఎపిలో జనసేన, టిడిపి ఉమ్మడి కార్యచరణ ఇతరంశాలపై చర్చలు జరిగాయనే కథనాల నడుమ పవన్ చంద్రబాబును కలువడం ప్రాధాన్యతను సంతరించుకున్నప్పటికి ఉభయుల మధ్య అటు వంటి చర్చలు జరగలేదంటున్నారు. భేటీ అంశాలను పవన్ మీడియాకు తెలిపే అవకాశం ఉందుంటున్నారు.

## బెయిలు షరతులు ఉల్లంఘిస్తున్న విజయసాయి

### ఆయన బెయిలు రద్దు చేయాలని సుప్రీం సిజెకు పురందేశ్వరి లేఖ



**విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ ఎంపీ విజయసాయిరెడ్డి తన పరిధికి మించి వ్యవహరిస్తున్నారని మాజీ కేంద్రమంత్రి, భారతీయ జనతాపార్టీ ఎపిచీఫ్ దగ్గుపాటి పురందేశ్వరి ఆరోపించారు. 10 ఏళ్ల నుంచి బెయిల్‌పై కొనసాగుతూ సిబిఐ, ఇడి కేసుల విషయంలో విజయసాయి షరతులు ఉల్లంఘిస్తున్నారన్నారు. ఆయనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేస్తూ లేఖ రాసామన్నారు భారతీయ జనతాపార్టీ ఎపి కార్యాలయం నుంచి విడుదలైన సమాచార పత్రంలో పురందేశ్వరి ఈ విషయాన్ని స్పష్టంచేసారు. విజయసాయిపై 11 అభియోగాలు, పలు సెక్షన్ల కింద కేసులు ఉన్నాయని లేఖలో వివరించారు.తాను సిజెఐకి రాసిన లేఖతో పాటు ఐదు కీలక డాక్యుమెంట్లు, విజయసాయిపై కేసు వివరాలు, భూకుంభకోణాలపై పత్రికల్లో వచ్చిన కథనాలు జత చేసి పంపామన్నారు.అధికారంలో ఉన్న సిఎం జగన్, ఎంపీ విజయసాయివంటి వ్యక్తులు 10 ఏళ్లకుపైగా బెయిల్‌పై కొనసాగుతున్నారని పురందేశ్వరి వివరించారు.వీరు ప్రతి కేసులోను విచారణ జరుగకుండా ఆలస్యం చేస్తూ నిరోధిస్తున్నారని ఆరోపించారు. పదే,పదే ≫2



## ప్రజలకు శాపంగా మారిన వైఎస్సార్సీ

### చెట్లకిందనే రోగుల దుస్థితి జగన్ చేతగానితనానికి నిదర్శనం

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**అమరావతి, నవంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్ల జగన్‌రెడ్డి అసమర్ధపాలన రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు.. ప్రజారోగ్యం గాలిలో దీపంలా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.. నాగార్జునసాగర్ సమీపాన గల విజయపురిసౌత్ కమ్యూనిటీఆసుపత్రి ప్రాంగణంలో చెట్ల కింద రోగుల దుస్థితి జగన్ చేతగాని పాలనకు అద్దంపడుతోందని అన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో గిరిజన తండాల ప్రజలకు ఏకైక దిక్కుగా ఉన్న ఈ ధర్మాసుపత్రిలో మూడేళ్లుగా చెట్ల కిందే వైద్యసేవలను అందిస్తున్నారంటే సిఎం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సొంత జిల్లాలోనే పరిస్థితి ఇలా ఉంటే అల్లూరి జిల్లాలాంటి మార్మూల గిరిజన ప్రాంత ప్రజలకు ఇక ఆదేవుడే దిక్కు అని అన్నారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ఆక్సిజన్ సరఫరా వైఫల్యం కారణంగా కళ్లెదుటే వేలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవటం కళ్లారా చూశామన్నారు. జగన్ దివాళాకోరు పాలన పుణ్యమా అని కర్నూలు, అనంతపురం వంటి బోధనాసుపత్రుల్లోనే దూది, గాజుగుడ్డ సైతం అందుబాటులో లేని పరిస్థితి నెలకొందన్నారు.

**కరవుపై చర్చించని కేబినెట్ సమావేశం ఎందుకు?**

కర్నూలు జిల్లాలో కరవు కారణంగా పనుల్లేక ఊళ్లు ఖాళీ అవుతున్నాయన్న వార్తలు ఆందోళనకు గురి చేస్తున్నాయని లోకేష్ ఆవేదన వ్యక్తంచేశారు. వందేళ్లలో ఈఏడాదే అతి తక్కువ వర్షపాత నమోదైనట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. సిఎం జగన్‌కు రాజకీయ ప్రత్యర్థులను తప్పుడు కేసుల్లో ఇరికించటంపై ఉన్న శ్రద్ధ కరవుతో అల్లాడుతున్న రైతులను ఆదుకోవటంపై లేదన్నారు.

అడ్డగోలు దోపిడీపై తప్ప కరవు నివారణ చర్యలు చేపట్టాలన్న సోయి లేదన్నారు.. తీవ్ర కరవుపరిస్థితుల్లో రైతాంగం ఉంటే, వారి సమస్యలపై కేబినేట్ సమావేశంలో కనీసం చర్చింకపోవటం జగన్ ప్రభుత్వానికి అన్నదాల సమస్యల పట్ల ఉన్న చిత్తుశుద్ధికి నిదర్శనమన్నారు. వర్షాభావపరిస్థితులపై ప్రభుత్వం కనీసం సమీక్ష చేయకపోవం బాధ్యతారాహిత్యం అన్నారు.

కరవు కోరల్లో చిక్కి రైతాంగం విలవిల్లాడుతున్న ఈ కష్ట కాలంలో నిబంధనలను సడలించి అయినా యుద్ధప్రాతిపదికన రైతులను ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.

## అమెరికాలో ఇన్సులిన్‌తో 17 మందిని చంపిన నర్సు

**వాషింగ్టన్, నవంబరు 4:** సాధారణంగా ఇన్సులిన్ ఇంజెక్షన్లను డయాబెటిస్ వ్యాధి ఉన్నవారి ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగిస్తాం. కానీ అమెరికాకు చెందిన ఓ నర్సు మాత్రం మనుషుల ప్రాణాలు తీసేందుకు ఉపయోగించింది. మోతాదుకు మించి ఇన్సులిన్ ఇవ్వడం మూలంగా 17 మంది పేషెంట్ల మరణాలకు కారణమైంది. పెన్సిల్వేనియాకు చెందిన హీథర్ ప్రెస్‌డీ (41) ఇన్సులిన్‌తో 19 మందిని చంపడానికి ప్రయత్నించినట్లు ఒప్పుకుంది. ఈ యేడాది మరో ఇద్దరి మరణాల్లో ఆమెపై ఇప్పటికే ఆరోపణలు వచ్చాయి. నర్సింగ్‌హోమ్ మరణాలకు సంబంధించి ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. మే నెలలో, హీథర్ ప్రెస్‌డీ అనే నర్సు తన సంరక్షణలో ఉన్న ముగ్గురు రోగులను చంపాలని భావించినట్లు అంగీకరించింది. ఆమెపై రెండు హత్యలు, ఒక హత్యాయత్నం ఆరోపణలతో అరెస్ట్ చేశారు. పెన్సిల్వేనియా అటార్నీ జనరల్ ఆఫీస్ ప్రకారం, ఆమె రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5 రిహాబిటేషన్ సెంటర్లలో 19 మందిని చంపడానికి ప్రయత్నించినట్లు అంగీకరించింది. మొత్తం మీద 17 మంది పేషెంట్లు ప్రెస్‌డీ ఆధ్వర్యంలో మరణించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ 17 మంది ఎలా మరణించారనే కారణాల్ని ≫2

# ఇళ్లకు ఉచిత విద్యుత్తు

≫ న్నారు. ఈ సందర్భంలోనే ఆయన అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నట్లు నవరత్నాలు-పేదలందరికి ఇళ్ల పథకం, గృహనిర్మాణశాఖ, జగనన్నకాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన కార్యాచరణ ప్రణాళిక,టిడ్కో ఇళ్ల విషయంలో ఇప్పటికే ప్రకటించిన కాలవ్యవధిలో సొంత ఇళ్ల స్థలాల ఉన్న 4.33 లక్షలమందికి ఇళ్లు మంజూరు చేసినట్లు జగన్ స్పష్టం చేసారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఎస్సార్ జగనన్న కాలనీల్లో అత్యాధునిక హంగులతో విద్యుత్ సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించిన సమగ్ర నివేదిక 90శాతం తయారైనట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.8900 లేఅవుట్లలో 11.26 లక్షల ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.

ఇళ్ల స్థలాలు ఉన్న 2,92.984 మందికి ఉచితంగా ఇళ్లు నిర్మించాలని నిర్ణయించామన్నారు.ఇందులో భాగంగానే తొలిదశలో 1,40,465 ఇళ్లను ఉచితంగా నిర్మిస్తున్నామన్నారు. 9.024 లేఅవుట్లలో మంచినీరు, కరెంటు సౌకర్యాలు ఏర్పాట్లలో ఏమైనా సమస్యలు ఉంటే త్వరితగా పరిష్కరించాలన్నారు. మొత్తంగా జగనన్న కాలనీల లేఅవుట్లలో నిర్మించే ఇళ్లతో కలిపి 15,60,227 గృహాలు నిర్మించినట్లు వివరించారు.పేదవారందరికీ ఆధారంగా సంక్షేమ పథకాల ఆర్థిక చేయూతను అందించడంతో పాటూ ఉచిత నివేశ స్థలాన్నిచ్చి,ఇంటిని నిర్మించి ఇస్తున్నామన్నారు.ఆర్థికంగా తనకంటూ ఉన్న సొంత ఇల్లు ఉందనే ధైర్యం వారిలో కలిగిస్తున్నామన్నారు.

మొదటి దశలో నిర్మిస్తున్న ఇళ్లకు 69.70లక్షల టన్నుల సిమెంటు అందిస్తామన్నారు.7.44లక్షల మెట్రిక్ టన్నుల స్టీలును,310లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తామన్నారు. 232.50 కోట్ల సిమెంటు,ఫాల్ జి బ్లాక్స్‌లను,223.10లక్షల మెట్రిక్ టన్నుల మెటల్‌ను వినియోగిస్తామన్నారు. ఇళ్ల నిర్మాణం వలన సొంత ఊళ్లలో₹21.70కోట్ల పని దినాలను ఉపాధి కూలీలకు కల్పిస్తున్నట్లు వివరించారు.

మొదటి విడుతలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా రూ.28.084 కోట్లు వ్యయంతో 15,60,227 లక్షల ఇళ్లను నిర్మించి ఇస్తామన్నారు. ఇక విడిగా రెండవ దశలో 2023 జూన్ నాటికి రూ.50.940 కోట్లు వ్యయంతో 28.30,227 ఇళ్ల నిర్మించి ఇస్తామన్నారు. కేవలం ఇళ్లు నిర్మించడమే కాకుండా వాటిలో అనేక వసతులను కల్పిస్తామన్నారు.లబ్ధిదారులు సౌకర్యవంతంగా నివసించేందుకు వీలుగా 340 చదరపు అడుగుల ఇంటి నిర్మాణంలో బెడ్‌రూమ్, హాల్, వంటగది, సానిటరీగది, లివింగ్‌రూమ్,వరండాతో పాటుగా ప్రతి ఇంటికి రెండు ఫ్యాన్లు ,రెండు ట్యూబ్‌లైట్లు, నాలుగు బల్బులు,ఒక సింటెక్స్ ట్యాంక్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా ఆగస్టు నెలాఖరు నాటికి అయిదు లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసారు. అక్టోబరు 12 నాటికి రెండో దశలో కొన్ని ఇళ్లతో కలిపి 7.43లక్షల ఇళ్ల లబ్ధిదారులకు అందజేసేరు. వాటిలో 1.57లక్షల టిడ్కో ఇళ్లు ఉన్నాయి, రెండో దశలో ఐదులక్షలకుపైగా ఇళ్లను నిర్దేశించుకున్న లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.ఇప్పటికే పూర్తి చేసి పేదలకు అందించేందుకు గృహనిర్మాణశాఖ శరవేగంగా అడుగులు వేస్తోంది.

98,309 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మిగిలిన నాలుగు లక్షలకుపైగా ఇళ్లను నిర్దేశించుకున్న లక్ష్యం లోగా పూర్తి చేసి పేదలకు అందించేందుకు గృహ నిర్మాణ శాఖ అడుగులు వేస్తోంది. ప్రస్తుతం మూడవ దశలో 12,479, రూఫ్‌లెవెల్‌లో 1,03 లక్షలు, ఫూనాపై దశల్లో 3.94లక్షల చొప్పున ఇళ్ల నిర్మాణంలో ఉన్నాయి. వీటన్నింటిని వేగంగా పూర్తి చేయడంపై అధికారులు దృష్టి పెట్టారు. కాలనీల్లో నివాశితులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటుగా రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ, వీధి లైట్ల వ్యవస్థ తక్షణ ప్రతిపాదనలు అందుబాటులోకి రావాలన్నారు. మనం అనుకున్నట్లుగానే ఇళ్లను నిర్మిస్తున్న ఆవాశిత ప్రాంతాలైన జగనన్న కాలనీలను ఊళ్లు మాదిరిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ఇళ్ల నిర్మాణానికి సంబంధించి తొలి విడతగా 8900 లేఅవుట్లలో 11.26 లక్షలఇళ్ల నిర్మాణాలకు మొత్తం 17,005 వైఎస్సార్ జగనన్న కాలనీల్లో రూ.4,128కోట్లు వ్యయంతో మంచినీరు, రూ.22, 587కోట్ల వ్యయంతో విద్యుదీకరణ, కాలనీ స్థాయిని బట్టి భూగర్భమురుగునీటి సదుపాయం కల్పిస్తామన్నారు. రూ.4,986కోట్ల వ్యయంతో అండర్‌గ్రౌండ్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామన్న కార్యాచరణ ప్రణాళికకు అనుగుణంగా పనులు సత్వరం జరగాలన్నారు..రూ.627కోట్ల వ్యయంతో ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తామన్నారు.ఇతర సదుపాయాల కోసం రూ.567కోట్లు వ్యయం చేస్తామన్నారు. ఇంటి స్థలం విలువ ప్రాంతాన్ని బట్టి సగటున కనీసం రూ.రెండు లక్షల నుండి రూ.7లక్షలు దాకా ఉంటుందన్నారు.ఇంటి నిర్మాణం విలువ రూ.1,80,000,ఇంటి మౌలిక వసతుల విలువ రూ.1,50,00 ప్రతి అక్కచెల్లెమ్మకు కనీస లబ్ధి చేకూరుతుందన్నారు. జగనన్న కాలనీల్లో ప్రత్యేక విద్యుత్ లైన్ల ఏర్పాటుకు రూ.6,475.41 కోట్లు ఖర్చు కానుందని అంచనా వేశారు. 500 ఇళ్లకన్నా ఎక్కువ ప్లాట్లు ఉంటే లే అవుట్లలో మినమా పెద్దగా విద్యుత్ పోల్స్ అవసరం ఉండదు. భూగర్భ విద్యుత్ వ్యవస్థ వల్ల ప్రకృతి వైపరీత్యాల సమయాల్లోను అంతరాయాలు చోటు చేసుకునే అవకాశం ఉండదని ఉన్నతాధికారులు తెలిపారు. తక్కువ ఇళ్లుఉండే లే అవుట్లలో మాత్రం విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోర్టు వివాదాల్లో ఉన్నవి, వ్యక్తిగతంగా ఇంటి స్థలం ఉన్నవారిని మినహాయిస్తే ఇప్పటివరకు 17,005 లే అవుట్లకు సంబంధించి 17,77,263 ఇళ్ల విద్యుదీకరణపై అధికారులు దృష్టి పెట్టారు. 17,92,225 ఇళ్లకు సంబంధించి 14,734 లే అవుట్ల పరిధిలో విద్యుదీకరణకు సమగ్ర నివేదికలు (డిపిఆర్) రూపొందించారు.

ఇందులో భూగర్భ విద్యుత్ సరఫరాచేసే లే అవుట్లు 432, ఇళ్లు 8,36,705 ఉన్నాయి. మరో 2,271 లే అవుట్లకు సంబంధించి 85,038 ఇళ్లకు విద్యుదీకరణ. జగనన్న కాలనీల్లో రూ.34వేల కోట్లుతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ వెల్లడించారు.ఇళ్ళ స్థలాలు ఉచితంగా అందించడం,ఇళ్ళు నిర్మించడం ఒక నిరంతర ప్రక్రియగా జరుగుతుందన్నారు.ప్రజా సంకల్ప పాదయాత్ర సందర్భంలో ప్రజలకు అనేక వాగ్దానాలను చేసామన్నారు. అవన్ని వారి కష్టనష్టాలను నేరుగాచూసి ఇచ్చిన హామీలన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత గృహ నిర్మాణం, జగనన్న కాలనీల్లో పటిష్టంగా విద్యుత్ పంపిణీకి అని చర్యలు చేపట్టారు. లే అవుట్లలో ఇళ్ల సంఖ్య, వినియోగించే విద్యుత్ ఆధారంగా ముందే లోడ్‌ను అంచనా వేశారు. భవిష్యత్‌లో లోడ్ పెరిగినా తట్టుకునేలా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నారు.

అత్యాధునిక సాంకేతికతకకు ఇందులో ప్రాధాన్యమివ్వనున్నారు. ప్రతి వీధిలో రాత్రివేళ అధిక వెలుగులు విరజిమ్మేలా వీధి దీపాలను అమరుస్తారు. ఎట్టి పరిస్థితుల్లోను విద్యుత్ అంతరాయాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సహజ సిద్ధమైన గాలి, వెలుతురు వినియోగించుకుంటూ తక్కువ విద్యుత్ వినియోగం జరిగేలా విదేశీ సాంకేతికతతో నిర్మాణాలు చేపట్టనున్నారు. అవినీతికి, అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. పేదలకు నిర్మించి అందించే ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

# ఉల్లంఘిస్తున్న విజయసాయి

≫ వాయిదాలతో విచారణకు రాకుండా ఉంటున్నారని పేర్కొన్నారు. విజయసాయి తన బినామీలతో రాష్ట్రంలో కొన్ని డిస్టిలరీలను నిర్వహిస్తున్నట్లు తమ విచారణలో బయటపడిందన్నారు. ఈ అంశం వెలుగులోకి రాగానే మద్యం కుంభకోణంపై దర్యాప్తు చేయాలని కేంద్ర హోంమంత్రికి లేఖలు రాసినట్లు తెలిపారు.మాజీ మంత్రి వివేకా హత్య సందర్భంలో విజయసాయి ప్రెస్‌మీట్ పెట్టి అది కేవలం గుండెపోటు,సహజ మరణమని చెప్పిన మొదటి వ్యక్తి అన్నారు.ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.ఇటువంటి వారి వల్ల మన వ్యవస్థలపై ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారని పురందేశ్వరి ఆవేదన వ్యక్తం చేసారన్నారు.తన లేఖను పరిశీలించి తాను ప్రస్తావించిన అంశాల్లో జోక్యం చేసుకుని విజయసాయిరెడ్డి బెయిల్‌ను తక్షణమే రద్దు చేయాలన్నారు.

# ఎపివైపే చూస్తోంది

≫ లలో మెరుగైన వైద్యం కోసం, రైతు భరోసా కోసం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ద్వారా కుల, మత, పార్టీరహితంగా ఎంతోమందిపేదలు లబ్ది పొందుతున్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో ముఖ్యమంత్రిగా ఎన్నో వాగ్దానాలు చేశాడని ఆ వాగ్దానాలన్ని గాలిలో కలిసి పోయాయని మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు మరోకసారి మోసం చేసేందుకు వస్తున్నాడని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అమరావతి రాజధాని పేరుతో చంద్రబాబు ప్రజాదనాన్ని కొల్లగొట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర వైఎస్సార్సీ సమన్వయ కర్త వైవి సుబ్బారెడ్డి, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఎమ్మెల్సీ రఘురాజు, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి తైనాల విజయకుమార్, డిసిసిబి చైర్మన్ చినరామునాయుడు, వెలమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నెక్కల నాయుడుబాబు, మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతి, జిసిసి మాజీ చైర్మన్ శోభా స్వాతిరాణి, అరుకు నియోజకవర్గ నాయకులు వెల్లి గంగాధరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



శనివారం అజ్మీర్‌లో నామినేషన్ల సందర్భంగా హాజరైన రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్

# 16 రోజులు 54 సభలు..

## సిఎం కెసిఆర్ ఎన్నికల ప్రచార షెడ్యూల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయందగ్గరపడుతున్నది. ఈక్రమంలో బిఆర్‌ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో బిఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై... అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. తాజాగా సిఎం కెసిఆర్ పక్షం రోజులకు సంబంధించిన ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 13 నుంచి 28 వరకు 54 సభలలో పాల్గొననున్నారు. ఈనెల 25న హైదరాబాద్‌లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొంటారు. 28న గజ్వేల్ సభతో ప్రచారం ముగించనున్నారు. ఈనెల 9న గజ్వేల్, కామారెడ్డిలో సిఎం కెసిఆర్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇప్పటి వరకు 30 నియోజకవర్గాలలో సభలకు సిఎం హాజరయ్యారు. ఈనెల 9 వరకు మరో 12 సభలకు హాజరుకానున్నారు. 13న దమ్మపేట, బూర్గంపాడు,నర్సంపేట, 14న పాలకుర్తి,హాలియా,ఇబ్రహీంపట్నం,15న బోధన్, నిజామాబాద్ అర్బన్, ఎల్లారెడ్డి,మెదక్, 16న ఆదిలాబాద్,బోథ్, నిజామాబాద్ రూరల్, నర్సాపూర్, 17న కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, పరకాల, 18న చేర్యాల, 19న అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, 20న మానకొండూరు, స్టేషన్‌ఘన్‌పూర్, నకిరేకల్, నల్గొండ, 21న మధిర,వైరా, డోర్నకల్, సూర్యాపేట, 22న తాండూర్, కొడంగల్, మహబూబ్‌నగర్,పరిగి,23న మహేశ్వరం, వికారాబాద్, జహీరాబాద్, పటాన్‌చెరు,24న మంచిర్యాల, రామగుండం,ములుగు,భూపాలపల్లి, 25న హైదరాబాద్‌లో, 26న ఖానాపూర్, జగిత్యాల, వేములవాడ, దుబ్బాక, 27న షాద్‌నగర్, చేవెళ్ల, అందోల్, సంగారెడ్డి,28న వరంగల్(ఈస్ట్,వెస్ట్), గజ్వేల్ సభలలో ప్రచారం చేయనున్నారు.

# 17 మందిని చంపిన నర్సు

≫గుర్తించలేకపోయినప్పటికీ హత్యాయత్నం ఆరోపణలు దాఖలు చేయబడ్డాయి. 2 హత్యలు, 17 హత్యాయత్నాలు, 19 మంది ప్రాణాలను నిర్లక్ష్యం చేయడం వంటి కేసులు నమోదయ్యాయి. మొత్తం 22మంది రోగులపై ఆమె దుర్మార్గంగా వ్యవహరించిందని ఆరోపించబడింది.

ఒక నర్సు తనరోగులపట్ల శ్రద్ధ వహిస్తుందని నమ్ము తారు.ఉద్దేశపూర్వకంగా ఇలా హాని చేయడాన్ని అర్థం చేసుకోవడం చాలా కష్టమని అటార్నీ జనరల్ హెన్నీ అన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:04/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 398746
2nd Prize Rs.7000/- 70447
3rd Prize Rs.3500/-
02765 10517 11994 33642 43354
47833 60763 61242 67497 91188
4th Prize Rs.200/-
0573 2522 4103 4485 5412 5818 6226
6442 6840 7808
5th Prize Rs.100/-
1921 2432 2764 3262 3347 4551 4753
5062 5869 7897
6th Prize Rs.50/-
0034 1530 2440 3514 4816 6191 8071
0226 1620 2443 3706 4841 6445 8365
0241 1637 2502 3859 4894 6570 8594
0448 1753 2600 4148 4922 6629 8862
0514 1816 2621 4158 5020 6680 8932
0630 1877 2649 4176 5069 6959 9384
0722 1946 2683 4180 5158 7103 9562
0748 1967 2779 4183 5291 7108 9597
0782 2050 2792 4266 5384 7296 9655
0793 2086 3028 4290 5551 7419 9799
1082 2145 3029 4354 5637 7437
1154 2292 3056 4409 5939 7681
1168 2313 3066 4524 5950 7687
1195 2354 3148 4567 6102 7749
1488 2401 3311 4645 6105 7892

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 462310
2nd Prize Rs.7000/- 88886
3rd Prize Rs.3500/-
12315 13762 43252 51794 53073
63298 67872 78826 79870 83621
4th Prize Rs.200/-
0215 0436 2251 4145 4781 5624 6082
7389 9291 9678
5th Prize Rs.100/-
0145 0369 0540 1180 2740 4440 5036
6611 9702 9814
6th Prize Rs.50/-
0270 1667 3537 5176 6410 7668 9243
0430 1787 3571 5214 6441 7766 9255
0517 1867 3925 5269 6460 7798 9369
0652 2546 4105 5380 6541 7869 9521
0654 2553 4249 5450 6630 7908 9527
0731 2643 4386 5649 6708 8102 9653
0734 2650 4551 5789 6709 8265 9700
0903 2653 4857 5896 6770 8328 9726
1050 2917 4904 6013 6797 8386 9952
1113 3008 4907 6036 6883 8681 9985
1174 3020 4932 6197 6930 8817
1195 3202 5048 6319 7070 8834
1206 3204 5113 6380 7163 8841
1253 3291 5118 6383 7518 9011
1457 3461 5148 6406 7575 9131

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:04/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 561592
2nd Prize Rs.7000/- 55676
3rd Prize Rs.3500/-
10114 26350 28930 38240 42080
49068 53788 55111 70583 95368
4th Prize Rs.200/-
0387 1202 1737 2974 5072 5627 5716
6671 9571 9710
5th Prize Rs.100/-
1274 2841 3073 3707 3968 4686 4950
5405 5787 9851
6th Prize Rs.50/-
0129 1835 3161 4486 6014 7655 8787
0145 2122 3220 4492 6097 7724 9049
0161 2170 3259 4507 6175 7751 9103
0173 2271 3296 4520 6212 7822 9221
0422 2323 3408 4556 6492 7919 9261
0618 2400 3510 4591 6511 8008 9343
0662 2513 3526 4635 6519 8015 9431
0946 2820 3650 4691 6549 8083 9446
0957 2847 3765 4968 6781 8117 9628
1058 2891 3791 5002 7065 8429 9990
1135 2906 3792 5198 7088 8432
1404 3005 4202 5580 7206 8455
1568 3099 4228 5600 7272 8516
1601 3132 4369 5756 7550 8605
1802 3138 4430 5867 7562 8641

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 346873
2nd Prize Rs.7000/- 35683
3rd Prize Rs.3500/-
24331 29261 36929 44719 49555
59845 60757 84010 86156 99875
4th Prize Rs.200/-
0104 1625 2436 2830 4228 4267 5245
6331 9745 9972
5th Prize Rs.100/-
1393 1788 2250 4307 5677 6423 6526
8929 9436 9500
6th Prize Rs.50/-
0048 1351 2339 3903 5093 6695 9346
0049 1408 2491 3987 5266 7008 9460
0069 1472 2516 4068 5369 7250 9479
0237 1609 2710 4139 5514 7425 9534
0333 1694 2762 4140 5568 7629 9559
0356 1792 3241 4166 5613 7892 9578
0395 1891 3273 4253 5618 8001 9603
0618 1912 3359 4313 5633 8030 9755
0670 1958 3401 4432 6032 8032 9869
0965 1980 3425 4472 6206 8070 9904
1062 2128 3462 4600 6303 8550
1072 2202 3494 4723 6305 8761
1106 2208 3699 4749 6337 9049
1179 2258 3748 4929 6604 9079
1333 2304 3853 4964 6667 9151

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:04/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 921355
2nd Prize Rs.7000/- 87788
3rd Prize Rs.3500/-
04601 07539 22015 48296 50941
57371 59788 91628 96632 96807
4th Prize Rs.200/-
0365 1356 1863 2667 3851 4281 5673
6246 6796 9161
5th Prize Rs.100/-
2942 3132 5844 6061 6087 7275 7490
7674 8233 8897
6th Prize Rs.50/-
0096 1144 2523 3871 4963 7161 8565
0152 1323 2563 3879 5073 7222 8713
0225 1338 2572 3927 5137 7330 8840
0344 1591 2882 4000 5219 7579 8849
0372 1647 3013 4127 5235 7645 9139
0411 1697 3062 4141 5378 7654 9235
0473 1766 3126 4271 5554 7705 9434
0494 1982 3129 4290 5699 7913 9771
0588 1989 3135 4455 5895 8022 9820
0649 2126 3299 4566 5931 8114 9883
0709 2311 3311 4575 6256 8313
0882 2369 3507 4604 6535 8451
0884 2392 3600 4713 6619 8452
0932 2442 3668 4746 6620 8491
0943 2503 3686 4922 6870 8552

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 728628
2nd Prize Rs.7000/- 24211
3rd Prize Rs.3500/-
08273 10457 23501 23910 33082
53441 60363 61197 82058 94429
4th Prize Rs.200/-
0882 1143 1986 2319 3093 4514 6563
6786 7100 9533
5th Prize Rs.100/-
1414 1985 2875 3025 3195 4888 6089
6461 7212 8411
6th Prize Rs.50/-
0006 2239 3575 5217 6660 7456 8711
0484 2351 3689 5222 6731 7567 8851
0626 2383 3699 5245 6778 7642 9206
0823 2401 3721 5362 6809 7714 9243
0909 2458 3753 5386 6839 7839 9367
0993 2612 3907 5410 6853 7841 9721
1001 2691 4034 5737 6929 7847 9784
1359 2737 4146 5842 7053 7853 9850
1402 2764 4425 5881 7185 7920 9855
1543 2940 4432 6078 7259 7941 9958
1635 3264 4750 6213 7298 8001
1665 3322 4795 6278 7310 8204
1823 3366 4943 6479 7316 8312
1874 3427 5018 6525 7364 8506
2044 3498 5105 6567 7435 8511

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:04/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 769250
2nd Prize Rs.7000/- 29243
3rd Prize Rs.3500/-
08038 09971 25029 30656 48306
51136 59385 73737 94264 95749
4th Prize Rs.200/-
0767 1768 2388 2912 3107 3872 5771
6106 8834 9027
5th Prize Rs.100/-
0399 0864 1484 5191 6894 7493 8168
8382 8879 8962
6th Prize Rs.50/-
0261 2076 3459 5159 6436 7929 9073
0324 2081 3536 5317 6442 7977 9096
0515 2177 3644 5348 6456 8023 9130
0602 2283 3689 5502 6638 8116 9206
0692 2379 3742 5579 6857 8308 9221
0700 2438 3805 5658 6949 8383 9316
0780 2485 4271 5675 7018 8401 9386
0805 2608 4302 5751 7062 8431 9725
0812 2671 4417 5887 7367 8451 9731
0910 2897 4478 5963 7391 8534 9839
0945 3218 4501 6095 7430 8571
1220 3288 4711 6112 7527 8738
1371 3355 4829 6175 7586 8811
1575 3358 5001 6285 7642 8919
1831 3415 5102 6296 7647 8966

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 952181
2nd Prize Rs.7000/- 57814
3rd Prize Rs.3500/-
09138 10484 15157 24391 34691
54425 60164 61140 73155 92012
4th Prize Rs.200/-
0078 0382 1271 2609 4153 6396 6673
7921 7967 8485
5th Prize Rs.100/-
1209 2293 2716 3433 4257 5912 6139
6292 7749 8342
6th Prize Rs.50/-
0317 1972 3051 4020 5567 7801 8965
0353 1990 3211 4034 5754 7844 9008
0552 2055 3318 4095 5760 7859 9045
0583 2178 3380 4201 5804 7900 9079
0885 2199 3441 4242 5805 8020 9183
1014 2471 3442 4300 5909 8038 9304
1183 2511 3528 4604 5962 8058 9349
1307 2616 3687 4653 6260 8261 9568
1332 2648 3689 4759 6638 8399 9784
1382 2661 3701 4860 6754 8688 9939
1530 2790 3705 4868 6792 8689
1567 2810 3773 4890 6820 8715
1836 2914 3776 5051 6856 8778
1859 2926 3785 5291 7126 8935
1942 2946 3814 5311 7590 8954

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:04/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 942763
2nd Prize Rs.7000/- 23746
3rd Prize Rs.3500/-
08458 49328 55737 62114 64427
67334 80331 91703 92556 96925
4th Prize Rs.200/-
1500 1778 2938 3750 4515 5972 6131
7591 8991 9472
5th Prize Rs.100/-
0539 1027 1665 1882 2107 7101 7829
8232 8311 8885
6th Prize Rs.50/-
0079 1930 3215 4842 5944 7439 8851
0242 1953 3273 4845 5964 7620 8882
0307 2115 3412 4921 6009 7673 9064
0312 2209 3716 5032 6076 7759 9376
0569 2339 3862 5220 6244 7830 9479
0763 2511 3911 5265 6504 7867 9548
0892 2691 3946 5455 6544 7988 9563
0947 2854 4066 5468 6598 8029 9796
1130 2868 4071 5499 6613 8230 9828
1230 2873 4171 5517 6653 8443 9847
1314 2899 4365 5521 6821 8535
1322 2906 4395 5569 6835 8550
1379 2914 4482 5579 7027 8593
1650 2997 4558 5774 7234 8689
1695 3199 4686 5875 7298 8806

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 637116
2nd Prize Rs.7000/- 48339
3rd Prize Rs.3500/-
24924 44473 51715 66785 67915
68789 78159 80701 95657 97841
4th Prize Rs.200/-
0945 0959 1041 1615 1867 2110 3538
6386 6627 8236
5th Prize Rs.100/-
0281 0708 2924 3080 3089 4170 5689
5939 7197 8794
6th Prize Rs.50/-
0154 1648 3810 5413 6970 8253 9314
0372 1827 4063 5437 7058 8267 9412
0477 1967 4140 5519 7082 8349 9449
0615 1983 4296 5524 7208 8477 9585
0644 2013 4348 5648 7235 8483 9586
0660 2575 4350 5844 7251 8587 9666
0894 2599 4385 5921 7307 8667 9675
0955 2917 4497 6184 7333 8740 9709
1027 3015 4529 6218 7352 8786 9751
1287 3179 4705 6285 7421 8918 9787
1364 3191 4895 6348 7593 8978
1368 3287 4935 6429 7722 9020
1393 3320 4952 6492 7842 9028
1490 3660 5182 6740 7854 9260
1597 3779 5351 6755 8012 9262

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:04/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 831325
2nd Prize Rs.7000/- 42909
3rd Prize Rs.3500/-
18393 29952 31604 42543 53439
64450 86235 86761 97201 97619
4th Prize Rs.200/-
0211 0665 2161 2870 5438 5695 6159
7861 8050 8188
5th Prize Rs.100/-
0425 0906 3048 3051 4714 5304 5891
7597 7937 8094
6th Prize Rs.50/-
0261 2266 3451 5106 6112 7401 8902
0303 2305 3651 5208 6228 7498 8912
0324 2452 3697 5278 6384 7703 9263
0607 2463 3799 5307 6414 7942 9318
0850 2533 3803 5430 6429 7963 9354
1273 2545 3851 5643 6434 8141 9385
1328 2638 3980 5694 6505 8165 9446
1330 2672 4121 5752 6791 8204 9469
1591 2711 4349 5836 6812 8239 9481
1620 2729 4357 5841 6901 8265 9607
1846 2772 4540 5848 7048 8489
1917 2879 4628 5958 7107 8496
1941 2891 5016 5970 7141 8697
2197 3224 5031 5992 7209 8802
2235 3377 5033 6016 7360 8830

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 952990
2nd Prize Rs.7000/- 96228
3rd Prize Rs.3500/-
17896 28979 39667 41949 52708
63719 74817 85575 85984 96577
4th Prize Rs.200/-
0488 0985 1043 2493 2992 4231 4358
4701 9021 9935
5th Prize Rs.100/-
0119 0805 1110 2714 5078 7223 7269
8009 8015 8443
6th Prize Rs.50/-
0059 2032 3733 4934 6981 8160 9402
0148 2208 3774 5091 6986 8184 9493
0155 2226 3846 5350 7019 8230 9528
0299 2282 3970 5434 7104 8271 9746
0317 2495 4025 5577 7146 8475 9836
0674 2801 4140 5642 7214 8630 9844
0768 2935 4211 5703 7252 8721 9850
0885 2945 4253 5771 7384 8829 9857
1244 2959 4261 5884 7587 8929 9933
1261 3000 4322 5918 7645 8968 9940
1354 3234 4342 6169 7660 9074
1593 3246 4347 6194 7717 9228
1804 3250 4426 6208 8072 9235
1916 3404 4818 6858 8085 9244
1932 3666 4845 6919 8124 9273



శనివారం నేపాల్‌గంజ్‌లో భూకంప బాధితులను విమానంలో తరలిస్తున్న దృశ్యం

# తెలంగాణలో జోరుగా నామినేషన్లు

## రెండోరోజు 140పైగా దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** రాష్ట్ర వ్యాప్తంగా నామినేషన్ల పర్వం ఊపందుకుంది. ఒకవైపు పార్టీలు బీ-ఫామ్ ఇచ్చిన అభ్యర్థులు నామినేషన్లు వేస్తుండగా... మరోవైపు సీట్లు దక్కని ఆశావాహులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలతో అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు బలగాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే ప్రక్రియ ప్రారంభం కాగా... తొలి రోజు 119 నియోజకవర్గాల్లో 100 నామినేషన్లు దాఖలైనట్లు ఈసీ తెలిపింది. రెండో రోజు 140 మందికి పైగా నామినేషన్లు దాఖలు చేశారు. హైదరాబాద్ గోషామహల్ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి రాజాసింగ్ నామినేషన్ దాఖలు చేశారు. హంగు అర్భాటం లేకుండా... ద్విచక్ర వాహనంపై వచ్చి నామినేషన్ వేశారు. బుల్లెట్‌పై వెళ్లి నామినేషన్ వేయడంతో దానికి సంబంధించిన ఫోటోలు,వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

కరీంనగర్ జిల్లాలో ప్రధాన పార్టీలకు స్వతంత్ర అభ్యర్థుల తాకిడి ఎక్కువగా కనిపిస్తోంది. కరీంనగర్ నియోజకవర్గం నుంచి ఇదివరకే... మూడు నామినేషన్లు రాగా... ఈ రోజు నలుగురు స్వతంత్ర అభ్యర్థులుగా ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు వేశారు. పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా... ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నామినేషన్ వేశారు. పట్టణంలోని మహాలక్ష్మి ఆలయంలో నామినేషన్ పత్రం ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నామినేషన్ వేశారు. హనుమకొండ జిల్లాలో రెండో రోజు నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. వరంగల్ పశ్చిమ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి నామినేషన్ వేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా... ఇల్లందు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కోరం కనకయ్య నామినేషన్ దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గానికి తొలి నామినేషన్ దాఖలైంది. కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ అనుచరులతో కలిసి రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి తరఫున నాయకులు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఆర్మూర్ నియోజకవర్గంలో డొంకేశ్వర్ మండలానికి చెందిన న్యాలపట్ల ప్రణయ్‌గౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నుంచి బిఆర్‌ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. భారీ ర్యాలీగా పార్టీ శ్రేణులతో రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ సమర్పించారు. జుక్కల నియోజకవర్గం నుంచి బిఎస్పీ అభ్యర్థిగా ప్రభుకుమార్ నామినేషన్ వేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు 94 రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 2,644 నామినేషన్లు దాఖలు చేశారు. ఈసారి కూడా నామినేషన్లు వేల సంఖ్యలో దాఖలయ్యే అవకాశం ఉంది.

ఈసారి షెడ్యూల్ ప్రకటించిన మేరకు ఈనెల 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అభ్యర్థులు ప్రతి రోజు ఉదయం 11 నుంచి... మధ్యాహ్నం 3 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఈనెల 13న నావమినేషన్ల పత్రాల పరిశీలన చేపట్టనుండగా... ఈనెల 15 వరకు ఉపసంహరణకు గడువు విధించారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని ఈసీ స్పష్టం చేసింది. ఒక్కో అభ్యర్థి ఒక్కో నియోజకవర్గం నుంచి గరిష్టంగా నాలుగు నామినేషన్లు వేయవచ్చు. అయితే డిపాజిట్ మాత్రం ఒక దరఖాస్తుకు మాత్రమే తీసుకుంటారు. ఒక అభ్యర్థి రెండుకు మించి నియోజకవర్గాల్లో పోటీ చేయరాదు. నామినేషన్ల ప్రక్రియలో ఈసారి అభ్యర్థులు వారి నేరాల చిట్టాను స్పష్టంగా పేర్కొనాలని ఇసి కొత్త నిబంధన విధించింది.

## వారం - వర్జ్యం

తేది : 05-11-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అష్టమి రా.3.18,
పుష్యమి ఉ.10.29,
వ.మ.12.49-2.37
దు.సా.4.03-4.48
శుభసమయం లేదు, స్వాతి కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మధ్యవర్తిత్వం ద్వారా లబ్ది పొందుతారు. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

**వృషభం :** ముఖ్యమైన కార్యక్రమాలు ఒడిదుడుకులు లేకుండా పూర్తి చేయగలుగుతారు.

**మిథునం :** ఉద్యోగస్తులకు ఈ రోజు చెప్పుకోదగిన మంచి మార్పులను గ్రహస్థితి సూచిస్తోంది.

**కర్కాటకం :** వ్యాపార విస్తరణ కార్యక్రమాలపై దృష్టిని సారిస్తారు. గోప్యంగా వ్యవహరిస్తారు.

**సింహం :** దేవాలయ సందర్శనం చేసుకుంటారు.అన్ని విషయాలు మీ అదుపులో ఉన్నట్లుగా భావిస్తారు.

**కన్య :** తొందరపాటు తనం వల్ల ఒక సందర్భంలో తాత్కాలికంగా ఇబ్బంది పడతారు.

**తుల :** జీవిత భాగస్వామితో సంప్రదింపులు జరిపేటప్పుడు సంయమనం పాటించండి.

**వృశ్చికం :** మిత్రులకు మీ వంతు సహాయాన్ని అందజేస్తారు. ఆరోగ్యం విషయంలో శ్రద్ధఅవసరం.

**ధనుస్సు :** అధునాతన సాంకేతిక పరికరాలను ఉపయోగించుకొని లబ్ది పొందుతారు.

**మకరం :** విలువైనకాలాన్ని మీకు అనుకూలంగా మలచుకుంటారు. పొదుపు పథకాలు అవలంబిస్తారు.

**కుంభం :** ముక్కుసూటితనం వల్ల కొన్ని ఇబ్బందులు ఏర్పడినా అవి తాత్కాలికమే అవుతాయి.

**మీనం :** క్రమశిక్షణాయుతమైన మీ పద్ధతుల వలన నేడు లాభపడతారు. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జగనన్న పాలనలో తలెత్తుకు తిరుగుతున్న బడుగులు





బస్సు యాత్రలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ధర్మవరం సభకు హాజరైన అశేష జనసందోహం

## డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా

## 2024లో టిడిపి, జనసేనను బొంద పెట్టాలి : మాజీ మంత్రి అనిల్

### ధర్మవరంలో దిగ్విజయంగా సాగిన సామాజిక సాధికార యాత్ర

**అనంతపురం, నవంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో :** వైఎస్ఆర్‌సిపి తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర జైత్ర యాత్రలా కొనసాగుతోంది. ఏడో రోజు బస్సు యాత్రలో భాగంగా జిల్లాలోని ధర్మవరంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ధర్మవరం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు బస్సు యాత్ర సాగగా తహశీల్దార్ కార్యాలయం వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో బస్సు యాత్ర జరగ్గా, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు. అయితే సీఎం జగన్ పాలనలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జరిగిన మేలుతో పాటు, చేనేతలకు ప్రత్యేకంగా అందిన లబ్ది కూడా యాత్రలో చర్చగా మారింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గుమ్మనూరు జయరాం, మాజీ మంత్రి అనీల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు శంకర్‌నారాయణ, డాక్టర్ సిద్దారెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ తిప్పేస్వామి, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ తదితరులు పాల్గొన్నారు. సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి పలువురు వైఎస్ఆర్‌సిపి నేతలు ప్రసంగించారు.

**మన రాష్ట్రంలో సుపరిపాలన జరగకుండా టిడిపి, జనసేన కుట్ర పన్నుతున్నాయి : మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్:** సాధికార బస్సు యాత్రలో నల్ల జెండాలు ప్రదర్శించాలని పప్పుగాడు (నారాలోకేష్) అంటున్నారు. గత ఐదు రోజులుగా చూస్తున్నా.. ఎవరైనా వస్తారని,అలా వస్తే తొక్కుకుంటూ వెళ్తాం అని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు అత్యధిక రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. వెనుక బడిన వర్గాలకు నాలుగు రాజ్య సభ సీట్లు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దే అని అనిల్‌కుమార్ యా దవ్ అన్నారు. ఏపిలో సుపరిపాలన జరగకుండా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ప్రజలపై ఉంది అని చెప్పుకొచ్చారు. ఇక, 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపిని 175 స్థానాల్లో గెలిపించాలి, 2024 ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరేసి, టిడిపి జనసేన పార్టీలను బొంద పెట్టాలి అని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.



బస్సులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు

ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం సీఎం జగన్ **చిత్తశుద్ధితో కృషి చేశారు : ఏపి డిప్యూటీ సీఎం అంజాద్ బాషా:** సామాజిక న్యాయం సీఎం జగన్ వల్లే సాధ్యమని స్పష్టం చేసిన ఏపి డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, వెనుకబడిన వర్గాల ఉన్నత విద్య చదవాలనే మహానేత వైఎస్ఆర్ ఫీజు రీయెంబర్స్ మెంట్ పథకం తెచ్చారని, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బిసి, నా మైనార్టీ అంటున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమే అని, ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం సీఎం జగన్ చిత్తశుద్ధితో కృషి చేశారని నొక్కి చెప్పారు.

**బిసి, ఎస్టీ, ఎస్టీ, మైనార్టీలకు జగనన్న వచ్చాకే నిజమైన స్వాతంత్య్రం వచ్చింది:మంత్రి గుమ్మనూరు జయరామ్ :** మహిళలకు అన్ని విధాలా సాయం చేస్తున్న ఏకైక ము ఖ్యమంత్రి జగనన్నే అని మంత్రి గుమ్మనూరు జయరామ్ పేర్కొన్నారు. ప్రతి పథకం, మరీ ముఖ్యంగా ఇంటి స్థలాలు ఆడపడుచుల పేరునే ఇస్తున్నారని, అభివృద్ధి ఎక్కడా అని అడుగుతున్నవారు నిజంగా కళ్లుండి చూడలేని గుడ్డివారు మాత్రమే అని అన్నారు. ఈ రోజు ప్రతి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల్లోని వారికి అధజకారపరవులిచ్చి, సామాజిక న్యాయమంటే ఇదీ అని చాటారిన వ్యక్తి జగనన్న అని కొనియాడారు.

**నేను మీకు మంచి చేసి ఉంటేనే ఓటు వేయండని ధైర్యంగా చెప్పే నాయకుడు జగన్ మాత్రమే : ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి**

75 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు అన్యాయం జరిగిందని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆ వేదన వ్యక్తం చేశారు. సమాజంలో 80 శాతం ఉన్న అణగారిన వర్గాలకు మేలు చేయాలన్న ఆలోచన సీఎం జగన్‌దే అని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పోరేషన్, మున్సిపల్, స్థానిక సంస్థల పదవులన్నీ బడుగు బలహీన వర్గాలకే ఇచ్చారని ఉద్ఘాటించారు. సంక్షేమ పథకాలను డోర్‌డెలివరీ చేస్తున్న ఘనత జగన్ ప్రభుత్వానిదేనని కొనియాడారు. గత నాలుగున్నరేళ్లలో ధర్మవరం నియోజకవర్గంలోనే రూ.2500 కోట్ల లబ్ది వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌కు ప్రజలందరూ అండగా నిలవాలని ప్రజలను కోరారు. తెలుగు దేశం పార్టీ ఒక వర్గానికే మాత్రమే పరిమితం, కానీ వైయస్ఆర్‌సిపి ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీల పార్టీ, పేదలకు అండగా నిలిచేది వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం మాత్రమే,నేను మీకు మంచి చేసి ఉంటేనే ఓటు వేయండి అని ధైర్యంగా చెప్పే నాయకుడు దేశరాజకీయాల్లో ఉన్నది ఒక్క జగన్ మాత్రమే అని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ స్పష్టం చేశారు.



## పురందేశ్వరి ఏ పార్టీలో ఉన్నారు?: కొడాలి నాని

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ కేంద్రమంత్రి దగ్గుపాటి పురందేశ్వరి ఏ పార్టీలో ఉన్నారో ఆమె స్పష్టతను ఇవ్వాలని మాజీమంత్రి,గుడివాడ ఎంఎల్ఏ కొడాలి వెంకటేశ్వరరావు(నాని) ప్రశ్నించారు.ఆమె బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలా?, టీడీపీ నాయకురాలో చెప్పాలన్నారు. వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వ విధానాలు,సంక్షేమ పథకాలు గమనించి,వాటిని తప్పుపట్టే అవకాశం లేకపోవడంతో పురందేశ్వరి బాబుపై అభిమానంతో ఆయన రాయించి ఇచ్చిన తప్పుడు స్క్రిప్ట్ చదువుతున్నారన్నారు. పురందేశ్వరి సిజెఐకి ఒకలేఖ రాసారని, అంతకు ముందు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాసారన్నారు. వాటికి భయపడేవారు, బెదిరి పోయే వాళ్లు ఇక్కడ ఎవరు లేరన్నారు. సొంత అభిప్రాయాలు అంటూ లేకుండా, తాను రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న బిజెపిపట్ల గౌరవం, అవగాహన లేకుండా చంద్రబాబుకు అనుకూలరీతిలో మాట్లాడుతున్నారన్నారు. ఆమె విధానాలను బిజెపి నాయకులే జీర్ణం చేసుకోలేని అయోమయ పరిస్థితుల్లో ఉన్నారన్నారు.తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు టీడీపీ మద్దతు ఇస్తుందని చంద్రబాబు చెప్పడంతో ఆపార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బయటకు వచ్చారన్నారు. కాంగ్రెస్‌తో చంద్రబాబు ఉన్నారని తెలిపోయిం దన్నారు. అటువంటిది కాంగ్రెస్ అనుకూల పార్టీపై పురందేశ్వరికి అభిమానం ఏమిటని ప్రశ్నించారు.

## రూ.19వేల కోట్లతో పరిశ్రమల స్థాపనకు ఆమోదం

### చిత్తూరుజిల్లా పుంగనూరులో రూ.8వేల కోట్లతో పరిశ్రమకు పూర్తి సహకారం: తిరుమలలో మంత్రి అమరనాథ్

**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు పరిశ్రమలు నెలకొల్పేదిశగా పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారని, 19వేల కోట్ల రూపాయలతో పరిశ్రమల స్థాపనకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపిందని రాష్ట్రమంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో అనేక పరిశ్రమలు నెలకొల్పామని, రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటుకానున్నాయన్నారు. ముఖ్యంగా చిత్తూరుజిల్లాలో వెనుకబడినప్రాంతం పుంగనూరులో 8వేల కోట్ల రూపాయలతో మూడుదశల్లో ఎలక్ట్రికల్ బస్సుల తయారీ పరిశ్రమ రానున్నదన్నారు. దీనివల్ల చిత్తూరుజిల్లాలో పారిశ్రామికంగా మరింత అభివృద్ధిచెందే అవకాశం కలుగుతుందన్నారు. ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆమోదం తెలిపారన్నారు. ప్రజలందరికీ మంచి చేయాలనే తపన ముఖ్యమంత్రిలో ఉందన్నారు. రానున్న కాలంలో మళ్ళీ జగన్ ముఖ్యమంత్రి కావాలన్నదే ఈ రాష్ట్రప్రజలు ఆకాంక్షగా ఉందన్నారు.

శనివారం ఉదయం కుటుంబసమేతంగా తిరుమలకు వచ్చిన మంత్రి అమర్నాథ్ ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమ యంలో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపం డితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,2024 నూతన సంవత్సరం క్యాలండర్ అందజేశారు.

## జీర్ణోద్ధరణకు,మరమ్మతులకు తేడా తెలుసుకోండి

### టిటిడి అధికారులు పురావస్తుశాఖ సూచనలు తీసుకోవాలి: టిటిడి బోర్డు మాజీ సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి

**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో 500 సంవత్సరాల క్రిందట నిర్మించిన ప్రాచీన కట్టడాల్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని, పురాతన కట్టడాలను మరమ్మతులు చేసే సమయంలో భారత పురావస్తుశాఖ అధికారుల సూచనలు సలహాలు తీసుకోవాలని టిటిడి బోర్డు మాజీ సభ్యుడు, బిజెపి రాష్ట్రనేత జి.భానుప్రకాష్‌రెడ్డి సూచించారు. పురాతన కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం టిటిడికి ఉందన్నారు. టిటిడిలో నిపుణులైన,అనుభవజ్ఞులైన అధికారులు. ఇంజనీరింగ్ అధికారులు ఉన్నప్పటికీ, ప్రాచీన కట్టడాలకు సంబంధించి మరమ్మతులు, పునర్నిర్మాణం జరిగే సమయంలో పురావస్తుశాఖ సలహాలు తీసుకోవాల్సిందేనన్నారు. తిరుమల,తిరుపతి పుణ్యక్షేత్రాల్లో ఆలయాల కట్టడాలకు కొన్ని వందలసంవత్సరాలు నాటి చరిత్ర ఉందని, పల్లవ, చోళ, యాదవ రాజులు నిర్మించిన కట్టడాలను జీర్ణోద్ధారణ పేరుతో ఇప్పుడు టిటిడి తొలగించి పునర్నిమించాలని చూడటం మంచిదే అయినా,వంద సంవత్సరాలు దాటిన కట్టడాలు ఏవైనా పురావస్తుశాఖ సూచనలు తీసుకోవాలన్నారు. అయితే టిటిడి అధికారులు పురాతన కట్టడాలను పునర్నిమించాలని చూడటంలో జీర్ణోద్దారణ, మరమ్మతులకు తేడా తెలుసుకోవాలన్నారు. తప్పనిసరిగా పురావస్తుశాఖ అదికారుల సూచనలు సలహాలు తీసుకుని పనులు చేయాలని భానుప్రకాశ్‌రెడ్డి సూచించారు. తిరుమలలో పార్వేటమండపం, అలిపిరి వద్ద విశ్రాంతి మండపాన్ని పునర్నించడంలో టిటిడి తప్పిదం చేస్తోందని, దీనిపై ఆహ్వానిస్తే తాను ఆధారాలతో వచ్చి టిటిడికి తెలియజేస్తామన్నారు. అంతేతప్ప ఇలాగే చర్యలు కొనసాగిస్తే ఢిల్లీలోని పురావస్తుశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో తిరుమలకు వచ్చిన బానుప్రకాశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.



## ఢిల్లీ అంతర్జాతీయ పుడ్ ఫెస్టివల్‌లో ఆత్రేయపురం పూతరేకులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 4, ప్రభాతవార్త:** అంతర్జాతీయ స్థాయి ఢీల్లీలో నవంబర్ 3, 4, తేదీల్లో జరుగుతున్న ఫుడ్ ఫెస్టివల్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం పూతరేకులను ప్రదర్శించి అందరికీ తీయదనాన్ని అందించడం విశేషం. ఇదే గ్రామానికి చెందిన పూతరేకుల తయారీదారు గాదిరాజు ప్రసాద్ రాజు నాగమణి దంపతులు వ్యయ ప్రయాసలు గూర్చి ఢీల్లీ ఫెస్టివల్‌కు హాజరై పూతరేకులను ప్రదర్శించి సొంత ఖర్చుతో పదిమంది ఇచ్చారు.పూతరేకులను తినిపించి శభాష్ అనిపించుకున్నారు. గతంలో ఈ పూతరేకులకు జియో ట్యాగ్గింగ్ రావడానికి గ్రామ కమిటీలో కోశాధికారిగా కూడా సేవలు అందించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, పిక్కీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రదర్శనలో ఈ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాదిరాజు ప్రసాదరాజు మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా ప్రపంచానికి, దేశ విదేశాలకు ఈ పూతరేకులు పరిచయం చేయడం కోసం ఈ స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో ఈ పూతరేకుల ఖ్యాతి విశ్వవ్యాప్తంగా అందరికీ పరిచయమైందని ఎందరో దేశ విదేశాలకు చెందిన వ్యక్తులు ఈ పూతరేకులు రుచిని, తియ్యదనాన్ని ఆస్వాదించారన్నారు.






## శనీశ్వరునికి విశేషాభిషేకాలు..ఆకట్టుకున్న వెంకటేశ్వరస్వామి అలంకరణ

**శ్రీకాళహస్తి,నవంబర్ 4 ప్రభాతవార్త:** సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న రుగ్మతలతో దేవాలయాలు కిట కిట లాడుతున్నాయి.ముఖ్యంగా తిరుపతిజిల్లాలోని కలియుగదైవం వెలసిన తిరుమల,పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిట లాడుతున్నాయి. శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల కాలు మోపటానికి వీలులేనివిధంగా కదలివచ్చారు. శాంతి కోసం భోళాశంకరుని, సంపద కోసం ఎదురుగా వెలసిన అభయవెంకటేశ్వరుని తమ జోలికిరావద్దని శనీశ్వరుని వేడుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాధికారులు,దర్మకర్తలమండలి పర్యవేక్షించారు.

**శివనామస్మరణతో పునీతమైన దివ్యక్షేత్రం:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు పర్యవేక్షించారు. సమయపాలనను పాటిస్తూ దర్శనాలు కల్పించారు. సుమారు 20వేలమంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:** కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళ కళ లాడింది.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులు సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది.

# తిరుమల సమాచారం

## శక్తిమంతమైన దేశంగా భారత్

### దేశం సుభిక్షంగా,శాంతితో ఉండాలని వేడుకున్నా

### శ్రీవారి దర్శనంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



తిరుమల ఆలయంలో నూతన సంవత్సరం క్యాలెండర్ అందుకుంటున్న మాజీఉపరాష్ట్రపతి వెంకయ్య

**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచం లోనే భారతదేశం అత్యంత శక్తిమంతమైన దేశంగా ఎదగాలని, అందుకు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు,శక్తిని ప్రసాదించాలని వేడుకున్నట్లు మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు తెలిపారు. భారత్ శక్తిమంతంగా ఎదిగేస్థాయిలో నాయకులు మరింత కృషిచేసేలా అవసరమైన కరుణాకటాక్షాలు కోరానన్నారు. ఉపరాష్ట్రపతిగా పదవీవిరమణ చేసిన తరువాత యేడాదికిపైగా తిరుమలకు కుటుంబసమేతంగా వచ్చానన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు దంపతులు శ్రీవేంకటేశ్వరస్వామికి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తెలుగుప్రజలు, దేశంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, దేశం సుభిక్షంగా,సస్యశ్యామలంగా తులనాడాలని, శాంతితో ఉండాలని స్వామివారిని ప్రార్థించానన్నారు. ఉపరాష్ట్రపతిగా ఉన్నపుడు కూడా యేడాదికోసారి తిరుమలకు వచ్చి ఏడు కొండల స్వామిని దర్శించుకునేవాడినని, ఇప్పుడు కూడా (పదవీవిరమణ చేసిన తరవాత) కొంత ఆలస్యం కావడంతో స్వామివారిని సంతృప్తికరంగా దర్శించుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ దేవదేవుడిని మనస్ఫూర్తిగా నమ్మికొలిస్తే సకలం శుభాలు కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. తిరుమలలో భక్తులు కూడా స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లు ఉన్నాయన్నారు.మాజీ ఉపరాష్ట్రపతి హోదాలో తొలిసారిగా తిరుమలకు వచ్చిన వెంకయ్య నాయుడు దంపతులు శనివారం ఉదయం విఐపిబ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. తొలుత ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనం దనిలయంలోని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయ కుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వామివారి తీర్థప్రసాదాలు,2024 నూతన సంవత్సరం క్యాలండర్, డ్రైఫ్లవర్స్ శ్రీవారి చిత్రపటం అందజేశారు.



## అమూల్యమైన పుస్తకాలు వెంకయ్యకు బహూకరించిన టిటిడి ఛైర్మన్ భూమన

**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ శనివారం ఉదయం తిరుమలలోని అతిధిగృహంలో ఉన్న మాజీఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును టిటిడి ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడుకు మహాప్రస్థానం, కన్యాశుల్కం, సత్యశోధన పుస్తకాలను అందజేసి, దుశ్శాలువతో సత్కరించారు. కొంత సమయం తిరుమలలో ధర్మపరిరక్షణ, ఆలయంలో దర్శనం తదితర విషయాలు చర్చించుకున్నారు.



## వెంకన్న ఆశీస్సులకు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి



**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ శనివారం సాయంత్రం త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి తిరుమలకు వచ్చారు. పద్మావతి అతిథి గృహం వద్ద ఆయనకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి వసతి ఏర్పాట్లు చేశారు. దేశంలో ఎమర్జెన్సీ సమయంలో జైల్లో ఇంద్రసేనారెడ్డితో గడిపిన రోజుల్ని కరుణాకర్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

## టిటిడి ముద్రణాలయంలో రూ.16లక్షలతో పెర్ఫెక్ట్‌బైండింగ్ యంత్రం ప్రారంభం

**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం విశేషాలు, ప్రాధాన్యతను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడంలో కృషి చేస్తున్న టిటిడి అధికారులకు అవసరమైన పుస్తకాలు, ఇతరత్రా వాటిని ముద్రించడంలో టిటిడి ప్రెస్ కీలకంగా ఉంది. ఈ ముద్రణాలయంలో శనివారం ఆయుధపూజ నిర్వహించారు. 16లక్షల రూపాయలతో అధునాతనంగా ఏర్పాటుచేసిన ఫర్ఫెక్ట్ బైండింగ్ మిషన్‌ను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, న్యాయాధికారిజస్టిస్ వీర్రాజు, ముద్రణాలయం ప్రత్యేక అధికారి రామరాజు. పిఆర్ఒ డాక్టర్ తలారి రవి ,విజిఒ బాలిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు. ఇక్కడ డిటిపి, ఆఫ్‌సెట్, మిషన్‌సెక్షన్, ఆర్టిస్టు, బైండింగ్ విభాగాల్లోని యంత్రాలకు ఆయుధపూజ చేశారు.




తెలంగాణ రాష్ట్రసమితి పుట్టిననాటి నుంచి ఏదోఒక వివాద అంశం ఎన్నికల అస్త్రంగా మారింది. బీడికట్టపై పుర్రెగుర్తును కూడా ముఖ్యమంత్రి కల్వకుంట్లచంద్రశేఖర్‌రావును ఇరుకునపెట్టేందుకు విరివిగా ఉపయోగించారు. ఇపుడురాహుల్‌గాంధీ మేడిగడ్డ బ్యారేజిపై ఉన్న ఎక్స్‌పాన్షన్ జాయింట్‌ను చూపిబ్రిడ్జీలో గ్యాప్‌లు వున్నాయని భయపెడుతున్నారు. ప్రతిబిడ్జీకి ఉష్ణోగ్రత సంకోచ వ్యాకోచాలకోసం ఇలాంటి గ్యాప్‌లుంటాయి. రైలు పట్టాల మధ్య కూడా గ్యాప్ వుంటుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా స్వతంత్ర సంస్థచేత నిష్పాక్షికంగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంపరిధిలోని డ్యామ్‌ల సేఫ్టీపై విచారణ చేయించాలి. మేడిగడ్డ నదిలో వుంది కాబట్టి అది కుంగినాకూలినా ప్రమాదం తీవ్రత తక్కువగా వుంటుంది.కానీ మైదానా ప్రాంతాల్లో కాళేశ్వరం ఆధారితంగా నిర్మించిన మల్లన్న సాగర్, కొండపోచమ్మ, రంగనాయకీసాగర్, బస్వాపూర్ అన్నపూర్ణ రిజర్వాయర్లు మేకమేడల్లా కూలిపోతే 1970దశకంలో దివిసీమ ఉప్పెన కంటే భయంకరమైన దృశ్యాలు ఆవిష్కరించే అవకాశం వుంటుంది.అంతర్జాతీయస్థాయి నిపుణులతో ఏరాజకీయాలను ప్రభావితం చేయని వారితో కెసిఆర్ పాలనలో నిర్మించిన డ్యామ్‌ల భద్రతను మదింపు చేయాలినఅవసరం ఎంతైనా వుంది.తెలంగాణలో పున్నమి వేళలో రాత్రులు ప్రయాణిస్తున్నపుడు ఎటుచూస్తే అటూ నేలపైనే చంద్రబింబం కనపడుతూ మనతో సమానంగా ప్రయాణం చేసింది.రోడ్డుకు ఇరువైపులా జలకళతో సంతరించడంతో ఆకాశంలో నక్షత్రాలమధ్య ప్రయాణం చేసిన అనుభూతి చెందేలా గత పదేళ్లలో మార్పువచ్చింది.తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆకాశం దించాడు నెలవంకను తుంచి భూమి సిగలో ఉంచాడు. కానీ నాణ్యత విషయంలో ప్రజలకు జవాబుదారితనంతో ఇప్పుడు సమాధానం చేప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. బిఆర్‌ఎస్ వర్సెస్ కాంగ్రెస్ బిఆర్‌ఎస్ వర్సెన్ బిజెపి బిఆర్‌ఎస్ వర్సెస్ బిఎస్‌పిగా ఎన్నికల్లో లబ్ది పొందేందుకు రాజకీయ వస్తువుగా చేయడం కూడా తగదు.

# రాజకీయ వివాదంగా మారిన కాళేశ్వరం

భాగ్యనగర్ భాస్కర్ కుమార్

‘‘నిప్పు రగలి రేగుజ్వాల నీళ్ల వల్ల ఆరును నీళ్లలోనే జ్వాలా రేగా నిప్పు ఎటుల ఆరును” దాశరథి అన్నట్లుగా ఏ నీళ్లు ఓట్లు రాల్చుతాయనుకొన్నామో అదే ఇప్పుడు అధికార పార్టీకి గుదిబండగా మారింది. తెలంగాణ శాసనసభ ఎన్నికల వేళ మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి, అన్నారంపై బుంగ వదంతులు రాజకీయ వివాదంగా అవతరించి ప్రతిపక్షపార్టీలకు విమర్శనాస్త్రంగా మారింది. ప్రభుత్వ అవినీతికి ఇదే ప్రబల నిదర్శనం అంటూ ఎత్తి చూపుతుండటంతో అధికార బిఆర్‌ఎస్‌ను అనిశ్చితికి గురిచేస్తున్నది.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మేడిగడ్డ బ్యారేజీ సందర్శించడంతో రాజకీయంగా జాతీయస్థాయిలో ప్రాధాన్యత ఏర్పడింది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ఏటిఎం మిషన్ పేరుతో కాంగ్రెస్ వినూత్న ప్రచారం చేపడుతూ ప్రజల్లోకి వెళ్లుతున్నది. కేంద్ర డ్యాం సేఫ్టీ అధికారులు మరోవైపు బ్యారేజీలో నీళ్లు నింపితే ప్రమాదం అంటూ హెచ్చరించింది. ప్లానింగ్, డిజైనింగ్,క్వాల్టీ,మేయిటనెన్స్ లోపాలు వున్నాయని కేంద్ర డ్యాం సేఫ్టీవింగ్ వెల్లడించింది. కాళేశ్వరం బారేజి ఏ మేరకు ఓటరును ప్రభావితం చేస్తాయనే అంశంపై అధికార ప్రతిపక్ష పార్టీలలో బెంగపట్టుకుంది.కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు గత ఐదేళ్లు తెలంగాణ భూభాగాన్ని తడిపిందనడంలో అతిశయోక్తి లేదు. వేసవిలో నీటిఎద్దడి తలెత్తకుండా చేసింది. కేంద్రప్రభుత్వం 1960దశకంలో డిక్లేర్ చేసిన కరవుపీడిత ప్రాంతాలు కూడా భూమికి పచ్చాని రంగేసినట్లు అని సంతోషంతో పాడుకున్నాయి. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ మేడిగడ్డ బ్యారేజితో ముగిసిపోకుండా అన్నారం సర్వసతి బ్యారేజి వద్ద బుంగ పడటంతో ఇపుడు ప్రజలు కూడా ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిజమేమో అని ఆలోచనలో పడ్డట్టుంది. మేడిగడ్డ మేడిపండుగా మారింది. తెలంగాణ ప్రభుత్వం బ్యారేజి నిర్మాణంలో రికార్డుల కోసం పాకులాడింది నాణ్యతా ప్రమాణాల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడంతో 20వ నెంబర్ పిల్లరు ఏడున్నర ఫీట్లవరకు కుంగిపోయి ప్రాజెక్టు భవిష్యత్‌పై నీలినీడలు ఆవరించాయి. మేడిగడ్డలో 25583 క్యూబిక్ మీటర్ల సిమెంటు పనులు ఒక్కరోజులో ఏ మాత్రం ఆగకుండా చేశామని ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు గొప్పలు చెప్పుకున్నారు కానీ,నాణ్యతా ప్రమాణాలకు భంగం వాటిల్లే పరిస్థితులు ముందుముందు తలెత్తే అవకాశం వుందా? అని చూసుకోలేదు. పిల్లరు కుంగుతున్నతీరు పరిశీలిస్తే అది మొత్తం కూడా కుంగి కూలిపోతుందేమో!?అనే అనుమానం వ్యక్తం అవుతుంది. అక్టోబర్ 21 తేదీన ఐదుఅడుగులు కుంగిన పిల్లరు తెల్లవారే వరకు ఆరు అడుగులవరకు కుంగింది. ఇలా రోజురోజుకు కుంగిపోతూనే వుంది. గోదావరినదిలో ఉప్పొంగే ప్రవాహాలను తట్టుకొని నిలబడే బీమ్‌లు, యాంకర్లు అదనపు మద్దతు కలిగించే సెకంట్ పైలింగ్ సరిగా నిర్మించకపోవడంతో ప్రాజెక్టు



పునాదులు లోపభూయిష్టంగా మారినట్లు నిర్మాణరంగం నిపుణులు భావిస్తున్నారు. బ్యారేజి పునాది పరిమియబుల్ (కప్ప చర్మం వలే ద్రవాలను అనుమతించురీతిలో) నిర్మాణం చేశారు. దీని కోసం ఎగువ ప్రవాహంలో దిగువ ప్రవాహంలో చేపట్టాల్సిన సాంకేతిక జాగ్రత్తలు తీసుకోలేదని ఈ కారణంగానే ఇసుక కొట్టుకొనిపోయి పీయర్స్ పగుళ్లుపడి ధ్వంసం అయినాయని నిపుణుల అభిప్రాయపడుతున్నారు. 20వ పిల్లరు స్ట్రక్చర్ డెక్ భాగాలుగా విడిపోతున్నట్లు తెలుస్తోంది. ఇనుప రాడ్లు సపోర్టు వేయకపోతే ఈపాటికి పీయర్ కూలిపోయి వుండేది. పీయర్ పొడుగున భారీ పగుళ్లుఏర్పడటంతో అక్కడ ఉన్న స్ట్రక్చర్ అంతాకూడా వీడిపోతుందని ఎప్పుడు ఏమవుతుందో అనే ఆందోళనలో ఇంజనీర్లు ఉన్నట్లు సమాచారం.15 నుంచి 22 పియర్స్ వరకు క్రస్ట్‌గేట్లు కూడా దెబ్బతినే అవకాశాలున్నాయని నిపుణులు భావిస్తున్నారు. గోదావరిలో 1.60 కిలోమీటర్ వెడల్పుఉన్న ప్రదేశంలో బ్యారేజి నిర్మాణం ఎంపిక చేసుకోవాల్సివుండాల్సింది అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత బ్యారేజి కట్టడం కంటే ఐదు వందల మీటర్ల ఎగువ లేదా దిగువన స్థలఎంపిక చేసి వుంటే ఇలాంటి సమస్యలు తలెత్తకపోయే అవకాశం వుండేదని కొంత మంది నిపుణులు వాదిస్తున్నారు. ప్రాజెక్టు వ్యయ నియంత్రణ కోసం చేసిన ప్రయత్నం పూర్తిగా ప్రాజెక్టు అస్థిత్వంపై ప్రభావం చూపింది. వ్యయ నియంత్రణ వేగంగా పనులు జరుపాలనే ఆతురత వల్ల ఇపుడు పెద్ద ఎత్తునఖర్చు చేస్తేకాని అది పునరుద్దరణకు వీలుకాని పరిస్థితి నెలకొంది.సిడబ్ల్యుసి అధికారుల సమక్షంలో పీలర్లు తొలగించి కొత్తవాటిని మళ్ళీ వేయాల్సి వుంటుంది. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ,అన్నారం, సుందిళ్ల బ్యారేజిల పనులు అన్ని దాదాపు ఒకేరీతిలో చేశారు. అందుకే గత వర్షాకాలం కన్నెపల్లి పంపుహౌజ్ ఘటన కూడా ఇంజనీరింగ్ వైఫల్యాలకారణంగా జరిగాయి. కనెన్నపల్లి పంపుహౌజ్ పియర్స్ పంపుహౌజ్ గోడలు కౌంటర్‌పోర్డుడిజైన్ చేయడం కూడా గోడలు కూలిపోయాయి,కన్నెపల్లి పంప్‌హౌజ్ స్తంబాలు,గోడలు ఒకశిలరూపంలో మోనోలోథికల్‌గా కట్టలేదు. పీయర్స్ విడిగాగోడలు విడిగా కట్టినారు. గోదావరి నదిలోపల ఒర్రెలతో డొల్లగా ఏర్పడటం కూడా సహజంగా అక్కడ ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. బొగ్గుగనులు పరిసర ప్రాంతాల్లో వ్యాపించి వుండటంతో భూమిపొరల్లో కదలిక కూడా తరుచుగా జరిగే అవకాశం వుంటుంది.గోదావరి ఉత్తర దిశగా ప్రయాణం చేస్తూ ప్రవాహ దిశను మార్చుకొని తూర్పుకు తిరగడం కూడా నీటిప్రవాహవేగం అక్కడ అధికంగా వుంటుంది. ఈ అంశాలపై సాంకేతిక నిపుణులు సరైన నిర్ణయం తీసుకోకపోవడం ఎంతలోతులో పిల్లర్లు వేయాలనే విషయంలో సరైన అంచనా వేయలేదని విమర్శలు వెల్లువెత్తున్నాయి. ప్రాజెక్టుకోసం తొలిదశ పనులు చేపడుతున్న సమయంలోనే మహారాష్ట్ర పోచంపల్లి వైపున భారీసైజులో ఒర్రె(గుంత) ఉందని దీనివల్ల బ్యారేజి నిర్మాణంకు ఆటంకం ఏర్పడుతుందని స్థానికులు ఇంజనీర్లకు తెలిపారు.స్థానికుల మాటను పెడచెవిన పెట్టారు. దీనితో అక్కడ చేపట్టిన నాల్గవబ్లాక్‌లో 11 పిల్లర్ వద్ద సమస్య ఎదురైంది.ఇంజనీర్లు ఆ సమస్య పరిష్కరించారని భావించారు కానీ నాల్గవ బ్లాక్ నుంచి ఏడవ బ్లాక్‌వరకు భూమిపొరల కింది ఈ సమస్యవుంటుందేమో అనే ఆలోచన చేయలేకపోయారు.వరద ప్రవాహం వేగంతో నీరు ఒరుసుకుపోయి పక్కన వున్న ప్రాంతాలు ఒర్రెలుగా డొల్లలుగామారి వుండవచ్చని అక్కడి స్థానికప్రజలు అంటున్నారు. అలాగే వరద ప్రవాహం కారణంగా పిల్లరు పిల్లరు కింద భాగంలో ఉన్న బెడ్ ఇతర నిర్మాణాలకు సంబంధించిన కాంక్రీట్ దెబ్బతినడంతో 20పియర్‌తోపాటు దాని పక్కనున్న పిల్లర్లు కుంగిపోయే అవకాశం ఏర్పడింది. 1847లో సర్‌ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించి 1852లో ధవళేశ్వరం ప్రాజెక్టు పూర్తిచేశారు.130 ఏళ్ల వరకు ఎలాంటి చిన్న లోపాలు ఆ నిర్మాణంలో తలెత్తలేదు. ప్రకాశం బ్యారేజి 1954లో నిర్మించారు అది కూడా పెద్దగా సమస్యలు రాలేదు. కానీ ప్రపంచ రికార్డులు కైవసం చేసుకున్న మేడిగడ్డ కరిమింగి వెలగపండుగా మారింది. నిజామ్‌సాగర్ ప్రాజెక్టు 1923 మొదలు పెట్టి 1931లో పూర్తి చేసిన నిజామ్‌సాగర్ ప్రాజెక్టు డ్యామ్ నేటి సేఫ్టి విషయంలో ఎవరికి అనుమానం లేదు.మేడిగడ్డబ్యారేజీ కుంగుబాటుకునిర్మాణ లోపాలతోపాటు భూభౌగోళిక అంతర్గస్వరూపంలో ఉన్నవైరుధ్యాలు కారణమంటూ భారతప్రభుత్వడ్యామ్ సేఫ్టీ అథారిటి నివేదిక వెల్లడించింది. గత నెల 21తేదీన మేడిగడ్డ బ్యారేజి కుంగిపోవడంతో భారతప్రభుత్వ జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్‌సేఫ్టీ అథారిటి కమిటీ గతనెల 24, 25తేదీలలో మేడిగడ్డ లక్ష్మీబ్యారేజిని సందర్శించింది. ఎన్‌డిఎస్‌ఏ 20అంశాలకు సంబంధించినదస్తావేజులు రాష్ట్రప్రభుత్వంనుకోరగా 11 అంశాల దస్తావేజులుఇచ్చింది.బ్యారేజ్ నిర్మాణానికి అవసరమైన భౌగోళికపరీక్షలు చేయకుండా,ప్రణాళిక రూపకల్పన సరైనరీతిలో చేయకపోవడంతోనే కుంగుబాటుకు కారణమంటూ ఎన్‌డిఎస్‌ఏ నివేదిక రూపొందించింది.బ్యారేజి పునాదికింద ఉన్న ఇసుక కొట్టుకుపోవడం వల్ల పియర్స్‌సపోర్టు బలహీనపడింది. బ్యారేజీలోడ్‌వలన ఎగువన వున్న మెల్‌సెకాంట్ ఫైల్ ఫిమేల్ సెకాంట్‌ఫైల్‌ను పట్టుకోవడంలో వైఫల్యం చెందడం జరిగింది. 2019లోబ్యారేజిని ప్రారంభించినప్పటి నుంచి డ్యామ్ నిర్వహాకులు సిమెంట్‌కాంక్రీట్ దిమ్మెలను లాంచింగ్‌అప్రాన్‌లను సరిగా పరిశీలించలేదు,మోయింటెనెన్స్ కూడా చేపట్టలేదు.నిర్వాహకుల నిర్లక్ష్యంవలన బ్యారేజి బలహీనపడింది.తెలంగాణఅధికారులు నేషనల్‌డ్యామ్ అథారిటీసూచనలు పెడచెవినపెట్టారు.●

# మరాఠా రగడ..

మహారాష్ట్ర

ఎ.వి.వి ప్రసాద్

మరాఠాల రిజర్వేషన్ ఉద్యమం మళ్లీ మరుగుతోంది. వారు ఆందోళనలు చేసిన ప్రతిసారి అధికారంలో ఉన్న పార్టీ ఏవో కొన్ని హామీలు ఇవ్వడం, తర్వాత విస్మరించడంతో ఈ ఉద్యమం తిరిగి అలజడి సృష్టిస్తోంది. గతవారం రోజులుగా ఆందోళనకారులు పలు ప్రాంతాలలో విధ్వంస కాండకు పాల్పడడంతో ఈసారి మరింత ఉద్రిక్తతలకు కారణమవుతోంది. బీడ్‌జిల్లా, ఛత్రపతి శంభాజీ జిల్లా, ఇంకా మరి కొన్ని ప్రాంతాలలో ఆందోళనకారు గతవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు సృష్టించారు. ప్రజారవాణా సౌకర్యాలకు తీవ్ర అంతరాయం కలగడమేగాక, కొన్ని చోట్ల జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. మరాఠాల ప్రత్యేక కోటా డిమాండ్ సాధ్యమా? కాదా? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన ప్రభుత్వం ఏవో తాత్కాలిక చర్యలను సూచిస్తుంటడంతో ఆందోళనలు పెరుగుతున్నాయిగాని తగ్గే సూచనలు కనిపించడంలేదు. గతంలో కూడా ఇదే విధమైన ఆందోళనలు జరగడం, అప్పటికి ఏవో తాత్కాలిక చర్యలకు ప్రభుత్వం ప్రయత్నించడంతో ఆందోళనలు పునరావృతమవుతూనే ఉన్నాయి. మరాఠాలకు రిజర్వేషన్లు అక్టోబరు 24 నుంచి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమ నేతలు ప్రభుత్వానికి 40 రోజుల డెడ్‌లైన్ పెట్టడంతో పదిరోజులుగా అయిదారు జిల్లాల్లో ఆందోళనలు చెలరేగాయి. ముజల్‌గావ్‌లోని ఎన్సీపి ఎమ్మెల్యేలు ప్రకాష్ సోలంకి,సందీప్ క్షీరసాగర్ ఇళ్లకు ఆందోళనకారులు నిప్పుపెట్టడంతో ఆందోళన మళ్లీ హింసాత్మకంగా మారింది. తర్వాత గంగాపూర్‌లో బిజెపి ఎమ్మెల్యే ప్రశాంత్ బంబ్ కార్యాలయాన్ని ఆందోళనకారులు ధ్వంసం చేశారు. ఇలా ఉద్యమం హింసాత్మకం కావడంతో దానిని అణచివేయడానికి పభుత్వం కూడా భారీగానే అరెస్టులు చేయించింది. దానితో ఆందోళనకారులు మరింత రెచ్చిపోవడంతో కొత్తప్రాంతాలకు కూడా గతవారం ఆందోళనలు విస్తరించాయి. కోటా డిమాండ్‌కు మద్దతుగా సిఎం షిండే వర్గానికి నాసిక్, హింగోలి ఎంపిలు హేమంత్ గాడ్సే,హేమంత్ పాటిల్ తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. ఉద్యమ సారధి అయిన మనోజ్ జరంగె–పాటిల్ అక్టోబర్ 25 నుంచి జాల్నా జిల్లాలోని అంతర్వలి సరటి గ్రామంలో ఆమరణ దీక్ష ప్రారంభించడంతో వాతావరణం మరింత వేడెక్కింది. బంద్‌లు జరుగుతున్నాయి. ప్రజాప్రతినిధుల వాహనాలకు నిప్పుపెడుతున్నారు, ఇళ్లపై దాడులు చేస్తున్నారు. హైవేలపై ఆటంకాలు సృష్టిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ అలజడికి కారణమవుతున్నారు. అయితే వారి ఆందోళనలకు తగిన సమాధానమే లభించడం లేదు. కోటా అంశం తేలే వరకు తాను దీక్ష విరమించబోనని జరంగే చెప్పారు కానీ, ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం నిర్వహించి కొన్ని ప్రతిపాదనలు చేయడంతో మళ్లీమెత్తబడ్డారు. రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో క్యురేటివ్ పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధంగా ఉందని సిఎం షిండే ప్రకటించినా, జరంగే దీక్షను కొనసాగించారు. మరాఠా సామాజికవర్గానికి రిజర్వేషన్లు వర్తించేలా ‘కున్బీ’ (వ్యవసాయ)సర్టిఫికెట్లు ఇస్తామని సిఎం షిండే చేసిన ప్రకటన మరాఠాలకు సంతృప్తిని కలిగించకపోవడంతో ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే గత శుక్రవారం రాత్రి జరంగే దీక్ష విరమించినట్లుగా వార్తలు వినిపించాయిగాని కోటా ఆందోళన కమిటీ నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో పరిస్థితి మరింత గందరగోళంగా మారింది. కున్బీ సర్టిఫికెట్లు ఇవ్వడం వల్ల మరాఠాలకు లాభమా, నష్టమా? అనే సందిగ్ధంలో వారు ప్రస్తుతం కనిపిస్తున్నారు. వారిని కున్బీ (వ్యవసాయదారులు)లుగా పరిగణించి, ఆ ప్రయోజనాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి సందేప్ షిండే కమిటీ నివేదిక కూడా పేర్కొంది. దానిపై ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి గతవారం చర్చించింది. ఆ నివేదికకు గత మంగళవారం(31 అక్టోబరు) ప్రభుత్వం ఆమోదం తెలిపి కున్బీ సర్టిఫికెట్ల జారీ గురించి అధికారికంగా ప్రకటించింది. రిజర్వేషన్లపై గతంలో చేసిన చట్టాన్ని 2021లో సుప్రీంకోర్టు కొట్టివేసింది. దానితో మరాఠా కమ్యూనిటీ ప్రజలకు ప్రభుత్వం కున్బీ సర్టిఫికెట్లు ఇవ్వాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి చట్టాన్ని చేయాలని కూడా వారు డిమాండ్ చేస్తున్నారు. మరాఠాలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నందున, రాష్ట్రమంతా వర్తించేలా రిజర్వేషన్లు ప్రకటించాలని ఉద్యమ నేత జరంగే డిమాండ్ చేయడంతో ప్రభుత్వానికి ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. హింసకు పాల్పడకుండా శాంతియుత చర్చలకు వస్తే సమస్య త్వరగా పరిష్కారమవుతుందంటూ సిఎం షిండే గత వారాంతంలో ప్రకటన చేయడంతో చర్చలకు రావడం కోసం జరంగే తాత్కాలికంగా దీక్ష విరమించినట్లు చెబుతున్నారు. మరి కొంత వ్యవధి ఇవ్వాలని షిండే సూచనను జరంగే తిరస్కరిస్తూ తమతో తక్షణమే చర్యలు జరపాలని డిమాండ్ చేశారు.ఏదిఏమైనా, రిజర్వేషన్ల ఆందోళనకు షిండే ప్రభుత్వం ముగింపు పలకవలసి ఉంది. ఈ ఆందోళనలను తమకు అనుకూలంగా ఉపయోగించుకొనడానికి కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నట్లుగా కూడా కనిపిస్తోంది. ప్రస్తుతం రిజర్వేషన్లలో మరాఠాలకు భాగం ఇస్తారా, లేక ప్రత్యేకంగా ఇవ్వడానికి కేంద్రం నుంచి అనుమతులు కోరుతారా, అందుకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందా? అన్నది తేలవలసి ఉంది. మరాఠాలు రాజకీయంగా బలం కలిగినవారే కావడంతో ఉద్యమం వల్ల మరింత నష్టం జరగకుండా సరైన పరిష్కారాన్ని కనుగొనవలసి ఉంది. జరంగే ఇచ్చిన రెండు నెలల గడువు పూర్తయ్యేదాక ఆగకుండా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి. ●



మనోజ్ జరంగే

# మరో ప్రాంతీయ యుద్ధం!

పాలస్తీనా

గన్ని మోహన్

నెలరోజులుగా అతి దారుణమైన రక్తపాతం. పదివేలు దాటిన మృతులు, వేలకొద్దీ నిరాశ్రయులు, అసంఖ్యాకంగా ధ్వంసమైన ఇళ్లు, కనీసం రొట్టెముక్క దొరకని ఊహకందని సంక్షోభం. గాయపడి రక్తాలు కారుతూ రోదిస్తున్న వారిని కనీసం పలకరించే నాథులు లేరు. ఎందుకంటే అందరిదీ అదే పరిస్థితి.సాయం అందదు. ఒకవేళ ఏదేశమైనా సాయం చేయడానికి ముందుకు వస్తే దానికి దారిలోనే అడ్డగింత. హెలికాప్టర్లలోంచి జారవిడుస్తున్న ఆహార పదార్థాలు ఏ కలుగుల్లోకి జారిపోతున్నాయో తెలియదు. కాలి సత్తువ కొద్దీ పరుగుపెడుతూ పక్క దేశాలకు పారిపోతున్న శరణార్థులే ఎక్కడ చూసినా కనిపిస్తున్నారు. నేటి గాజా పరిస్థితి ఇది. గాజాలోని హమాస్ మిలిటెంట్లు గతనెల ఏడవ తేదీన ఇజ్రాయెల్‌పై దాడి జరిపి ఎటువంటి తప్పు చేశారో, ఇప్పుడు నిత్యం వారిపై దాడులు జరుపుతూ ఇజ్రాయెల్ అంతకు పదిరెట్లు ఎక్కువ తప్పులు చేస్తోంది. హమాస్ అప్పుడు ఎందుకు దాడి జరిపిందో, ఆ తర్వాత ఇజ్రాయెల్ ఎందుకు దాడులు కొనసాగిస్తున్నదో గాని కొన్ని వేలమంది సాధారణ పౌరులు మృత్యువాత పడుతున్నారు. కొన్ని లక్షల మంది నిరాశ్రయులై శరణార్థులవుతున్నారు. ఆ రెండు ప్రాంతాలు జరుపుతున్న యుద్ధం మరో ప్రపంచ సమరానికి దారి తీస్తున్నదా? అనే సందేహం కూడా కలుగుతోంది. అమెరికా, బ్రిటన్ అధినేతలు వచ్చివెళ్లినా ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ హితబోధ చేసినా ఇజ్రాయెల్‌కు చీమకుట్టినట్లయినా లేకపోవడమే ఆశ్చర్యం కలిగించే విషయం. పాలస్తీనా పౌరుల రక్షణకు ప్రాధాన్యమివ్వాలనీ, మానవతాసాయం అందించేందుకు వీలుగా తాత్కాలిక కాల్పుల విరమణ పాటించాలనీ అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ గత శుక్రవారం ఇజ్రాయెల్‌ను సందర్శించి ఇచ్చిన సలహాను కూడా ప్రధాని నెతన్యాహు తిరస్కరించడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతున్నదనే అనిపిస్తుంది. ‘ప్రాంతీయ యుద్ధం’ అనే మాట ఎక్కువగా ప్రచారం లోకి రావడాన్ని చూస్తే వచ్చే కొద్దిరోజులలో పరిస్థితి మరింత క్షీణించే అవకాశం కూడా కనిపిస్తోంది. లెబనాన్‌కు చెందిన షియా మిలిటెంట్ సంస్థ ‘హెజ్బుల్లా’ అధినేత అయిన హసన్ నస్రల్లా రెండు రోజుల క్రితం చేసిన ఓ హెచ్చరికల శాంతివాదులందరిలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇజ్రాయెల్‌పై తొలుత దాడి చేసిన హమాస్‌ను ఆయన ప్రశంసిస్తూ ‘ఇజ్రాయెల్‌పై జరిగే పవిత్ర యుద్ధంలో త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన చేసిన ప్రకటన అందరిని కలవరపెడుతోంది. నస్రల్లా ఈ ప్రకటనను అజ్ఞాతం నుండే చేయడం గమనించవలసిన అంశం. హెజ్బుల్లానే కాదు, మరికొన్ని మిలిటెంట్ సంస్థలు కూడా హమాస్‌కు మద్దతు ఇస్తున్నాయి. అమెరికా, బ్రిటన్‌లు ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తున్నా, ప్రాణనష్టం పెరిగిపోతుండడంతో మళ్లీ కొంత తటస్థంగా కనిపిస్తున్నాయి. కాల్పుల విరమణ పాటించాలని బైడెన్ ఇజ్రాయిల్‌కు సూచిస్తున్నది అందుకే. ఈ యుద్ధాన్ని తమకు అనుకూలంగా మలచుకొనడానికి ఇజ్రాయెల్ ఎంతగా ప్రయత్నిస్తున్నదో, తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికి ఇజ్రాయెల్ అనుకూల దేశాలు కూడా ప్రయత్నిస్తున్నాయి. పాలస్తీనా ప్రాంతాన్ని ఇజ్రాయెల్ కబంధహస్తాల నుంచి విడిపించడానికి కొన్ని దేశాలు ప్రయత్నిస్తుండగా, ఇదే అదనుగా పాలస్తీనాను పూర్తిగా ఇజ్రాయెల్‌లో విలీనం చేయడానికి మరికొన్ని దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఇజ్రాయెల్ వ్యతిరేక ప్రదర్శనలతో టర్కీ, ఇరాన్, యెమెన్, పాకిస్థాన్, మలేసియా హోరెత్తిపోతున్నాయి. హమాస్ మిలిటెంట్లు ఉగ్రవాదులు కాదనీ, వారు స్వాతంత్ర్య యోధులనీ టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ ప్రశంసించడాన్ని బట్టి హమాస్‌కు పెరుగుతున్న మద్దతు విశదమవుతుంది. పాలస్తీనా, ఇజ్రాయెల్‌ను వేర్వేరు దేశాలుగా పరిగణించాలని హమాస్ అనుకూల దేశాలు చెబుతుంటే, ఇజ్రాయెల్‌లో పాలస్తీనా అంతర్భాగమనీ, అందువల్ల గాజా ప్రాంతంలోని హమాస్ మిలిటెంట్లు కూడా ఇజ్రాయెల్ ఆధిపత్యం కిందే ఉండాలనీ కొన్ని దేశాలు పేర్కొంటున్నాయి. ఇలా రెండు పక్షాలుగా చీలిపోవడంతో ఈ రెండు పక్షాల నుంచి కొన్ని సేనలు పరస్పరం దాడులు చేయడంతో హమాస్ ఇజ్రాయెల్ సమరం ఒక ‘ప్రాంతీయ యుద్ధం’గా మారే సూచనలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మరో వారం రోజులలోగా ఇజ్రాయెల్ కాల్పుల విరమణ పాటించకపోతే, ఆ తర్వాత జరిగే పరిణామాలను ఎవరూ ఆపలేరని లెబనాన్ ఇప్పటికే హెచ్చరించింది. అదే దారిలో మరికొన్ని దేశాలు కూడా కనిపిస్తున్నాయి. శరణార్థులు వెల్లువతో ఇరుగు పొరుగు దేశాలలో కూడా ఆందోళనకరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా లెబనాన్, ఈజిప్ట్‌లో ఆస్పత్రులన్నీ పాలస్తీనా శరణార్థులతో నిండిపోతున్నాయి. దానితో స్థానిక ప్రజలకు సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. విదేశీ పాస్‌పోర్టులున్న వారు నేరుగా ఈజిప్ట్‌లోకి ప్రవేశిస్తుంటే మరికొంత మంది అక్రమంగా కూడా చొరబడుతున్నారు. వారిని మానవతా దృక్పథంతో నిలువరించలేని పరిస్థితి. ఇరాన్, యెమెన్‌లోకి కూడా పెద్ద సంఖ్యలోనే శరణార్థులు చేరుతున్నట్లు తెలుస్తోంది. కొందరిని బలవంతంగా పంపిస్తుండగా, మరికొందరు పారిపోతున్నారు. ఇలా పాలస్తీనాలోని చాలా ప్రాంతాలు నిర్మానుష్యంగా కొన్ని చోట్ల, శవాల గుట్టలతో కొన్ని చోట్ల కనిపిస్తున్నాయి. హమాస్, ఇజ్రాయెల్ సమరాన్ని అడ్డుకోవడమే ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్యసమితి తక్షణకర్తవ్యం. ఇకనైనా సిసలైన శాంతియత్నాలు జరగాలి, మరింత ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా నిలువరించాలి. ఈ యుద్ధం ప్రాంతీయ సమరంగా మారకుండా అగ్రరాజ్యాలు ప్రయత్నించాలి. ●




గాజా హింసకాండ

# రాజకీయ మార్పు దిశగా మధ్యప్రదేశ్!

ఐ.వి. మురళీకృష్ణ శర్మ

దేశంలో ఆరు నెలల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు నవంబర్ నెలలో నిర్వహించనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను సెమీఫైనల్‌గా భావిస్తున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఐదురాష్ట్రాల్లో మధ్యప్రదేశ్‌లో అధికంగా 230స్థానాలు ఉండడంతో ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై దేశవ్యాప్తంగా ప్రత్యేకదృష్టి ఉంది. ఇక్కడ ముఖాముఖిగా తలపడుతున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలలో గెలిచినవారికి ఈ ఎన్నికలు లోక్‌సభ ఎన్నికల్లో ఉత్సాహానివ్వడం ఖాయం. రాష్ట్రంలో 16 సంవత్సరాలుగా బిజెపి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వాన్ని గద్దెదింపడానికి కాంగ్రెస్ శాయశక్తులా కృషి చేస్తోంది. అనేక ఉచిత హామీలతో ఈ రెండు పార్టీలు హోరాహోరీగా తలపడుతుండగా కాంగ్రెస్‌వైపు మొగ్గుఉన్నట్టు పీపుల్స్‌పల్స్ క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలో తేలింది. మధ్యప్రదేశ్‌లో 2003 నుండి (15 నెలలు మినహా) బిజెపి ప్రభుత్వం కొనసాగుతోంది. 2005లో ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన శివరాజ్‌సింగ్‌చౌహాన్ ఆధ్వర్యంలో 2008, 2013లో వరుసగా అధికారంలోకి వచ్చిన బిజెపి 2018లో 108 స్థానాలు సాధించి మెజార్టీకి ఎనిమిదిసీట్ల దూరంలో ఆగిపోయింది. ఆ ఎన్నికల్లో 114 స్థానాలు సాధించిన కాంగ్రెస్ బిఎస్పీ సాయంతో కమల్‌నాథ్ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. యువనేత జ్యోతిరాదిత్యసింధియా తిరుగుబాటు చేయడంతో 15నెలల వ్యవధిలో 2020లో కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలింది.శివరాజ్‌సింగ్ చౌహాన్ నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యారు.ప్రస్తుతం మూడు సంవత్సరాల చౌహాన్‌పాలన తర్వాత నవంబర్ 17న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలు అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయ్యాయి. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి వ్యూహాలు కొంత గందరగోళంగా ఉన్నాయి. గత మూడు పర్యాయాలు ‘మామ’గా ముద్దుగా పిల్చుకునే చౌహాన్ నేతృత్వంలో ఎన్నికలకువెళ్లిన ఆ పార్టీ ఇప్పుడు ఆయనను పక్కకుపెడుతున్నట్లు సంకేతాలున్నాయి.దీంతో ఆయన పార్టీ అసమ్మతి నేతలతో ఇంట,కాంగ్రెస్‌తోబయట ఇలా రెండు విధాలా పోరాడాల్సివస్తోంది. 16 సంవత్సరాలుగా చౌహాన్ సిఎంగా పని చేయడంతో ప్రభుత్వవ్యతిరేకత ఏర్పడిందని,ముఖ్యమంత్రి అభ్యర్థి మార్పుతో ఈఎన్నికల్లో గట్టెక్కవచ్చని బిజెపి అధిష్టానం వ్యూహాలు రచిస్తోంది. రాష్ట్ర ఎన్నికలపై వస్తున్న పలుసర్వేల్లో ముఖ్యమంత్రి చౌహాన్ పాలనపై 40శాతంమంది సంతృప్తి వ్యక్తం చేయగా, ఆయనకు వ్యతిరేకంగా దాదాపు 35 శాతంపైగా ఉండడంతో ప్రమాదఘంటికలను గుర్తించిన బిజెపి చౌహాన్‌కు ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తోంది. 2018ఎన్నికల సమయంలో చౌహాన్ ఒక్కరి నేతృత్వంలోని ‘జన ఆశీర్వాద్’యాత్ర నిర్వహించగా ఈసారిఆయనతో సమాంతరంగా ఇతర నేతలతో ఆధ్వర్యంలో కూడా ఐదు యాత్రలు సాగుతున్నాయి.రాష్ట్ర పార్టీ ప్రమేయం లేకుండా అభ్యర్థుల ఎంపికతోపాటు ఎన్నికలనిర్వహణ బాధ్యతలను కూడా పార్టీ కేంద్రమే భుజాన వేసుకుంది. సిఎం చౌహాన్‌పై నమ్మకం సన్నగిల్లిన పార్టీ నరేంద్ర సింగ్ తోమర్, ఫగ్గన్‌సింగ్ కులస్తే, ప్రహ్లాద్ పాటిల్ మొదలగు కేంద్ర మంత్రులతోపాటు ఎనిమిది మంది జాతీయ నేతలను పార్టీఎన్నికల బరిలోకి దింపింది.దీంతో ప్రముఖులు పోటీచేస్తున్న స్థానాలతోపాటు చుట్టుపక్కల నియోజకవర్గాల్లో కూడా ప్రభావం ఉంటుందని పార్టీ నమ్ముతోంది. అంతేకాక చౌహాన్ మాత్రమేకాకుండా పార్టీకి ఇతర ప్రత్యామ్నాయాలు ఉన్నాయనే సంకేతాలు ఇవ్వడానికి బిజెపిప్రయత్నిస్తోంది.ముఖ్యమంత్రి ఎవరనేది కాకుండా ప్రధాని మోడీనిచూసి బిజెపికి ఓటు వేయమని ఆ పార్టీ పెద్దఎత్తున ప్రచారం చేస్తోంది. ‘మధ్యప్రదేశ్‌కే మన్‌మే మోడీ’ నినాదాన్ని పెద్దఎత్తున ప్రజల మధ్యకు తీసుకెళ్తోంది. మోడీ చరిష్మాపై పార్టీ ఎంత ఆధారపడిందంటే ఆయన గత ఆరునెలల్లో ఏడు పర్యాయాలు రాష్ట్రంలో పర్యటించారు. ఇలాంటి ప్రయోగమే చేసి కర్ణాటక ఎన్నికల్లో విఫలమైన బిజెపి మళ్లీ ఇక్కడ ఇదే ప్రయత్నంచేస్తోంది. అయితే ఇక్కడ ఒక బేధం ఏమిటంటే కర్ణాటకలో బిజెపి సీనియర్ నేత యడ్యూరప్ప ఎన్నికల ప్రచారంలో అంటీముట్టనట్టు ఉన్నారు. ఇక్కడ ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై ఎన్నివార్తలొస్తున్నా శివరాజ్ సింగ్ చౌహాన్‌మాత్రం తన పనితాను చేసుకుంటూ చెమటోడుస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత సాకుతో బిజెపి అధిష్టానం తనకు వ్యతిరేకంగా చర్యలు చేపడుతుందని పసిగట్టిన శివరాజ్‌సింగ్ చౌహాన్ వాతావరణాన్ని



పరోక్షంగా తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. చౌహాన్ ప్రభావాన్ని తగ్గించాలని పార్టీ కేంద్ర నాయకత్వం భావిస్తున్నా అది పూర్తిగా విజయవంతం కావడం లేదు. ‘నేను లేకపోతే నాలాంటి వారు మీకు దొరకరు’ అంటూ చౌహాన్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో దుమారంలేపాయి.‘లాడ్లీ బెహన్ యోజన’ పథకం ద్వారా మహిళల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న చౌహాన్ రాబోయే ఎన్నికల్లో తమను బిజెపి అధిష్టానం విస్మరించే సాహసం చేయదనే విశ్వాసంతో ఉన్నారు. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కులగణన అంశాన్ని తెరపైకితేవడంతో ఒబిసిలో కిరార్ సామాజిక వర్గానికి చెందిన తనను పార్టీ ముట్టుకోదనే ధీమాతో చౌహాన్ ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత, ముఖ్యమంత్రి అభ్యర్థి మార్పు అంశాలపై బిజెపిలో అంతర్గత చర్చ జరుగుతున్నా, పార్టీమాత్రం అదేమీ లేదని కొట్టిపారేస్తుంది.ప్రభుత్వ వ్యతిరేకతతో సిఎం అభ్యర్థిని మారుస్తారంటే ప్రభుత్వంలోని 33 మంత్రుల్లో 24 మందికి తిరిగి టికెట్లు ఎందుకిస్తారని బిజెపి సమర్థించుకునేందుకు ప్రయత్నిస్తోంది. ప్రభుత్వ పథకాలు, చౌహాన్‌కు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సత్సంబంధాలు ఆయనకు అనుకూలంగా ఉంటాయని చౌహాన్ వర్గంచెబుతోంది. సిఎం చౌహాన్ నేతృత్వంపై బిజెపి పునరాలోచనలో పడిందంటే ఆ పార్టీ ఓటమిని ఒప్పుకున్నట్టేనని, కాంగ్రెస్ నైతికంగా విజయం సాధించినట్టే అని ఆపార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.కాంగ్రెస్ వస్తుంది. సంతోషం తెస్తుంది అనే నినాదంతో ఆ పార్టీ ముందుకెళ్తోంది.గతంలో గ్రూపులకు నిలయమైన కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్,మాజీ సిఎం కమల్‌నాథ్ కలిసికట్టుగా సాగుతుండడం పార్టీకి కలిసొచ్చే అంశం. కమల్‌నాథ్ ప్రభుత్వాన్ని పడగొట్టడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఎమ్మెల్యేలు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరడంతో ఆపార్టీలో ఉత్సాహాన్ని నింపింది. ఈ పరిణామాలు రాష్ట్రంలో కాంగ్రెస్‌పై చేయి సాధించేలా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలు, రైతుల ఓట్లే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తోంది. కమల్‌నాథ్ ఒబిసిలపైనే ఆధారపడ్డారనే ప్రచారం నేపథ్యంలో కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో 27శాతం ఒబిసి రిజర్వేషన్లను ప్రకటించింది. ప్రభుత్వఉద్యోగులను ఆకట్టుకునేందుకు పాత పింఛన్ పథకాన్ని వర్తింపచేస్తామని కాంగ్రెస్‌హామీ ఇచ్చింది. జర్నలిస్టులకు నెలకు రూ.25వేల గౌరవ వేతనంతో పాటు మెట్రోనగరాల్లో ఇల్లు కట్టిస్తామని ప్రకటించింది. యువతకు నిరుద్యోగ భృతిని రూ. 1500 నుండి రూ.3000 వరకు అందిస్తామని కాంగ్రెస్ హామీఇచ్చింది. 2020లో జ్యోతిరాధిత్య సింధియా పార్టీ ఫిరాయింపు వ్యవహారంతో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయాక, ఆగిపోయిన ప్రభుత్వపథకాలను తిరిగి అందచేస్తామని కాంగ్రెస్ చెబుతోంది. పెండింగ్‌లో ఉన్న చేనేత లోన్‌ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చింది. బిజెపి ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీలపై అఘాయిత్యాలు, అవినీతిని ఎండగట్టేలా కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది.అయితే ఇక్కడ కర్ణాటక తరహాలో పర్సంటేజీల కమిషన్‌అంశానికి ఆదరణ లభించడం కష్టమే. రాష్ట్రంలోని 35 రిజర్వుడ్ స్థానాలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ప్రధాన దృష్టి పెట్టి ప్రచారంచేస్తూ ఎస్సీ,ఎస్టీఓట్లను రాబట్టేందుకు కృషి చేస్తున్నారు. బిజెపి ప్రభుత్వంపై ఏర్పడిన వ్యతిరేకతతోపాటు కాంగ్రెస్ ఆకర్షణీయమైన హామీలు ఆపార్టీ విజయానికి తోడ్పడేలాఉన్నాయి. కాంగ్రెస్ ‘నారీ సమ్మాన్ నిధి’ పేరుతోనెలకు రూ.1500 అందిస్తామని ప్రకటించింది. లాడ్లీబహెన్ యోజన కింద రాష్ట్రంలో ప్రస్తుతం 1.32 కోట్ల మహిళలకు అందుతున్న రూ.1250 నెలవారీ ఆర్థికసాయాన్ని క్రమంగా రూ. 3000లకు పెంచుతామని బిజెపి హామీఇచ్చింది.రూ. 500కే గ్యాస్‌సిలిండర్ అందచేస్తామనికాంగ్రెస్ చెబితే రూ.450కే ఇస్తామని బిజెపి ప్రకటించింది. బిజెపి ఆలయాల పునర్నిర్మాణం,సుందరీకరణ కోసం రూ.3000కోట్లు వెచ్చిస్తున్నట్లు చెబితే అందుకు పోటీగా మైనార్టీలకు అనుకూలం అనే ముద్రపోగొట్టుకోవడానికి కాంగ్రెస్ ‘నర్మద’ పరిక్రమ పరిషత్‌ను ఏర్పాటు చేస్తామనిహామీతో మెజార్టీ ఓట్లపై కూడా దృష్టి సారించింది. నర్మదానది కార్యక్రమంలో పాల్గొన్న ప్రియాంక గాంధీ జై నర్మద, జై బజరంగ్‌బలీ నినాదాలు చేశారు. కమల్‌నాథ్‌తోపాటు రాహుల్‌గాంధీ కూడా దేవాలయాల చుట్టూ తిరుగుతుండడం విశేషం. రెండు జాతీయ పార్టీలే కాకుండా ఆప్, బిఎస్పీ,ఎస్పీ కూడా బరిలోకి దిగుతున్నాయి. ఆప్‌నుండి ఇప్పటికే కేజ్రీవాల్, పంజాబ్ సిఎం భగవంత్ మాన్ ప్రచారం చేశారు. ఉచిత విద్య, వైద్యం, విద్యుత్ అందిస్తామని ఆప్‌ప్రకటించింది. 2018లో రెండుస్థానాలు గెలిచి కీలకపాత్ర పోషించిన బిఎస్పీ మరోమారు సత్తా చాటడానికి సిద్ధమవుతోంది.గతఎన్నికల్లో ఒక్కస్థానం సాధించిన సమాజ్ వాద్‌పార్టీ ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి ద్వారా బరిలోకి దిగాలని ఆశించినా కాంగ్రెస్ సహకరించకపోవడంతో ఎస్పీ ఆగ్రహంగాఉంది.నవంబర్ 17న జరిగే ఓటింగ్‌లో ప్రజలు ఎవరికి పట్టంకడుతారో డిసెంబర్ 2న వెలువడే ఫలితాలే తెలుస్తాయి.●

05-11Pg5exHMNWJQEo/p:Layout 1 1/1/02 1:14 PM Page 1



# ఎంత కాలమైనా పోరాడుతాం

## ఆయుధాలకు కొదవలేదు: ఇజ్రాయెల్‌ను రెచ్చగొడుతున్న హమాస్



**గాజా, నవంబరు 4:** గాజాపై ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చేలా తాము ఒత్తిడి తీసుకురాగలమని హమాస్ పేర్కొంది. తమ సరిపడా ఆయుధాలు ఉన్నాయని, ఎన్ని నెలలైనా యుద్ధం చేస్తామంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసింది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం ఇప్పుడప్పుడే ఆగేలా కన్పించడం లేదు. హమాస్ తమ వద్ద బందీలుగా ఉన్న వారందరినీ విడిచిపెట్టే వరకు గాజాపై దాడులు ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ తేల్చి చెప్పింది. అటు హమాస్ కూడా ఎంతకాలమైనా తాము పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ మరింత కవ్విస్తోంది. ఇజ్రాయెల్‌తో సుదీర్ఘకాలం యుద్ధం చేసేందుకు హమాస్ వద్ద సరిపడా ఆయుధాలున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హమాస్ ప్రతినిధులను ఉటంకిస్తూ రాయిటర్స్ కథనం వెల్లడించింది.

'కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చే ఇజ్రాయెల్ సైన్యంపై మేం ఒత్తిడి తీసుకురాగలం. సుదీర్ఘ కాలం యుద్ధంచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మా వద్ద సరిపడా ఆయుధాలు, క్షిపణులు, ఆహారం, ఔషధ నిల్వలు ఉన్నాయి. గాజా సిటీ భూగర్భ ప్రాంతాల్లో (టన్నెల్స్‌ను ఉద్దేశిస్తూ) మేం కొన్ని నెలలపాటు జీవించి ఉండగలం' అని ఇద్దరు హమాస్ ఆపరేటివ్స్ చెప్పినట్లు రాయిటర్స్ తమ కథనంలో వెల్లడించింది. 'మేం మా ఆయుధ సామర్థ్యాన్ని పెంచుకున్నాం. మా వద్ద 230 కి.మీ.లు దూసుకెళ్లే రాకెట్లు ఉన్నాయి' అని హమాస్ ప్రతినిథులు పేర్కొనట్లు సమాచారం.

గాజాలో పౌరుల మరణాలు పెరుగుతున్నాయని, దీంతో యుద్ధం ఆపేలా ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయంగా మరింత ఒత్తిడి పెరుగుతుందని హమాస్ అభిప్రాయపడుతోంది. అదే సమయంలో బందీల విడుదల కోసం తమ డిమాండ్లను హమాస్ మరోసారి వెల్లడించింది. పాలస్తీనా ఖైదీలను విడుదల చేస్తేనే తమ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడిచిపెడతామని హమాస్ స్పష్టంగా చెప్పినట్లు సదరు కథనం వెల్లడించింది.

**హమాస్‌కు 40 వేల మంది ఫైటర్లు**

ఇదిలా ఉండగా.. హమాస్‌సంస్థకు 40 వేల మంది ఫైటర్లు ఉన్నట్లు కొన్ని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. వీరంతా గాజాలో భూమికి 80 మీటర్ల లోతులో వందలాది కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న సొరంగాల్లో నక్కినట్లు తెలుస్తోంది. ఈ సొరంగాల నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. హమాస్ తాజా ప్రకటనపై ఇజ్రాయెల్ నుంచి ఇంకా స్పందన రాలేదు. గాజాలో కాల్పుల విరమణకు వచ్చే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ తేల్చి చెప్పేసింది. హమాస్‌ను భూస్థాపితం చేసేవరకు ఈ యుద్ధాన్ని ఆపబోమని చెబుతున్న ఇజ్రాయెల్.. గాజాలో మరిన్ని భీకర దాడులు కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా గాజాలో ఓ ప్రధాన ఆసుపత్రిపై రాకెట్లు ప్రయోగించగా.. అంబులెన్స్ వాహనశ్రేణి ధ్వంసమైంది. ఈ దాడిలో భారీ సంఖ్యలో రోగులు ప్రాణాలు కోల్పోయారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు ప్రకటించాయి.




## ఢిల్లీని కమ్మేసిన విషపూరిత పొగమంచు

### ట్రైనింగ్ సెషన్ రద్దు చేసుకున్న బంగ్లా క్రికెట్ జట్టు

**ఢిల్లీ, నవంబరు4 :** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యం కోరల మధ్య నలిగిపోతోంది. వరుసగా మూడోరోజు వాయు కాలుష్యం అతి తీవ్రస్థాయిలోనే ఉంది. శనివారం ఉదయం వాయునాణ్యత సూచి (ఏక్యూఐ) 504కి చేరింది అయితే, జహంగీర్‌పురి ప్రాంతంలో ఈ సూచీ 702,సోనయా విహార్‌లో 618కి పడిపోవడం పరిస్థితి తీవ్రతను వెల్లడిస్తోంది. విషపూరిత పొగమంచు దేశ రాజధానిని కమ్మేసింది. ఈ పరిస్థితుల మధ్య ఆటగాళ్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు ట్రైనింగ్ సేషన్‌రద్దు చేసుకుంది. ఢిల్లీలో విషవాయువుల గాఢత ప్రపంచ సంస్థ పరిమితుల కంటే 80రెట్లు ఎక్కువగా ఉండటంతో వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యం కారణంగా దిల్లీలో దగ్గు, జలుబు, గొంతు ఇన్ఫెక్షన్లు, కంటి దురదతో ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగంది. ఈ సీజనులో ఇలా కాలుష్య తీవ్రత పెరగడం ఇదే తొలిసారి. దీంతో ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాన్ని అతి తీవ్ర కాలుష్య జోన్‌గా గుర్తించారు. రెండు వారాలపాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశముందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. చుట్టుపక్కల రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం, అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఈ కాలుష్యానికి కారణమయ్యాయి.

'ప్రస్తుతం భారత్ వన్డే ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తోంది. ఐసిసి షెడ్యూల్ ప్రకారం నవంబరు 6న ఢిల్లీ వేదికగా మ్యాచ్ జరగనుంది. బంగ్లాదేశ్-శ్రీలంక తలపడనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే ఇరుజట్టు ఢిల్లీ చేరుకున్నాయి. అయితే, కాలుష్య తీవ్రత కారణంగా బంగ్లాదేశ్ జట్టు ట్రైనింగ్ సెషన్ జరగాల్సి ంది. మాకు ఇంకా శిక్షణకు సమయం ఉండటంతో ఈ పరిస్థితుల మధ్య ఎలాంటి ఛాన్స్ తీసుకోదల్చుకోలేదు అని బంగ్లా టీమ్ డైరెక్టర్ వెల్లడించారు.



## పాక్ వైమానిక స్థావరంపై ఉగ్రదాడి

**ఇస్లామాబాద్,నవంబరు 4 :** పొరుగు దేశం పాకిస్తాన్ వరసఉగ్రదాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. తాజాగా అక్కడి సైనిక స్థావరంపై ఉగ్రవాదులు పాల్పడ్డారు. పంజాబ్ ప్రావిన్స్‌లోని మిమన్వాలిలో గల వైమానిక స్థావరంపై శనివారం తెల్లవారు జామున ఉగ్రవాదులు దాడి చేశారు. సైన్యం వెంటనే స్పందించి కాల్పులు జరపడంతో పెను విధ్వంసం తప్పింది.ఈ కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారని పాక్ ఎయిర్‌ఫోర్స్ (పీఏఎఫ్) వెల్లడించింది. ఈ పేలుళ్ల తమ పనేనని తెహ్రిక్ ఏజిహాద్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. ఫైటర్‌జెట్లు ఉన్న స్థావరంలోకి ఐదు నుంచి ఆరుగురు సాయుధ ఉగ్రవాదులు తెల్లవారు జామున చొరబాటుకు యత్నించారని పిఎఎఫ్ ధ్రువీకరించింది. తాము అప్రమత్తమై ఆదాడిని భగ్నం చేశామని పేర్కొంది. తక్షణమే బలగాలు స్పందించి, ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టాయని తెలిపింది. మరో ముగ్గురిని సైన్యం చుట్టుముట్టినట్లు తెలిపింది. ఈ ఘటనలో ఎయిర్‌బేష్‌లోని మూడు యుద్ధ విమానాలు ధ్వసంమయ్యాయని వెల్లడించింది.ఇదిలా ఉంటే.. శుక్రవారం కూడ ఆపాక్ ఉగ్రదాడి జరిగింది. పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతంలో పోలీసు గస్తీ బృందాలే లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు బాంబుల దాడికి దిగారు. ఈ ఘటనలో ఐదుగురు మరణించగా వీరిలో ఇద్దరు పోలీసులు మరో 24 మంది గాయాలపాలయ్యారని ఓ అధికారి తెలిపారు.

# పేదరికంపై మాటమార్చిన మోడీ

## రాహుల్ నిశిత విమర్శ



శనివారం జగ్దల్‌పూర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ

**భోపాల్, నవంబరు 4 :** ప్రధాని మోడీ, బిజెపిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. కేంద్రం, కమలం పార్టీ అనుసరిస్తోన్న విధానాలను తప్పుపట్టారు. దేశంలో పేదరికం ఒక్కటే కులం అని చెప్పిన ప్రధాని మోడీ తాను ఒబిసిని అని ఎందుకు చెప్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఛత్తీస్‌గఢ్ లోని జగ్దల్‌పుర్‌లో ఎన్నికల ప్రచారంలో ప్రసంగించిన ఆయన. బి.ఓని వనవాసీ అనే పదం వాడి గిరిజనులను అవమానిస్తోందని విమర్శలు గుప్పించారు. బిజెపి నేతలు తమ ప్రసంగంలో ఆది వాసీకి బదులు వనవాసీ అనే పదం వాడుతున్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ ఈ కొత్త పదాన్ని తీసుకు వచ్చాయి. వనవాసీ, ఆదివాసీ మధ్య చాలా తేడా ఉంది. మధ్యప్రదేశ్‌లో బిజెపి నేతలు గిరిజన యువకుడిపై మూత్రవిసర్జనచేసి ఆ ఘటన చిత్రీకరించారు. తర్వాత ఆ దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఆ పార్టీ ఆలోచనా ధోరణి అలా ఉంటుంది. ఆదివాసీ అనేది ఒక విప్లవాత్మక పదం. ఆదివాసీ .. ఈ దేశానికి అసలైన యజమాని కానీ బిజపి ఆ పదాన్ని వాడదు. దానిని వాడితే మీ నేల, నీరు అడవిని మీకు ఇచ్చేయాల్సి వస్తుంది. గిరిజనులను అవమానించేలా ఉన్న వనవాసీ ప్రధాని కాంగ్రెస్ అంగీకరించదు' అని రాహుల్ దుయ్యబట్టారు. గతంలో ప్రధాని మోడీ తన ప్రసంగంలో వనవాసీ అనే పదాన్ని వాడారు. కానీ ఇప్పుడు ఆ పదాన్ని వాడటం మానేశారు. ఆయన తన మాటలు మార్చేశారు. కానీ ఆలోచన కాదు.

ఆయన ఆలోచన ఇప్ప టికీ గిరిజనులను అవమానించడమే.ఈ దేశంలో పేదరికం ఒక్కటే కులం అని మోడీ అన్నారు. దేశంలో దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలున్నాయి. దేశంలో ఒక్కటే కులం ఉంటే. ఆయన తాను ఒబిసి అని ఎందుకు చెప్తున్నారు' అని ప్రశ్నించారు. అలాగే కేంద్రం ప్రభుత్వ విధానాలను విమర్శించారు. ప్రభుత్వం ప్రజలు భూములు, గనులను ఆదానీకి కట్టబెడుతోందని మండిపడ్డారు. వాటివల్ల సంపాదించిన డబ్బంతా గ్రామీణ ప్రాంతాలకు కాకుండా విదేశాలకు తరలిపోతోందన్నారు. ఆ డబ్బుతో ఆదానీ లబ్ది పొందుతున్నారని, బిజెపి నేతలు దానిని ఎన్నికల్లో వాడుతున్నారని తీవ్రంగా వ్యాఖ్యలు చేశారు. రైతులు, కూలీలు, గిరిజనలకు కాంగ్రెస్ డబ్బులు ఇస్తోందని గుర్తు చేశారు. 90 అసెంబ్లీ స్థానాలున్న రాష్ట్రంలో నవంబరు 7,17 తేదీలో ఎన్నికలు జరగ నున్నాయి.

## బంకర్‌లో ఉండి.. మాట్లాడుతూ బోర్ కొట్టిస్తున్నాడు!

### హెజ్‌బుల్లా అధినేత నస్రల్లాపై ఇజ్రాయెల్ ఎద్దేవా

**జెరూసలేం, నవంబరు 4:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకర పోరు సాగుతోంది. ఈ క్రమంలో హెజ్‌బుల్లా ఉగ్రవాద సంస్థ అధినేత హసన్ నస్రల్లా చేసిన ప్రసంగాన్ని ఇజ్రాయెల్ పెద్దగా పట్టించుకోలేదు. అదొక బోరింగ్ ప్రసంగం అంటూ కొట్టిపారేసింది. నస్రల్లా మాటలు విసుగు పుట్టేలా ఉన్నాయని ఇజ్రాయెల్ ప్రభుత్వం ఎద్దేవా చేసింది. ఆయన బంకర్‌లలో దాక్కుంటున్నాడని చురకలు అంటించింది. ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణల్లో తల దూరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అమెరికా చేస్తున్న హెచ్చరికలను తాము పట్టించుకోబోమంటూ నస్రల్లా శుక్రవారం టెలివిజన్ ప్రసంగంలో తెగేసి చెప్పినవిషయం తెలిసిందే. దీనికి ఇజ్రాయెల్ కౌంటర్ ఇచ్చింది. 'మేం నస్రల్లా చేసిన సుదీర్ఘ, గందరగోళ ప్రసంగాన్ని విన్నాం. ఇటీవల హెజ్‌బుల్లా ఐడిఎఫ్ నిర్వహించిన దాడుల్లో ఆయన ప్రసంగాన్ని రాసేవారు మరణించారో లేదో తెలియదు. కానీ ఆయన ప్రసంగం మాత్రం విసుగెత్తించేలా ఉంది. పెద్ద సంఖ్యలో జనాలు ఉన్నప్పటికీ.. ఆయన వేదికపై లేకపోవడాన్ని నేను గమనించాను. ఆయన పిరికివాడిలా బంకర్లలో దాక్కుంటున్నాడు' అని ఇజ్రాయెల్ ప్రభుత్వ ప్రతినిధి ఈలన్ లెవి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధంచెలరేగిన తర్వాత హెజ్‌బుల్లా నేత చేసిన ఈ ప్రసంగాన్ని కీలకంగా భావిస్తున్నారు. అరబ్బు దేశాల్లోని లక్షల మంది ఈ ప్రసంగాన్ని వీక్షించారు. నస్రల్లా నేరుగా యుద్ధ ప్రకటన చేస్తారని చాలామంది ఊహించినా.. అంతటి తీవ్ర నిర్ణయమేది ఆయన వెల్లడించలేదు. అయితే కేవలం సరిహద్దు దాడులకే తాము పరిమితం కాబోమని, దేనికైనా సిద్ధమని తన ప్రసంగంలో నస్రల్లా అమెరికాను హెచ్చరించారు. అమెరికా తలచుకుంటే గాజాపై ఇజ్రాయెల్ దాడుల్ని అడ్డుకోగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## నా పుస్తకంలో ఎవరినీ టార్గెట్ చేయలేదు

### ఇస్రో చీఫ్ సోమనాథ్ వెల్లడి



**తిరువనంతపురం, నవంబరు 4:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చైర్మన్ ఎస్. సోమనాథ్ ఆటోబయోగ్రఫీ త్వరలో మార్కెట్‌లోకి రానుంది. 'నిలవు కుడిచ సింహాంగళ్' పేరుతో రాసిన ఈ పుస్తకంలో తన జీవన ప్రయాణంలోని ముఖ్యమైన ఘట్టాలను పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టే క్రమంలో తనకు ఎదురైన అనేక సవాళ్లను సోమనాథ్ వివరించారు. దీంతో ఇస్రో మాజీ చీఫ్ కె.శివన్‌ను ఉద్దేశిస్తూ సోమనాథ్ తన ఆత్మకథలో కీలక విమర్శలు చేశారని వార్తలు గుప్పుమన్నాయి. దీనిపై తాజాగా స్పందించిన సోమనాథ్ ఆ ప్రచారాన్ని కొట్టిపారేశారు. ఒకసంస్థలో ఉన్నత హోదాకు చేరుకునే ప్రయాణంలో ప్రతి ఒక్కరూ కొన్ని రకాల సవాళ్లను దాటాల్సి ఉంటుంది. నా జీవితంలోనూ అలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురయ్యాయి. ఒక కీలక పదవి కోసం ఎక్కువ మంది అర్హులు అయి ఉండవచ్చు. ఆ విషయాన్నే నేను పుస్తకంలో ప్రస్తావించాను. అంతేగానీ నేను ఏ వ్యక్తినీ టార్గెట్ చేసి విమర్శలు చేయలేదు అని సోమనాథ్ స్పష్టం చేశారు. ఇక తన పుస్తకంలో చంద్రయాన్ 2 వైఫల్యాన్ని కూడా ప్రస్తావించినట్లు ఇస్రో చీఫ్ వెల్లడించారు. చంద్రయాన్ 2 మిషన్ వైఫల్యంపై ప్రకటనలో కొంత స్పష్టత లోపించిందన్నారు. అది క్రాష్ ల్యాండ్ అవుతుందని స్పష్టంగా ప్రకటించలేదన్నారు. వాస్తవంగా ఏం జరిగిందో చెప్పడమే సరైన పద్ధతి అని నేను నమ్ముతాను. ఇది సంస్థలో పారదర్శకతను పెంచుతుంది. అందుకే ఈ విషయాన్ని నేను పుస్తకంలో ప్రస్తావించాను అని సోమనాథ్ వివరించారు. అయితే ఈపుస్తకంద్వారా తన జీవిత ప్రయాణంలో జరిగిన విషయాలను పాఠకులకు వివరించడం తన ఉద్దేశం కాదన్నారు. జీవితంలో కష్టాలను ఎదుర్కొంటూనే తమ తమ స్వప్నాలను సాకారం చేసుకోవాలని ప్రేరేపించడం కోసమే ఈ ఆత్మకథ రాసినట్లు సోమనాథ్ వెల్లడించారు.

# ముకేశ్ అంబానీకి బెదరింపు మెయిల్స్

## తెలంగాణ యువకుడు అరెస్టు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామికవేత్త రిలయన్స్ కంపెనీల అధినేత ముకేష్ అంబానికి కొన్ని రోజులుగా పలుమార్లు బెదిరింపు మెయిల్స్ పంపిన వ్యక్తిని ముంబాయి సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ వ్యక్తి తెలంగాణకు చెందిన వాడుగా గుర్తించారు. గత అక్టోబర్ నెల 27వ తేదీన ముకేష్ అంబా నికి మొదట గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు మెయిల్ వచ్చింది. ఇందులో తనకు వెంటనే 20 కోట్ల రూపాయలు చెల్లించాలని, లేకుంటే చంపుతానని వుంది. దీని తరువాత రెండు రోజులకు మరో మెయిల్ పంపిన సద రు వ్యక్తి ఈసారి 200 కోట్ల రూపాయలు డిమాండ్ చేశాడు. దీని తరువాత మరో రెండు రోజులకు మళ్లీ బెదిరింపు మెయిల్ రాగా ఈసారి ఏకంగా 400 కోట్ల రూపాయలను సదరు నేరగాడు డిమాండ్ చేశాడు. తాను అడిగిన డబ్బులు ఇవ్వకుంటే ముకేష్ అంబాని కుటుంబాన్ని అంతమొందిస్తానని, తన వద్ద పెద్దసంఖ్యలో షార్ప్ షూటర్లు వున్నారని బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి హెచ్చరించాడు. కాగా ఈ బెదిరింపు మెయిల్స్‌పై



ముకేష్ అంబాని సెక్యూరిటీ వ్యవహారాలు చూసే అధికారి ముంబాయి పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై సైబర్ విభాగం పోలీసులు రంగంలో దిగి విచారణ చేబట్టారు. మెయిల్ ఐపి ఆధారంగా విచారణ చేబట్టిన పోలీసులు ఈ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి తెలంగాణకు చెందిన గణేష్ రమేష్ వనపర్తి (19)గా గుర్తించారు. ఇతన్ని శుక్రవారం రాత్రి ముంబాయిలో అరెస్టు చేశారు. నిందితుడు షాదాబ్ ఖాన్‌అనే పేరుతో బెదిరింపులకు పాల్పడినట్లు గుర్తించారు. నిందితుడిని శనివారం కోర్టులో హాజరుపరచిన పోలీసులు ఇతన్ని మరింత విచారించేందుకుగానూ పోలీసు కస్టడీ కోరారు. పోలీసుల వినతిని పరిగణలోకి తీసుకున్న న్యాయమూర్తి నిందితుడిని ఈ నెల ఎనిమిదవ తేదీ వరకు నిందితుడికి పోలీసు కస్టడీకి ఇస్తూ ఆదేశించారు. కాగా గత ఏడాది కూడా అంబాని కుటుంబానికి బెదరింపులు రావడం తెలిసిందే. 2022 ఆగస్టు 15వ తేదీన ఓ వ్యక్తి రిలయన్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న హర్‌కిసా న్‌దాస్ ఆసుపత్రికి బెదిరింపులకు పాల్పడ్డాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. కాగా అంతకు ముందు 2021లో అంబాని నివాసం అంటీలియా సమీపంలో పేలుడు పదార్థాలతో కూడిన ఓవాహనం నిలిపివుండడం కలకలం రేపింది. ఈ ఘటన తరువాత వారంరోజులకు వాహనం యజమాని ముకేష్ హీరేన్ అనుమానాస్పదంగాచనిపోయాడు. ఈ కేసులలో విచారణాధికారిగా వున్న సచిన్‌వాజే ఆ తరువాత నిందితుడుగా తేలడం సంచలనం రేపింది.

## కొచ్చిలో కుప్పకూలిన నేవీ హెలికాప్టర్

### - అధికారి మృతి

**తిరువనంతపురం, నవంబరు 4:** భారత నావికా దళానికి చెందిన చేతక్ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో ఓ అధికారి ప్రాణాలు కోల్పోయారు. నేవీకి చెందిన హెలికాప్టర్ శనివారం నేవీ హెడ్ క్వార్టర్స్‌లోని ఐఎన్ఎస్ గరుడ రన్‌వేపై ఈ ప్రమాదం జరిగింది. భారత నావికాదళానికి చెందిన చేతక్ హెలికాప్టర్ కుప్పలికూన ఘటనలో పైలట్‌తో సహా ఇద్దరు గాయపడ్డారు. అలాగే, చాపర్ రోటర్ బ్లేడ్లు తగలడంతో రన్‌వేపై ఉన్న నౌకాదళ అధికారి మృతి చెందినట్లు సమాచారం. ఇద్దరు పైలట్లకు గాయాలైనట్లు ప్రాథమికంగా తెలిసింది. ఇద్దరిని నావికా దళ ప్రధాన కార్యాలయంలోని సంజీవని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కొచ్చి హార్బర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనకుసంబంధించి పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.

## 19న ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణించొద్దు

### ఖలిస్థానీ ఉగ్రవాది బెదరింపు

**న్యూఢిల్లీ, ఒట్టావా, నవంబరు 4:** నవంబర్ 19న ఎయిర్ ఇండియా విమానాల్లో సిక్కులు ప్రయాణించవద్దని ఖలిస్తానీ ఉగ్రవాది బెదిరించాడు. లేని పక్షంలో మీ ప్రాణాలకు ముప్పు ఉంటుందని హెచ్చరించాడు. కెనడాలో ఉంటున్న ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత సిక్స్ ఫర్ జస్టిస్ సంస్థ చీఫ్ గురుపత్వంత్ సింగ్ పన్నూన్ విడుదల చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. నవంబర్ 19న ఎయిర్ ఇండియాలో ప్రయాణించవద్దని సిక్కు ప్రజలను కోరుతున్నాం. ఆ రోజు ప్రపంచవ్యాప్తంగా ఎయిర్ ఇండియాను దిగ్బంధిస్తాం. నవంబర్ 19న ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణించవద్దు. లేదంటే మీ ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది అని పేర్కొన్నారు. అలాగే నవంబరు 19న జరగనున్న ప్రపంచకప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రస్తావిస్తూ ప్రస్తావిస్తూ ఈ నవంబర్ 19, ప్రపంచ టెర్రర్ కప్ ఫైనల్‌తో సమానంగా ఉంటుందిఅని ఆ వీడియోలో బెదిరించాడు.

# నేపాల్‌లో భారీ భూకంపం

## 128కి చేరిన మృతుల సంఖ్య



**కఠ్మాండు,నవంబరు 4 :** హిమాలయ దేశం నేపాల్‌లో భారీ భూకంపం సంభవించింది. ఈ విపత్తులో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.నేపాల్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. శుక్రవారం అర్ధరాత్రి భారీ భూకంపం సంభవించింది. వాయువ్య నేపాల్‌లోని మారుమూల పర్వత ప్రాంతాల్లో సంభవించిన ఈ భూకంప విపత్తులో ఇప్పటి వరకు 128 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మరో140 మంది వరకు గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.6.4 తీవ్రతతో భూకంపం శుక్రవారం రాత్రి 11.47 గంటల ప్రాంతంలో ఈ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 6.4గా నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. భూకంప కేంద్రం 11 మైళ్లలోతులో ఉన్నట్లుగుర్తించింది. జజర్ కోట్‌లో భూకంప కేంద్రం గుర్తించినట్లు నెపాల్ జాతీయ భూకంప పర్యవేక్షణ, పరిశోధన కేంద్రం తెలిపింది.భూకంప తీవ్రతకు పలు జిల్లాలో ఇళ్ల నేలమట్టం అయ్యాయి. రుకమ్ జిల్లాలో ఇళ్లకూలి సుమారు 35 మంది, జజర్‌కోట్‌లో 34 మంది చెందినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. రాత్రిసమయం కావడంతో సహాయ చర్యలు కష్టంగా మారాయని, కొన్ని చోట్లు కొండచరియలు విరిగిపడి వెళ్లలేకపోయినట్లు అధికారులు పేర్కొన్నారు. అటు రాజధాని కఠ్మాండులోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి.శనివారం తెల్లవారు జామున 4సార్లు మళ్లీ ప్రకంపనలు సంభవించాయి. మృతుల కుటుంబాలకు నేపాల్ ప్రధాని పుష్పకమల్ దళాల్ ప్రచండ సంతాపం ప్రకటించారు. నేపాల్‌లో 2015లో 7.8 తీవ్రతతో వచ్చిన భూకంపం 9 వేలమంది బలితీసుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రకృతి విపత్తులో జజర్‌కోట్ జిల్లాలోని నల్‌గఢ్ మున్సిపాలిటీ డిప్యూటీ హెడ్ సరితా సింగ్ మృతి చెందారు. భూకంప ధాటికి ఆమె ఉంటున్న నివాసం కూలిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు,ఈ భూకంప తీవ్రతకు బీహార్‌లోని పలు ప్రాంతాల్లోనూ ప్రకంపనలు సంభవించాయి. దీంతో ఏం జరుగుతుందో తెలియక రోడ్లపై పరుగు పెట్టారు. దీనికి సంబంధించి పలువురు సోషల్ మీడియా పోస్టులు చేశారు. ఈ ఉదయం దేశ ప్రధాని పుష్పకుమార్ దహాల్ ప్రచండ వైద్య బృందంతో కలిసి భూకంప ప్రభావిత ప్రాంతాలకు వెళ్లారు. ఈప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, కొన్ని చోట్ల రహదారులపై కొండచరియలు విరిగిపడటంతో ఈ సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ భూకంప విపత్తుపై భారత ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో నేపాల్‌కు అండగా ఉంటామని,ఎలాంటి సహకారమైన చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.

## దేశంలో కరోనా తాజాకేసులు-19

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 19 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,362కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,826 మంది కోలుకోగా 242మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,294కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనాకారణంగా మరణాలరేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,916కి చేరగా,80,23,317మంది వరకు కోలుకున్నారు.1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,422కి చేరింది.అందులో 68,35,350మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

NOTICE INVITING TENDER - Reverse Tender

| | | |
|---|---|---|
| 1. | Department Name | : Greater Visakhapatnam Municipal Corporation Visakhapatnam |
| 2. | Tender Number | : 02/2023-24/CE/SE(P2)/EE(PD-IV)/DT.03.11.2023. 1st Call (Open /Reverse Tender) |
| 3. | Tender Subject | : Providing 350 mm dia DI k9 pumping main from church to Govt. Stadium, providing 250 mm dia DI K9 pumping main from Market to old 450 KL GLSR and providing 3 Nos of 37.5 KW clear water pumpsets at Kondapeta sump with 2 (Two)years operation and maintenance for the above work from the date of commencement of scheme (Package-I). |
| 4. | Estimated contract value | : Rs.3,66,14,391/- |
| 5. | Period of Contract | : 06 Months |
| 6. | Transaction fee payable to | : M/s. Vupadhi Techno Service Pvt. Ltd |
| 7. | Bid Document Download Start Date & Time | : 03.11.2023 at 8.00 PM |
| 8. | Bid submission closing Date | : 18.11.2023 at 5.00 PM |
| 9. | Contact Details | : Eepd4gvmc@gmail.com, Cell No.9912872224 |

For Commissioner, GVMC

5-11Pg6exHMNWJQEo/p:Layout 1 1/1/02 1:16 PM Page 1



## మన్యం ప్రాంతం నుండి ఖనిజ సంపదను
# తరలించడానికే జాతీయ రహదారి నిర్మాణం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్



శనివారం రాజవొమ్మంగిలో జరిగిన సభలో మాట్లాడుతున్న సిపియం రాష్ట్రష కార్యదర్శి వి.శ్రీనివాస్

**రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణం వలన ఏజెన్సీలో విలువగల ఖనిజ సంపదను తరలించుకుని పోవడానికే అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం సిపియం ప్రజాబేరి బస్సు యాత్ర అల్లూరి జిల్లాలో చింతపల్లి, గూడెం కొత్తవీధి, కొయ్యూరు మీదుగా రాజవొమ్మంగి చేరుకోవడం జరిగింది. సిపియం నాయకులు లోతా రామారావు, తెడ్ల అబ్బాయి, కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధంలు బస్సు యాత్రలో వచ్చిన నేతలకు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా రాజవొమ్మంగి ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో జరిగిన సభలో రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాస్ మాట్లాడుతూ అడవుల నుండి ఆదివాసీయులను వెళ్ళగొట్టాలనే బ్రిటిషు సామ్రాజ్యాన్ని గడపగడలాడించి అల్లూరి సీతారామరాజు సాధించిన మన్య ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యం నేడు నీరుగారిపోతుందన్నారు. సహజవనరులు, మైనింగ్ తరలించుకుని పోవడానికి 516 ఈ జాతీయ రహదారి నిర్మాణం వెనుక ఆంతర్యమన్నారు. అల్లూరి సీతారా మరాజు జిల్లా బాగా వెనుకబడి ఉందన్నారు. వెనుకబడిన జిల్లాగా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. కేంద్రం అటవీసంరక్షణ చట్ట సవరణ పేరుతో గిరిజనులు సాగు చేసుకున్న పోడు భూములను తిరిగి తీసుకున్నారన్నారు. తక్షణం వారికి పోడు భూహక్కుపత్రాలను ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ప్రజాసమస్యలను గాలికి వదిలేసి అధికార కుర్చీ కోసం టిడిపి, జనసేన, వైసిపి, బిజెపి పార్టీల నేతలు పోటీపడుతున్నాయని వెల్లడించారు. అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యూటీని అమలు జరుపాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కె.వెంకటలక్ష్మి, సిహెచ్. కుమారి, ఆశవర్కర్లు రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపియం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కిల్లో సురేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, సూర్యానారాయణ, ఏ.అశోక్, రాష్ట్ర కమిటీ అప్పాల నరసయ్య, జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, లోతా రామారావు, తెడ్ల అబ్బాయి, కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, తాటితూరి శ్రీనివాస్, పాండవుల సత్యనారాయణ, మేలిన రమేష్, జర్తా రాజు, భారీ ఎత్తున ప్రజలు, కార్మిక సంఘాలు పాల్గొన్నారు.

# ఐఐటిలో 'ఆకాష్-అనంతమైన అవకాశాలు' సెమినార్


సభలో మాట్లాడుతున్న ఇస్రో శాస్త్రవేత్త,పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

**శ్రీకాళహస్తి రూరల్,నవంబర్ 4 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటిలో భౌతికశాస్త్ర విభాగంలో ఆకాష్-అనంతమైన అవకాశాలు' అనే అంశంపై ఒక్క రోజు శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం ముఖ్యలక్ష్యం గురించి నిర్వాహకులు వివరిస్తూ భారతదేశ అంతరిక్ష అన్వేషణలో ఇటీవల పురోగతులను ప్రదర్శించటానికి ఇంజనీరింగ్ యువకుల్లో కెరీర్‌ను కొనసాగించటానికి లక్ష్యంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ శిక్షణాశిబిరానికి ఇస్రో నుంచి నలుగురు శాస్త్రవేత్తలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**సవాళ్ళను ఎదుర్కొంటూ ప్రగతి పథంలో :** ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇస్రోకు చెందిన చంద్రయాన్ 3 డైరెక్టర్ శ్రీకాంత్ఆదిత్యలు ఎల్-1, చంద్రయాన్ 3 లక్ష్యాలను వివరిస్తూ ప్రపంచ చరిత్రలో ఇస్రో ప్రయోగాలు మరే దేశం చేయలేని విధంగా శాస్త్రవేత్తలు పని చేస్తున్నారన్నారు. పట్టిందల్లా బంగారంగా విజయపథంలో ముందుకు సాగుతున్నామన్నారు. నేడు ప్రకృతిలో చోటు చేసుకుంటున్న మార్పులకు సంబంధించి ఎదుర్కొంటున్న సవాళ్ళను స్థూలంగా వివరించారు. చంద్రయాన్-3 డెప్యూటీ డైరెక్టర్ జివిపి భరత్‌కుమార్ చంద్రయాన్-3 ఇంజనీరింగ్ కార్యకలాపాలు ల్యాండర్, రోవర్‌తో కూడిన ఇంజనీరింగ్ విధానాలను విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో వివరించారు. నీటి మంచు ఇతర వనరులు ఉన్నాయని విశ్వసించే చంద్రుని దక్షిణధృవం సమీపంలో చంద్రయాన్-3 ఎలా దిగటానికి ప్రయత్నిస్తుందో వివరించారు. చంద్రయాన్ 3 దాని పరికరాలు కెమెరాలను ఉపయోగించి చంద్రుని ఉపరితలంపై వివిధ ప్రయోగాలు పరీక్షలను ఎలా నిర్వహిస్తున్నారో కూడా వివరించారు.

**ఇస్త్రాక్ పాత్ర కీలకమైనది:** ఇస్ట్రాక్ శాస్త్రవేత్త శ్రీనాధ్ రత్న కుమార్ మాట్లాడుతూ భూమి వ్యవస్థలు మరియు చంద్రుడు ఇతర గ్రహాల యాత్రల్లో ఇస్ట్రాక్ పోషించిన పాత్రను విద్యార్థులకు వివరించారు. సైన్స్ డేటా సెంటర్ నుంచి సైన్సు డేటాను యాక్సస్ చేయటం యొక్క ప్రాధాన్యతను కూలంకషంగా విద్యార్థులకు అవగాహన వచ్చేలా సులభశైలిలో వివరించారు. మంగళయాన్, చంద్రయాన్‌లలో ఉపయోగించిన వెబ్‌సైట్ ఐయస్‌యస్‌డిసి గురించి విద్యార్థులకు వివరించారు. రాబోయే ఆదిత్య మిషన్ నుంచి డేటాను ఉపయోగించమని విద్యార్థులు కోరారు. మనదేశ అంతరిక్ష కార్యక్రమాల్లో ఐస్ట్రాక్ కీలక పాత్రను శ్రీనాధ్ రత్నకుమార్ వివరించారు. ఆదిత్య ఎల్1 ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ కె శంకర్‌సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆదిత్య ఎల్1 యొక్క శాస్త్రీయ లక్ష్యాలను, ఫలితాలను గురించి విశదీకరించారు. ఇది సౌర దృగ్విషయాలను భూమి యొక్క వాతావరణం, పర్యావరణంపై సంభావ్య ప్రభావాన్ని అర్థం చేసుకోవటంలో సహాయపడు తుందన్నారు. సౌర పరిశోధన మరియు సహకారంతో అంతర్జాతీయ ప్రయత్నాలకు ఆదిత్య ఎల్1 దోహదపడుతుందని వివరించారు. సెమినార్ సీరిస్‌కు తిరుపతి ఐఐటి, ఐఐఎస్ఇఆర్, ఎస్‌వి యూనివర్శిటీ, కెఆర్ఇఏ విశ్వవిద్యాలయం, పద్మావతి మహిళా యూనివర్శిటీ నుంచి 250మందికి పైగా ఇంజనీరింగ్ విద్యార్థులు అధ్యాపకులు, పరిశోధకులు హాజరయ్యారు. సమీపంలోని పాఠశాలల విద్యార్థులను కూడా అనుమతించారు. తిరుపతి ఐఐటి ఔట్రీచ్ కార్యక్రమాల్లో భాగంగా వీక్షిత్ భారత్ 2047 యొక్క విజన్‌కోసం ముందుకు వెళ్ళటానికి విద్యా మంత్రిత్వశాఖ యొక్క నాలెడ్జి ఫెస్టివల్ చొరవలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. పిజిక్స్ హెడ్ఓడి డాక్టర్ రితేష్‌కే గంగార్వర్,డాక్టర్ అరవిందలు ప్రసంగించారు.

## కర్ణాటకకు తెలంగాణ పత్తి రైతుల క్యూ

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** కర్ణాటకలో పత్తి ధరలు అధికంగా పలుకుతుండడంతో తెలంగాణలోని పలువురు రైతులు ఆ రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో పత్తి ధర తక్కువగా ఉండటంతో కర్నాటకకు తలిస్తున్నారు. రాయచూర్ తదితర ప్రాంతాల్లో పత్తి ధర క్వింటాలుకు 7,800 రూపాయల నుండి 8,200 రూపాయల వరకూ ధర పలుకుతోంది. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల రైతులు పత్తిని ఆయా ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడే అమ్ముకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. కాగా పత్తి చేతికి రావడంతో రైతులు దాన్ని అమ్ముకునందుకు కాటన్, జిన్నింగ్ మిల్లులను ఆశ్రయిస్తున్నారు. దీంతో వ్యాపారులు రేట్లు తగ్గించేశారు. దసరా పండగ ముందు పత్తి ధర క్వింటాలుకు 7 వేల రూపాయల లోపే పలికింది. గత వారం రోజులుగా 7 వేల నుండి 7,200 రూపాయల వరకూ పత్తి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. తాజాగా క్వింటాలుకు మరో 170 రూపాయలు తగ్గించారని రైతులు వాపోతున్నారు. పెద్ద మొత్తంలో పంట దిగుబడి తగ్గడంతో గతం కన్నా పత్తి ధర పెరుగుతుందని ఆశించిన రైతులకు అంతకన్నా తక్కువ ధరలకు పడిపోవడంతో ఆందోళన చెందు తున్నారు. ఈ నేపథ్యంలో కర్ణాటకకు పలువురు రైతులు పత్తిని తరించి అమ్ముకుంటున్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ ఎప్పటికీ ఒక్కటి కాదు

### కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్



**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** బిజెపి, బిఆర్ఎస్ ఎప్పటికీ ఒక్కటి కాదని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. శనివారం ఒక హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భారత్‌లో జరుగుతున్న క్రికెట్ వరల్డ్ కప్‌లో టీం ఇండియా అద్భుతంగా ఆడుతుందని, అదేవిధంగా తెలంగాణ ఎన్నికల సందర్భంగా తనను బ్యాట్స్‌మెన్స్‌గా అధిష్టానం పంపిచిందన్నారు. చత్తీస్‌ఘడ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్ ఎంతో దోచుకుందన్నారు. రాజస్థాన్ సచివాలయంలో రూ.కోట్ల రూపాయలు, కిలోల కొద్ది బంగారం దొరికిందన్నారు. ఎన్నికల కోసం విదేశాల నుంచి డబ్బులు తెప్పిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైన గెలవాలని ప్రయత్నాలు చేస్తుందన్నారు. మహాదేవ్ యాప్ పేరుతో కాంగ్రెస్ అవకతవకలకు పాల్పడుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు వర్కవుట్ కావడం లేదన్నారు. అబద్ధపు కాంగ్రెస్, అబద్ధపు గ్యారెంటీలు అన్నారు. తెలంగాణ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ ఆలస్యం చేయడం వల్ల ఎంతో మంది మరణించారన్నారు. పార్లమెంటులో సోనియా, కాంగ్రెస్ నేతలు ఎలా వ్యవహరించారో నాకు తెలుసునన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ మంచి చేస్తారని అనుకుంటే ఆయన కూడా నిరుద్యోగులను మోసం చేశారన్నారు. 10 సంవత్సరాల తరువాత ఇప్పుడు పార్టీ పేరు మార్చి దేశ రాజకీయాల్లోకి రావాలని చూస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు బిగ్గెస్ట్ ఇంజనీరింగ్ బ్లండర్ అన్నారు. రాష్ట్ర పబ్లిక్, సీర్వస్ కమిషన్ పరివార్ సర్వీస్ కమిషన్‌గా మార్చారన్నారు.

## తీవ్ర దుర్భిక్షం, కరవు తాండవిస్తున్నా
# కేబినెట్‌లో కనీస చర్చకు తీరిక లేదా?

### అక్రమ కేసుల నమోదు పైనే జగన్‌రెడ్డి దృష్టి
### కరవు మండలాల ప్రకటనలోనూ రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం
### ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం



**అమరావతి, నవంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కరవు బారిన పడి లక్షలాది ఎకరాల్లో కళ్లముందే పంటలు ఎండిపోతున్నా, కనీసం కేబినెట్ భేటీలో చర్చించకపోవటం జగన్‌రెడ్డి రైతు వ్యతిరేక విధానాలనకు నిదర్శనమని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. 70శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగంపట్ల జగన్‌రెడ్డి ఉదాసీన వైఖరికి ఈ ఘటన అద్ధం పడుతోందన్నారు. తమది రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే జగన్‌రెడ్డికి, శ్రీకాకుళం నుంచి అనంతపూర్‌వరకు కరవుతో ప్రజలు వలసబాట పడుతున్నది కన్పించటం లేదా? అని ప్రశినవించారు.. రైతులు ఎదురొనకంటున్న సమస్యలు,సాగునీరు అందక పడుతున్న అవస్థలపై కేబినేట్‌లోచర్చించే తీరిక కూడా లేదా? అని అనానవరు. రైతుల బాధలు కేబినేట్‌లో చర్చించేంత ప్రధాన సమస్యగా మీకు కన్పించటం లేదా అని అనానవరు. పొరుగు రాష్ట్రం కర్ణాటకలో కరవు వల్ల రూ.30వేల కోట్ల నష్టం జరిగిందని కేంద్రానికి నివేదించగా, ఇక్కడ వ్యవసాయ రంగంపై కనీస సమీక్ష కూడ లేకపోవటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అన్నారు. సిఎం, వ్యవసాయమంత్రి, ఇరిగేషన్ మంత్రి దోచుకోవటం, చంద్రబాబుపై ఎలా అక్రమ కేసులు నమోదు చేయాలా? అని కుట్రలు పన్నుతున్నారు తప్పితే, రైతుల గురించి పట్టించుకోవటం లేదనానవరు. ఎస్డీఆర్ఎఫ్ కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి జూలైలో రూ.500 కోట్లు విడుదల చేస్తే జగన్‌రెడ్డి కనీసం పంటలు కాపాడటానికి మంచినీటి వసతి కల్పనకు రూపాయి ఖర్చు చేయలేదన్నారు. కరవు తీవ్రంగఅ ఉంటే, జగన్‌రెడ్డి మొక్కుబడిగా 103 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించి చేతులు దులిపేసుకున్నారన్నారు. రాష్ట్రంలో కరవుకు ప్రజలు బలవటానికి రైతులు, రైతు కూలీల వలసలకు జగన్‌రెడ్డి దోపిడీ పరిపాలనే కారణమన్నారు. చంద్రబాబు ప్రభుత్వం సాగు నీటి ప్రాజెక్టులకు ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు ఖర్చుచేయగా, జగన్‌రెడ్డి రూ.25వేల కోట్లు మాత్ర మే ఖర్చుచేసిందన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటేలక్షలాది మంది పేదల వలసలు ఉండేవి కావన్నారు. పట్టిసీమను ఒట్టిసీమ అన్నా రని, ఇపుడు పట్టిసీమ నీరే ఆధారమైందన్నారు. పట్టిసీమపై నిందలువేసినందుకు జగన్‌రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. ఇంతటి కరవు తాండవిస్తున్నా. పేద ప్రజలు అల్లాడుతున్నా కరవు సాయం ప్రకటించలేదన్నారు. కనీసం బోర్లలో నీరు వాడుకుందామన్నా..కరెంట్ కోతలతోరైతులు అల్లాడుతున్నారని తెలిపారు. చంద్రబాబు పాలనలో కరవు ఎదుర్కొనేందుకు ట్రాక్టర్లతో నీటిసరఫరా, రెయిన్ గన్లు, పంట కుంటలు ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. నేడు కరవు మండలాల ప్రకటనలోనూ మోసం చేస్తున్నారని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. కేంద్రంనుంచి నిధులు తీసుకురావటంలో విఫలమయ్యారని విమర్శించారు.. ఇప్పటికైనా రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర దుర్భిక్షంపై చర్చించి రైతులను తగిన విధంగా ఆదుకోవాలన్నారు.

# పురందేశ్వరి ప్రశ్నలకు సమాధానం చెప్పలేని విజయసాయిరెడ్డి

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు అయ్యన్నపాత్రుడు



**అమరావతి, నవంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత విజయసాయిరెరడ్డి అవినీతి, నేరాలు చర్చనీయాంశమయ్యాయని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్న పాత్రుడు విమర్శించారు. శనివారం ఆయన ఇక్కడి మీడియాతో మాట్లాడారు. తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పలేని దుస్థితికి దిగజారారని అన్నారు. ప్రశ్నించిన వారికి కులాలు, కుటిల రాజకీయాలు అంటగట్టే అలవాటు విజయసాయిరెడ్డి దని అన్నారు.. కేవలం కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టటం, సిద్ధాంతాలు, నీతి నియమాలు గాలికొదిలేసి, అడ్డదారులు తొక్కటం వైకాపా నేతల సంస్కృతి అన్నారు. త్వరలో మూసేసే వైకాపా కార్యాలయం ముందు టులెట్ బోర్డు పట్టుకోవటానికి విజయసాయిరెడ్డి సిద్ధంగా ఉండాలన్నారు. ఇసుక, మద్యం, గనుల వంటి అనే వ్యవహారాల్లో వైకాపా పెద్దల అవినీతి, అక్రమాలకు సాక్ష్యాధారాలతో సహా ఎండగడుతున్నారని పురందేశ్వరిపై వైకాపా నేతలు పోటీపడి విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు.. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకోవటం, ప్రకృతి వనరులను మింగేయటం, ఒకే కులానికి అన్ని పదవులు కట్టబెడుతూ, బడుగు, బలహీనవర్గాలను వంచించటమే అజెండాగా సాగుతున్న జగన్‌రెడ్డి అరాచక పాలనను ప్రశ్నించటం నేరమా? అని నిలదీశారు. నోరెత్తిన వారిపై కేసులు పెట్టటం, దుష్ప్రచారం చేయటం మీ నైజం కాదా? అంటూ అయ్యన్నపాత్రుడు నిలదీశారు.


## రాష్ట్రంలో రైల్వే భద్రతాభివృద్ధి పనులు
### రైళ్ల రాకపోకలకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 4 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ, గుంతకల్లు రైల్వే డివిజన్‌లలో జరుగుతున్న రైల్వే భద్రతాభివృద్ధి పనుల కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేయడంతో పాటు, మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతుండగా, ఇంకొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాల సమాచారం. గుంటూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06 నుంచి 12 వరకు రద్దు చేయగా, విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07నుంచి 13 వరకు రద్దు చేశారు. అలాగే రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రిల మధ్య తిరిగే నెం.07466/67 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 06 నుంచి 12 వరకు రద్దు చేశారు. అలాగే గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే మార్గం అభివృద్ధి పనుల కారణంగా పూణె నుంచి కన్యాకుమారి వెళ్లే నెంబర్ 16381 జయంతి ఎక్స్‌ప్రెస్‌ను, అలాగే ఈ నెల 06 నుంచి 12 వరకు కన్యకుమారి నుంచి పూణెకు వెళ్లే నెంబర్ 16382 జయంతి ఎక్స్ ప్రెస్‌ను ఈ నెల 06 నుంచి 12 వరకు పాకాల, ధర్మవరం, గుత్తిల మీదుగా మళ్లించారు. ఈనెల 10న శుక్రవారం రామేశ్వరంనుంచి ఓఖాకు బయల్దేరే నెంబర్ 16733 వీక్లీఎక్స్‌ప్రెస్‌ను జోలార్ పేట, మేల్పక్కం, రేణిగుంటల మీదుగా, ఈనెల 10నశుక్రవారం మధురై నుంచి ఓఖాకు బయల్దేరే నెంబర్ 09519 వీక్లీఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును కాట్పాడి, పాకాల, ధర్మవరం గుత్తిల మీదుగా మళ్లించా మన్నారు. విల్లుపురం-తిరుపతి- విల్లుపురం మధ్య తిరిగే నెంబర్ 16854/53ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 06నుంచి 12 వరకు కాట్పాడి-తిరుపతి- కాట్పాడిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దీంతో ఈ రైళ్లు విల్లుపురం, కాట్పాడిల మధ్య మాత్రమే రాకపోకలు సాగిస్తాయన్నారు.

# వర్సిటీలను అరాచకాలకు నిలయాలుగా మార్చిన జగన్‌రెడ్డి

### హేమచంద్రారెడ్డి ఉన్నత విద్యామండలి చైర్మన్ అయినప్పటి నుంచి వర్సిటీలు నాశనం: టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ధ్వజం

**అమరావతి, నవంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశభవిష్యత్‌ను నిర్ధేశించే విద్యాలయాలు, నవీన దేవాలయాలను జగన్‌రెడ్డి రాజకీయాలు, అక్రమాలు, అరాచకాలకు నిలయంగా , వ్యాపార కేంద్రాలుగా మార్చారని టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆరోపించారు. శనివారం ఆయన తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో కొలువుల జాతర పేరుతో వసూళ్ల జాతర జరుగుతోందని, 17 వర్సిటీలు, ఆర్‌జీకే యూనివర్సిటీల్లోని 3,200 పోస్టులను జగన్‌రెడ్డి అమ్మకానికి పెట్టారని దుయ్యబట్టారు. దసరా, దీపావళి పండుగల సందర్భంగా పెద్దపెద్ద మాల్స్, దుకాణాల్లో డిస్కౌంట్లు ఇచ్చినట్టు వర్సిటీల్లోని అధ్యాపక, అధ్యాపకేతర కొలువుల అమ్మకాలతో జగన్‌రెడ్డి భారీ క్లియరెన్స్ సేల్‌కు తెరతీశారన్నారు.. వర్సిటీల్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీతోపాటు ఇతరత్రా ఉద్యోగాల అమ్మకానికి తెరలేపి జగన్ ప్రభుత్వం రాత్రింబవళ్లు కష్టపడి చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత నోట్లో మట్టికొట్టటానికి సిద్ధమైందన్నారు యుజిసి నోటిఫికేషన్ మొత్తం తప్పులతడకే అన్నారు.. ఒక్కో పోస్టుకు తొలుత 12 మందిని ఎంపిక చేయటం తర్వాత వర్సిటీ మరలా ఒక్కో పోస్టుకి నలుగురిని ఎంపిక చేస్తుందనే నిబంధనే సిఎం తలపెట్టిన క్లియరెన్స్ సేల్‌కు నిదర్శనమన్నారు. వర్సిటీల్లో పోస్టుల భర్తీకి సంబంధించి సుప్రీం కోర్టులో ఎస్ఎల్‌పి పెండింగ్‌లో ఉంటే కొత్త నోటిఫికేషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తీర్పుతో భవిష్యత్‌లో నష్టపోయే వారికి జగన్‌రెడ్డి న్యాయం చేస్తారా? అని ప్రశ్నించారు.. టిడిపి ప్రభుత్వంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఎంపికైన అభ్యర్థులకు న్యాయం చేయకుండా జగన్ ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్ ఇవ్వటం అర్హులకు అన్యాయం చేయటం కాదా? అని ప్రశ్నించారు. **మహిళలు, దివ్యాంగుల రిజర్వే షన్లు వారికి దక్కాల్సిన పోస్టులకు మంగళం,.** సిఏఎస్ కింద జరిగిన అసోసియేట్ ప్రొఫెసర్ల భర్తీపై టిడిపి ప్రభుత్వం రాగానే విచారణ జరిపి అనర్హులపై చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. హేమచంద్రారెడ్డి ఉన్నత విద్యామండలి చైర్మన్ అయినప్పటి నుంచి వర్సిటీలు నాశనం అయ్యానని అన్నారు. గవర్నర్ తక్షణమే జగన్ ప్రభుత్వ దురాలోచన గ్రహించి, యూజిసి కొత్తగా ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలన్నారు.




# గాంధీభవన్‌పై పోలీసుల దాడి

### కెసిఆర్‌పై వ్యతిరేక నినాదాల ప్రచార వాహనం సీజ్

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన పార్టీ కార్యాలయం గాంధీభవన్‌పై పోలీసులు శనివారం రాత్రి పెద్దసంఖ్యలో దాడిచేసి ప్రచారవాహనాలను సీజ్‌చేసి తీసుకెళ్లారు. గాంధీభవన్ ప్రాంగణంలో గులాబి రంగులో అంబాసిడార్ కారుపై బైబై కెసిఆర్ అంటూ నినాదాలతో ప్రదర్శకు పెట్టారు. గాంధీభవన్ ఉన్న కాంగ్రెస్ ప్రచారవాహనాలను కూడా ఆ వాహనంతో పాటు తీసుకెళ్ళారు. గాంధీభవన్ లోకి పెద్దసంఖ్యలో పోలీసులు దౌర్జన్యంగా చొచ్చుకొచ్చారని కాంగ్రెస్ నాయకులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్ సిబ్బంది మొత్తం వెళ్లిపోయాక పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులు అక్కడికి చేరుకోవడంతో కొంత మంది గాంధీభవన్ సిబ్బంది వారిని లోనికి రాకుండా అడ్డుపడినారు. అయితే వీరి సంఖ్యాబలం తక్కువగా వుండటంతో పోలీసుల పని సులువైంది.

గాంధీభవన్‌లోకి పోలీసులు దౌర్జన్యంగా రావడం కిరన్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. పోలీసులు బిఆర్ఎస్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నుంచి తీసుకెళ్ళిన వాహానాలను వెంటనే అక్కడి తీసుకొని రావాలని కోరారు. లేకపోతే తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# కాళేశ్వరం వల్ల కెసిఆర్ కుటుంబానికే ప్రయోజనం

### పాత ప్రాజెక్టుకే రీడిజైన్
### సిఎల్‌పి లీడర్ మల్లు భట్టి విక్రమార్క


శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ముదిగొండ, నవంబరు 4, ప్రభాతవార్త:** కాళేశ్వరం ఇంజనీరింగ్ అద్భుతమని, ఇంజనీరింగ్ మార్వెల్ అని, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు వచ్చి చూడాలని బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పిందని ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని ధనియాలగూడెంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క అన్నారు. కాళేశ్వరం డిజైన్ సక్రమంగా లేదని, నిర్మాణంలో అవకతవకలతో జరుగుతున్నదని కాంగ్రెస్ పార్టీ ముందుగానే చెప్పిందన్నారు. కాంగ్రెస్ చెప్పినట్లుగానే కాళేశ్వరం ప్లానింగ్, డిజైనింగ్, మెయింటెనెన్స్ క్వాలిటీ లోపభూయిష్టంగా ఉందని నేషనల్ సెప్టీ డ్యామ్ అథార్టీ నివేదిక ఇవ్వడం నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో చేపట్టిన ప్రాణహిత చేవెళ్ల డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టు సరైంది. దాన్ని అలాగే కొనసాగిస్తే రాష్ట్రానికి మేలు జరిగి ఉండేది. ఇంజినీరింగ్ అధికారులు చెప్పిన ముఖ్యమంత్రి వినకుండా వారి పనిని వారిని చేసుకొనివ్వని ఫలితమే కాళేశ్వరం కుంగుబాటని అన్నారు. రీడిజైన్ చేసి రూ. లక్ష కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం అదనంగా ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేదన్నారు.

కాళేశ్వరం రాష్ట్రానికి గుది బండగాద మారుతుందని కాంగ్రెస్ చెబితే రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ మీద ఆరోపణలు చేశారు. మీడియాను వెళ్ళనివ్వలేదని భట్టి అన్నారు. మేడిగడ్డ నిర్మాణ విషయంలో నేషనల్ సేఫ్టీ డ్యావ అథార్టీ అధికారులు 20 అంశాలపై వివరాలు కోరగా 11అంశాలను మాత్రమే ఇచ్చి మిగతా వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు దాస్తున్నదన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుకు ఈ రాష్ట్రప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలన్నారు. కాళేశ్వరం కుంగుబాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు దాని నిర్మా కాంట్రాక్టు సంస్థ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. సెంట్రల్ విజిలెన్స్ మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ఘటనపై వెంటనే స్పందించి బాధ్యతగా సమగ్ర విచారణ చేయాలన్నారు

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం, 5 నవంబర్, 2023


## విశాఖ నగరంలో ఏపీఈఆర్సీ విచారణ


11లో

## నేడే నేవీ మారథాన్

విశాఖసిటీ ,నవంబర్ 4, ప్రభాతవార్త

ఎనిమిదవ ఎడిషన్‌గా వైజాగ్ నేవీ మారథాన్‌ను ఆదివారం ఆర్‌కె బీచ్ రోడ్డులో నిర్వహించనున్నారు. సిటీ ఆఫ్ డెస్టినీ కోసం వివిధ వర్గాలలో వారు రిజిస్ట్రేషన్‌లతో మంచి స్పందన వచ్చింది. అత్యంత సాహసోపేతమైన ఫుల్ మారథాన్ 42 కిలోమీటర్లు 4.15 గంటలకు తూర్పు నౌకాదళ కమాండ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ ప్రారంభిస్తారు. ఈ ఈవెంట్ లో నాలుగు కేటగిరీలు ఉన్నాయి ఫుట్ మారథాన్ 42.2 కిలోమీటర్లు , హాఫ్ మారథాన్ 21.1 కిలోమీటర్లు తోపాటు 5 కిలోమీటర్లు రన్ మారథాన్ కోసం దిపార్కు హోటల్ సర్కిల్ ఆర్ కె బీచ్ నుండి నేవిల్ కోస్టల్ బ్యాటరీ వైపు ప్రారంభమౌతాయి. ఆర్‌కె బీచ్ వద్ద కాళీమాత ఆలయం నుండి యూ టర్న తీసుకుంటాయి. 5 కె రన్ ఎంజీఎం పార్కు విఎంఆర్‌డీఏ వద్ద ముగుస్తుంది. ఇతర కేటగిరీ రేసుల రన్నర్లు ఐఎన్‌ఎస్ కళింగవైపు బీచ్‌రోడ్‌లో వెళ్ళతారు. 10 కె రన్నర్లు తెన్నేటి పార్క్ దగ్గర యూ టర్న్ తీసుకుంటారు. హాఫ్ మారథాన్ రన్నర్లు రుషికొండ సమీపంలో గాయత్రి కళాశాల దగ్గర యూ టర్న్ తీసుకుంటారు. పూర్తి మారథాన్ -మిగతా 11లో

# జగనన్న పాలనలో మహిళలే మహారాణులు

- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



11లో

## బెహరా ఆసుపత్రిలో ప్రమాదం

-లిఫ్ట్ తెగిపడి పలువురికి గాయాలు -ఆలస్యంగా వెలుగు చూసిన వైనం



11లో

## 23వ వార్డులో అభివృద్ధి పనులు

- శంకుస్థాపన చేసిన నగర మేయర్ గొలగాని, ఎంపీ ఎంవీవీ


11లో

## 12వ వార్డులో ఐదోరోజూ గడపగడపకు మన ప్రభుత్వం

- విశేష స్పందన లభించింది : ఎంపీ ఎంవివి సత్యనారాయణ


11లో

## వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

- పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్


11లో

## మూడోసారి మోదీ గెలిస్తే దేశానికి రక్షణ కరువు

- దేశంలో బీజేపీ నాటకాలు సాగనివ్వం- సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు


11లో

# గుట్టుచప్పుడుగా గంజాయి రవాణా

- చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు- నిందితులపై కేసు నమోదు



10లో

## హైవే పేరుతో గిరిజనుల భూములు లాక్కుంటే ఖబడ్దార్!

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు


8లో

## మూడోరోజూ ఐసిఐడి 25వ కాంగ్రెస్ వేడుకలు



11లో

## మాటకు కట్టుబడే సిఎం జగన్మోహన్‌రెడ్డి

- వైసిపి రాష్ట్ర నేత వీసం రామకృష్ణ


10లో

సామాజిక సాధికార బస్సుయాత్రను

## జయప్రదం చేయాలి

-గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి


10లో

# ప్రజారోగ్య భద్రతే మన సిఎం లక్ష్యం

-ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు



11లో

# 6,7 తేదీల్లో వెలగలపాలెంలో 'గడపగడపకు.!

## హాజరుకానున్న పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి



కొయ్యూరు, నవంబర్4, ప్రభాతవార్త

ఈనెల6,7 తేదీల్లో మండలంలోని వెలగలపాలెం పంచాయితీలో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండలపరిషత్ అభివృద్ధిఅధికారి లాలంసీతయ్య ఒకప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ముఖ్యఅతిధిగా హాజరై ప్రభుత్వంచేపట్టే సంక్షేమపధకాలను ప్రచారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. వెలగలపాలెం, చిట్టింపాడు నూతన సచివాలయభవనాలు, అలాగే నడంపాలెం, శరభన్నపాలెం-1, వెలగలపాలెం రైతుభరోసా కేంద్రాలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు ఆయన వివరించారు. దీనికి అన్నిశాఖల మండలస్థాయి అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

# 'హైవే'పేరుతో గిరిజనుల భూములులాక్కుంటే ఖబడ్దార్..!

## 'జనరక్షణభేరి'యాత్రలో సిపిఎంరాష్ట్రకార్యదర్శి శ్రీనివాసరావు

గూడెంకొత్తవీధి, నవంబర్4, ప్రభాతవార్త

ఎన్‌హెచ్516ఇ హైవేరోడ్డు నిర్మాణంపేరుతో అమాయక గిరిజనుల భూములు ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా అన్యాయంగా లాక్కుంటే చూస్తూ ఊరుకోబోమని, బాధితులకు సిపిఎం ఎర్రజెండా అండగా నిలుస్తుందని సిపిఎంరాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు హెచ్చరించారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణ భేరి బస్సుయాత్ర శనివారం మండలంలోని రంపుల చేరుకున్న సంధర్భంగా గిరిజనులు పెద్దఎత్తున వినతులు అందించారు. ముఖ్యంగా హైవేరోడ్డు నిర్మాణంతో భూములు,కాఫీతోటలు,పసుపుదొడ్లు,ఇళ్ళు తదితర ఆస్తులు కోల్పోయిన బాధితులు పెద్దఎత్తున బస్సుయాత్ర వద్దకు వచ్చి రధసారధి సిపిఎంరాష్ట్రకార్యదర్శి శ్రీనివాసరావుకు వినతులు అందించి, మొరపెట్టుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ-ఎన్‌హెచ్516ఇ రోడ్డువిస్తరణ పేరుతో అడ్డగోలుగా నష్టపరిహారం ఇవ్వకుండా గిరిజనుల పంటభూములు లాక్కుని, రోడ్డు నిర్మించడం గిరిజనుల గ్రామసభలకు విఘాతమని, గిరిజనులహక్కులకు భంగమని ఆయన అభిప్రాయపడ్డారు. నా ఎస్సీ,నా ఎస్టీ అని చెప్పుకునే సిఎంజగన్ ఆదివాసీ గిరిజనులకు ఇంత అన్యాయం జరుగుతున్నా కనీసం స్పందించరా? అని ఆయన ప్రశ్నించారు. గిరిజనుల భూములంటే అంత సులకనగా ఉందా? అన్నారు. రోడ్డుపనివారికి భోజనాలపేరుతో ఒక హోటలు మహిళదగ్గర రూ.13లక్షల 6వేలను ఎగ్గొట్టి రాత్రికిరాత్రి పరారైనవారిపై తప్పకుండా ఎస్సీ,ఎస్టీకేసుపెట్టి తిన్నసొమ్ము కక్కిస్తామని ఆయన బాధితురాలికి భరోసా ఇచ్చారు. భూములు,ఇళ్లు, కాఫీతోటలు, మంచినీళ్ల పోయిన గిరిజనరైతులంతా కలిసి హైవేరోడ్డు పనులను ఆడ్డగించాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజనులిచ్చిన సమస్యలపై రాష్ట్రప్రభుత్వానికి లేఖరాస్తానని ఆయన హామీఇచ్చారు. సమస్య పరిష్కారమయ్యేవరకు ఎర్రజెండా వెన్నంటి ఉంటుందని ఆయన భరోసానిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం అల్లూరిజిల్లాకార్యదర్శి అప్పలనరస, జిల్లాకార్యవర్గసభ్యులు బోనంగిచిన్నయపడాల్, మండలకార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు, జి.సత్యనారాయణ, కె.బాలయ్యకేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రోమాస్ ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ తో పలు ఉత్పత్తులపై రాయితీలు

అల్లిపురం, నవంబర్ 4, ప్రభాతవార్త

టాటా ఎంటర్‌ప్రైజ్ క్రోమా తమ వార్షిక ప్రతిష్టాత్మక ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ క్యాంపెయిన్ తో అనేక డ్రీమ్ డీల్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆఫర్లతో తిరిగి వచ్చింది. ఈ ఆఫర్ లు క్రోమా స్టోర్‌లు , క్రోమా వెబ్‌సైట్ క్రోమా డాట్ కామ్ అంతటా లభిస్తాయి స్మార్ట్ టీవీల నుంచి ల్యాప్‌టాప్‌లు వాసింగ్ మెషీన్‌లు ఏసిలు రిఫ్రిజిరేటర్‌లు, స్మార్ట్ ఫోన్‌లుమరెన్నో విభాగాలలో 15నవంబర్ వరకు ఇవి అందుబాటులో ఉంటాయి. వినియోగదారుల కేంద్రీకృత సంస్థగా ఉండాలనే తమ నిబద్ధతకు అనుగుణంగా ఆ ఆఫర్స్ డీల్స క్రోమా స్టోర్‌లు వెబ్సైట్ క్రోమా డాట్ కామ్ టాటా న్యూలో అందుబాటులో ఉంటాయి అద్భుతమైన డిస్కౌంట్ లు, ఆఫర్‌ల శ్రేణితో మీ కలలను నిజం చేయడానికి క్రోమా సిద్ధంగా ఉంది అన్ని ఆఫర్‌లు షరతులకి లోబడి ఉంటాయనీ ఆసంస్థ ప్రతినిధి వెల్లడించారు.

# జెడ్ బ్లాక్ అగర్బత్తి భాగస్వామిగా ఎంఎస్ ధోని

విశాఖపట్నం నవంబర్ 4, ప్రభాతవార్త

మరోసారి ఉత్తేజకరమైన సహకారంతో ప్రఖ్యాత ప్రీమియం అగరబత్తి ఉత్పత్తుల తయారీదారు జెడ్ బ్లాక్ అగర్బత్తి మాజీ క్రికెట్ దిగ్గజం ఎం ఎస ధోని కలిసి సామూహిక ప్రార్థనల స్ఫూర్తిని వైరల్ ప్రార్థనల శక్తిని జరుపుకోవడానికి కలిసి వచ్చారు. కొనసాగు తున్నది ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ 2023 ఎం ఎస్ ధోని జెడ్ బ్లాక్ ఇన్సెన్స్ స్టిక్స్ మధ్య భాగస్వామ్యం నిజంగా ఐకానిక్, సామూహి క సద్భావన స్ఫూర్తిని సూచిస్తుందనీ సంస్థ ప్రతి నిధి వెల్లడించారు. జెడ్ బాక్ ఎల్లప్పుడూ చమత్కా రమైన, రాడికల్ ఫీల్ గుడ్ క్యాంపెయిన్ లను జనాలకు ప్రతిధ్వనిస్తుంద న్నారు. అది రెట్రో జెర్సీలుక్ లో ధోని తో గేమ్ ఛేంజర్ టీవీసీ లేదా మొదటి ప్రచారం ప్రార్థనల బలాన్ని స్వీకరించే భావనను ఉదహరించా య న్నారు. భారతదేశం అసాధారణమైన ప్రదర్శనతో ప్రపంచ కప్ ముగుస్తున్నందున జెడ్ బ్లాక్ స్నేహం సామూహిక ప్రార్థనల సారాంశాన్ని సంగ్రహించే హృదయపూర్వక టీవీసీ ప్రచారాన్ని ప్రారంభించిందనీ చెప్పారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటరు జాబితాలో చేరేలా భాధ్యత తీసుకోవాలి

మాకవరపాలెం నవంబరు 4 ప్రభాతవార్త



అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటరు జాబితాల్లో పేర్లు నమోదు అయ్యేలా పార్టీ నాయకులు కృషిచేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పిలుపు నిచ్చారు. ఈమేరకు శనివారం మాకవరపాలెం బూరుగుపాలెంలో సమావేశాల్లో ఓటర్ల జాబితాలో సవరణ కొత్తవాటర్ల నమోదు విషయమైన పార్టీ నాయకులకు దిశ,నిర్దేశం చేసారు.మండల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మండల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముసాయిదా వాటరు జాబితాలో సవరణలతో పాటు 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి తప్పసిసరిగా ఓటు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఓటరు జాబితా సవరణలో మండల పార్టీ నాయకులు బూత్ కన్వినర్లు పూర్తిస్థాయిలో భాధ్యత తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతీ ఒక్క వ్యక్తికి ఓటు నమోదు చేసుకునేలా పార్టీ నాయకత్వం భాధ్యతగా తీసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేసారు. కార్యక్రమంలో మండల వైసిపియూత్ అధ్యక్షులు పిల్లాశ్రీను మండల సాంస్కృత విభాగం అధ్యక్షులు జంపన కృష్ణంరాజు(జె.కె) వైసిపిసీనియర్ నాయకులు పెట్లబ్రాచలం మూకలబాలకృష్ణ బొడ్డుగోవిందరావు చిటికిలరమణ పాసెపునాగేశ్వరావు గొంతినహరిబాబు ఎంపిటిసిలు సర్పంచ్‌లు బూత్ కన్వినర్లు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించాలి




## సిపియం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్

రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాను ఆంధ్రరాష్ట్రంలో వెనుకబడిన జిల్లాగా ప్రకటించాలని సిపియం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ అన్నారు. శనివారం సిపియం ప్రజాభేరి బస్సు యాత్ర అల్లూరిజిల్లాలో చింతపల్లి, గూడెం కొత్తవీధి, కొయ్యూరు మీదుగా రాజవొమ్మంగి చేరుకోవడం జరిగింది. సిపియం నాయకులు లోతా రామారావు, తెల్ల అబ్బాయి, కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధంలు బస్సుయాత్రలో వచ్చిన నేతలకు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. రాజవొమ్మంగి ప్రధాన రహదారి ఎరుపుజెండాలతో నిండిపోయింది, ఈసందర్భంగా రాజవొమ్మంగి ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో జరిగిన సభలో రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాస్ మాట్లాడుతూ అడవుల నుండి ఆదివాసీయులను వెళ్ళగొట్టాలనే బ్రిటిషు సామ్రాజ్యాన్ని గడపగడలాడించి అల్లూరి సీతారామరాజు సాధించిన మన్య ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్య విజయం నేడు నీరుగారిపోతుందన్నారు. సహజవనరులు, మైనింగ్ తరలించుకుని పోవడానికి 516 ఈ జాతీయ రహదారి నిర్మాణం వెనుక ఆంతర్యమని ఆరోపించారు. కేంద్రం అటవీసంరక్షణ చట్ట సవరణ పేరుతో గిరిజనులు సాగు చేసుకున్న పోడు భూములను తిరిగి తీసుకున్నారన్నారు. తక్షణం వారికి పోడు భూహక్కుపత్రాలను ఇవ్వాలన్నారు. కిల్లో సురేంద్ర మాట్లాడుతూ జిఓ నెంబరు.3కు చట్టభద్రత, భూములు, సహజవనరులపై గిరిజనులకు పూర్తి హక్కులు లభించేవరకూ పోరాడాలని పిలుపు నిచ్చారు. అభివృద్ధి అంటే ఆదానీకి ఆస్తులను పెంచడం కాదని ఆరోపించారు. అంగన్వడీలకు వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాడ్యూటీని అమలు జరుపాలని, మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చు, ఉద్యోగ విరమణ 62సం.లకు పెంచి, విరమణ సమయానికి ఉండే జీతంలో 50శాతం పెన్షను కల్పన, అంగన్‌వాడీ కేంద్రాలకు గ్యాసును ప్రభుత్వమే సరఫరా చెయ్యాలని, నాణ్యతమైన సరుకులు ప్రతీనెలా ఐదోతేదీ లోపు సెంటర్లకు అందించాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని పలు సమస్యలతో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కె.వెంకటలక్ష్మి, సిహెచ్.కుమారి, ఆశవర్కర్లు రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపియం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కిల్లో సురేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, సూర్యానారాయణ, ఏ.అశోక్, రాష్ట్ర కమిటీ అప్పాల నరసయ్య, జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, లోతా రామారావు, తెల్ల అబ్బాయి, కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, తాటితూరి శ్రీనివాస్, పాండవుల సత్యనారాయణ, మేలిన రమేష్, జర్తా రాజు, భారీ ఎత్తున ప్రజలు, కార్మిక సంఘాలు పాల్గొన్నారు.

# క్యాన్సర్,డాయబెటిస్ పై అవగాహన

సింహచలం నవంబరు 4ప్రభాతవార్త



కోరమాండల్ రీ క్రియేషన్ అసోషియన్ ఆద్వర్యంలో సుమారు 21మంది క్యాన్సర్ ,డయాబెటిస్ పై అవగాహన పెంచేందుకు సుమారు 19 కిలోమీటరు సైకిల్ యాత్ర చేస్తూ శ్రీహరిపురం, పాతగాజువాక ,శీలా నగర్ ,ఎన్.ఎ.డి కొత్తరోడ్డు, గోపాలపట్నం ,సింహచలం తదతర ప్రాంతాలలో అవగాహన కల్పించారు. అనంతరం రామరాజు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నిరంతరం ద్విచక్ర వాహనంపై ప్రతి చిన్న పనికి వెళ్ళడం జరుగుతుందని ,అలా కాకుండా రోజుకి 30 నిమిషములు సైకిల్ నడిపినట్లైయితే రోగనిరోధక శక్తి పెరుగుతుందిని ప్రతి ఒక్కరు సైకిల్ నడపాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో అసోషియన్ సభ్యులు సుధాకర్ ,రాజు, విజయకుమార్ ,చిన్నరావు ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని పివోకు వినతి



చింతూరు నవంబర్ 4 ప్రభాతవార్త

ఏజెన్సీలో పనిచేస్తున్న జర్నలిస్టులకు మైదాన ప్రాంతాల్లో ఇళ్ళ స్థలాలు కేటాయిం చాలని కోరుతూ శనివారం చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్యకు జర్నలిస్టుల బృందం వినతిపత్రం అం దజేసింది.రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయింపుపై మంత్రి వర్గ సమావేశంలో ఆమోదం తెలపటంతో పాటు ముఖ్యమంత్రి సైతం సుముఖత వ్యక్తం చేశారు.దాంతో ఏజెన్సీలో పనిచే స్తున్న జర్నలిస్టులకు మైదాన ప్రాంతాల్లో ఇళ్ళ స్థలాలు కేటాయించేలా ఉన్నతాధికారులకు, ప్రభు త్వా నికి ప్రతి పాదనలు పంపాలని జర్నలిస్టులు పివోను కోరారు.ఈ కార్యక్రమములో జర్నలిస్టులు చం ద్రశేఖర్,షౌఖత్, విజయ్, మస్తాన్‌జాని, రియాజ్, జీవన్, ఈశ్వరాచారి,రామారావు పాల్గొన్నారు.

# నాలుగు మండలాల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

చింతూరు నవంబర్ 4 ప్రభాతవార్త



చింతూరు డివిజన్ కేంద్రంలో అల్లూరి సీతారామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెం టును శనివారం చింతూరు యంపిపి శామల చేతుల మీదుగా ప్రారంభించారు.దాదాపు నాలుగు మండలాల నుండి 60 టీమ్‌లు పాల్గొం టున్న ఈ పోటీలు దాదాపు 32 రోజుల పాటు నిర్వహించనున్నారు.ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ట్రైబల్ కమీషన్ సభ్యులు చిచ్చడి మురళి,చింతూరు సిఐ అప్పల నాయుడు,స్థానిక నాయకులు ,పెద్దల సమక్షంలో ప్రారంభం అయ్యాయి.ఈ పోటీలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతగా నిర్వహిస్తామని కమిటి సభ్యులు గణేష్,ప్రదీప్,రిజాయ్ వారి బృందం తెలిపారు.మొదటి బహుమతిగా రూ॥ 25వేలు,ద్వితీయ బహుమతిగా రూ॥18వేలు ఇవ్వనున్నారు.

# జాతీయ ఉత్తమ గురూజీ పురస్కారాన్ని అందుకున్న కొండబాబు



రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామంలో గల అల్లూరి సీతారామరాజుజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖన ఉపాధ్యాయులు మిరియాల కొండ బాబు జాతీయ ఉత్తమ గురూజీ పురస్కారాన్ని పొందారు. శనివారం అనకాపల్లి జిల్లా వడ్డాది చోడవరంలో ప్రేమ సమాజ భవనంలో జాతీయ చిత్రకళా వారోత్సవాల్లో భాగంగా చిత్రకళానిలయ వ్యవస్థాపకులు, సెక్రటరీ బి.సూర్యనారాయణ చేతులు మీదుగా ఉత్తమ గురూజీ పురస్కారంలో మెమెంటో, పత్రంతో సత్కరించారు. రాజవొమ్మంగి ఉన్నత పాఠశాలకు చెందిన 9మంది విద్యార్థులు కూడా పురస్కారాలను పొందారు. విజయవాడ, విశాఖజిల్లా,కృష్ణజిల్లా,గుంటూరు, అనకాపల్లి, అల్లూరి జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులు పురస్కారాలను అందుకోవడం జరిగిందని కొండబాబు అన్నారు. ఈకార్యక్రమంలో పిఇటి నాగరాజు పాల్గొన్నారు.

# శిశువుకి నెలకు సరిపడా పాలు, దుస్తులు ఇచ్చిన సేవారధి స్వచ్ఛంద సేవకులు

రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త

వార్త ప్రభావం



3తేదీన వార్తలో వెలువడిన " తల్లిపాలు కోసం తల్లడి ల్లుతున్న పసి హృదయం. పిహెచ్‌సిలో వైద్యసేవలు పొం దుతూ బాలింత మృతి " అంటూ వెలువడిన కథనంపై అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొ మ్మంగికి చెందిన సేవారధి స్వచ్ఛంద సేవకులు చోడి బాబు సుధాకర్ స్పందించారు. దాతలు రాజవొమ్మంగి బాలురు ఆశ్రమ పా ఠశాల వార్డెన్ కె.రాజబాబు, ఆఫీస్ సబార్డినేట్ పొత్తూరి సుజాతలు కలిసి మూడు నెలల శిశువుకి నెలకి సరిపడా పాలు, దుస్తులను అందించారు. అమీనాబాద్ పంచాయితీ వణకరాయి గ్రామంలో ఉన్న తండ్రి మాకాడ నాగరాజు, కుటుంబీకులకు అందించారు. శిశువు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. కపం ఎక్కు వగా పట్టి ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబీకులు తెలిపారని బాబు సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి పైడిమల్లి, చోడి బాబుసుధాకర్, పొత్తూరి ప్రత్యూష పాల్గొన్నారు.

# సామాజిక సాధికార బస్సు యాత్రకు ఏర్పాట్లు పరిశీలన

గాజువాక నవంబర్4,ప్రభాతవార్త



ఈ నెల 6వ తేదీన జరునున్న సామాజిక సాధికార బస్సు యాత్రకు చేస్తున్న ఏర్పాట్లును ఆదివారం ట్రాఫిక్ ఎడిసిపి జి. శ్రీనివాసరావు ట్రాఫిక్ ఏసిపి జోన్-2 రాజీవ్‌కుమార్, సౌత్ ఏసీపి త్రినాధ్, ట్రాఫిక్ ఎసిపి, లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ సి.ఐలు పరిశీలించారు. బస్సు యాత్ర సమయంలో ప్రజలకు , ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జాతీయ రహదారిపై అంతరాయం కల్గకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని, స్థానికులు, ప్రయాణికులు సహకరించాలని పోలీసులు కోరారు. ఏర్పాట్లు పరిశీలినలో గాజువాక సి.ఐ. ఎల్ బాస్కరరావు, ట్రాఫిక్ సిఐ. సత్యన్నారాయనరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డా.జాన్‌వెస్లీకి 27వ వార్డు పార్టీ కార్యకర్తల అభినందనలు

జగదాంబ, నవంబర్ 4, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా. బొల్లవరపు జాన్‌వెస్లీ రెండోసారి పదవీ భాధ్యతలు చేపట్టిన సంద ర్భాన్ని పురస్కరించుకుని27వ వార్డు అధ్యక్షులు నీలాపు సర్వేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో వార్డు పార్టీ కార్యకర్తలు సమక్షంలో డా. జాన్‌వెస్లీకి శాలువకప్పి పుష్పగుచ్చం అందచేసారు. ఈ సం దర్భంగా అందరూ సంతోషంగా కేక్ కట్‌చేసి అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, అభిమానులు పాల్గొన్నారు.



# చిత్రకారునికి సన్మానం

గాజువాక నవంబర్4,ప్రభాతవార్త

ప్రముఖ చిత్రకారుడు పి.రవి కిషోర్‌ను చిత్రకళా పరిషత్ శనివారం ఘనంగా సత్కరించింది. హిమా చల్ నగర్‌లో గల పరిషత్ కార్యాలయంలో నాయ్యవాది జి.కె.వి రాజు రవికిషోర్‌ను శాలువాతో సత్క రించి జ్ఞాపిక అందజేసారు. పరిషత్ ప్రధాన కార్యదర్శి సుంకర చలపతిరావు, సంస్థ కార్యకలాపాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో యువ చిత్రకారుడు డి.ఎస్. మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన న్యూపోర్టు సిఐ ఎర్రంనాయుడు

గాజవాక నవంబర్4, ప్రభాతవార్త



న్యూపోర్టు పోలీస్టేషన్ శాంతి భద్రతల విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలను స్వీకరిం చిన ఎర్రంనాయుడు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. బాధితులకు అండగా నిలవాలని, పక్షపా తంగా వ్యవహరించవద్దని, శాంతి భద్రతను చట్టప రంగా పరిరక్షించాలని ఎమ్మెల్యే నాగిరెడ్డి సూచించారు. విధి నిర్వాహణలో అటంకం కల్గించినవారు ఎంతటివారినైన ఉపేక్షించేదిలేదని, బాధితులకు అండగా నిలిచి తగిన న్యాయం జరిగేవిధంగా కృషిచే స్తానని, పై అధికారుల ఆదేశాల మేరకు విధులను నిర్వహిస్తానని సి.ఐ.ఎర్రంనాయుడు తెలిపారు.

# ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాలు జరిగే గ్రామాలు ఇవే : డిఇఓ శ్రీనివాస్

రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో ఫ్యామిలీ డాక్టరులో వైద్యసేవలను అందించే గ్రామాల వివరాలను డిఇఓ యం.శ్రీనివాస్ తెలిపారు. 6న బడదనాంపల్లి, 7న శరభవరం, 8న చికిలింత, 9న వంచంగి, 10 తేదీన వాతంగి, 13న కొత్తవెలగలపాలెం, 14న అమీనాబాద్, 15తేదీన దాకరాయి, 16న ఎర్రంపాడు, 17న తంటికొండ, 18తేదీన అప్పలరాజుపేట, 22న జె,వణకరాయి, 23న కరుదేవపాలెం, 24న మారేడుబాక, 25 తేదీన ఒకుర్తి, ఒగిపాలెం గ్రామాల్లో వైద్యసేవలను అందించడం జరుగుతుందన్నారు.

# మూడు రోజులు పాటు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఉన్న సాయిబాబా ఆలయంలో మూడు రోజులు పాటు ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. 15తేదీన పల్లకిసేవలో ఊరేగింపు, 16న అన్నదానం, 17 తేదీన ఉదయం నుండే ప్రత్యేక పూజలు, పాలాభిషేకాలు, పుష్పాభిషేకాలు, ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. పూజలు, అన్నదాన కార్యక్రమాలను సహకారాన్ని అందించే దాతలు కమిటీని సంప్రదించాలన్నారు.

# 'టేకుకలప'కు కాళ్లు..కంచె చేను మేసిందా..?

## -ఫారెస్టుప్లాంటేషన్ నుండి టేకుకలప మాయం!

## -విచారణచేస్తున్న చింతపల్లి డిఎఫ్ఓ సూర్యనారాయణ





కొయ్యూరు, నవంబర్4, ప్రభాతవార్త

టేకు కలపకు కాళ్ల వచ్చాయో?లేక కంచె చేనుమేసిందో? తెలియదుగాని మండలంలోని మర్రిపాకలు ఫారెస్టు రేంజ్‌పరిధిలోని ఫారెస్టుటేకుప్లాంటేషన్ నుండి మూడు టేకుచెట్లు మాయమైనట్లు తెలుస్తోంది. ఈ విషయం స్థానికంగా చర్చనీయాంశమవడంతో శనివారం చింతపల్లి డిఎఫ్ఓ సూర్యనారాయణ, ఆర్‌వినగర్ సబ్‌డిఎఫ్ఒ ఎఎన్ఎస్‌రాజు, మర్రిపాకలు రేంజర్ వర్మ మర్రిపాకలు రేంజ్‌పరిధిలోని టేకుప్లాంటేషన్‌ను సందర్శించి సర్వేనిర్వహించి, పరిశీలించారు. ఈ సంధర్భంగా సిబ్బందితో అధికారులు మాట్లాడుతూ-ఆరుటేకుచెట్లు నరికివేతకుగురై అందులో మూడుచెట్లు మాయమవడం తోపాటు సుమారు 20మారుజాతిచెట్లు నరికివేతకు గురవడంపై సిబ్బందిపై అసహనం వ్యక్తంచేసారు. టేకుప్లాంటేషన్‌లో టేకుచెట్లు మాయమవుతుంటే సిబ్బంది ఏంచేస్తున్నారని?ప్రశ్నించారు. ఇదే నిర్లక్ష్యం ఇలా కొనసాగితే తగుచర్యలు తీసుకుంటానని సిబ్బందిని డిఎఫ్ఓ సూర్యనారాయణ హెచ్చరించారు. ప్లాంటేషన్ పరిసరాల్లో మరింత నిఘా ఉంచాలని, అనుమానితులపై దృష్టిసారించాలని సూచించారు. కాగా టేకుచెట్లు మాయమవడానికి కారణమైనవారు ఎవరైనా, ఎంతటివారైనా గుర్తించి చర్యలు తీసుకుంటామని డిఎఫ్ఓ సూర్యనారాయణ వివరించారు. కాగా గతంలో మర్రిపాకలు రేంజ్‌పరిధిలో రోడ్డుకోసం గిరిజనులు 787చెట్లు నరికివేసిన సంగతి, అప్పట్లో రూ.1కోటి35లక్షల నష్టంవాటిల్లినట్టు డిఎఫ్ఓ సూర్యనారాయణ ఈ సంధర్భంగా గుర్తుచేసారు.

### వెదురునగరం వద్దపట్టుబడిన టేకుకలప?

కాగా మండలంలోని మర్రిపాకలు అటవీరేంజ్ పరిధిలోని టేకుప్లాంటేషన్ నుండి మాయమైన మూడుటేకుచెట్లకు చెందిన 25దుంగలు అడ్డతీగల మండలంపరిధిలోని వెదురునగరం పరిసరాల్లో అడ్డతీగల ఫారెస్టుఅధికారుల చేతికి చిక్కినట్టు తెలుస్తోంది. పట్టుబడిన ఈ టేకుకలపను అడ్డతీగల ఫారెస్టుకలపడిపోకు తరలించినట్టు తెలుస్తోంది.

# మండలానికి చేరిన 'సిపిఎం ప్రజారక్షణభేరి'

## ప్రజలనుండి వినతులు స్వీకరించిన సిపిఎంరాష్ట్రకార్యదర్శి శ్రీనివాసరావు

కొయ్యూరు, నవంబర్4, ప్రభాతవార్త



సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణభేరి బస్సుయాత్ర శనివారం మధ్యాహ్నానికి మండ లకేం ద్రానికి చేరుకుంది. ఈ సంధర్భంగా పెద్దఎ త్తున హాజరైన గిరిజనులను ఉద్దేశించి సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ-కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న ప్రతీ ప్రజావ్య తిరేక విధానానికి రాష్ట్రం లోని వైసిపిప్రభుత్వం వంతపాడుతుందన్నారు. ఈ రెండుప్రభుత్వాల నుండి ప్రజలను రక్షించా ల్సిన అవసరం ఉందని భావించే సిపిఎం నేతృత్వంలో ఈ యాత్రను చేపట్టినట్టు ఆయన వివరించారు. ప్రజ ల్లో కూడా చైతన్యం రావాల్సి న ఆవశ్యకత ఉందన్నారు. అటుపై ప్రజల నుండి పెద్దఎత్తున వచ్చిన వినతు లను స్వీకరించారు. కార్యక్రమంలో సిపిఎంజిల్లా కార్యదర్శి అప్పలనరస, జిల్లాకమిటిసభ్యులు చిన్నయ పడాల్, సిపిఎం మండలకార్యదర్శి ఎస్.సూరిబాబు, మండలసభ్యులు వై.అప్పలనాయుడు, నేతలు గంగరాజు, ప్రసాద్, శంకర్, బొంజన్న, పార్టీకార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# తప్పులకు దొర్లకుండా ఓటరుజాబితా..!

## బిఎల్ఒలకు తహశీల్దార్ తిరుమలరావు సూచన



కొయ్యూరు, నవంబర్4, ప్రభాతవార్త

ఎటువంటి తప్పులు దొర్లకుండా ఓటరు జాబితాను తయారుచేయాలని బిఎల్ఒలకు తహశీల్దార్ తిరుమలరావు సూచించారు. శని వారం మండలకేంద్రమైన రాజేంద్ర పాలెంవద్ద నిర్వహించిన ప్రత్యేక ఓటరునమోదు క్యాంపె యిన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన ఇక్కడ బూత్‌లెవెల్ అధికారులకు, ఓటరుజబితాపై పలుసూచనలు చేసారు. ఒకే డోర్‌నెంబరులో పది అంతకంటే ఎక్కువమంది ఓటర్లు కలిగిఉన్నా, ఒకే ఇంటిలో పది అంతకంటే ఎక్కువబంది ఓటర్లు ఉన్నవాటిని గుర్తించడం, వాటిపై విచారణచేయాలన్నారు. ఒకేవ్యక్తి అయిదు ఎక్కువఫారంలు పెట్టకూడదని సూచిం చారు. 18,19సంత్సరాలు వయస్సు పైబడిన వారు ఓటరుగా నమోదుచేయుటకు ఫారం-6 క్లెయిమ్‌ను తీసుకోవాలని ఆయన బూత్‌లెవెల్ అధికారులకు సూచించారు. ప్రతీఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. ఈ రెండురోజుల ప్రత్యేకక్యాంపెయిన్‌లో పోలింగ్‌బూత్‌లవద్ద అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సిబ్బంది ఎటువంటి ఫిర్యాదులు లేకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సంధర్భంగా రాజేంద్రపాలెంలోని 73,74 నెంబరు పోలింగ్‌బూత్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఎల్ఒలు, వెల్ఫేర్‌అసిస్టెంటు రాజు బాబు, సిబ్బంది పాల్గొనగా జనసేననేతలు సాగినబుజ్జిబాబు, పీటాసుధీర్ హాజరై ఓటరునమోదు, జాబితాలపై తమయొక్క అనుమానాలను నివృతిచేసుకున్నారు.

# ఎం.మాకవరం,రత్నంపేటల్లో 'బాబు షూరిటి'..!

## ప్రజలకు కరపత్రాలు పంపిణీచేసిన టిడిపినేతలు




కొయ్యూరు, నవంబర్4, ప్రభాతవార్త

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి ఆదేశాలతో శనివారం మండలంలోని ఎం. మాకవరంలోనూ, శుక్రవారం రత్నంపేట గ్రామాల్లో టిడిపినేతలు వేర్వేరుగా 'బాబు షూ రిటి..భవిష్యత్ గ్యారంటి' కార్యక్రమాలను నిర్వహించారు. 2024సార్వత్రిక ఎన్నికలకు సంభంధించి టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు క్షుణ్ణంగా వివరించి, హామీపత్రాలను రాసిఇచ్చారు. రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబును ఎన్నుకోవాలని కోరారు. కాగా ఎం.మాకవరంలో టిడిపినేతలు గొలిసింగిసత్యనారాయణ కొర్రరామమూర్తి, పొటుకూరి సన్యాసిరావు, కొర్రపుల్లయ్య, చాపాప్రసాద్, పొటుకూరిప్రసాద్, కిలెబాలరాజు, వై.వరహాలబాబు, బొంకులగడ్డయ్య, లోతావీర్రాజు, లోతామల్లేశ్వర్రావు తదితరులు పాల్గొనగా, రత్నంపేటలో టిడిపిమండల ప్రధానకార్యదర్శి తోటదొర బాబు, నక్కరాంబాబు, లింగేటిశంకర్రావు, కసవరాజుఅచ్చియ్య, లోతాసింహాచలం, నక్కకొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా తయారీదారుడు వ్యక్తిఅరెస్టు!

కొయ్యూరు, నవంబర్4, ప్రభాతవార్త



మండలంలోని మర్రివాడ పంచాయితీ, దొడ్డవరం గ్రామానికిచెందిన తంటపురెడ్డి వీర్రాజు అనే వ్యక్తి నాటుసారా తయారీకి పాల్పడుతు న్నాడనే సమాచారంతో అతనిని 15లీటర్లనాటు సారాతో పట్టుకుని కేసునమోదుచేసి రిమండ్‌కు తరలించినట్టు కొయ్యూరు ఎస్ఐ రాజారావు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ-ఆపరేషన్ పరివర్తనలో భాగంగా జిల్లాఎస్పీ ఆదేశాలమేరకు నాటుసారా,గంజాయి నిర్మూలనకు పటిష్టచర్యలు చేపట్టినట్టు, ఎవరైనా నాటుసారా తయారుచేసినా, విక్రయించినాసరే అలాగే గం జాయి సాగు చేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్ఐ రాజా రావు హెచ్చరించారు.

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

# జగనన్న సురక్షణ అందరూ ఉపయోగించుకోండి



అగనంపూడి నవంబర్ 4, ప్రభాతవార్త

గవరపాలెం అరుంధతి నగర్, 80 వార్డు 23వ సచిఆలయం యుపిహెచ్‌సి నందు గల జరుగుతున్న .జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డా సత్యవతి అమ్మ ఈసందర్భంగా ఆమె శిబిరానికి వచ్చిన ప్రజలను పలకరించారు. వారికి వున్న ఆరోగ్య సమస యలు , శిబిరమునందు వారికి అందుతున్న వైద్య సదుపాయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ శిబిరం నందు ఏర్పాటు చేసిన రక్త పరీక్ష కంటి పరీక్ష, ఈసీజీ పరీక్ష వంటి సదుపాయలు ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని ఎంతో ఖర్చుతో కూడకున్న ఇటువంటి వైద్య పరీక్షలు సెప్పషల్టి వైద్యులు తమ ప్రాంతానికి వచ్చి వైద్యం అందించడం పట్ల ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి వైద్య శిభిరాలన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలు తమ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ శిబిరానిన నిర్వహిస్తున్న వైద్యులకు ఎంపీ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈకార్య క్రమంలో వార్డు కార్పొరేటర్ కొణతాల నిలిమా భాస్కర్ వైద్యులు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ షూటింగ్ అకాడమీ విద్యుర్థుల 18 పతకాల పంట

## -10వ అంతర్జాతీయ క్రాస్ బౌ చాంపియన్ షిప్ -డైరెక్టర్ గణేష్



విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త

ఆగ్రాలో గత నెల 26నుంచి 31వరకు జరిగిన 10వ అంతర్జాతీయ క్రాస్ బౌ ఛాంపియన్ షిప్ లో తమ విద్యార్థులు 18పతకాలు సాధించారు. అని భారత్ షూటింగ్ అకాడమీ డైరెక్టర్, కోచ్ గణేష్ తెలిపారు. ఎంవిపీ కాలనీ సెక్టార 10లోగల అకాడమి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ బంగారు పతకం సాధించిన నసీర్ అలి, ఒక్రిట్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో పదో తరగతి చదువుతున్నాడు అని తెలిపారు. ఆపోటీలో తమసంస్థ నుంచి 11మంది విద్యార్థులు పాల్గొని 18పతకాలను సాధించారు. అన్నారు. ఇందులో 9బంగారు 5వెండి , 4రజత పతకాలు సాధించారన్నారు. ఈపోటీల్లో ఎనిమిది దేశాలకు చెందిన 60మంది షూటర్స్ పాల్గొన్నారు. గోల్డ్ పతకం సాధించిన లోక్‌జిత్ ఆరో తరగతి చదువుతున్నాడు తమ విద్యార్థులు నేహా పట్నాయక్, లోహిత్ పట్నాయక్, నాసర్ ఆలి లోక్‌జిత్ , రవికిరణ్, సాయి కౌశిక్, ప్రణతికృష్ణ, అంబిక, అనిల్‌వర్మ, త్రిలోక్‌నాథ్, బంగారు పతకాలను సాధించారు. అని వెల్లడించారు. ఈసమావేశంలో భారత్ షూటింగ్ అకాడెమీ సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గీతం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



అగనంపూడి, నవంబర్ 4, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గీతం సంస్థ అధినేత మొతకపల్లి శ్రీభరత్ సౌజన్యంతో ఎన్టీఆర్ సేవా ట్రస్ట్ ఎంవీఎస్ సేవ ట్రస్ట్ ద్వారా 85వ వార్డు అగనంపూడి పెదమడక సామాజిక భవనం వద్ద భారీ వైద్ య శిబిరాన్ని ఏర్ప్టటు చేయడం జరిగింది. ఈకార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హాజరయి వైద్య శిభిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యపరంగా ప్రజలకు ఏ యొక్క సమస్యలు ఉన్న ఉచితంగా పరిశీలించి వారికి మెరుగైన వైద్యం అవసరమైనచో వారికి ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు చేసి వైద్య భోజనం వసతి ఉచితంగా కల్పించడనని అన్నారు. ప్రజందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియపరిచారు. ఈసందర్భంగా వార్డు అధ్యక్షులు దశేంద్ర మాట్లాడుతూ ఇటువంటి మంచికార్య క్రమాన్ని 85వ వార్డులో ఏర్పాటు చేసినందుకు పల్లా శ్రీనివాసరావు మొత్కపల్లి శ్రీభరత్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరణం సత్యారావు, డొక్కా రమేష్, శీరంశెట్టి బాబ్జి, కత్తి తిలక్, పోలినాయుడు మేడిశెట్టి, వెంకటేశ్వరరావు కడవల రమణ, మాడిశం వెంకటరావు, కనకభవాని, పిన్ని కొండలరావు, తలారి వెంకటరమణ, అండిబోయిన మంగరాజు, గొల్లవిల్లి నూకరాజు గొడ్డి గురుమూర్తి ఎలమంచిలి వీరప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం సానుభూతిపరుల ఓట్లు తొలగింపునకు కుట్ర

## -టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్



అగనంపూడి, నవంబర్ 4, ప్రభాతవార్త

జిల్లా ఎన్నికల అధికారి రవిపట్టాన్ శెట్టి ముసాయిదా ఓటర్ల లిస్టులను తెలుగుదేశం పార్టీ కి ఇచ్చారని దీన్ని అన్ని నియోజకవర్గాలకు పంపిణీ చయడం జరిగిందని ప్రతి నియోజకవర్గంలో కస్టర్ కమిటీలు బూత్ లెవెల్ కమిటీలు క్షుణంగా పరిశీలించాలని టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమం డలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఉద్ధేశ్యముతో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఓట్లను తొలగించేందుకు అధికార యంత్రాంగాన్ని అధికారులను అడ్డం పెట్టుకొని వైసీపీ నాయకులు ఫారం 7ను అస్త్రంగా వాడు కొని పేర్లు తొలగిస్తారని ఓట్లు తొలగింపు జరగకుండా దేశం పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు సర్వే చేసి అవకతవకలు ఏమూన ఉంటే ఈ సమాచారం పారీట దృష్టికి తీసుకురావాలని జగదీష్ అన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసు ్తన్న అవినీతి అక్రమాలు ప్రతిపక్ష పార్టీలపై అక్రమ కేసులు గృహ నిర్బంధనలు ధరలు పెరుగుదల పన్నులు పెరుగుదల పెట్రోల్ డీజిల్ ధరలు, దేశంలోనే అత్యధిక రేట్లు ఏపీ జగన్ ప్రభుత్వం లోనే ఉన్నాయని వీటిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక భావంరావడంతో స్ధానిక సంస్థలు ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలిచినట్లే రానున్న ఎన్నికల్లో కూడా లబ్ధి పొందాలని జిల్లాలో అధికారులను అడ్డం పెట్టుకొని వాలంటీర్లు సమాయంతో బిఎల్వోలుగా నియమించి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఓట్లను తొలగించే అవకాశాలు ఉన్నాయని శ్రేణులు అప్రమత్తంగా ఉండి క్షుణంగా పరిశీలించాలని అన్నారు. కోవూరులో టీడీపీ ఐ టి టిడిపి ఫిర్యాదు తో బూత్ లెవెల్ ఆఫీసర్ వీఆర్ఏ లపై వేటు పడిందని కనుక ఫారం 7 దరఖాస్తులపై పార్టీ శ్రేణులు దగ్గర ఉంచి విచారణకు డిమాండ్ చేయాలని అన్నారు ఫారం 7ప్రకారం చనిపోయిన వారు వివాహం చేసుకొని వేరే ఊరు వెల్లిపోయిన వారు ఉద్యోగం లేదా ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లు తొలగించాలని అది కూడా సంబందిత వ్యక్తుల కుటుంబ సభ్యుల నుంచి ఫారం 7స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఓడిపోతామని జగన్‌రెడ్డితో సహా వైసీపీ పార్టీ నాయకులకు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో కుప్పిలి జగన్ బోడి వెంకటరావు, గుడాల సత్యనారాయణ, భరిని కాని శ్రీను పూడి త్రినాధ్ విల్లూరి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవులపల్లి లలిత గీతాలాపన



జగదాంబ, నవంబర్ 4, ప్రభాతవార్త

శ్రీమన్నారాయణ అన్నమయ్య సాంస్కృతిక సేవ సంస్థ అధ్యక్షురాలు నాగలక్ష్మి ఆధ్వర్యంలో డాక్టర్ దేవులపల్లి కృష్ణశాస్త్రి 126వ జయంతి వేడుకలు పౌరగ్రంధాలయంలో ఆయన లలిత గీతాలతో అత్యంత అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అనేక మంది ప్రముఖులు దేవులపల్లి పాటలను మధురంగా ఆలపించారు. రైటర్స్ అకాడమి చైర్‌పర్సన్ వివి.రమణమూర్తి, నాంచారయ్య, మస్తాన్‌రెడ్డి, మాతా నాగభూషణం, ఫణిస్వామి, ఎంవిఆర్ నాగేశ్వరరావు సిహెచ్‌వి సత్యనారాయణ, ధనుంజయ పాల్గొన్నారు.అనంతరం సంస్థ అధ్యక్షురాలు రూపవాణి వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది.


ప్రభాత వార్త

# రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, రూరల్ విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


# కెనరాబ్యాంక్ ప్రాంతీయ కార్యాలయంలో జాగురూకత అవగాహన వారోత్సవం



విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వంలోగల సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల మం త్రిత్వ శాఖ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఇచ్చిన పిలుపు మేరకు కెనరా బ్యాంకు విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయంలో -2 పరిధిలోని ప్రాంతీయ కార్యాలయం సిబ్బంది మొత్తం 30మంది జాగురూకత అవగాహన వారోత్స వములు-2023 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విశాఖ డాబాగార్డెన్స్ మెయిన్‌రోడ్డు లో జరిగిన ర్యాలీ లో పాల్గొన్నకార్యాలయం ఎజిఎమ్ ఎల్‌ఆర్ విజయశ్రీ, పాల్గొని మాట్లాడుతూ అవినీతి వ్యతిరేకిద్దాం జాతికి కట్టుబడి ఉందాం అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

# జగనన్న సురక్ష పేద ప్రజలకు భరోసా

## -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



విశాఖపట్నం నవంబర్ 4, ప్రభాతవార్త

83వ వార్డు అధ్యక్షులు సోమాదుల సురేష్ , ఇన్చార్జి పిలక రామ్మోహన్‌రెడ్డి ఆద్వర్యంలో క్రాంతి నగర్ యూపీహెచ్సీ పరిధిలో గల క్రాంతి నగర్ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈనేపథ్యంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. మధ్యాహ్నం 92వ వార్డు నందు జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో చంద్రనగర్ యుపిహెచ్ పరిధిలో వెంకటాపురం 2 సచివాలయం వెంకటాపురం ఎంపీ యూపీ స్కూల్లో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ఈమేరకు ఈకార్యక్రమాలకు ఆడారి ఆనంద్‌కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు భరోసా అని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవలని ఆయన కోరారు. దేశంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ప్రజలకు తెలియజేశారు. ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని మందులను అందజేశారు. ఈకార్యక్రమం ఈ రోజుతో అయిపోయేది కాదని నిరంతరం వైద్య ఆరోగ్య సిబ్బంది మీకు సలహాలు సూచనలు ఇస్తూ మిమ్మల్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. ఆరోగ్య శిబిరానికి వచ్చిన ప్రజల సౌకర్యార్థం తన సొంత నిధులతో మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్ య్రమంలో వార్డుల నాయకులు, కార్యకర్తలు వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఘనంగా కంచర్ల యశ్వంత్ జయంతి వేడుకలు



విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త

సమాజంలో ప్రతి ఒక్కరూ ఎదుటవారికి ఉపయోగపడే విధంగా సహాయ సహకారలను అందిం చాలని అప్పుడే అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఎస ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ సినీ నిర్మాత కంచర్ల అచ్చుతరావు కుమార్డు స్వర్గీయ యశ వ్ంత్ 26వ జయంతి వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కంచర్ల కుటుంబ సభ్యుల మధ్య అచ్యుతరావు కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా చిన్నారులతో చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన అందరినీ అకట్టుకున్నాయి. జయంతిని పురస్కరించుకొని చుట్టుపక్కల ప్రాంతాల మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ట్రస్టు అధినేత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ యశ్వంత్ చిన్న తనం లోని స ్వర్గీయులు అయ్యారని ఆయన పేరుపై ప్రతి ఏటా జన్మదినాన్ని పురస్కరించుకుని అదరికీ తన వంతు సహాయం అందజేస్తు అందరి మధ్యలో జయంతి వేడుకలు జరుపుకుంటామని అన్నారు. కార్య క్రమంలో ట్రస్ట్ సభ్యుడు సుధీర్, స్దానిక ప్రజలు, కంచర్ల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడ్కో ఇల్లులను లబ్దిదారులకు త్వరలో అందిస్తాం

## -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి వెల్లడి



విశాఖపట్నం నవంబర 4, ప్రభాతవార్త

ఇందిరాకాలనీ-2 సచివాలయం దగ్గర క్లస్టర్ అధ్యక్షులు అంగరాం ప్రసాద్ జీఎల్వి నరేష్ , ఆడారి హరీష్, బిల్డర్ శ్రీను, మళ్ల ధనలత ఆధ్వర్యంలో రూ. 14.45లక్షలతో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని ఆయన సిసి రోడ్లు డ్రైన్ ్స నిర్మాణానికి శంకుస్ధాపన చేశారు. బర్మా కాలనీ దుర్గాదేవి గుడి దగ్గర రూ. 19.80లక్షలతో సిసి రోడ్లు డ్రైన్స్ నిర్మాణానికి శంకుస్ధాపన చేశారు. బర్మా కాలనీ దుర్గాదేవి గుడి దగ్గర రూ. 19.80లక్షలతో సిసి రోడ్లు డ్రైన్స్ నిర్మాణానికి శంకుస్ధాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కోట్ల రూపాయిలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలపారు.టిడ్కో ఇల్లులు నిర్మాణం తుది దశకు చేరుకుందని త్వరలోనే లబ్దిదారులకు ఆ ఇల్లులను అప్పగించడం జరుగుతుందని ఆయన ప్రజలకు తెలిపారు. గడపగడపకు వచ్చిన సందర్భంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ప్రజలకు తెలియజేశారు. అక్కడి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుఒని వాటిని సత్వరమే పరిష ్కరించాలని ఆధికారులను ఆదేశించారు. కొబ్బరికాయలు కొట్టడం శంకుస్ధాపనలు చేయడం తన ఉద్దేశం కాదని అభివృద్ధి తన లక్ష్యమని తెలిపార. ఈకార్యక్రమంలో జిల్లా ట్రేడ్ యూనిమన్ నాయకులు

# డీఆర్‌డిఓ సెంట్రల్ జోన్ టేబుల్ టెన్నిస్ లో ఏఎస్ఎల్, హైదరాబాద్ విజయం

విశాఖసిటీ నవంబర్ 4, ప్రభాతవార్త

డీఆర్‌డిఓ సెంట్రల్ జోన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ విజేతగా నిలిచింది. టెన్నిస్ టోర్నమెంట్ 2023 ను ఎన్ఎస్‌టిఎస్ ప్రారంగణంలో ఏర్పాటు చేసారు. ఈ టోర్నమెంట్ లో 09 మంది మహిళా క్రీడాకారులు సహా మొత్తం 102 మంది పాల్గొన్నారు. టీమ్ ఛాంపియన్‌షిప్ ను ఏఎస్ఎల్ , హైదరాబాద్ గెలుచుకోగా హైదరాబాద్‌కు చెందిన ఆర్‌సిఐ రన్నరప్‌గా నిలిచారు.

# 10న ఘంటసాల సుమధుర స్వరాలు

జగదాంబ, నవంబర్ 4, ప్రభాతవార్త

ఘంటసాల సుమధుర స్వరాలు సంగీత సేవ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో తొలి వార్షికోత్స వం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు 'మానవుడే మహనీయుడు' పేరిట సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సంస్థ వ్యవ స్థాపకుడు, గాయకుడు పి.బి.ఖాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.బి.ఖాన్, పి.సత్య వతి,డి.భూపతిరావు,సిహెచ్‌వి సత్యనారాయణ,భయ్యాశ్రీనివాస్,శైలజామిరాజ్, భాగ్యలక్ష్మి, మనుపల్లా ,శ్రీదేవి తదితర గాయనీ, గాయకులు పాల్గొని మధురమైన సినీ గీతాలను ఆలపించనున్నారని గాయకుడు పి.బి.ఖాన్ తెలిపారు.

# గర్భిణికి కంచర్ల ఆర్థిక సహాయం



ఆరిలోవ, నవంబర్ 4, ప్రభాతవార్త

ఆరిలోవ ప్రాంతంలో నివాసముంటున్న మల్లీ అనే గర్భిణికి ఉపకార్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు ఆర్ధిక సాయం అందజేశారు. గర్భిణీ భర్త ఆనార్యో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. దీంతో ఆమె దీన స్థితిని స్థానికులు కంచర్ల అచ్యుతరావు దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే ఆయన స్పందించి ఆమెకు 10వేల రూపాయలు అందజేశారు. కష్టాల్లో ఉన్న తనను ఆదుకున్న అచ్యుతరావుకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# అలరించిన సుస్వరాభిషేకం సినీ గీతాలు



జగదాంబ, నవంబర్ 4,ప్రభాతవార్త

చిరంజీవి కళాపరిషత్ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో సుస్వరాభిషేకం పేరిట నిర్వహించిన మెగాస్టార్ చిరంజీవి నటించిన చిత్రాల్లోని పలు సినీ గీతాలను నగరంలోని పలువురు గాయనీ, గాయకులు మధురంగా ఆలపించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని విశాఖ కళాకారుల సంక్షే సంఘం అధ్యక్షురాలు జాలాది విజయ, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా గాయనీ, గాయకులు త్రినాథ్, మనుపల్లా, శశికళ తదితరులు సినీ గీతాలను ఆలపించారు.

# అలరించిన శివసాయి సంగీత విభావరి

జగదాంబ, నవంబర్ 4,ప్రభాతవార్త

శివసాయి సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి కార్యక్రమం ఆద్యంతం అలరించింది. మూడు గంటలపాటు నిర్విరామ సినీ గీతా లతో సంగీత విభావరి సంస్థ వ్యవస్థాపకుడు విఎం గోపాలరావు సారథ్యంలో ఆకట్టుకుంది.గాయని గాయకులు విఎం గోపాలరావు, బంగారురాజు, మహమ్మద్‌ఖాన్, బొమ్మిడి సత్యనారాయణ,రాము, ఎం ఎస్ మూర్తి, శ్యామ్‌సుందర్, వికె రత్నం, హేమంత్‌కుమార్, లక్ష్మీస్వరూప, అంబిక, శ్వేత, వాసంతి తదితరులంతా ట్రక్స్‌పై గీతాలు పాడి ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని షోషల్ మీడియా రాష్ట్ర కనీ ్వనర సన్‌మూర్తి,రమణమూర్తి, వర్రే నాంచారయ్య, చింతాప్రభాకర్, కొణతాలరాజు,రంగారావు అంతా ప్రారంభించారు. అనంతరం కళాకారులను అభినందించారు.

# పశ్చిమ తేదేపాలోకి చేరికలు



గోపాలపట్నం, నవంబరు 4, ప్రభాతవార్త:

పశ్చి మ నియోజ కవర్గం 91 వార్డు పరిది చినబుచ్చి రాజు పాలెం గ్రామానికి చెందిన పలువురు శనివారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబు కండువాలు వేసి ఆహ్వానించారు. ఇక్కడి కోదండ రాముడు రామాలయం కమిటీ అధ్యక్షుడు చుక్క నూకరాజు ఆధ్వర్యంలో సుమారుగా 50 మంది తేదేపా తీర్థం పుచ్చుకున్నారు.

# ముగిసిన డిఆర్‌డిఓ టేబుల్ టెన్నిస్ పోటీలు



గోపాలపట్నం, నవంబరు 4, ప్రభాతవార్త

స్థానిక నావికా సమర శాస్త్ర సాంకేతిక ప్రయోగశాల (ఎన్ఎస్‌టిఎల్) లో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న డిఆర్‌డిఓ సెంట్రల్ జోన్ టేబుల్ టెన్నిస్ పోటీలు శనివారంతో ముగిసాయి. మొత్తంగా వివిద లేబొరేటరీలకు చెందిన 9 జట్ల క్రీడాకారులు పోటీలలో పాల్గొనగా టీమ్ ఛాంపియన్‌షిప్‌ను హైదరాబాద్‌కు చెందిన ఏఎస్ఎల్ గెలుచుకోగా రన్నరప్‌గా ఆర్‌సిఐ నిలచింది. 9 మంది మహిళా క్రీడాకారులతో పాటు 102 మంది పోటీపడ్డారు. విశాఖపట్నం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్, ఎపి టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ల సౌజన్యంతో పోటీలను నిర్వహించారు. విజేతలకు ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టరు డాక్టరు అబ్రహం వర్గీస్ ట్రోఫీలను అందజేసారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఫార్మాసిటీ బ్రాంచ్ - 21123, లంకెలపాలెం, అనకాపల్లి జిల్లా - 530002. ఇ-మెయిల్ : sbi.21123@sbi.co.in

**సంక్షిప్త డిమాండ్ నోటీసు**
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా: 1. శ్రీ సూతపల్లి వెంకట సత్య సాయి, తండ్రి: ఎస్. పాండురంగ మూర్తి, డి.నెం. టిఎఫ్-1, బృందావన్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.108, పురుషోత్తపురం కాలనీ, విశాఖపట్నం జిల్లా - 530051. వేరొక చిరునామా : శ్రీ సూతపల్లి వెంకట సత్య సాయి, తండ్రి : ఎస్. పాండురంగ మూర్తి, డి.నెం.4-96-37/1/14, వెర్టెక్స్ రెసిడెన్సీ, 3వ ఫ్లోర్, గోపాలకృష్ణ నగర్, చినముషిడివాడ గ్రామం, పెందుర్తి, విశాఖపట్నం జిల్లా - 531173. 2. శ్రీమతి సూతపల్లి శ్రీలక్ష్మి, భర్త : సూతపల్లి వెంకట సత్య సాయి, డి.నెం. టిఎఫ్-1, బృందావన్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.108, పురుషోత్తపురం కాలనీ, విశాఖపట్నం జిల్లా - 530051. వేరొక చిరునామా : శ్రీమతి సూతపల్లి శ్రీలక్ష్మి, భర్త : సూతపల్లి వెంకట సత్య సాయి, డి.నెం.4-96-37/1/14, వెర్టెక్స్ రెసిడెన్సీ, 3వ ఫ్లోర్, గోపాలకృష్ణ నగర్, చినముషిడివాడ గ్రామం, పెందుర్తి, విశాఖపట్నం జిల్లా - 531173.

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: EB HL CLSS A/C NO: 39619631062, SBI SURAKSHA A/C NO:39736551839

III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.24-10-2023 నాటికి రూ.34,42,344/-(అక్షరాల ముప్పై నాలుగు లక్షల నలభై రెండు వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) డిమాండ్ నోటీసు తేది : 24-10-2023, ఎన్‌పిఏ తేది: 23-10-2023

V) ఆస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్-డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం పరిధిలో, చినముషిడివాడ గ్రామం, సర్వే నెం.177/1 లోని 416.1/2 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 23.13 చ॥గ॥లు లేదా 19.339 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "వెర్టెక్స్ రెసిడెన్సీ" 3వ అంతస్తు నందు 900 చ॥అ॥లతో, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం.1164252289 002243, మున్సిపల్ అసెట్ నెం.100006/66659, డోర్ నెం.4-96/37/1/14తో గల ఫ్లాట్ నెం.2 ఆస్తి తేది. 02.09.2020 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.4376/2020 ప్రకారం శ్రీ సూతపల్లి వెంకట సత్య సాయి, తండ్రి : ఎస్. పాండురంగ మూర్తి మరియు శ్రీమతి సూతపల్లి శ్రీలక్ష్మి, భర్త : సూతపల్లి వెంకట సత్యసాయి గార్ల పేరున కలదు. స్థలం హద్దులు : తూర్పు : ఎస్. కృష్ణ చిరంజీవరావు మరియు ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం : దొడ్డి రత్న కుమారి మరియు ఇతరులకు చెందిన స్థలం, పడమర : 30 అ॥ల రోడ్డు, ఉత్తరం : పైలా సన్యాసమ్మ గారికి చెందిన స్థలం. 3వ అంతస్తునందు గల రెసిడెన్షియల్ యూనిట్ ఫ్లాట్ నెం.2నకు హద్దులు : తూర్పు : మెట్లు తరువాత ఫ్లాట్ నెం.3, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : వరండా ఆ తరువాత ఫ్లాట్ నెం.1.

పైన చెప్పబడిన ఋణగ్రహీత'లు/హామీదారు'లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫార్మాసిటీ బ్రాంచ్ (21123), విశాఖపట్నం జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనల ననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున / ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా ముఖముగా మీకు మరల ఈ నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 04-11-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మెయిన్ బ్రాంచ్ నెహ్రూ చౌక్ (కోడ్ - 20332), అనకాపల్లి జిల్లా

**స్వాధీనత నోటీసు**
(రూల్-8(1))(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్ నెహ్రూ చౌక్ (కోడ్-20332), అనకాపల్లి, అనకాపల్లి జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆక్టు 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారములతో చట్టరీత్యా వారసులు మరియు ఋణగ్రహీత(లు) : 1) లేటు సుతార్ గౌమరమ్ యొక్క చట్టరీత్యా వారసులు మరియు కుమారుడు శ్రీ సుతార్ భగీరథ్, మెస్సర్స్ శంకర్ నోవెల్టీస్ యొక్క ప్రొప్రయిటర్, డి.నెం.12-1-88, మెయిన్ రోడ్డు, అనకాపల్లి-531001. 2) లేటు సుతార్ గౌమరమ్ యొక్క చట్టరీత్యా వారసులు మరియు కుమార్తె Ms. సుతార్ పింకీ, మెస్సర్స్ శంకర్ నోవెల్టీస్ యొక్క ప్రొప్రయిటర్, డి.నెం.12-1-88, మెయిన్ రోడ్డు, అనకాపల్లి-531001. 3) లేటు సుతార్ గౌమరమ్ యొక్క చట్టరీత్యా వారసులు మరియు కుమార్తె Ms. సుతార్ కుసుమ, మెస్సర్స్ శంకర్ నోవెల్టీస్ యొక్క ప్రొప్రయిటర్, డి.నెం.12-1-88, మెయిన్ రోడ్డు, అనకాపల్లి-531001. 4) లేటు సుతార్ గౌమరమ్ యొక్క చట్టరీత్యా వారసులు మరియు కుమార్తె Ms. సుతార్ రేఖ, మెస్సర్స్ శంకర్ నోవెల్టీస్ యొక్క ప్రొప్రయిటర్, డి.నెం.12-1-88, మెయిన్ రోడ్డు, అనకాపల్లి-531001. 5) లేటు సుతార్ గౌమరమ్ యొక్క చట్టరీత్యా వారసులు మరియు కుమార్తె Ms. సుతార్ సంతోషి, మెస్సర్స్ శంకర్ నోవెల్టీస్ యొక్క ప్రొప్రయిటర్, డి.నెం.12-1-88, మెయిన్ రోడ్డు, అనకాపల్లి-531001. 6) లేటు సుతార్ గౌమరమ్ యొక్క చట్టరీత్యా వారసులు మరియు కుమార్తె Ms. సుతార్ వీణ, మెస్సర్స్ శంకర్ నోవెల్టీస్ యొక్క ప్రొప్రయిటర్, డి.నెం.12-1-88, మెయిన్ రోడ్డు, అనకాపల్లి-531001. మరియు : 1) లేటు సుతార్ గౌమరమ్ యొక్క చట్టరీత్యా వారసులు మరియు కుమారుడు శ్రీ సుతార్ భగీరథ్, డి.నెం.11-2-44, పప్పుల వీధి, అనకాపల్లి. 2) Ms. సుతార్ పింకీ, 3) Ms. సుతార్ కుసుమ, 4) Ms. సుతార్ రేఖ, 5) Ms. సుతార్ సంతోషి, 6) Ms. సుతార్ వీణ, లేటు సుతార్ గౌమరమ్ యొక్క చట్టరీత్యా వారసులు మరియు కుమార్తెలు, డి.నెం.11-2-44, పప్పుల వీధి, అనకాపల్లి వారు తేది.28.05.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.19,47,624/- (అక్షరాల పంతొమ్మిది లక్షల నలభై ఏడు వేల ఆరు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు తేది.29.05.2023 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ తేది.29.05.2023 న డిమాండ్ నోటీసును జారీ చేసినారు మరియు తేది.10.08.2023 న సంక్షిప్త డిమాండ్ నోటీసును రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా పంపించినారు.

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదివే సదరు చట్టంలో సెక్షన్ 13(4) ప్రకారము తేది.31.10.2023 న దిగువ పేర్కొన్న ఆస్తిని నిర్మాణాత్మకంగా స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు(ల)కు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవి అయినా తేది.28.05.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.19,47,624/- (అక్షరాల పంతొమ్మిది లక్షల నలభై ఏడు వేల ఆరు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ + ఖర్చులతో సహా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్ నెహ్రూ చౌక్ (కోడ్ - 20332), అనకాపల్లి, అనకాపల్లి జిల్లా వారి చార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తి విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-సి భాగం-1 : తనఖా పెట్టిన నిల్వలు మరియు రావలసిన వాటిపై ప్రత్యేక ఛార్జీలు. భాగం-2 : అనకాపల్లి మున్సిపల్ పరిధిలోని, అనకాపల్లి సబ్ రిజిష్ట్రీ, టి.ఎస్.నెం.1178 భాగం, పప్పుల వీధి యొక్క ఉత్తరం వైపున, 11వ వార్డు, ఉడ్‌పేట, డి.నెం.11-2-44 వద్ద గల 126.41 చ॥గ॥లు లేదా 105.695 చ॥మీ॥లు విస్తీర్ణంలోని గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1008 చ॥అ॥లు, మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 1008 చ॥అ॥లుతో నిర్మించబడిన ఆర్.సి.సి. భవనం లేటు సుతార్ గౌమరమ్, తండ్రి. దర్జాజీ గారి పేరున ఉన్న రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.1220/2011 తేది.30.03.2011 ప్రకారం హద్దులు : తూర్పు : షీలా సాంబశివ రావు గారి ఆస్తితో పాటు ఈ ఆస్తి యొక్క ఉమ్మడి గోడ, పడమర : కేదారిశెట్టి కాశీ విశ్వనాధ రావు గారి ఆస్తితో పాటు ఈ ఆస్తి యొక్క ఉమ్మడి గోడ, ఉత్తరం : జంపా మోహన్ రావు గారి ఆస్తితో పాటు ఈ ఆస్తి యొక్క ఉమ్మడి గోడ, దక్షిణం : మున్సిపల్ రోడ్డు. కొలతలు : తూర్పు నుండి పడమర : 18.06 అ॥లు/5.80 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం : 61.06 అ॥లు / 18.60 మీ॥లు.

తేది : 31.10.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : అనకాపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నెహ్రూ చౌక్, అనకాపల్లి

## మత్స్యపురం యూత్‌కు క్రికెట్ బ్యాట్స్, బాల్స్‌లను అందజేత

### అరకు వ్యాలీ నియోజకవర్గం అరకు వ్యాలీ మాజీ సర్పంచ్ పాంగి చిన్నారావు, వైఎస్సార్ సీపీ నాయకులు



ముంచంగిపుట్టు, నవంబర్ 4, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం, బాబుసాల పంచాయతీ మత్స్యపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ పోతురాజు పండుగ సందర్భంగా ముంచంగిపుట్టు మండల వైఎస్సార్ సీపీ నాయకులు వెచ్చంగి సుభాష్ చంద్ర ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌కు అరకు వ్యాలీ మాజీ సర్పంచ్ పాంగి చిన్నారావు. మత్స్య పురం గ్రామంలో గల యువతకు క్రికెట్ కిట్లును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన యువత అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నత స్థాయికి ఎదగాలని అదేవిధంగా క్రీడారంగంలో కూడా మంచిగా రాణించాలని ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఉన్న యువతను ఆయన సూచించారు. అంతేకాకుండా యువత చెడు మార్గమును వదిలి మంచి మార్గంలో నడిచి దేశానికి మంచి పేరును తీసుకురావాలని అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాబు సాల పంచాయితీ మాజీ సర్పంచ్ పూజారి కేశవరావు, కోపరేటివ్ డైరెక్టర్ బైరాగి విజయ్ కుమార్, హుకుంపేట మాజీ జెడ్పిటిసి కుర్ర కాసులమ్మ గొంతిలి సర్పంచ్ రేగం రమేష్, సొవ్వ సర్పంచ్ అశోక్ కుమార్, అరకు మాజీ ఎంపీటీసీ సుందర్రావు మరియు గొల్లూరి ప్రసాద్ మాజీ సర్పంచ్ గుడివాడ ప్రకాష్ రావు మాజీ సర్పంచ్ శ్యాముల్ పాంగి వెంకటేశ్వర్లు, పాంగి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి : ఎంఈఓకు యూటీఎఫ్ నాయకుల వినతి

ముంచింగిపుట్టు, నవంబర్ 4, ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు సమరెడ్డి రాజు, సీసా గోపిలు కోరారు. ఈ మేరకు శనివారం మండల విద్యాశాఖ అధికారి కె.కృష్ణమూర్తికు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పని సరు బాట్లుపై జరిగిన అసంబద్ధత ఉత్తర్వులను సవరించాలని, ప్రతి మూడు నెలలకు అన్ని ఉపాధ్యాయుల సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని, యాప్‌లో అప్లై చేసిన లీవ్స్‌ని అప్రూవల్ చేయాలని, మాన్యువల్‌గా అప్లై చేసిన దరఖాస్తును స్వీకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. అలాగే ఉపాధ్యాయుల ఎస్.ఆర్‌లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, అన్ని రకాల ఇంక్రిమెంట్లు సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆప్షనల్ హాలిడేస్ మండలం మొత్తంగా కామన్ తేదీలుగా ప్రకటించాలని, 2022-2023 టీడీఎస్(అసెస్మెంట్ ఇయర్)ను క్లియర్ చేయాలని, ఎయిడెడ్ టీచర్స్ జీతాలు త్వరగా అయ్యేలా చర్యలు తీసుకోవాలి వినతి పత్రంలో వారు పేర్కొంటూ ఎంఈఓ కృష్ణ మూర్తికు విన్నవించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.ధర్మారావు, గౌరవ అధ్యక్షులు అప్పలనాయుడు, కోశాధికారి కూడ శ్రీనివాసమూర్తి, కార్యవర్గ సభ్యులు త్రినాథం, యూటీఎఫ్ నేతలు చిన్నబ్బాయి, మత్స్యరాజు, ధనుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యుడు కాంతారావుకు పట్టాసి ఫౌండేషన్ ఆత్మీయ సన్మానం

అరకులోయ, నవంబర్ 4, ప్రభాతవార్త



అరకులోయ మండలంలో పర్యటించిన ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ సభ్యుడు బి.కాంతారావుని శనివారం స్థానిక పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు కలిసి ఆత్మీయ సత్కారాన్ని చేశారు. విద్యార్థి దశ నుండే విద్యార్థి నాయకుడుగా ఉండి విద్యార్థుల కోసం ఎంతో కృషిచేసిన కాంతారావు నేడు ఫుడ్ కమిషన్ సభ్యునిగా ఉండటం చాలా ఆనందకరమని ఈ సందర్భంగా పట్టాసి ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. కాంతారావుతో కలిసి ఆంధ్ర యూనివర్సిటీలో చదువుకోవటం ఎంతో సంతోషంగా ఉందని ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ పట్టాసి చలపతిరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు జగ్జీవన్ రావ్, లచ్చన్న, డా.శుభన్, డా.బలరాం, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుల పర్యటన

### ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ్‌కు సంజాయిషి నోటీస్

అరకులోయ, నవంబర్ 4, ప్రభాతవార్త



రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి.కాంతారావు శనివారం అరకు మండలంలో సుడిగాలి పర్యటన జరిపారు. దీనిలో భాగంగా అరకులోయ మండలంలోని ఎంఎల్ఎస్ పాయింట్ తనిఖీ చేశారు. అక్కడ స్టాక్ బోర్డు ప్రకటించక పోవటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన ఫుడ్‌కమిషన్ సభ్యులు సంబంధిత ఇంచార్జ్‌కు సంజాయిషి నోటీస్ జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. ముందుగా యండపల్లివలస, పద్మాపురం గ్రామాలలో ఫెయిర్ ప్రైస్ షాపులు పరిశీలించి, భౌతిక వస్తువులు స్టాక్ రిజిస్టర్‌తో సరిపోల్చి సంతృప్తి వ్యక్త పరిచారు.యండపల్లివలస, దుమ్మగూడ, పద్మాపురంలలో అంగన్వాడి కేంద్రాలు పరిశీలించి వారు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం అమలుపై ఆరా తీసారు. దుమ్మగూడ ప్రాథమిక పాఠశాల, అరకువేలీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గిరిజన సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాల సందర్శించి ఆయా విద్యా సంస్థలలో అందుతున్న సేవలు, ఆహార సరఫరా నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. సభ్యులతో పాటు జిల్లా సరఫరా అధికారి పివి శ్యాం, పౌర సరఫరాల గణేష్ కుమార్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి, మీటరాలజ సహాయ కంట్రోలర్ రామచంద్రయ్య, సిఎస్ డిటి ప్రశాంత్ పాల్గొన్నారు.

## 15న చింతపల్లిలో భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాలు

### దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఎల్‌బి కామేశ్వరరావు

అరకులోయ, నవంబర్ 4, ప్రభాతవార్త



ఆదివాసీ ముద్దు బిడ్డ, భారత స్వతంత్ర సమర యోధుడు, స్వయంపాలన శిల్పి భగవాన్ బిర్సా ముండా 149వ జయంతి ఉత్సవాలను ఈ నెల 15న అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి లో నిర్వహించ తలపెట్టినట్టు దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఎల్‌బి కామేశ్వరావు తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ చింతపల్లిలో ఈ నెల 15న నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి దండకారణ్య భూభాగంలో నివసించే అన్ని వర్గాల ప్రజలు రాజకీయ ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజా సంఘాల ప్రతినిధులు అందరు ఆహ్వానితులేనన్నారు. అదే విదంగా ఈ కార్యక్రమానికి ఒడిస్సా డిఎల్ఓ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కామ్రేడ్ లలిత్ నారాయణ్ మార్కెండే, అసప్ప లతో పాటు అక్కడ నూతనంగా ఏర్పడిన ఒడిస్సా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాలతి హాజరు కనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రిటిష్ వాడితో భగవాన్ బిర్సా ముండా అవలంచిన పోరాట పటిమను అదే విదంగా భారత ఆదివాసులపై నేటి పాలకులు అనుసరిస్తున్న తీరుతెన్నులపై చర్చించనున్నామని, ఆదివాసి మేధావులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులు హాజరై భగవాన్ బిర్సాముండా జయంతి వేడుకలను జయప్రదం చేయాలని అయన కోరారు.

## నక్కపల్లిలో అడ్డూరి లోవరాజు జన్మదిన వేడుక

నక్కపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త



టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు పుట్టిన రోజు సందర్భంగా నక్కపల్లి దుర్గమ్మ ఆలయం ప్రాంగణము సమీపంలో తన అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు అల్లాడ తాతారావు, యువకుడు అల్లాడ సత్యనారాయణ (దుర్గ), పోలినాటి వీరబాబు తదితరులు ఉన్నారు.

## మాటిచ్చారంటే కట్టుబడే సీఎం...



### నెరవేర్చే సీఎం జగన్మోహన్ రెడ్డి.... వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త

మాటిచ్చారంటే ఆ మాటను నెరవేర్చుకునే ఏకైక ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను పక్కన పెట్టకుండా పని పూర్తయ్యే వరకు నిద్రపోని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ జర్నలిస్టులకు మూడు సెంట్లు ఇల్లు కట్టుకోవడానికి స్థలం కేటాయించేందుకు క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవడం శుభపరిణామని అన్నారు. శనివారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నక్కపల్లి మండలంలో పనిచేస్తున్న పాత్రికేయుల సమక్షంలో ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ వారు ఎదుట జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నక్కపల్లి మండలంలో పనిచేస్తున్న పాత్రికేయులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నెరవేర్చుకున్నారు అంటూ ఒక్కొక్కరికి మూడు సెంట్లు స్థలం కేటాయించేందుకు నిబంధనల ప్రకారం మేము సహకరిస్తామంటూ అభినందనలు తెలుపుతూ మాటిచ్చారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మాట్లాడుతూ నక్కపల్లి మండలం జర్నలిస్టుల కాలనీ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉండేదని ఆలోచనకు రూపకల్పన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చేశారని ఆయన రుణం తీర్చుకోలేని అన్నారు. పాయకరావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆచంట రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో జర్నలిస్టుల కోసం మూడుసెంట్లు స్థలం కేటించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంటూ కొనియాడారు. సీనియర్ పాత్రికేయులు ఏపీయూ డబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు, ఏపీడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి గెట్టం వెంకటరమణ, సీనియర్ పాత్రికేయులు డి.రాంబాబు, బివి సత్యనారాయణ, నర్సే హరిబాబు, వెలగా మహేశ్వరరావు, డి.మురళీకృష్ణ, పులి పెంటయ్య, నవర రమణాచార్యులు, డిఎంపిఎస్ కుమార్, పాము సత్యనారాయణ, నారద మునికృష్ణ, గొర్ల శ్రీను, అయినంపూడి రామకృష్ణంరాజు, సర్పంచులు కొలుకులూరు సురేష్ వర్మ, జిల్లా దళిత సంఘం నాయకులు కాకర వెంకట్రావు, ముద్ద శ్రీను, ఎల్లేటి సత్యనారాయణ, అల్లాడు కొండబాబు తదితరులు ఉన్నారు.

## గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్న గంజాయి మూటలు..



### చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు...కేసు నమోదు...

నక్కపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త

ప్రత్యేక క్యాబిన్ వ్యాన్ దిగువ భాగంలో ఏర్పాటు చేసుకొని చాకచక్యంగా తయారుచేసి ఆ క్యాబిన్లో గంజాయి మూటలను అమర్చి తరలిస్తుండగా నక్కపల్లి పోలీసు లకు పట్టుబడింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ గంజాయి మూటలను శనివారం ప్రత్యేక క్యాబిన్లో అమర్చి తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై విభూషణరావు ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటు చేశారు. ఈ మేరకు నక్కపల్లి పరిధిలో గల వేంపాడు టోల్ ప్లాజా వద్ద గుట్టు చప్పుడు కాకుండా మహారాష్ట్రకు చెందిన ఎంహెచ్13 సియు 6092 వాహనం వస్తున్న విషయాన్ని గమనించి తనిఖీ చేశారు. వచ్చిన సమాచారం మేరకు తనిఖీ చేస్తుండగా వాహన దారుడు అశోక్ వాహనం కింద భాగంలో ఎవరు గుర్తు పట్టణ విధంగా ప్రత్యేకమైన క్యాబిన్ నిర్మించి అందులో సుమారు 305 కేజీలు గంజాయిని అమర్చాడు. ఇది గుర్తించిన పోలీసులు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. ఆ సమయంలో వాహనం డ్రైవర్ను తప్పించుకోవడానికి ప్రయత్నించకుండా అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా ఆ గంజాయిని వైజాగ్ నుండి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లుగా తెలిపినట్లు ఎస్సై చెప్పారు. ఈ మేరకు పట్టుబడిన గంజాయిని స్వాధీన పరుచుకొని వాహనదారుడు పైన సంబంధిత వ్యక్తుల పైన సీఐ అప్పన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చేయుచున్నారు సమాచారం అందిన మేరకు భారీ గంజాయిను పట్టుకున్న నక్కపల్లి ఎస్సై విభూషణరావు పోలీస్ సిబ్బందిని సిఐ అభినందించారు.

వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపుపై

## ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయం

### ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోయిలాడ చంద్రశేఖర్



నక్కపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త

ఏపీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్న క్యాబినెట్ నిర్ణయం హర్షనీయమని ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, అక్రిడేషన్ కమిటీ సభ్యుడు కొయిలాడ ఇవ్వ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చాగంటి సర్వారావు (అవ్వ), కోశాధికారి డి రామచంద్రరావు, కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. రాష్ట్రంలో అక్రిడేషన్ ఉన్న జర్నలిస్ట్‌లు అందరికీ మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సంతోషదాయకమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అక్రిడేషన్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని మంత్రివర్గం ఆమోదం తెలపడం శుభపరిణామమని అన్నారు. ఈ మేరకు జర్నలిస్టులు అందరి తరపున ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ఏపీ క్యాబినెట్ మంత్రులకు ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్‌క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## ఉమ్మలాడ గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

మునగపాక, నవంబర్ 4 ప్రభాతవార్త



మండలంలో ఉమ్మలాడ గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస రావు అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు యలమంచిలి నియోజక వర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రూపొందించిన మేనిఫెస్టో మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని అన్నారు. ఆర్థికంగా అప్పుల్లో కూరుకుపోయిన ఆంధ్ర రాష్ట్రాన్ని తిరిగి ఆర్థికంగా పురోగతి చెందేలాగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందెలా, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కలగాలన్న 2024లో తిరిగి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కొరపాటి వీర రాజశేఖర్, మొల్లేటి సత్యనారాయణ,రాష్ట్ర బీసీ సాధికార సమితి ఎల్లపు శ్రావణ్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు సూరిశెట్టి శివాజీ,ఉమ్మలాడ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు మొల్లేటి నారాయణరావు, పల్లె అప్పలరాజు, మొల్లేటి గణేష్, మాజీ ఎంపీటీసీ కాండ్రేగుల సత్తిబాబు, కాండ్రేగుల రాము, కొణతాల సతీష్ ,శిలపరశెట్టి ఆదిబాబు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## దీపావళిని ఆనంద దీపావళీగా చేసుకోవాలి : ఉక్కు సీజీఎం (హెచ్ఆర్) జి.గాంధీ

గాజువాక నవంబర్ 4,ప్రభాతవార్త



స్టీల్ ప్లాంట్ కో-ఆపరేటివ్ స్టోర్స్ ఆధ్వర్యంలో బాణాసంచా అమ్మకాలను శనివారం సీజీఎం (హెచ్ఆర్) జి.గాంధీ ప్రారంభించారు. సెక్టార్-5లోని సీడబ్ల్యూసీ-1లో ఏర్పాటు చేసిన అమ్మకాలను ప్రారంభించి మాట్లాడుతూ దీపావళి ఆనంద దీపావళీగా చేసుకోవాలని ఆకాంక్షిస్తూ, ఉక్కు ఉద్యోగులకు, వినియోగదారులకు తక్కువ ధరలో బాణాసంచా లభ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్టోర్స్ అధ్యక్షుడు బీటీ.జగదీశ్వరరావు, కార్యదర్శి జి.నాగభూషణం, డైరెక్టర్లు ఆకుల నూకరాజు, డీవీ.నాగబాబు, పి.లోకేష్, అధికారులు ఎన్.భాను, వై.చంద్రశేఖర్, హెచ్ఎం.శ్యాగల్, కె.శ్రీనివాస్, నాయకులు కెవిఎస్ఎన్.రావు, నీరుకొండ రామచంద్రరావు, గంగవరం గోపి పాల్గొన్నారు.

## సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలి : ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, నవంబర్ 4,ప్రభాతవార్త



ఈ నెల 6వ తేదీ సోమవారం పాతగాజువాకలో నిర్వహించే సామాజిక సాధికార బస్సుయాత్రను జయప్రదం చేయాలనీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి స్థానిక టీఎస్ఆర్ కళ్యాణమండపంలో నియోజకవర్గంలో ఉన్న అన్ని వార్డు ముఖ్య నాయకులు వైసీపీ కార్పొరేటర్లు, వివిధ శాఖల డైరెక్టర్‌లు, వివిధ వార్డుల కన్వీనర్లు, గృహ సారధులు, వైఎస్ఆర్సిపి అభిమానులు, కార్యకర్తలతో ముఖ్య సమావేశం నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ బస్సు యాత్రకు ఏవిధంగా జన సమీకరణ చేయాలో సూచనలు ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వం అందించే పథకాలను పొందే లబ్ధిదారులందరిని బస్సు యాత్రకు వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ సూచించారు.

## న్యూపోర్ట్ సిఐ ఎర్రంనాయుడుకు అభినందనల వెల్లువ

గాజువాక,నవంబర్ 4,ప్రభాతవార్త



న్యూపోర్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న వివి సీఎం ఎర్రంనాయుడుని స్థానిక నాయకులు, పలు ప్రజా సంఘాలు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ముందుగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛానిచ్చి ఘనంగా సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో అఖిల భారత మానవ హక్కుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మహాత్మా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ జాగారపు శ్రీను, ఢిల్లీ సనపల,టీం, రాఘవరెడ్డి హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ ద్వారంపూడి సూర్యనారాయణరెడ్డి, బోడ్డేపల్లి సంతోష్ ట్రస్ట్ సభ్యులు అధిక సంఖ్యలో ఉన్నారు.

## మునగపాక గ్రామ ఉప సర్పంచ్‌గా బొడ్డేడ అప్పలనాయుడు ప్రమాణ స్వీకారం

మునగపాక నవంబర్ 4 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టించి పనిచేసే వారికి సముచిత స్థానం ఉంటుందనడానికి నిదర్శనం బొడ్డేడ అప్పలనాయుడు. గత పది సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన అప్పలనాయుడు సేవలను స్థానిక వైసిపి కన్నబాబు రాజు అనకాపల్లి వైసీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అప్పలనాయుడు సేవలను గుర్తించి ప్రస్తుతం ఇప్పటివరకు వైస్ ప్రెసిడెంట్గా ఉన్న పెంటకోట సత్యనారాయణ రాజీనామా చేయడంతో శాసనసభ్యులు కన్నబాబు రాజు బొడ్డేడ ప్రసాద్ ఆశీస్సులతో శనివారం వైస్ ప్రెసిడెంట్‌గా అప్పలనాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించడానికి నిదర్శనం అప్పలనాయుడు అని అన్నారు. నిస్వార్థంగా సేవలు అందించిన అప్పలనాయుడు అభివృద్ధికి ఇది నిదర్శనం అన్నారు. రానున్న కాలంలో అప్పల నాయుడు మరింత అభివృద్ధి చెంది ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్ననన్నారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డెడ ప్రసాద్‌ను పంచాయతీ పాలకవర్గం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో మండల బూత్ ఇంచార్జిల శిక్షణా తరగతులు

యలమంచిలి, నవంబర్ 4, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మున్సిపాలిటీ, మండల బూత్ ఇంచార్జిల శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ మరణించిన వారి పేర్లు, దొంగఓట్లు గుర్తించాలని తెలియజేశారు. ఓటర్ లిస్టులో పేర్లు తప్పు పడిన గుర్తించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కులుకులూరు విజయబాబు, కార్యనిర్వాహ కార్యదర్శి రాజన్న సూర్య నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ,మాజీ వైస్ ఛైర్మన్ కొటారు సాంబ, కరణం రవి కుమార్, ఐటీడీపీ పెయ్యల రామకృష్ణ, రాజన్న వెంకీ నాయుడు,మాజీ కౌన్సిలర్ పందూరి శ్రీను, గొర్లి బాబురావు, దుప్పట్ల శంకరరావు, ఎద్దుశంకర్, ఎల్లపు శ్రీను, సుబ్బయ్య నాయుడు, ప్రగడ రమణ, కాళ్ళ నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిఆర్ కుంభకోణంపై సిబిఐ దర్యాప్తు జరిపించాలి : మాజీ ఎమ్మెల్యే పల్లా



గాజువాక, నవంబర్ 4,ప్రభాతవార్త

జీవీఎంసీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, దాదాపు ఈ 3 సంవత్సరాలలో (ట్రాన్స్‌ఫర్ బిల్ రైట్స్), టిడిఆర్ జారీలో 2400 కోట్ల రూపాయలు పైచిలుక అవినీతి జరిగిందని, పరిపాలన రాజధాని పేరుతో, భారీ కుంభకోణానికి జీవీఎంసీ వేదికైందని దీనిపై సిబిఐతో గాని, సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరిపి వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలనీ మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం గాజువాక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికారుల పైన ప్రజాప్రతినిధుల పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యాలయ ఆదేశాలతో పరిపాలన రాజధాని పేరుతో సరికొత్త దోపిడీకి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టిడిఆర్లు పేరట 46 వేల కోట్ల రూపాయలు భారీ కుంభకోణం వైసీపీ నాయకుల కనుసన్నుల్లో జరిగిందన్నారు. మధురవాడ నేరేళ్ళ వలస దగ్గర 250 కోట్లు టిడిఆర్ను, సిరిపురంచర్చి వద్ద రూ.70 కోట్ల విలువచేసే టిడిఆర్‌లు పెద్ద జాలరి పేట వద్ద రూ.2800 కోట్ల టిడిర్లు సీతమ్మధార వద్ద రూ.1000 కోట్లు టిడిఆర్లు ఇవ్వటానికి జీవీఎంసీ పాలకవర్గం తీర్మానం చేసిందని అని అన్నారు. ఈ తీర్మానాలు వెనుక ముఖ్యమంత్రి కార్యాలయ హస్తం ఉందని అన్నారు. గాజువాక నియోజవర్గం కూర్మన్నపాలెం రోడ్డు విస్తరణలో కూడా టిడిఆర్ పేరిట భారీ కుంభకోణం జరిగిందని అన్నారు. ప్రజల్లో వస్తున్న తీవ్రమైన ఆగ్రహాన్ని ఆందోళన దృష్టిలో పెట్టుకొని సిబిఐతోగాని సిట్టింగ్ హైకోర్టు జడ్జితోగాని విచారణ చేయకపోతే జీవీఎంసీ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు 67వ వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు 88వ కార్పొరేటర్ బోండా జగన్, తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎస్ అనంతలక్ష్మి, వార్డు అధ్యక్షులు పప్పు శంకర్రావు, కోయిలాడు శంకరరావు,రట్టి వాసు,మాడిష్ కనకరాజు. గాజువాక నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులుశివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు కేంద్రాల్ని పరిశీలించిన ఆర్డీవో

నర్సీపట్నం నవంబర్ 4, ప్రభాతవార్త



కేంద్ర ఎన్నికల కమిషన్ ముసాయిదా ఓటర్ లిస్టు విడుదల చేయడంతో నర్సీపట్నం డివిజన్లో ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిని నర్సీపట్నం ఆర్డిఓ జయరామ్ ఎమ్మార్వో అన్నాజీరావు కలిసి వేములపూడి బలిఘట్టం ప్రాంతాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సిబ్బంది పారదర్శకంగా పని చేయాలని ఎక్కడ తప్పులు జరగకుండా కొత్త ఓటర్లను నమోదు చేయాలని చనిపోయిన వ్యక్తులను తొలగించేటప్పుడు పక్క సమాచారం తీసుకొని తొలగించాలని ఆయన అన్నారు.

## నర్సీపట్నంను కరువు మండలంగా ప్రకటించాలి

### ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి



నర్సీపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలాన్ని కరువు మండలంగా ప్రకటిచాలని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి డిమాండ్ చేశారు. శనివారం నర్సీపట్నం మండలం కృష్ణాపురం గ్రామంలోని వరి పొలాలను సందర్శించారు. తాండవ జలాశయం ఆధారిత కృష్ణాపురం, మొండికండి తదితర గ్రామాల్లో వరి పొలాలు నీరు లేక బీటలు వారి ఎండిపోతున్నాయన్నారు. ఎకరానికి 40వేల పైగా పెట్టుబడి పెట్టిన పొలాలు కళ్లముందే ఎండిపోతున్నాయని. రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు తగిన మోతాదులో లేక పంటలు పోయాయని, మండలాలను కొలమానంగా పరిగణించి. జిల్లాలో కరువు లేదని జిల్లా అధికార యంత్రాంగం చెబుతున్నారన్నారు. వాస్తవంగా గ్రామాలను యూనిట్గా తీసుకొని కరువును నిర్ధారించాలని డిమాండ్ చేశారు. గతంలో తాండవ జలాశయం గేట్లు మరమ్మత్తులు చేయకపోవడంతో వేల క్యూసెక్కుల నీరు వృధాగా పోయిందన్నారు. కావున అనకాపల్లి జిల్లాన్ని కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సక్రమంగా ఓటర్ల జాబితా రూపొందించాలి

నర్సీపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త



నర్సీపట్నం పురపాలక సంఘం సమావేశ మందిరంలో నర్సీపట్నం ఎమ్మార్వో అన్నాజీరావు మున్సిపల్ కమిషనర్ రవిబాబు అధ్యక్షతన నర్సీపట్నం మండలం అర్బన్ కలిపి 84 మంది బిఎల్‌లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో అన్నాజీరావు మాట్లాడుతూ అక్టోబరు 27వ తారీఖున ఎన్నికల కమిషన్ ముసాయిదా ఓటర్ లిస్టును విడుదల చేసిందని దానిపై బిఎల్ అందరూ పరిశీలన చేసుకొని తమ విధులను సక్రమంగా నిర్వహించి ఆరోగ్యకరమైన ఓటర్ లిస్టు తయారు చేయడానికి అందరూ సహకరించి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పూర్తిస్థాయి వాటర్ లిస్టును జనవరి ఐదున ఎ ప్రకటిస్తారని తెలిపారు నవంబరు నాలుగు ఐదు ఆరు తేదీలు డిసెంబరు రెండు మూడు తేదీలలో ప్రత్యేక ఓ టర్ నమోదు కార్యక్రమాలు చేపడుతున్నా మని తెలిపారు. అభ్యంతరాలు ఏమైనా ఉంటే డిసెంబర్ 9 లోపున తెలియ జేయాలని అన్నారు వివాదాలకు ఎక్కడ ఆస్కారం లేకుండా పై అధికారులు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు అనుసరించి పని చేయాలని తెలిపారు.కొత్త ఓటర్లను నమోదు చేయటం, వ్యక్తులను వాటర్ లిస్ట్ నుంచి తొల గించడం వంటి పనులను చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి సుధావాణి బిఎల్వోలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం

మాడుగుల నవంబర్ 4, ప్రభాతవార్త



రెండు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం మాడుగుల నియోజకవర్గంలో శనివారం ప్రారంభమైంది. మొత్తం నాలుగు మండలాల్లో కూడా వాటర్లో నమోదు మార్పులు చేర్పులు చేపట్టారు. నియోజకవర్గ ఎన్నికల ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి జే మాధవి మాడుగులతో పాటు వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. మాడుగుల తహసిల్దార్ పివిరత్నం, ఉప తహశీల్దార్ సత్యనారాయణ, ఎన్నికల సీనియర్ సహాయ అధికారి పూర్ణయ్య తదితరులు కూడా ఈ కార్యక్రమాన్ని పరివేక్షించారు. నియోజవర్గంలో మొత్తం 235 పోలింగ్ కేంద్రాల్లో 18 నుంచి 19 సంవత్సరాల వయసు వారు 83 మంది, 20 ఏళ్లు పైపడ్డవారు 78 మంది తొలి రోజు నూతన ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. అలాగే ఫారమ్ 7లో 38 మంది, ఫారం 8లో 65 మంది నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 25 మంది వీఆర్వోలు, 32 మంది ఏఈఆర్వోలు, 234 మంది సూపర్వైజర్లు విధులు నిర్వహించారు. ఆదివారం కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందని అర్హులైన వారందరూ ఈ అవకాశం సద్వినియోగించుకోవాలని స్థానిక తహసిల్దార్ పీవీరత్నం విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరుపై హర్షం

మాడుగుల, నవంబర్ 4, ప్రభాతవార్త



వర్కింగ్ జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఇళ్ల స్థలాల మంజూరుపై ముఖ్యమంత్రి అంగీకారం తెలుపుతూ క్యాబినెట్ ఆమోదించడం పట్ల అనకాపల్లి జిల్లా ఏపీయూడబ్ల్యూజే హర్షం చేసింది. ఈ మేరకు జిల్లా ఉపాధ్యక్షుడు రోబ్బా శ్రీను,కార్యవర్గ సభ్యుడు ఏలూరు సురేష్ తదితరులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇళ్ల స్థలాలు కేటాయింపుతో పాటు ఇలా నిర్మాణాలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.

## చోడవరం ప్రారంభమైన చిత్రకళా ప్రదర్శన పోటీలు



చోడవరం నవంబరు 4, ప్రభాతవార్త

చోడవరం గ్రామ సమాజంలో శనివారం ఆరవ జాతీయ చిత్రకళ ప్రదర్శన పోటీలు ప్రారంభమయ్యాయి. చోడవరం చిత్రకళ నిలయం వ్యవస్థాపకుడు బి సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అలాగే సీనియర్ చిత్రకళ పోటీలను ఆచార్య మురు ముత్యాల నాయుడు, జూనియర్స్ విభాగ చిత్రకళ పోటీలను గోవడ షుగర్స్ ఎండి వి ఎస్ నాయుడు ప్రారంభించారు. ఇంకా ఈ కార్యక్రమంలో చోడవరం అటవీశాఖ అధికారి రవివర్మ, చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడు వాక సత్య రావు, న్యాయవాదులు డేవిడ్ ఎం గౌరీశంకర్, ప్రముఖ చిత్రకారులు దేవి ప్రసాద్, రాఖి తదితరులు పాల్గొన్నారు, ఆర్‌కు ఈ డి ఎస్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ధర్మ శ్రీ మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా పదవి విరమణ చేసినప్పటికీ సూర్యనారాయణ మాస్టారు గత ఆరేళ్లుగా చిత్రకళ పోటీలు నిర్వహిస్తూ చిత్ర కళాకారులను ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే తో పాటు పలువురిని సత్కరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిత్ర కళాకారులు ప్రదర్శించిన చిత్రాలను అతిథులు తిలకించారు. ప్రతినిధులు టీవీ రమణ ప్రసాద్ రాజు, తిరుపతిరావు విశ్వనాథ్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం పోలీస్ స్టేషన్ సందర్శించిన డిఐజి

చోడవరం నవంబర్ 4, ప్రభాతవార్త

విశాఖ రేంజ్ డిఐజి ఎస్ హరికృష్ణ శనివారం చోడవరం పోలీస్ స్టేషన్ సందర్శించారు. సందర్భంగా స్టేషన్ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎస్పీ మురళీకృష్ణ డిఎస్పి వి సుబ్బరాజు, సీఐ శ్రీనివాసరావు, ఎకెపి సూర్యనారాయణ, ఎస్ఐ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బెహారా ఆసుపత్రిలో ప్రమాదం

**గోపాలపట్నం, నవంబరు 4, ప్రభాతవార్త:**

స్థానిక ఆర్ఆర్.వెంకటాపురం గ్రామం వద్ద గల బెహారా ఆసుపత్రిలో లిఫ్ట్ వైరు తెగిపడ్డ ఘటనలో పలువురు గాయపడ్డారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూడడం గమనార్హం. దుర్ఘటన జరిగి నాలుగు రోజులు కావస్తున్నప్పటికి బయటకు రాకుండా చూడడంలో అటు ఆసుపత్రి వర్గాలు, ఇటు బాధితుల మధ్య లోపాయికారి ఒప్పందం జరిగడమే కారణమన్న వాదనలు వినవస్తున్నాయి. ఇటీవల సింహాచలం డిపోకి చెందిన ఒక అధికారి భార్య అస్వస్థతతో బెహారా ఆసుపత్రిలో చేరినట్టు సమాచారం. ఆమెను పరామర్శించేందుకు వచ్చిన ఆర్టీసి సిబ్బంది ఆసుపత్రి లిఫ్ట్ ఎక్కారు. అదే సమయంలో లిఫ్ట్ వైర్లు తెగిపోవడంతో ఒక ఉదుటన కిందకు పడిపోయిందని తెలుస్తుంది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో లిఫ్ట్‌లో 13 మంది వరకు వున్నట్టు సమాచారం. పరిమితికి మించి అధిక సంఖ్యలో ఎక్క డం వల్ల బరువు పెరిగి లిఫ్ట్ ప్రమాదం సంబంవించి వుంటుందని భావిస్తున్నారు. కాగా ప్రమాదంలో రీజనల్ చైర్మెన్ ప్రాణ్, సింహాచలం డిపో కార్యదర్శి రాజులతో పాటు మరో ఇద్దరు మహిళల ఎముకలకు ఫ్రాక్చర్లు అయ్యాయని తెలుస్తుంది. వీరితో పాటు మరో 9 మంది కూడా గాయపడినట్టు సమాచారం. గాయపడిన వ్యక్తులకు ప్రథమ చికిత్స చేసిన ఆసుపత్రి యాజమాన్యం ఎముకలు విరిగిన వారికి శస్త్రచికిత్సలను ఉచితంగా చేసినట్టు చెబుతున్నారు. కాగా ఈ ప్రమాదంపై ఎటువంటి ఫిర్యాదులు రాకపోవడంతో పాటు సమాచారాన్ని కూడా అత్యంత రహస్యంగా వుంచడం వెనుక ఆసుపత్రి వర్గాలకు ఆర్టీసి సిబ్బందికి కుదిరిన లోపాయికారి ఒప్పందమే కారణమన్న అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. అయితే అధిక బరువు కారణంగా మాత్రమే లిఫ్ట్ ప్రమాదానికి గురయి వుండొచ్చని, అనుకోకుండా జరిగిన ప్రమాదంలో తప్పులు వెతకడం సరికాదన్న వాదనలు కూడా వినవచ్చాయి.

## వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త**

జీవీఎంసీ పరిధిలో 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణసురేష్, వార్డు అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ 60వ వార్డు నాయకులు అంగరాంప్రసాద్, జివిఎల్ వి నరేష్, ఆడారి హరీష్ బిల్డర్ శ్రీను, మళ్ల ధనలత, ఆధ్వర్యంలో నెహ్రూనగర్‌లో 13.1లక్షలతో సిసి డ్రైన్లు, సిసిస్టెప్స్ నిర్మాణానికి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కొండవాలు ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారానికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గడపగడపకు వచ్చిన సందర్భంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈనేపథ్యంలో స్థానిక ప్రజలు కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే ఆయన స్పందించి త్వరలోనే ఆ సమస్యలు పరిష్కారం నిమిత్తం శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు కలిదిండి బద్రీనాథ్, పశ్చిమ నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ పుర్రె సురేష్ యాదవ్ ,స్థానిక నాయకులు సచివాలయ సిబ్బంది గృహసారథులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో మహిళలే మహారాణులు

**విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త:**

జగనన్న పాలనలో మహిళలే మహారాణులు అంటున్న మాజీమంత్రి, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న వైయస్సార్ చేయూత మహిళా మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జునరావు జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర ముఖ్య అతిథులు పాల్గొనడం జరిగింది. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి మార్ట్ ను సందర్శించి మార్ట్‌లో ఉత్పత్తులు కోసం అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం విశాఖ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళా సాధికారత లో భాగంగా వైయస్సార్ చేయూత మహిళా మార్ట్ ద్వారా మండలం లో ఉన్న ప్రజలు అందరికీ నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకు అందించడం జరుగుతుందని నాణ్యమైన సరుకులు అందించడం వలన ప్రజలకు నాసిరకం సరుకులు కల్తీ సరుకులు నుంచి విముక్తి కలుగుతుంది అని దీని వలన ఆరోగ్యంగా జీవిస్తారు కనుక ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహిళలే మహారాణులు అని మహిళా సమైఖ్యల ద్వారా జీవనోపాధులు ఏర్పాటు చేసి వివిధ ఆదాయ అభివృద్ధి కలాపాలు చేపట్టి ప్రతీ ఒక్క సభ్యురాలిని మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతీ వేదికలో చెప్పిన రీతికి అనుగుణంగా మహిళలకు వైయస్సార్ చేయూత వైయస్సార్ ఆసరా సున్నా వడ్డీ ఇలా పలు పథకాలు ఇవ్వడం తోపాటు దానికి బ్యాంక్ లను అనుసంధానం చేస్తూ స్త్రీ నిధి ఉన్నతి జగనన్న తోడు రుణాలు ద్వారా ఆర్థికత చేకూర్చు చేస్తూ మహిళలు ఉత్పత్తి చేసే వస్తువులను అంతర్జాతీయ మార్కెట్ లో అమ్ముకునే విధంగా ప్రభుత్వం వివిధ సంస్థలు ద్వారా ప్రోత్సహం అందిస్తుంది. ఆనందపురం మండలంలో 1522మది మహిళలు అందరి ఇది ఆర్థికంగా ఉంటుంది మహిళలను ఆర్థికంగా కాకుండా రాజకీయాలులో కూడా పదవులు అధిరోహించేలా బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన మహిళా రిజర్వేషన్ లను ఏపీలోనే దేశంలో అధిక శాతంలో ప్రవేశ పెట్టి పదవుల్లో మహిళలకు పెద్దపీట వేసినగొప్ప నాయకుడు జగనన్న అని మహిళలలుమీరంతా బాగుండాలంటే మళ్ళీ జగనన్ననే ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర మాట్లాడుతూ దేశంలో మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి వెరైనా ఉన్నారా అంటే అది కేవలం జగనన్నే ఉన్నత స్థాయికి ఎదిగేలా చేసారని ఈరోజు మాకుంటూ ప్రత్యేక గుర్తింపు గౌరవం లభిస్తుంది అంటే అది వైసీపీ ప్రభుత్వం లో జగనన్న పాలనలోనే అని అన్నారు. విశాఖ జిల్లా మల్లికార్జున రావు విశాఖ జిల్లా అధికారులు, ప్రాజెక్టు అధికారులు సెర్ప్ అధికారులు కన్వీనర్లు , సచివాలయం సిబ్బంది గృహసారథులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం

**విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమాలే రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నారని విశాఖ ఎంపీ, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ అన్నారు. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈమేరకు స్థానిక జీవీఎంసీ 12వ వార్డు కార్పొరేటర్ అక్రమాని రోహిణి రామారావుతో కలిసి శనివారం లీలా సుందరయ్యనగర్, నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సచివాలయాలు పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్ తూర్పు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, 12వ వార్డు సీనియర్ నాయకులు సత్య మందారెడ్డి కర్నీటి సుబ్బారెడ్డి బలరాజు, సూర్యారావు జోతిప్రకాష్ బోని శివరామకృష్ణ, హుసేన్ వాసు, వొక్కర శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## 23వ వార్డులో అభివృద్ధి పనులు

**విశాఖపట్నం నవంబర్ 4, ప్రభాతవార్త**

విశాఖలో స్థానికంగా జీవిఎంసీ 23వ వార్డు శివాజీపాలెం వీధి మద్దిలపాలెం వద్ద పలు అభివృద్ధి పనులకు శనివారం నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంపీ ఎంవివి సత్యనారాయణ కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సిసి రోడ్లు సిసి కాలువలు వరద నీటి కాలువల నిర్మాణం చేయుటకు గాను సుమారు రూ. 33.45లక్షల రూపాయల జీవీఎంసీ నిధుల వ్యయంతో నిర్మించనున్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి సత్య రెడ్డి, జీవీఎంసీ అధికారులు, స్థానికులు మహిళలు పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఏపీఈఆర్సీ విచారణ

**విశాఖసిటీ ,నవంబర్ 4, ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఆధ్వర్యంలో వివిధ అంశాలపై శనివారం విచారణ నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి, సభ్యులు ఠాకూర్‌రామ్ సింగ్, సీవీఆర్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలో ఏపీఈఆర్సీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్‌సీవీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ బహిరంగ విచారణలో వివిధ సంస్థల వారు, ప్రతినిధులు తమ వాదనలను వినిపించడంతో ధ్యానలోని మూడు విద్యుత్ పంపిణీ సంస్థల పరిధిలోని వినియోగదారులతో పాటు ఢిల్లీ, హైదరాబాద్ నుంచి కూడా పాల్గొన్నారని తెలిపారు. రెన్యూవబుల్ పవర్ పర్చేజ్ ఆబ్లిగేషన్ (ఆర్‌పిఓ) గ్రిడ్ సపోర్టుఛార్జెస్, డిమాండ్ జెనరేషన్ ఛార్జెస్, ట్రూఅప్ ఛార్జెస్, పవర్ పర్చేజ్, అగ్రిమెంట్ వంటి వివిధ అంశాలపై ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్మిషన్ కార్పోరేషన్ (ఏపీట్రాన్స్‌కో) ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్)లు , ఏపీపీసీసీ, టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్, రైన్ సి, కార్బన్ (ఇజ్రా) లిమిటెడ్, విస్‌విడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వలహాన్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్, వాయు(ఇండియా) పవర్ కార్పొరేషన్ సంస్థల లాయర్లు, అధికారులు పాల్గొని వారి వాదనలను కమిషనర్ కి తెలియచేసారని తెలిపారు. ఈ విచారణ కార్యక్రమంలో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం వెలువరిస్తామని పేర్కొన్నారు.ఇక్కెన ప్రతినిధుల విశాఖలోని ఏపీఈఆర్సీ క్యాంపు కార్యాలయాల నుంచి విచారణలు జరుగుతాయని స్పష్టం చేసారు.

## నేడే నేవీ మారథాన్

7వ పేజీ తరువాయి..

రన్నర్లు ఐఎన్ఎస్ కళింగ సమీపంలోని వేపల ఉప్పాడ దగ్గర యూ టర్న్ తీసుకుంటారు. అన్ని రేసులు ఎంజీఎం పార్క్, వీఎంఆర్డీఏ వద్ద ముగుస్తాయి. ఈ సంవత్సరం మారథాన్‌కు సంబంధించిన ఏర్పాట్లలో హైడ్రేషన్ , మెడికల్ పాయింట్లు కన్వీనియన్స్ స్టేషన్లు ,రన్నర్లను ఉత్సాహం ఉంచడానికి రేసు మార్గంలో వినోద కార్యక్రమాలు ఉంటాయి. 21 కిలోమీటర్ల 5.15 గంటలకు ప్రారంభమవుతుంది. 10 కిలోమీటర్ల రేసు 6.15 గంటలకు ప్రారంభమవుతుంది. అన్నిఈవెంట్లు లో బహుమతుల పంపిణీ ఎంజీఎం (గ్రౌండ్స్, వీఎంఆర్డీలో 8 గంటలకు ఇస్తారు.

## ప్రజారోగ్య భద్రతే మన సిఎం లక్ష్యం

**విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త**

ప్రజారోగ్య భద్రతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నానని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 47వ వార్డు సచివాలయం కప్పరాడ డా. వైయస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 45వ వార్డు సచివాలయం వాసుదేవనగర్ కమ్యూనిటీ హాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈక్యాంపులో ముఖ్య అతిధిగా కె కె రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోగ్య భద్రత కోరకు అనేక విధాలుగా కృషి చేస్తున్నారని అన్నారు వైయస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అనేక వ్యాధులను ఈ పథకంలోకి చేర్చడం జరిగిందని ఒక్క రూపాయి నుంచి ఎంత ఖర్చైన కూడా అమలయ్యే విధంగా సమూల మార్పులు తీసుకురావడం జరిగింది. ఆయన అన్నారు. ఒకవేళ ఆ వైద్యం ఆరోగ్యశ్రీ లోకి రాని ఎడల హాస్పిటల్ లో వైద్యం చేయించుకుని దానికి సంబంధించిన బిల్స్ సీఎం కార్యాలయానికి సబ్మిట్ చేస్తే సి యం ఆర్ ఎఫ్ ద్వారా ఆ ఖర్చులు రియంబర్స్మెంట్ పెట్టుకునే విధంగా కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. డిప్యూటీ మేయర్ పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్ స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, జెసిఎస్ మండల కన్వీనర్ వసంత అప్పారావు, సీనియర్ నాయకులు హరిపట్నాయక్ సుకుమార్, విజయ్ రాఘవులు, యం సునీల్ కె చిన్న గాలి ప్రసాద్, నేపాల్ శ్రీను ముక్క రమణ, జోయ్ నాయుడు పైడి నాగరాజు అనిల్ చందురెడ్డి, సాగర్, జయకుమార్, జీవీఎంసీ అధికారులు సచివాలయ సిబ్బంది, మెడికల్ సిబ్బంది వాలంటరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి మోదీ గెలిస్తే దేశానికి రక్షణ కరువు

**విశాఖసిటీ, నవంబర్ 4, ప్రభాతవార్త**

సిపిఎం బస్సు బృందానికి ప్రజలు పూర్ణమార్కెట్‌లో సిపిఎం బస్సు బృందానికి ప్రజలు, అసంఘటిత రంగ కార్మికులు,చిరు వ్యాపారులు ఘన స్వాగతం పలికారు. ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర శనివారం విశాఖలోని ఎన్ఏడి లో ఉదయంప్రారంభమై కంచరపాలెం,ఆర్టిసి ఆర్టీసి కాంప్లెక్స్, జగదాంబ మీదుగా పూర్ణామార్కెట్ లోని మధ్యాహ్నం ప్రవేశించింది. పూర్ణామార్కెట్‌లో జరిగిన సభకు ముఖ్య అతిధిగా హాజరైన సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి మాజీ ఎంపిపి మధు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో దేశంలో మోదీ గెలిస్తే దేశంలోని ప్రజలకు రక్షణ ఉండదని ఆందోళన వ్యక్తం చేసారు. ఏపి లో జగన్‌పాలన ప్రజాలకు నష్టంగా మారిందని ఏపి తెలంగాణలో అధికారంలో వున్న వారిని అడ్డం పెట్టుకుని తెలుగు రాష్ట్రాల్లో పెత్తనం చెలయించాలని బిజేపి నాటకాలు సిపిఎం సాగనివ్వదని హెచ్చరించారు. ఉభయ తెలుగురాష్ట్రాలకు మంచి రోజులు వస్తున్నాయన్నారు. ఉభయ తెలుగురాష్ట్రాల్లో ముఖ్యమంత్రులపై ప్రజలల్లో వ్యతిరేకత పెరిగిపోయిందని ఉన్న రెండు ప్రభుత్వాలు రానున్న రోజుల్లో తూర్పు దండం పెట్టి వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో జరిగిన జాతీయ ఉద్యమాల్లో కమ్యూనిస్టులు ఎన్నో విషయాలు చెప్పారని బ్రిటిష్ వాళ్ళు పోవాలని ఏకకంఠంతో చెప్పారన్నారు. ఆ రోజుల్లో బ్రిటీష్ వారికి మద్దతుగా ఉన్న ఇక్కడ భూస్వాములు , రాజులు జమిందారులు పోవాలని అన్నా ఇప్పుడు అదే విధంగా బిజేపికి మద్దతు ఇస్తున్నటువంటి వాళ్లంతా ఆదాని, అంబానీ కూడా పోవాలని అంటున్నాం అన్నారు. బిజేపికి రాష్ట్రంలో జగన్‌మోహన్, పవన్‌కళ్యాన్ పంత పాడుతున్నటువంటి చంద్రబాబు మానుకోవాలని హితవు పలికారు. దేశంలో మనికి మంచి రోజులు వస్తున్నాయని బిజేపి బంగాళాఖాతంలో కలిసిపోయే రోజులు వచ్చాసాయని ఎక్కడ చూసిన ప్రజలు బిజేపిని చిత్కరిస్తున్నారు, విశాఖలోని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ,తెలుగురాష్ట్రాల్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు ప్రకటించకపోవడం ఈ పూర్ణామార్కెట్ ప్రజలు ప్రశ్నిస్తే ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ ,ఈ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు బాధలు మేము పడలేకపోతున్నామని చెప్పున్నారన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే ల్కోల్ కార్పొరేటర్ ఇద్దరు కలిసి ఆసీలును అడ్డగోలుగా వసూలు చేస్తు కార్పొరేషన్ యొక్క ఆదాయానికి గండి కొడతున్న సరే ప్రభుత్వం ఏం చేస్తుందని మధు ఎద్దేవా చేసారు. రాష్ట్రంలో వైఎస్ఆర్పిని ప్రభుత్వం మొత్తం అవినీతి కోణంలో మునిగి తేలుతుందని తెలుగుదేశం విషయానికి వస్తే ఢిల్లీలో బిజేపిని బలపరిచిందని రైతు చట్టాలను కార్మికులకు వ్యతిరేక చట్టాలను బలపరిచడం దుర్మార్గమన్నారు. ఇప్పుడు తెలుగుదేశాన్ని బిజేపికి వ్యతిరేకంగా ప్రశ్నించే ఇతర పార్టీలను గంప కింద్ర కూర్చోబెట్టి పనిచేస్తూ బిజేపి పబ్బం గడువుకుంటోందన్నారు. చంద్రబాబు అరెస్టు జరిగితే పురందేశ్వరి తీసుకువచ్చి తెలుగుదేశం స్థానంలో బిజేపి రావాలని ప్రయత్నిస్తుందన్నాది నిజం కదా అని ప్రశ్నించారు. గడిచిన నాలుగున్నర ఏళ్లలో ప్రత్యేక హోదా లేదని విభజన హామీ లేదని రైల్వేజోన్ లేదని మీ యొక్క సమస్య పరిష్కారం చేయలేదని వారు చెప్పారు. బస్సు జాతా రథసారథి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.లోకనాథం మాట్లాడుతూ విశాఖ జీవిఎంసీ లో టిడిఆర్‌ల పేరు తో వెయ్యి కోట్లు దోచుకున్నారని ఈ విషయం లో టీడీపీ, వైసీపీ దొందూ దొందే అన్నారు. ఈ డబ్బంతా మునిసిపల్ కార్మికులు, పట్టణ పేదలు సామాన్యులదని తెలిపారు. సభ వేదిక పై పార్టీ రాష్ట్ర నాయకులు ఏవి నాగేశ్వరరావు, బి.ప్రభావతి, హరిబాబు, జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు డాక్టర్ బి.గంగావు, ఆర్.కె.యస్.వి కుమార్ ,బి.పద్మ,బి.జగన్, బి.ఈశ్వరమ్మ, జిల్లా కమిటీ సభ్యులు పి.మణి, రాజు,నరేంద్ర,పై.రాజు,డి అప్పలరాజు, పి.వెంకటరావు,టి.నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మూడోరోజూ ఐసిఐడి 25వ కాంగ్రెస్ వేడుకలు

**విశాఖసిటీ, నవంబర్ 4, ప్రభాతవార్త**

ఐసిఐడి 25వ కాంగ్రెస్ వేడుకలు శనివారంతో మూడోరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సిడబ్ల్యుసి చైర్మన్ అండ్ ఐఎన్‌సిఐడి అధ్యక్షులు కుష్వీందర్ వోహ్రా, సిడబ్ల్యుసి డైరెక్టర్ సునీల్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐసిఐడి 25 వ కాంగ్రెస్ ను భారతప్రభుత్వజలశక్తి మంత్రిత్వశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ప్రారంభించారు అని, ముఖ్యఅతిధిగా ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారని చెప్పారు.నీటిపారుదల యొక్క వివిధ అంశాలపై 12 ప్రత్యేక సెషన్‌లు తో పాటు 4 సైడ్ ఈవెంట్‌లను కలిగి ఉందని అన్నారు. ఈ సెషలలో కాంగ్రెస్ ప్రశ్నలు 64,65 పై దృష్టి కేంద్రీకరించబడ్డాయని . ప్రధానంగా నీటిపారుదల నీరు ,డిమాండ్ నిర్వహణ యొక్క సరఫరా వైపు పెంపుదల గురించి ప్రస్తావించారు అని తెలిపారు. యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ), ఇంటర్నేషనల్ వాటర్ మేనేజ్‌మెంట్ , ఇండియా నేషనల్ కమిటీ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజీ , ఎమ్ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్, నార్వే గ్లోబల్ ప్రత్యేక అంశాలపై ఈ 4 సైడ్ ఈ వెంట్‌లను నిర్వహించామని అన్నారు. నీటి పారుదల సంభావ్యత ,అవసరాలు మహిళలు, నీరు తదితర వాటి మ్యాపింగ్ ఈ ప్రతిష్టాత్మక కాంగ్రెస్ 57 సంత్సరాల భారతదేశంలో నిర్వహంచబడుతోంది. ఇది దాదాపు 1300 మంది నిపుణులతో కూడిన ప్రపంచ సమాజాన్ని ఒకచోట చేర్చిందని . ఇందులో 40 దేశాల నుండి 350 మంది విదేశీ ప్రతినిధులు జలవనరుల నిర్వహణ నీటిపారుదల , పారుదల సవాళ్లను పరిష్కరించడానికి అంకితభావంతో ఉన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాడిసన్‌బ్లూరిసార్ట్‌లో ప్రారంభించారు అని చెప్పారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా రక్షణ యాత్ర




**విశాఖసిటీ నవంబర్ 4, ప్రభాతవార్త**

సిపిఎం కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా రక్షణ యాత్ర జరింది. సిపిఎం ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర కంచమెట్టుకు చేరుకుంది. ఈ బస్సుయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాధం, రాష్ట్రకమిటీ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, కె.ధనలక్ష్మి,బి.ప్రభావతి పాల్గొన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవిఎస్ ,లోకనాధం నాగేశ్వరరావు హరి బాబు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బి.పద్మ, కార్యక్రమన్నిదేద్దశించి లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ . అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర చేపట్టింది. చివరిగా నవంబర్ 15వ తేదీన విజయవాడలో భారీ బహిరంగసభ నిర్వహిస్తుంది. దేశంలోనూ రాష్ట్రంలోనూ నెలకొన్న పరిస్థితులు ప్రజలందరినీ కలవరపరుస్తున్నాయి. ఎవరో వచ్చి మనల్ని ఉద్ధరిస్తారని ఎదురు చూసే కన్నా మన బతుకులను రాష్ట్ర భవిష్యత్తును సక్రమ మార్గాన నడిపించడానికి ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన కాలం వచ్చిందని వారు చెప్పారు. ఈ ఉద్యమంలో సిపిఎం ప్రజలతోపాటు ఉంటుందని అన్నారు. రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు పూర్తి కావస్తుందని అప్పుడు మనకు అరచేతిలో స్వర్గం చూపించారని కేంద్రంలోని బిజేపి నాయకులు ప్రత్యేహోదా పోలవరం జాతీయ ప్రాజెక్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రామాయంపట్నం మేజర్‌పోర్టు, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ,విభజన హామీలలో ఒకటి అమలు కాలేదని రాష్ట్రాప్రజల్ని నిలువునా మోసం చేసిన బిజేపి అంతటితో ఆగకుండా మనరాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికిగా గుండెకాయలాంటి విశాఖ ఉక్కును తెగనరకడానికి తయారైందని వారు దుయ్యబట్టారు. విజయవాడలో జరిగే భారీ బహిరంగ సభకు తరలిరండి అని వక్తలు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారాం, ఆర్‌కెఎస్‌వి కుమార్, బి.జగన్ కంచరపాలెం జోన్ కార్యదర్శి బొట్టా.ఈశ్వరమ్మ ఈ సభకు అధ్యక్షత వహించారు. ఓ.అప్పారావు, బి.సింహాచలం,ఎం. ఈశ్వరరావు, ఏ.పుష్పాంజలి సాహు, ఎస్.సోమేశ్వరరావు, సిహెచ్ కమల, ఎం.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతికి నూతన ఆవిష్కరణలు కీలకం

### -గీతం యూత్ కాన్‌క్లేవ్‌లో ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ జనరల్

**విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త**




పారిశ్రామిక రంగం నుంచి అంతరిక్ష రంగం వరకు నూతన ఆవిష్కరణల ఆవశ్యకత ఎంతో ఉందని దేశ ప్రగతికి నూతన సాంకేతిక పరిజ్ఞానం కీలకం అని ఎన్ ఎస్ టి ఎల్ డైరెక్టర జనరల్ డాక్టర్ వై. శ్రీనివాసరావు పేర్కొన్నారు. సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చి బోర్డు (సెర్బ్) ఇండియన్ నేషనల్ అకాడమి ఆఫ్ ఇంజనీరింగ్ సంయుక్తంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి యువ సమ్మేళనం యూత్ కాన్‌క్లేవ్ 2023 ముగింపు సభకు శనివారం ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార సాంకేతిక రంగం కమ్యూనికేషన్ వ్యవస్థలు శక్తి వనరుల రంగంలో వస్తున్న మార్పులను యువత ఆర్థం చేసుకోవాలన్నారు. హరిత సాంకేతిక పరిజ్ఞానం తో రూపొందించే సరికొత్త ఆవిష్కరణలకు ప్రపంచ వ్యాప్తిగా డిమాండ్ ఉందన్నారు. భారత దేశం రక్షణ రంగంలో అంతరిక్ష రంగంలో ఇతర దేశాలతో పోటీ పడుతోందని తెలిపారు ఇండియన్ నేషనల్ అకాడమి ఆఫ్ ఇంజనీరింగ్ (ఐఎన్ఎఇ) జాతీయ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ శివాజి చక్రవర్తి మాట్లాడుతూ నూతన ఆవిష్కరణల ద్వారా యువత స్టార్టప్ లతో ఏ విధంగా ఎదగవచ్చో వివరించారు. బజాజ్ ఆటో సంస్థ నైపుణ్య అభివృద్ధి అధిపతి రమేష్ వేణు గోపాలస్వామి మాట్లాడుతూ దేశంలోని ఐఐటిల సహ వివిధ విద్యాలయాల నుంచి వస్తున్న యువతో నైపుణ్యాల లోపం గుర్తించి తమ సంస్థ బజాజ్ ఇంజనీరింగ్ స్కిల్స్ ట్రైనింగ్ (బెస్ట్) పేరిటి ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పిందని తెలిపారు. 70శాతం ప్రాక్టికల్ శిక్షణతో ప్రత్యేక కోర్సులను రూపొందించి వివిధ విద్యాలయాల ద్వారా యువతకు శిక్షణ ఇస్తున్నామన్నారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న 200పైగా సమస్యలను తాము గుర్తించామని వాటి పరిష్కారాన్ని కనుగొనే వారికి సహకరిస్తామన్నారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం ఇండియన్ నేషనల్ అకాడమి ఆఫ్ ఇంజనీరింగ్ (ఐఎన్ఎ ఇ) కోర్డినేటర్ ప్రొఫెసర్ డి ఆర్ ప్రసాద్‌రాజు, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్ యువతో నైపుణ్యాలను వెలికితీయడానికి ఈ తరహా యువ సమ్మేళనాలు మరిన్ని జరగాలన్నారు. గీతం రీసెర్చి డవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజాపప్పు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ యువ సమ్మేళనంలో ఆరోగ్యరంగం అంతరిక్ష రంగం రోబోటిక్స్ గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్ స్మార్ట్‌సిటీ అర్బన్ ప్లానింగ్ బయోమెడికల్ ఇంజనీరింగ్ వంటి రంగాల పై విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

## ఓటరు లిస్ట్‌లో పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలి

### -గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



**అగనంపూడి , నవంబర్ 4, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు ఓటర్ లిస్ట్ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. శనివారం ఆంధ్ర రాష్ట్ర బ్రహ్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ జి. పూర్ణ ఆధ్వర్యంలో 79, 85 వ వార్డులలో వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ తరుపున ఓటర్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యాక్రమానికి గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి79వ వార్డు వేపచెట్టు జంక్షన్లో ఉన్న కేంద్రం వద్ద పాల్గొని ఓటర్లకు వోటర్ లిస్టులో పేరు ఉన్నదో లేనిదో చూసుకోవాలని లేనిచో కొత్త ఓటర్లు గా నమోదు చేసుకోవాలని సూచన చేయడం జరిగింది. అలాగే వేరు ప్రాంతంలో ఉంటూ ఇక్కడకు వచ్చి స్థిరపడిన వారు అడ్రస్ మార్పు కూడా చేసుకోవలని సూచించడం జరిగింది. అలాగే 85వ వార్డులో కూడా మినీ జగదాంబ జంక్షన్ అగనంపూడి సెంటర్ పినమడక కృష్ణుడు గుడి వద్ద ఓటర్ నమోదు కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని 79, 85 వవార్డు లో ప్రజలు ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్రహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జి పూర్ణ, ప్రశాంతి, నగర్ సచివాలయం కన్వీనర్ టి హర్ష, గొలగాని శ్రీను స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌పై ప్రతీ కేసులో 420 నమోదయ్యింది

### -టిడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్

**విశాఖసిటీ నవంబర్ 4, ప్రభాతవార్త**




వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ఉన్న ప్రతీ కేసులో 420 నమోదైందని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ అన్నారు. శనివారం జిల్లా టిడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం చివరి ఆరు నెలల్లో తెలుగుదేశం పార్టీ ని అడ్డుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎదురోకలేమని అక్రమ కేసులు పెడుతోందని ఆయన దుయ్యబట్టారు, స్కిల్ కేసులో చంద్రబాబునాయుడు 52 రోజులు జైలులో ఉంచారని ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా ఇంటెరిమ్ బెయిల్‌తో బయటకు వచ్చారని అన్నారు. అప్పటి నుంచి జగన్, విజయసాయిరెడ్డికు భయం మొదలైందని అందుకే మద్యం ఇసుక కేసులు పెట్టారని ఆయన చెప్పారు. ఏది అక్రమమో ఏది సక్రమమో ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు. జగన్ పై సిబిఐ 2012 నుంచి 2014 వరకూ 11 చార్జిషిట్‌లు వున్నాయని కాని అవిఏవి పట్టనట్లు సంతోషంగా తిరుగుతున్నారని 43 వేల కోట్లు దోచేశారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చార్జీషీట్లు నమోదుయ్యాయి అని అన్నారు. ప్రతీ కేసులోనూ జగన్ పై కామన్ గా సెక్షన్ 420 నమోదైందని ఇటువంటి వ్యక్తి చంద్రబాబుపై అక్రమ కేసులు పెడతారా అని ఆయన ప్రశ్నించారు. సిబిఐ కేసుల్లో 341 వాయిదాలకు వెళ్లలేదని జగన్ బెయిల్ పై వచ్చి పదేళ్లు పూర్తయిందని అక్రమాస్తుల కేసుల్లో జగన్‌తోపాటు ఐఏఎస్, ఐపిఎస్‌లు కూడా భాగస్వాములయ్యారు. వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 98 మందిపై అభియోగాలున్నాయని రెవిన్యూపత్రాలు మార్చేసిన ధర్మాన ప్రసాదరావు రెవిన్యూ మంత్రి ఎలా అయ్యారు అని ప్రశ్నించారు. ఆలీబాబా ఆరడజను దొంగలు కాదు ఆలీబాబా అందరూ దొంగలే అని అన్నారు.

## కంచర్ల చేతుల మీదుగా పేదలు, వృద్ధులకు చీరలు పంపిణీ



**ఆరిలోవ, నవంబర్ 4, ప్రభాతవార్త**

ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు కుమారుడు స్వర్గీయ యశ్వంత్ 26వ జయంతి వేడుకలు ఆరిలోవలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంచర్ల కుటుంబికులతో పాటు ఆరిలోవ ప్రాంతా వాసులు కలిసి కేక్‌కట్ చేశారు. అనంతరం పేదలకు, వృద్ధులకు ఆయన చేతులు మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అచ్యుతరావు మాట్లాడుతూ మా అబ్బాయి యశ్వంత్ చిన్నతనంలోని స్వర్గీయులు అయ్యారని ప్రతి ఏడాది మా అబ్బాయి జన్మదిన్నా పురస్కరించుకొని అందరికీ తను వంతు సాయాన్ని అందిస్తూ అందరి మధ్యలో జయంతి వేడుకలు జరుపుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుధీర్, ఆరిలోవ ప్రాంతా వాసులు ఆధిక సంఖ్యలో హాజరయ్యారు.

## కళాసంస్థలను, కళాకారులను ప్రోత్సహించాలి



**జగదాంబ, నవంబర్ 4, ప్రభాతవార్త**

నగరంలో ప్రముఖ సినీ సంగీత సంస్థ మెలోడిక్రియేటర్స్ ఆధ్వర్యంలో 'ఆనాటి హృదయాల ఆనందగీతం' పేరిట నిర్వహించిన సినీసంగీత విభావరి అందర్ని అలరించింది. ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథిగా వాగ్దేవి స్కూల్ ప్రిన్సిపల్ ఎంవివి సత్యనారాయణ హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాసంస్థలను, కళాకారులను ప్రతి ఒక్కరు ఆదరించాలన్నారు. గత 23 సంవత్సరాలుగా మెలోడిక్రియేటర్స్ సంగీత సంస్థచేపడుతున్న విభిన్న సంగీత కార్యక్రమాలను ప్రసంసించారు. నగరానికిచెందిన పలువురు గాయనీ, గాయకులు సినీ గీతాలను ఆలపించి ప్రేక్షకుల మన్ననలు పొందారు.వ్యాఖ్యాతగా వ్యవహరించి కళారంగానికి తనదైన శైలిలో సేవలందిస్తున్న రాథారాణినిఘనంగా సన్మానించారు. మెలోడి క్రియేటర్స్ అధ్యక్షుడు, గాయకుడు సిహెచ్.వి.సత్యనారాయణ,సంస్థ కార్యదర్శి ఎంవిరాజశేఖర్, కొణతాలరాజు, వి.ప్రభాకర్,ఫణిస్వామి, ఎంఎస్ మాధవ్, సన్‌మూర్తి, భయ్యాశ్రీనివాస్,ఫణింద్ర ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయ పూర్వ ధర్మకర్త కీ.శే.పిళ్లా కృష్ణంనాయుడుకి ఘన నివాళులు



పీఎం పాలెం, నవంబర్ 4, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం గ్రామ పెద్దలు, చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ పూర్వ ధర్మకర్త కీ.శే.పిళ్లా కృష్ణంనాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈరోజు చంద్రంపాలెం గ్రామ రచ్చబండ వద్ద కృష్ణంనాయుడు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన చిత్రపటం వద్ద చంద్రంపాలెం గ్రామ పెద్దలు, శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రతినిధులు, చంద్రంపాలెం గ్రామస్తులు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణంనాయుడు భార్య పిళ్లా అమ్మాజీ, సోదరుడు పిళ్లా రాము, కుమారులు పిళ్లా చంద్రశేఖర్, మహేష్, బంధు మిత్రులు, చంద్రంపాలెం గ్రామ పెద్దలు, శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రతినిధులు, వివిధ పార్టీల స్థానిక నాయకులు, చంద్రంపాలెం గ్రామస్తులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కృష్ణంనాయుడు చంద్రంపాలెం గ్రామ అభివృద్ధిలోను, శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణంలోనూ, శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి, నగరాలు సామాజిక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, అదే విధంగా 2019 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశారని కొనియాడారు.

## ఓటర్ల నమోదు కార్యక్రమం



పెదబయలు నవంబర్ 4ప్రభాతవార్త

ఓటర్ల నమోదు కార్యక్రమంలో పర్యవేక్షణ చేస్తున్న తహశీల్దార్ సిహెచ్ కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనమేరకు నవంబర్ నెల మొదటి వారం నుండి ఈనెల చివరి తేదీ వరకు పోలింగ్ స్టేషన్ సచివాలయం పరిధిలో 18 ఏళ్ళు నిండిన యువతీ యువకులకు ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక తహశీల్దార్ సిహెచ్ కృష్ణారావు శనివారం విలేఖరులకు తెలిపారు. పర్యవేక్షణ నిమిత్తం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి అడుగులపుట్టు సచివాలయం ఆల్మపుట్టు పరిడ సచివాలయం సీకారి పంచాయతీ కౌరుపల్లి వరకు తహసీల్దార్ సిహెచ్ కృష్ణారావు సుడిగాలి పర్యటన చేశారు. సచివాలయం లాస్లో సిబ్బంది పానీతీరును పరిశీలించారు. ఈకార్యక్రమంలో విఆర్ఒలు కె సత్యారావు సల్లంగి అజాద్ వెచ్చంగి జోగారావులు పాల్గొన్నారు.

## కౌరూపల్లి గ్రామంలో జగనన్న భూసర్వే



పెదబయలు, నవంబర్ 4,ప్రభాతవార్త

జగనన్న భూరక్ష భూసర్వే భాగంగా సీకారి పంచాయతీ కౌరూపల్లి గ్రామంలో గ్రామసభకు రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ సీకారి వెంకటరమణ మాట్లాడుతూ జగనన్న భూసర్వే ద్వారా ప్రజలకు మంచి జరుగుతుంది. భూ సమస్య పరిష్కారం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం సీకారి సర్పంచ్ గుల్లెలి కృష్ణా రావు ఎంపీటీసీ సభ్యులు వంతాల ఆనందరావు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కొర్రా కనకరాజు స్థానిక విఆర్ఓ బాలకృష్ణ సర్వేయర్ నేరోడి మాధవరావు బాలన్న నాయకులు నూకరాజు పాల్గొన్నారు.

## పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఖండిస్తూ నిరసన



చోడవరం, నవంబర్ 4, ప్రభాతవార్త

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఖండిస్తూ చోడవరంలో పీడీఎస్ఓ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీడీఎస్ఓ జిల్లా కార్యదర్శి సియాద్రి రుద్రి మాట్లాడుతూ దశాబ్దాలుగా పాలస్తీనా ప్రజలపై సామ్రాజ్యవాద అమెరికా అండతో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులలో వేలాది మంది పాలస్తీనా ప్రజలు ఇప్పటికే చనిపోయారు. వాస్తవానికి 1948కి ముందు ప్రపంచంలో ఇజ్రాయిల్ అనే దేశం లేదు. హిట్లర్ చేస్తున్న దాడులకు భయపడి యూదులంతా పాలస్తీనా ప్రాంతానికి రావడం జరిగింది. 75 ఏళ్లుగా పాలస్తీనీయుల భూభాగాలను ఆక్రమించుకుని, పాలస్తీనీయులను తమసొంత గడ్డపై శరణార్థులుగా మార్చి, పాలస్తీనా ప్రజలకు నీరు, ఆహారం, కరెంటు, ఇంధన సరఫరాలను అందకుండా చేస్తున్నారు. ఇజ్రాయెల్ దురహంకారానికి, యుద్ధోన్మాదానికి, ఆకృత్యాలకు అడ్డు అదుపులేకుండా పోయింది. గాజాపై విరుచుకు పడుతున్న ఇజ్రాయెల్ శుక్రవారం మరో భారీ దాడికి పాల్పడింది. గాజాలో ప్రధాన ఆసుపత్రి అల్-షిఫా ప్రాంగణంపై రాకెట్లను ప్రయోగించింది. దీంతో అంబులెన్సు వాహనాలు ఛిద్రమయ్యాయి. ఈ దాడిలో భారీ సంఖ్యలో రోగులు ప్రాణాలు కోల్పోయారని గాజా ఆరోగ్యశాఖ వర్గాలు ప్రకటించాయి. శుక్రవారం నాటికి ఇజ్రాయెల్ దాడుల్లో 9,227 మంది పాలస్తీనా ప్రజలు మృతి చెందారని ఇందులో అధికంగా పసిపిల్లలు, స్త్రీలే ఉన్నారు. అమెరికా ఆంక్షలుకు లొంగని దేశాలపై ఈ రకమైన పరోక్ష దాడులకు అనుకుంటుంది. ఇజ్రాయులకు కావలసిన ఆయుధాలను, సైన్యాన్ని అమెరికా దగ్గరుండి సరఫరా చేస్తుంది కాబట్టి యుద్ధాన్ని తక్షణమే ఆపాలని, గాయపడిన ప్రజలందరికీ ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలని, పాలస్తీనా ప్రజలకు ఆహారం, నీరు, సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ఓ నాయకులు రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులోని గౌరీ పరమేశ్వరుల పండగ రాట ప్రతిష్టాపన

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు,నవంబర్4, ,ప్రభాతవార్త

పాడేరులో వెలసిన శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరుల పండగ ముహూర్తపురాటను పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చేతుల మీదగా ప్రతిష్టించడం జరిగింది. ఈ వేడుక శనివారం కన్నుల పండుగ జరిగింది. గౌరీ పరమేశ్వరుల పండగను అత్యంత వైభవంగా నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా చేసినటువంటి తొలి కార్యక్రమం రాట ప్రతిష్టాపన మహోత్సవం శాస్త్రవేత్తంగా నిర్వహించారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గౌరీ పరమేశ్వరుల పండగను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటులో జరుగుతున్నాయని తెలిపారు. ఈనెల 11వ తారీకు నుంచి వచ్చే నెల 4వ తారీకు వరకు కార్తీక మాస ఉత్సవాలు జరగ నున్నాయని గౌరీ సేవా సంఘ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర, కొణతాల సతీష్ ప్రశాంత్, మల్ల పరమేశ్వరరావు, తనకాల సూరిబాబు, నాయుడు, శ్రీను అధిక సంఖ్యలో సంఘం మహిళలు పాల్గొన్నారు.

## విజిలెన్స్ వారోత్సవాలు



పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త

సెంట్రల్ విజిటన్స్ కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం ఈ నెల 5వ తేదీ నుంచి 10 తేదీ వరకు విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా విశాఖపట్నం, అనకాపల్లి, పాడేరు జిల్లాలలో వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విజిలెన్స్ అదనపు సూపరింటెండెంట్ స్వరూపరాణి తెలిపారు. శనివారం విఆర్ ఫంక్షన్ హాలులో విజిలెన్స్ అవగాహన వర్క్షాప్ను నిర్వహించారు. ఇందులో సుమారు 250 మంది వివిధ శాఖల నుండి ఉద్యోగస్తులు, ప్రజలు హాజరైనారు. లంచం ఇవ్వటం తీసుకోవటం నేరం అని అదే విధంగా ఎక్కడైనా సరుకులు నాణ్యత లోపం ఉన్నా, తూనికలు కొలతలలో తేడాలు ఉన్న, రేషన్ సరుకు జాప్యం, ప్రభుత్వం నుండి ప్రజలకు అందవలసిన పథకాలు జాప్యం మొదలగు వాటిపై ఏమైనా పిర్యాదులు ఉన్న విజిలెన్స్ అధికారులకు తెలియజేయ వలసిందిగా కోరారు. ఈ కార్ర్యమానికి సిఐలు జి కోటేశ్వరరావు, ఎస్.లక్ష్మోజి, ఎస్ఐ రవికుమార్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అందరి వాడికి సత్కారం...



నక్కపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త

నక్కపల్లి పట్నంలో అందరివాడిగా పిలవబడే నవర నూకరాజు శర్మ టైపు (మాస్టర్ను), గ్రామానికి చెందిన పలువురు ఆయన సేవలు కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. శనివారం నక్కపల్లి వారపు సంత వద్ద ఉన్న దుర్గా అమ్మవారి ఆలయం ప్రాంగణంలో పూజారి అల్లాడ సత్యనారాయణ, తాతారావులు ఆలయ ప్రాంగణంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో ఆయన అందించిన సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అల్లాడ తాతారావు మాట్లాడుతూ నవర నూకరాజు శర్మ లాంటి వ్యక్తి మన గ్రామంలో ఉండడం అందరికీ ఎంతో చేదోడు వాదోడుగా దైవ కార్యక్రమాలు తన సేవలను అందిస్తూ అందరివాడుగా పిలబడుతున్నాడని, మన గ్రామానికి ఇది మంచి అవకాశం అని అన్నారు. సత్కరించిన వారిలో సీనియర్ టిడిపి కార్యకర్త అల్లాడ రాము యువకులు పోలినాటి వీరబాబు, టిడిపి పట్టణ అధ్యక్షుడు అద్దూరి లోవరాజుతో పాటు పలువురు యువకులు ఉన్నారు.

## ఘనంగా అన్న సమారాధన....



నక్కపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త

మండల కేంద్రమైన నక్కపల్లి సంత వద్ద ఉన్న దుర్గమ్మ వారి ఆలయ ప్రాంగణంలో నవరాత్రి ఉత్సవాల ముగింపు అనంతరం శనివారం నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో వేలాది మందికి భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. పూజారి అల్లాడ సత్యనారాయణ ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం ఈ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు వీసం నానాజీ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, అల్లాడ కొండబాబుతోపాటు పలు రాజకీయ పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. అల్లాడ తాతారావు, అద్దూరి లోవరాజు, అల్లాడ రాము, సన్యాసిరావు, పోలినాటి వీరబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దు

### గడుతూరు గ్రామ సచివాలయం ప్రారంభోత్సవంలో శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త

ప్రజలకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హెచ్చరించారు. జి.మాడుగుల మండలం గడుతూరు గ్రామ సచివాలయాన్ని భాగ్యలక్ష్మి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇదివరకు సర్పంచ్ తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల మళ్ళీ పునరావృతం అయితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు సేవలను మరింత చేరువయ్యే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని దానిలో భాగంగానే సచివాలయాలు ఏర్పాటు చేసిందని అటువంటి వ్యవస్థలో పనిచేసే అధికారులు సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని చెప్పారు. పాలనను ప్రజలకు చేరువ చేయాలన్న సదుద్దేశంతో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దశగా జగన్మోహన్ రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని ఆయన ఆదర్శాలు, ఆశయాల కనుగుణంగా ఇక్కడ నియమింపబడ్డ అధికారులు, సిబ్బంది పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక పరిస్థితులను అర్థం చేసుకొని పని చేయాలని సూచించారు. సచివాలయంలో పనిచేసేవాళ్ళు అంతా కూడా మన బిడ్డలేనని చిన్న చిన్న పొరపాట్లు జరిగితే వాటిని సరిదిద్దుకునేందుకు స్థానిక నాయకులు వారికి అవకాశాలు ఇవ్వాలని చెప్పారు. అందరినీ కలుపుకొని పోయే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతిరోజు మధ్యాహ్నం మూడు నుంచి ఐదు గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించి తీరాలని మీ గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యలున్న పరిష్కారానికి ఆ స్పందన ఉపయోగపడుతుందని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాము గుర్తించిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తున్నామని వాటికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపిస్తే ప్రస్తుతం దానికి సంబంధించిన పనుల నిధులు కూడా మంజూరయ్యాయని చెప్పారు. త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. జి.మాడుగుల మండలంలోని 17 పంచాయతీలకు తొమిది సచివాలయాలను ప్రారంభించుకోవడం జరిగిందని చెప్పారు.

### పెదలోచలిలో సిసి రోడ్డు ప్రారంభం

జి.మాడుగుల మండలం పెద్దలోచలిలో 250 మీటర్ల సిసి రోడ్డును పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శనివారం ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో ఈ రహదారిని నిర్మించడం జరిగిందని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానికులు తెలియజేసిన ఈ సమస్యకు నేటితో పరిష్కారం లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొర్ర పద్మ, సర్పంచ్ మతే అప్పలమ్మ, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సురభంగి రామకృష్ణ, జెసిఎస్ ఇంచార్జ్ లంకెల కళ్యాణ్, సచివాలయ కన్వీనర్లు కుమ్మరి చంద్రావతి, బోనంగి మత్స్య కొండబాబు, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నాగూర్ బాబు, లువ్వా సింగ్ ఎంపిటిసి గబ్బాడి సన్యాసిదొర, సొలభం ఎంపిటిసి కూడా చిన్నారావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాంగి ఆంధ్రయ్య, వైఎస్ఆర్సిపి మండల సీనియర్ నాయకులు తమర్బ శంకర్రావు, మసాడి గంగరాజు, కొండపల్లి మత్స్యరాజు, కోరపు కొండబాబు, వంతల రమణ, వంతల కృష్ణారావు, సప్ప అర్జున్, కూతంగి వెంకటరమణ, మత్స్యకొండ నాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మణ పడాల్, ఎంపీడీవో జయసాగర్, ఎమ్మార్వో అప్పలస్వామి, సీఐ సత్యనారాయణ, జేఈ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లికే వన్నె తెచ్చిన హాకీ మండల విద్యాశాఖాధికారి కె.నరేష్



నక్కపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త

రెండవరోజు ఉత్సాహంగా రాష్ట్రస్థాయి హాకీ మండల కేంద్రమైన నక్కపల్లిలో శుక్రవారం ఎంతో అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి బాలబాలికల హాకీ పోటీలు ఉరకలెత్తిన ఉత్సాహంతో రెండవరోజుకు చేరుకున్నాయి. జరుగుతున్న పోటీలను స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా బి.ఎస్.హాకీ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు హాకీపై ఆసక్తి పెంపొందించడం అభినందనీయమని అన్నారు. ఈరోజు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నక్కపల్లిని అగ్రస్థానంలో నిలబెట్టి, నక్కపల్లికే వన్నె చేకూర్చారని అన్నారు. హాకీఅనగా కేరాఫ్ నక్కపల్లి అనేవిధంగా గుర్తింపు తీసుకుని వచ్చారన్నారు. రెండో రోజైన శనివారం జరిగిన హాకీ పోటీలలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బాలురు విభాగంలో తూర్పు గోదావరి-విశాఖపట్నం జట్లు అదేవిధంగా కడప-అనంతపురం హాకీ జట్లు సువ్వా-నేనా అంటూ హెూరాహెూరీగా తలపడ్డాయి. వివిధ జిల్లాలనుండి వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చక్కని వసతి, వైద్యం, విద్యుత్ సౌకర్యాలను కల్పించడంతో పాటు రుచికరమైన భోజన సదుపాయాలను కూడా కల్పించారు. ఆదివారం మధ్యాహ్నంతో ఈ పోటీలు ముగుస్తాయని, అనంతరం క్రీడా మైదానంలో ప్రముఖుల చేతులమీదుగా బహుమతులు, ప్రశంసాపత్రములు అందజేయడం జరుగుతుందని మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ పేర్కొన్నారు. బి.ఎస్.హాకీ క్లబ్ ప్రతినిధి కొల్నాటి తాతాజీ, ఎస్జిఎఫ్ కార్యదర్శి నాగేశ్వరరావు, శేఖర్ వ్యాయామ ఉపాధ్యాయులు నాయుడు, ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు, వేమగిరి నూకరాజు, రాణీలలిత, బి.సత్యారావు, సత్తిబాబు, తదితర మూడు మండలాల హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, చోడిశెట్టి సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ బీబీ, ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, చుక్కల సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

## 25 మంది రక్తదానం



మాధవధార, నవంబర్ 4, ప్రభాతవార్త

సీనియర్ తెలుగుదేశం కార్యకర్త సనపల అప్పలస్వామి వర్ధంతి సందర్భంగా రోటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం మాధవధార కమ్యూనిటీ హాల్లో జరిగిన ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొని అప్పలస్వామి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం 25 మంది యువతి, యువకులు రక్తదానం చేసి రోటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగింది. వాస్తవానికి సనపల అప్పలస్వామి బతికున్న సుమారు 20 సార్లు రక్తదానం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## గిరిజన యువతకు సివిల్ సర్వీసెస్‌పై ఉచిత శిక్షణ



రంపచోడవరం, నవంబర్ 4, ప్రభాతవార్త

ఏజెన్సీలోని డిగ్రీ పాసై ఉన్న గిరిజన యువతి యువకులకు తొమ్మిది నెలల పాటు సివిల్ సర్వీసెస్ రాష్ట్రంలోని గ్రూప్ వన్. గ్రూపు టు ఉద్యోగాలకు ఐటీడీఏ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. శనివారం ప్రాజెక్ట్ అధికారి వారి క్యాంపు కార్యాలయంలో రంపచోడ వరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని డిగ్రీ పాసై ఖాళీగా ఉన్న గిరిజన అభ్యర్థులకు ఉచితంగా సివిల్ సర్వీసెస్ గ్రూప్ వన్ గ్రూపు 2 పరీక్షల కొరకు 9 నెలల పాటు స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్లో అనుభవజ్ఞులతో భోజనం, వసతి, సౌకర్యాలతో ఏర్పాటుచేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ శిక్షణకు ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల నవంబర్ 13వ తారీకు నుండి 18వ తారీఖు వరకు ఐటీడీఏ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని డిగ్రీ పాసైన యువతీ యువకులను ప్రాజెక్ట్ అధికారి కోరారు. 9 నెలల పాటు శిక్షణకు గిరిజన కుటుం బాలకు సంబంధించిన డిగ్రీ పాసైన గిరిజన యువతి యువకుల నుండి దరఖాస్తులు స్వీకరించబడునని ఆయన అన్నారు. ఇందులో మొదటి టెస్టు నవంబర్ 26 అదేవిధంగా మొదటి లెవెల్ పరీక్ష ఫలితాలు నవంబర్ 28న ప్రకటించడం జరుగుతుంది. రెండవ లెవల్ టెస్టు డిసెంబర్ మూడో తారీఖు నిర్వహించి డిసెంబర్ ఐదవ తేదీన రెండవ లెవెల్ ఫలితాలు ప్రకటించిన జరుగుతుందని ఆయన తెలిపారు. డిసెంబర్ 8వ తేదీ 9వ తేదీన రెండు టెస్టులలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. డిసెంబర్ 10వ తేదీన ఫైనల్ లిస్టు ప్రకటించిన జరుగుతుందని అదేవిధంగా డిసెంబర్ 15వ తారీకు నుండి 2024 సెప్టెంబర్ 15వ తారీకు వరకు తొమ్మిది నెలలపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా రంపచోడవరం ఐటీడీఏ పరిధి నుండి సివిల్స్ ఉద్యోగాలు రాష్ట్రంలో గ్రూప్ వన్ గ్రూప్ 2 ఉద్యోగాలు సాధించే విధంగా ఐటీడీఏ ప్రోత్సహించడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. అదేవిధంగా ఆసక్తిగల గిరిజన యువతి యువకులు కుల ధృవీకరణ పత్రము ఆధార్ కార్డు డిగ్రీ పాసైనటువంటి సర్టిఫికెట్లు నాలుగు పాస్పోర్టు తీసుకొని వచ్చి దరఖాస్తు ఫారం పూర్తి చేసి సమర్పించాలని ఆయన అన్నారు.

## జాతీయ ఆర్చరీ పోటీల్లో యువ ఆర్చరీ క్రీడాకారుడు గెమ్మెలి బైరాగినాయుడుకి బంగారు పతకం

### రెండవసారి జాతీయ అర్చరీలో గోల్డ్ మెడల్



పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త

గోవాలో జరుగుతున్న 37వ నేషనల్ గేమ్స్ ఆఫ్ ఇండియా జాతీయ క్రీడల్లో విలువిద్య (ఆర్చరీ) క్రీడల్లో చక్కటి ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించిన పాడేరు పట్టణం సుంద్రుపుట్టుకు చెందిన గెమ్మెలి బైరాగి నాయుడు ఈ పోటీల్లో బంగారు పతకాన్ని(గోల్డ్ మెడల్) సాధించాడు. ఆర్చరీ క్రీడాకారుడు గెమ్మెలి బైరాగి నాయుడు 2023 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున ఈ క్రీడల్లో పాల్గొని ఈ నెల 4వ తేదీ (శనివారం) జరిగిన ఆర్చరీ ఫైనల్స్‌లో గెమ్మెలి బైరాగి నాయుడు చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించి బంగారు పతకాన్ని సాధించాడు. యువ ఆర్చరీ క్రీడాకారుడు గెమ్మెలి బైరాగి నాయుడు 2015 సంవత్సరం కేరళలో జరిగిన 35వ జాతీయ క్రీడల్లో కూడా విలువిద్య క్రీడా పోటీల్లో చక్కటి ప్రతిభ ప్రదర్శించి బంగారు పతకాన్ని తొలిసారిగా సాధించగా గోవాలో జరిగిన క్రీడల్లో తన ప్రతిభను కనబరిచి రెండవ సారి జాతీయ క్రీడల్లో బంగారుపతకాన్ని సాధించి తన సత్తాను మరోసారి బైరాగినాయుడు చాటాడు. యువ ఆర్చరీ క్రీడాకారుడు గెమ్మెలి బైరాగి నాయుడుకు అల్లూరి జిల్లా ఆర్చరీ అకాడెమీ (కోచ్)అడపా సుధాకర్ నాయుడు వ్యవహరిస్తున్నారు. గోవాలో జరుగుతున్న 37వ నేషనల్ గేమ్స్ ఆఫ్ ఇండియా జాతీయ క్రీడలు గత నెల 25వ తేదీ నుంచి ఈ నెల 9వ తేదీ (నవంబర్) గోవాలో జరగనున్నాయి. యువ ఆర్చరీ క్రీడాకారుడు గెమ్మెలి బైరాగి నాయుడు జాతీయ క్రీడల్లో రెండవ సారి తన ప్రతిభను ప్రదర్శించి విలువిద్యలో బంగారు పతకం సాధించడం పట్ల విలువిద్య క్రీడాకారులుశోభ సంతోష్, సాదేకు శివ, లాయర్ తమర్బ ప్రసాదునాయుడు, శెట్టి ఆనంద్(జనసెన), వందేమాతరం శీనన్న టీమ్ సభ్యులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## వేములకొండ సచివాలయ పరిధిలో రూ.21.9కోట్లతో అభివృద్ధి పనులు

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేర్చాము -రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు



రంపచోడవరం, నవంబర్ 4, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేములకొండ పంచాయతీ పరిధిలో సంక్షేమ పథకాలు అమలకు అభివృద్ధి పనులు కోసం రూ.28.44కోట్లు ఖర్చు చేసామని ఎమ్మెల్యే నాగుల పల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ (అనంతబాబు)లు అన్నారు. రంపచోడవరం మండలం వేములకొండ సచివాలయ పరిధిలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలోని వేములకొండ, కాకవాడ తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. లబ్ధిదారులకు వ్యక్తిగతంగా చేకూరిన ప్రయోజనాన్ని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీలో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. టీడీడీ ఏళ్ల తరబడి పాలన చేసిన ఏజెన్సీలో మారుమూల గ్రామాలకు సరైన రహదారి సౌకర్యాలు ఏర్పాటు చేయలేదన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వేములకొండ గ్రామంలో రూ.70లక్షలతో సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్‌లకు నూతన భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. దబ్బవలస, వెట్టి చెలకల, రాతిమామిడి వరకు రూ.3కోట్లతో మెటల్ రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. పనులు కూడా ప్రారంభమైనట్లు తెలిపారు. రూ. 90 లక్షలతో పీరుకొండ, తిరగటిరాళ్లు వరకు మెటల్ రోడ్డు మంజూరు, పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. రూ.25లక్షల వ్యయంతో సీమగండిలో కల్వర్టు నిర్మాణం చేసామన్నారు. నవరత్నాలల్లో భాగంగా ఈ నాలుగేళ్ల కాలంలో 1200 మందికి రూ. 6కోట్ల 54లక్షలు లబ్ధి చేకూరిందన్నారు. రూ.13కోట్ల 69లక్షలు కాకవాడ, ఆకూరు బిటీ రోడ్డు మంజూరైందన్నారు. త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. కాకవాడ ఆశ్రమ పాఠశాలను రూ.35 లక్షల వ్యయంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పీరుకొండ, రాకోట, సీమగండి, సోకులగూడెం, సువర్లవాడ, తిరగటిరాళ్లు, వేములకొండ, దబ్బవలస గ్రామాల్లో తాగునీటి అవసరాలు తీర్చేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, పనులు ప్రారంభమైయ్యాయి. వేములకొండ సచివాలయ పరిధిలో కేవలం అభివృద్ధి పనులు కోసం రూ.21.9కోట్లు ఖర్చు చేసామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దాదాపుగా అమలు చేయడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతమైన కాకవాడ గండిపై సెల్ నెట్‌వర్క్ అందుబాటులో తీసుకురావడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరింతా బాధ్యతగా పనిచేసి ఏజెన్సీ అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్నారు. ఈ ప్రాంతంలో గిరిజనుల సాగులో ఉన్న 4622 ఎకరాల అటవీ హక్కుల చట్టం ద్వారా పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే 102 మందికి కొత్త ఇళ్లు మంజూరు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బందం శ్రీదేవి, జడ్పిటీసీ పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, సర్పంచ్ పండుదొర, మంగా బొజ్జయ్య, ఎంసీటీసీ కుంజం వంశీ, సచివాలయ కన్వీనర్ పండా రామకృష్ణదొర, పార్టీ అధ్యక్షుడు జల్లేపల్లి రామన్నదొర, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్‌లాలీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ కార్డుకు దరఖాస్తులు చేసుకోవాలి



రంపచోడవరం, నవంబర్ 4, ప్రభాతవార్త

రంపచోడవరం మండలంలోని 18సం.ల నుండి యువత యువకులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్ కార్డుకు దరఖాస్తులు చేసుకోవాలని రంపచోడవరం తహశీల్దార్ పివివి జయ కుమార్ పేర్కొన్నారు. శనివారం రంపచోడవరం మండలంలోని పెద్దగెద్దడ వేములకొండ గ్రామాలలోని పోలింగ్ బూతులను బిఎల్ఓలు, వీఆర్వోలుతో తహశీల్దార్ పర్యటించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం తహశీల్దార్ పివివి జయకుమార్ మాట్లాడుతూ రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ వారి ఆదేశాల మేరకు ఈనెల 4, 5వ తారీఖు రెండు రోజులపాటు 18 సం.ల యువతి యువకులు ఓటర్ కార్డుకు దరఖాస్తులు చేసుకునే విధంగా స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని 18 సం.ల నుండి యువతీ యువకుల తల్లిదండ్రులు ఓటర్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని మీ పిల్లలకు తెలియజేయాలని ఆయన కోరారు. ప్రతి ఇంటికి బిఎల్వోలు. వీఆర్వోలు వెళ్లి ఓటర్ కార్డు దరఖాస్తులు చేసుకునే వారికి అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు

పీఎం పాలెం, నవంబర్ 4, ప్రభాతవార్త

విశాఖపట్నంలో జరుగుతున్న పలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలను డా.పి.జగదీశ్వర రావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు సందర్శించి పేషెంట్‌లతో సంభాషించి, ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యాదికారులకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇవి పట్టణ ఆరోగ్య కేంద్రములలో గల 21సచివాలయాలలో నిర్వహించారు పట్టణ ప్రాంతంలో సాయంత్రం 5:30ని.ల వరకు అందిన రిపోర్ట్ ప్రకారం 10454 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన ఓపిలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు తెలియచేశారు. ఈ వైద్య శిబిరాల్లో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు జివిఎంసి అధికారులు, బి.నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్డతీగల యూటిఎఫ్ మండల అధ్యక్షులుగా కుంజం శ్రీనివాస్

### ప్రధాన కార్యదర్శిగా కె.వి రాఘవులు ఏకగ్రీవంగా ఎన్నిక



అడ్డతీగల, నవంబర్ 4,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల యుటిఎఫ్ అధ్యక్షుడిగా కుంజం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కె.వి.రాఘవులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు వై.విల్సన్ బాబు, పర్యవేక్షకునిగా కె.కృష్ణ వ్యవహరించారు. ముఖ్య అతిథిగా ఆడిట్ కమిటీ కన్వీనర్ పి మంగరాజు, అతిథి సభ్యులుగా రంపచోడవరం నియోజవర్గ ఇంచార్జ్ వెంగళరావు హాజరయ్యారు. యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్‌గా జి.తేజరావు ఎస్.నాగప్రసాద్, ఎస్.చిన్నిబాబు, కె.కరుణశ్రీ, వి బాలరాజు, ఈ.పాపారావు, గౌరవ అధ్యక్షులుగా పి. రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ బి.దొరబాబు, మహిళా వైస్ ప్రెసిడెంట్ జెవిబి రమణమ్మ, కోశాధికారి ఎస్.జగదీష్, మహిళా కార్యదర్శి పి.కమలారత్నం, మండల ఆడిటర్‌గా ఎం.నరసింహారెడ్డి, కార్యదర్శులుగా ఎం.మల్లేశ్వరి, ముత్యాల అపర్ణ, పివి సత్యప్రభ, ఎం చిన్నారావు, సిహెచ్. సావిత్రి ప్రసాద్ జిఎన్ఆర్ పడాల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన మండల అధ్యక్షులుగా, కార్యవర్గ సభ్యులగా ఎన్నికైన వారిని పలువురు అభినందించారు.

## నిరుద్యోగులకు నిరాశ పర్చిన రాష్ట్ర మంత్రి మండలి, సీపీఎం



ముంచంగిపుట్టు, నవంబర్ 4, ప్రభాతవార్త

ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయాలు నిరుద్యోగులను నిరాశ పరచాయని సిపిఎం మండల కమిటీ విమర్శించింది. ఈ మేరకు పార్టీ మండల కార్యాలయంలో ప్రెస్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పి భీమరాజుతో కలిసి జిల్లా కమిటీ సభ్యులు కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రచారంలో ప్రతి ఏడాది మెగా డీఎస్సీ, ఐటీడీఎ పరిధిలో ప్రత్యేక డీఎస్సీ తీస్తామని హామీ ఇచ్చారు. నాలుగు నర్ర సంవత్సరం పూర్తి అవుతున్న మెగా డీఎస్సీ ప్రకటిస్తామని ఊరించిన రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఎటువంటి నిర్ణయం చేయకపోవడంతో నిరుద్యోగుల ఆశల పై నీళ్ల చల్లినట్లు అయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 18వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 40 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్రప్రభుత్వం పార్లమెంట్లో ప్రకటించిందని గుర్తుచేశారు. ఈ ఏడాది 12వేల మంది ఉపాధ్యాయులు పదవి విరమణ చేయబోతున్నారని తెలిపారు. అయినప్పటికీ ఖాళీగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని, మెగా డీఎస్సీ ప్రకటిస్తామని, గిరిజన యువతకు ప్రత్యేక డీఎస్సీ ప్రకటిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరేర్చకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం ప్రజా రక్షణ భేరి బస్‌యాత్ర ముగింపు బహిరంగ సభ విజయవాడలో జరుగుతుంది. ఈ సభలో ప్రజలు, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదురుకొంటున్న అనేక సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేయడం జరుగుతుందని, అందుకు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఇందులో సీపీఎం నాయకులు ఎంఎం శ్రీను, జి.నారాయణ, పి.రామదాసు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్



గాజువాక నవంబర్ 4,ప్రభాతవార్త

గాజువాక కోర్ట్ సముదాయంలో డిసెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి షణ్ముఖరావు అధ్యక్షతన ఆయా శాఖలకు సంబంధించి అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో అన్ని రకాలైన సివిల్, క్రిమినల్ వివాదాలను,ఇన్సూరెన్స్, రెవెన్యూ కేసులకు సంబంధించి కేసుల పరిష్కారం జరుపబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కక్షదారుడు వినియోగించుకొని సంబంధిత కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె వి స్వామి,కోశాధికారి పల్లా శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఎం పార్వతీశం,ఆర్ సూర్యనారాయణ,సీనియర్ జూనియర్ న్యాయవాదులు,ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

## దుర్వాసులు మాస్టారు సేవలు మరువలేనివి: ఎంఇఓ ధనుంజయ మజ్జి



కవిటి, అర్బన్, నవంబర్ 4, ప్రభాతవార్త

దుర్వాసులు మాస్టారు సేవలు మరువలేనివంటూ ఎంఇఒ ధనుంజయ మజ్జి నొక్కి వక్కానించారు. కవిటిమండల కేంద్రంలోగల ప్రాధమికోన్నతపాఠశాలనందు శనివారంనాడు ఉపాధ్యాయుడు స్వర్గీయ పొల్లాయి దుర్వాసులు వర్ధంతి ఉత్సవాలను ఉపాధ్యాయుడు తెప్పల రవి అద్వర్యంలో కవిటిలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల సందర్భముగా విధ్యార్దులుకు క్విజ్‌పోటీలను అలానే డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించే కారత్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన ఎంఇఒ ధనుంజయ మజ్జి మాట్టాడుతూ దుర్వాసులు ఉపాద్యాయుడుగా ఉంటూ విధ్యార్థులకు విశేష సేవలు అందించారని ఆయన లేని లోటు తీరనిదంటూ ఆవేదన వ్యక్తం చేసారు. ఆయన అడుగుబాటలో పయనిస్తూ ఉపాధ్యాయులంతా విధ్యార్థులకు చక్కని విధ్యాబుద్దులు నేరాన్పలంటూ కోరారు. ఈ కార్యక్రమములో అగ్నికులక్షత్రియ కులనాయుడు పొల్లాయి లక్ష్మణమూర్తి, ప్రదానోప్యాయులు బి వరలక్ష్మి, లింగరాజు పట్నాయక్, వై బాలరాజు, జి మెర్సి రెస్మాలతోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయండి



విజయనగరం అర్బన్, నవంబర్ 4, ప్రభాతవార్త

నవంబర్ 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణబేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనాయణ పిలుపునిచ్చారు. శనివారం ఎల్బీజీ భవనంలో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేవంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన హామీల అమలు చయకుండా, రవాల్సిన నిధులు విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. రాష్టానికి ఇంత అన్యాయం జరుగుతున్న వైసిపి, టీడీపీ, జనసేన రాష్టానికి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించకుండా బీజేపీ కొమ్ముకాస్తున్నాయని విమరిన్శంచారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజా ఉద్యమాలను చేపట్టిన వారిపై నిర్బంధాలకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ప్రజా రక్షణ బేరి కార్యక్రమాన్ని సీపీఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిందని, దీనికి ముగింపుగా నవంబర్ 15వ తేదీన విజయవాడలో ఉదయం 11 గంటలకు బహిరంగ సభ రాష్ట్ర పార్టీ నిర్వహిస్తుందని, ఈ బహిరంగ సభకు జిల్లా నుంచి వేలాదిగా ప్రజలు తరలి వెళ్ళి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.లక్ష్మి, రెడ్డి శంకరరావు, టి.వి రమణ పాల్గొన్నారు.

## 9న వందే విశ్వమాతరం ప్రారంభం



విజయనగరం అర్బన్, నవంబర్ 4, ప్రభాతవార్త

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన వందే విశ్వమాతరం పేరుతో ప్రారంభం కానున్న వంద దేశాల సద్భావనా యాత్రకు సంబందించిన గోడపత్రికలను విజయనగరం కలెక్టర్ నాగలక్ష్మి శనివారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగు బాషా పరిరక్షణ సమితి అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ తెలుగు బాషా విశిష్ట సేవా పురస్కార గ్రహీత సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ తెలుగులు వెలుగుల విరజిమ్ముతూ, తెలుగు సాహితీ సౌరభం గుబాళింపజేస్తూ, విశ్వశాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం, పర్యావరణం పరిరక్షణ, ప్రకృతి రక్షణ, మానవీయ విలువల వంటి బృహత్ లక్ష్యాలతో ప్రారంభమైన యాత్ర విజయవంతం కావాలని, తానా ఖ్యాతి మరింత పెరగాలని అబిలాషించారు. శతకకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ వందేవిశ్వమాతమ్ పేరుతో వందకు పైగా దేశాలలో శాంతిసద్భావనాయాత్రకు శ్రీకారం చుట్టడం చాలా గొప్ప విషయమని అన్నారు. తానా మరో బృహత్కార్యానికి శ్రీకారం చుట్టిందని, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక, చైతన్య ప్రపంచ యాత్ర రెండేళ్ళపాలు జరుగుతుందని, 9వ తేదీన ఆఫ్రికా ఖండంల బోట్స్‌నానా దేశంలో తెలుగు సంఘం అధ్యక్షుడు తోటకూర వెంకటేశ్వరరావు కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ పాల్గొన్నారు.

## కుటిలత్వం కూలింది... నిజం గెలిచింది...



రామభద్రపురం, నవంబర్ 4, ప్రభాతవార్త

మండల కేంద్రంలో టీడీపీ కార్యాలయంలో శనివారం టీడీపీ రాష్టన కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ అధ్యక్షతన సర్పంచ్‌లు, ఎంపిటిసిల సమావేశం జరిగింది. చింతల రామకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు 62 రోజులు జైల్లో లేరు ప్రజల గుండెల్లో ఉన్నారు. మధ్యంతర బెయిల్ ఇచ్చిన తరువాత రాజమండ్రి నుంచి తన నివాసం ఉండవల్లి బయలుదేరేసరికి వెళ్ళారన్నారు. ఇందులో చింతల చిన్నమ్మ తల్లి, సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏం సాధించారని బస్సుయాత్ర చేస్తున్నారు : మాజీ ఎమ్మెల్యే



శృంగవరపుకోట, నవంబర్ 4, ప్రభాతవార్త

ఏం సాధించారని బస్సుయాత్ర చేస్తున్నారని ప్రజలకు సమాధానం చెప్పాలని ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. శనివారం ఎస్.కోట అన్నా క్యాంటీన్ వద్ద కోళ్ళ విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. ఏ రాష్ట్రంలో ఇలాంటి పాలన లేదని ఆమె విమర్శించారు. మూడు రాజధానుల పేరిట వైసిపి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని గడచిన నాలుగున్నరేళ్లలో అవినీతి అరాచకాలే తప్ప అభివృద్ధి, సంక్షేమం ఎక్కడ ఉందని ఆమె ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వ పతనం ఖాయమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, మండల మాజీ ఎంపిపి రమణాజీ, టీడీపీ నేతలు కె.మల్లేశ్వరరావు, కాపుగంటి శ్రీనివాసరావు, బీశెట్టి అరుణ, సి.హెచ్.కిరణ్, ఐ.శ్రీనురాజు, తెలుగు యువత మహిళలు తదితరులు పాల్గొన్నారు.


## జగన్‌పాలన దేశానికి ఆదర్శం : విద్యాశాఖ మంత్రి



శృంగవరపుకోట, నవంబర్ 4, ప్రభాతవార్త

జగన్ పాలన దేశానికి ఆదర్శమని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా శనివారం ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్‌లో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ వై.ఎస్.జగన్ ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి, బీసీ మైనారిటీ వర్గాల పేదలకు మేలు జరిగిందన్నారు. 14 ఏళ్ళ సీఎంగా చేసిన చంద్రబాబు దళితులకు ఏమేలు చేయలేదని అదే సీఎం జగన్ పాలనలో సామాజిక న్యాయం సాధ్యమైందని తెలిపారు. వై.ఎస్.జగన్ అందిస్తున్న పరిపాలన దేశానికి రోల్ మోడల్‌గా మారిందని దేశం మొత్తం మనవైపే చూస్తోందని తెలిపారు. పేదపిల్లలు ఉచిత చదువుల కోసం, మహిళల అభివృద్ధి కోసం, ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం కోసం, రైతు భరోసా కోసం ఇలా అన్ని వర్గాలకు మేలు చేస్తున్నారని అన్నారు. [illegible] ఈ కార్యక్రమంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీటీసీలు, ఎంపిపిలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్షా ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు



దత్తిరాజేరు, నవంబర్ 4, ప్రభాతవార్త

ఆరోగ్య సురక్షా ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపిపి మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, వి.కృష్ణాపురం గ్రామంలో సర్పంచ్ మర్రిన ఎర్రయ్యమ్మ, ఉప సర్పంచ్ తిరుపతి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఎంపిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో ఏ సీఎం ప్రవేశపెట్టని పథకాలు మన రాష్ట్ర సీఎం జగన్ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆలోచనతో గ్రామాల్లోకి వైద్యులను తెప్పించి ప్రతి మనిషికి వైద్యం అందించిన ఘనత సీఎం జగన్‌దన్నారు. [illegible] ఈ కార్యక్రమంలో వైద్యులు ఎంపిడిఓ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## కొంపంగి సచివాలయం ప్రారంభోత్సవం



మెంటాడ, నవంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని కొంపంగి గ్రామంలో సచివాలయ ప్రారంభోత్సవం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వైస్ ఎంపిపి సారిక ఈశ్వరరావు, సర్పంచ్ పోనుబిల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, జడ్పీటీసీ ప్రతినిధి లంక రత్నాకర్ నాయుడు పాల్గొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేవిధంగా చర్యలు తీసుకున్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆరోగ్యంగా అందరూ ఉండాలని సదుద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని రెడ్డి సన్యాసినాయుడు ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లా జట్లు సిద్ధం

### కొండవెలగాడలో ముగిసిన ఎంపికపోటీలు



నెల్లిమర్ల, నవంబర్ 4, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో ఈ నెల 17నుంచి జరుగునున్న రాష్ట్ర స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక పోటీలు నెల్లిమర్ల మండలం కొండవెలగాడలో శనివారం అసోసియేషన్ కార్యదర్శి చల్లా రాము ఆధ్వర్యంలో జరిగాయి. ఈ ఎంపిక పోటీలకు జిల్లా నలుమూలల నుంచి సుమారు 50 మంది క్రీడాకారులు హాజరయినట్లు చల్లా రాము వివరించారు. ఎంపికయిన క్రీడాకారులను వివరాలను అసోసియేషన్ అధ్యక్షురాలు బి.లక్ష్మిన్మ, కార్యదర్శి చల్లా రాము వెల్లడించారు. బాలుర విభాగంలో 49 కిలోల కేటగిరీలో కె.సతీష్, బి.రామ్‌జీ, 55కిలోల కేటగిరీలో కె.తరుణ్‌కుమార్, జి.కిరణ్, ఎస్.గురునాయుడు, బి.కార్తీక్, 61 కిలోల కేటగిరీలో ఎస్.ప్రవీణ్‌కుమార్, వి.ఆనంద్, కె.సుధీర్, 67 కిలోల విభాగంలో ఎస్.అరవింద్, ఎన్.శ్రీను, కె.దినేష్, 73 కిలోల విభాగంలో జి.కుమార్, ఎస్.భాస్కరరావు, వి.నరసింహనాయుడు, కె.అనిల్‌కుమార్, 81 కిలోల విభాగంలో బి.ఆదినారాయణ, కె.వి.శ్రీరామ్, 89 కిలోల విభాగంలో ఎం.మణికంఠ తదితరులు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో 40 కిలోల విభాగంలో బి.నీరజ, 45 కిలోల విభాగంలో ఆర్.భవాని, 49కిలోల విభాగంలో బి.రాజేశ్వరి, ఎల్.అనూరాధ, బి.భార్గవి, బి.చంద్రిక, 55 కిలోల విభాగంలో వి.సుస్మిత, టి.లావణ్య, ఎం.శ్రీలక్ష్మి, 59 కిలోల విభాగంలో బి.హారిక, జి.శ్రావణి, 64 కిలోల విభాగంలో ఎ.యశశ్రీ, ఎస్.పల్లవి, 71 కిలోల విభాగంలో బి.నాని, జె.దేవిశ్రీ, 81 కిలోల విభాగంలో సిహెచ్.శ్రీలక్ష్మి, 87 కిలోల విభాగంలో వై.చైతన్యకుమారి, 87కిలోల విభాగంలో ఆర్.గాయత్రి తదితరులు ఎంపికయినట్లు అసోసియేషన్ అధ్యక్షురాలు బి.లక్ష్మి, కార్యదర్శి చల్లా రాము వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, చల్లా రాముతో పాటు పి.వెంకటేష్, బి.అశ్విని, ఆర్.ఎల్.గాయత్రి, కోచ్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఎంపిక పోటీలను పర్యవేక్షించారు.

## 15 నుంచి అన్ని జిల్లాల్లో ఏపీ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర నాయకుల పర్యటన

### ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి రాజారావు వెల్లడి



నెల్లిమర్ల, నవంబర్ 4, ప్రభాతవార్త

రాష్ట్రంలోని సర్పంచ్‌ల నిధులు- విధులు అంశానికి సంబంధించి సర్పంచ్‌లను చైతన్య పరిచేందుకు ఈ నెల 15 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు ఎపి పంచాయితీ రాజ్ చాంబర్ రాష్ట్ర కమిటి అన్ని జిల్లాల్లో పర్యటిస్తుందని చాంబర్ రాష్ట్ర కార్యదర్శి గేదెల రాజారావు వెల్లడించారు. విజయవాడలో జరిగిన సమావేశానికి రాజారావు హాజరయ్యారు. ఈ సందరన్బంగా సమావేశంలో చేసిన తీర్మానాలను ఆయన ఇక్కడి విలేకర్లకు వివరించారు. రాజరావు మాట్లాడుతూ వైసిపి హయాంలో స్థానిక సంస్థలకు ప్రధానంగా గ్రామ పంచాయతీ సరన్పంచ్‌లకు నిధులు లేకుండా పోయాయని, కేంద్రం నుంచి వస్తున్న నిధులను సైతం దారి మళ్లుతున్నాయని ఆయన వివరించారు. నిధులు లేక ఎంతో మంది సర్పంచ్ లు నిరాశ నిస్పృహలతో ఉన్నారని, రాజ్యాంగ బద్దంగా వస్తున్న హక్కులను సైతం కోల్పోయే పరిస్థితుల్లో సర్పంచ్‌లు ఉన్నారని రాజారావు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీల సరన్పంచ్‌లను చైతన్యపరిచేందుకు, అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను తయారు చేసేందుకు సమావేశం తీర్మానించినట్లు వివరించారు. ఈనెల 6వ తేదీ నుంచి 14వ తేదీ లోగా నియోజక వర్గ స్థాయి సర్పంచ్‌లతో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 15 నుంచి ఎపి పంచాయితీ రాజ్ చాంబర్ రాష్ట్ర స్థాయి కమిటి ప్రతినిధులు అన్ని జిల్లాలోన్ల పర్యటించనున్నారని రాజారావు వెల్లడించారు. సర్పంచ్‌ల హక్కుల సాధనే లక్ష్యంగా ముందుకువెళ్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు బాబూ రాజేంద్రప్రసాద్‌తో పాటు రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మీముత్యాలరావు తదితరులు హాజరయ్యారని చాంబర్ రాష్ట్ర కార్యదర్శి గేదెల రాజారావు వివరించారు.

## ఓటర్ల నమోదులో అప్రతమత్తంగా వ్యవహరించాలి

### టీడీపీ మండల అధ్యక్షులు ఆనంద్‌కుమార్



నెల్లిమర్ల, నవంబర్ 4, ప్రభాతవార్త

ఓటర్ల నమోదు, తుది జాబితా తయారీల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆ పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ సూచించారు. మండలంలోని చంద్రంపేట గ్రామంలో జరుగుతున్న ఓటర్ల నమోదు ప్రక్రియను శనివారం ఆయన పరిశీలించారు. పార్టీ నాయకులతో మాట్లాడారు. పలు సూచనలు, సలహాలు అందజేశారున పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి 18సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ల జాబితాలో చేర్చేలా దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. అలాగే మృతిచెందిన వారి పేర్లను జాబితానుంచి తొలగించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామంలోని బిఎల్‌ఓలకు సహకరిస్తూ, పక్కా ఓటర్ల జాబితా తయారయ్యేందుకు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాళ్లపూడి సన్యాసప్పుడు, వాళ్లె నాగేశ్వరరావు, దంతులూరి అజయ్‌బాబు, మొయిద సీతంనాయుడు పాల్గొన్నారు

## గ్రూప్-1 విజేత ఉదయ పావనికి ఘన సత్కారం



నెల్లిమర్ల, నవంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని అలుగోలు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని, తాజాగా గ్రూప్ 1 విజేతగా నిలిచి డిఎస్‌పి ఉద్యోగాన్ని సాధించిన కెల్ల ఉదయ పావనికి ఆ పాఠశాల ఉపాధ్యాయులు శనివారం ఘనంగా సత్కరించారు. పాఠశాలలో జరిగిన కార్యనక్రమంలో హెచ్‌ఎం జిఎస్ కాంతారావు ఉపాధ్యాయుల తరపున ఉదయ పావనికి దుశ్శాలువతో ఘన సత్కారం చేసి అనంతరం జ్ఞాపిక అందజేశారు. అలాగే ఆమె తల్లిదండ్రులు కెల్ల నారాయణప్పలనాయుడు, భారతిని కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కాంతారావు మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో విద్యను అభ్యసించి కఠోర శ్రమ, పట్టుదలతో చదివి ఉదయ పావని ప్రతిష్టాత్మక గ్రూప్ 1 పరీక్షల్లో విజేతగా నిలిచి డిఎస్‌పి ఉద్యోగాన్ని సాధించడం గొపన్ప విషయమని అన్నారు. గ్రూప్ 1 విజేతగా నిలిచి తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు ఎంతో కీర్తిన్రప్రతిష్టలు పెంచిందని అన్నారు. ఉదయ పావనిని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ పావని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులను గౌరవిస్తూ, క్రమశిక్షణను అలవరుచుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. గ్రామానికి చెందిన పలువురు ఇప్పటికే ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి గ్రామానికి పేరు తెచ్చారని అన్నారు.

## 8న విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి



నెల్లిమర్ల, నవంబర్ 4, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8వ తేదీన తలపెట్టిన విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.వెంకటేష్ సూచించారు. స్థానిక సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక విశాఖ ఉక్కు అని అన్నారు. దీనిన కారుచవకగా ఆదానికి దోచిపెడుతున్నారని ఆయన విమరిన్శంచారు. ఫలితంగా కార్మికులు, వారి కుటుంబీకులు రోడ్డున పడే పరిస్థితి ఉందని, భూములు ఇచ్చిన నిర్వాసితులు అన్యాయానికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. విశాఖ ఉక్కు అమ్మకానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాడాలని, ఇందుకు ఉద్దేశించి తలపెట్టిన విద్యాసంస్థల బందను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి జె.రవికుమార్, విద్యార్థులు పవన్‌కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు

## కొంకిడి వరంలో అగ్నిప్రమాదం



గరుగుబిల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని కొంకిడివరం గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగిన బాధిత కుటుంబం అల్లు పోలినాయుడు, సావిత్రమ్మ కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ కురుపాం నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వరి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జగదీశ్వరి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగడం దురదృష్టకరమన్నారు. జనసేన నాయకులతో కలిసి స్థానిక సర్పంచ్ అల్లు అప్పలనాయుడు సమక్షంలో ఆ కుటుంబానికి ఐదు వేల రూపాయలు నగదు సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కిన మదుసూదనరావు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ బీసీసెల్ అధికార ప్రతినిధి ఎం.పురుషోతమనాయుడు, అరుకు పార్లమెంటు అధికార ప్రతినిధి డెంకాడ రామకృష్ణ, జనసేన నాయకులు బాబు, పాలూరి య్యమ్మవలస కన్వీనర్ పి.రాంబాబు, తెలుగుదేశం జనసేన నాయకులు పాల్గొన్నారు.

## 117 జీవోను అమలు చేస్తే సహించం



కురుపాం, నవంబర్ 4, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ పాఠశాలలో 117 జీవోను అమలు చేస్తే సహించేది లేదని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క వెంకటేశ్వర్లు పార్వతీపురం మన్యం జిల్లా అద్యఓఉడు టి.రమేష్ పాఠశాల స్థితిగతులను పరిశీలించిన నిమిత్తం కురుపాం, గుమ్మలక్ష్మీపురం, గురగుబిల్లిలో కొన్ని పాఠశాలలను సందర్శించారు. నేరెళ్ళవలస ప్రభుత్వ ప్రైమరీ స్కూల్స్ లో కనీసం పాఠశాల బిల్డింగు కూడా లేదు అలాగే 117 జీవో వల్ల హై స్కూల్లో కలిపి అయిన తరువాత ఆయా ఎలిమెంటరీ పాఠశాల్లో పిల్లలు గణనీయంగా తగ్గిపోయారు. నాడు-నేడు పథకంలో లక్షల ఖర్చుపెట్టి ఎలిమెంటరీ పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దిన ఆ బిల్డిగులన్నీ పిల్లలు లేక ఖాళీగానే ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులు కూడా ఒక్కొక్కరు మాత్రమే ఉన్నారన్నారు. అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మెనూరేట్లు, మోనూకిచిడి డబ్బులు చాలీచాలనిగా ఉన్నాయని గమనించారు. ఈ సమస్యలన్నీ ప్రభుత్వం ద/ష్టికి దీసుకెళ్తామని తెలియజేశారు.

## విద్యార్థులతో స్పందన సేవా విభాగం



విజయనగరం అర్బన్, నవంబర్ 4, ప్రభాతవార్త

మహరాజా ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్‌వైఎస్‌సి అనేది విద్యార్థినీ విద్యార్థులచే ఏర్పాటు చేసిన స్పందన సేవా విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ విభాగంలో ప్రాజెక్టు వికాస్, ప్రాజెక్టు కితాబ్, ప్రాజెక్టు సేతు అనేవి ఏర్పాటు చేసుకుని వాటి ద్వారా విద్యార్థులకు స్వచ్ఛందంగా వివిధ రకాలైనటువంటి సేవలను అందిస్తున్నారు. ప్రాజెక్టు కితాబ్ ద్వారా పాత పుస్తకాలను సంగ్రహించి వాటిని రీసైకిల్ చేయించి తద్వారా వచ్చిన కొత్త పుస్తకాలను పేద విద్యార్థులకు వితరణ చేస్తుంటారు. అలాగే ప్రాజెక్టుసేతు ద్వారా ఇంజనీరింగ్ కళాశాలలో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నటువంటి పూర్వ విద్యార్థులు ద్వారా ప్రస్తుత విద్యార్థులకు వృత్తిపరమెన వివిధ నైపుణ్యాంశాలలో శిక్షణు అందజేస్తూ వారి ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు సహాయపడతారు. అలాగే ప్రాజెక్టు వికాస్ పేరిట చుట్టుపక్కల ఉన్న వివిధ రగామాలకు సంబంధించి స్కూళ్ళకు వెళ్ళి అక్కడ విద్యార్థులను కావాల్సిన విద్యా అవసరాలను తెలుసుకుని వాటిని మెరుగుపరిచేందుకు అవసరమైంటువంటి మానవ వనరులు వివిధ రకాలైనటువంటి బోదన ఉపకరణాలను అందించే ప్రయత్నం చేస్తుంటారు. ఇందులో భాగంగా బాలల దినోత్సవం పురస్కరించుకుని నేడు చింతలవలస, గుండాలపేటలో జడ్పీ హైస్కూల్‌కు ఎస్‌ఐఎస్‌సి వాలంటీర్లు, వారి సమన్వయకర్త కె.సత్యనారాయణరాజు వెళ్ళి అక్కడి విద్యార్థులకు వివిధ సాంస్కృతిక సాహిత్య సాంకేతిక గేమ్స్ విభాగాలలో వివిధ అంశాలలో పోటీలను నిర్వమించి విద్యార్థుల్లో వాటి పట్ల ఆసక్తిని పెంపొందించే విధంగా వారిని ప్రోత్సహించారు. డీన్ ఎస్.మోహ నకుమార్, ఎస్.ఎస్.ఎస్ పోగ్రాం ఆఫీసర్ ఎస్.షణ్ముఖరావు, విద్యార్థి సమన్వయకర్త బమ్మిడి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## సీఎం జగన్ చిత్రపటానికి జర్నలిస్టులు పాలాభిషేకం



గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 4, ప్రభాతవార్త

రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాన్ని కేటాయించాలని క్యాబినెట్ ఆమోదించి× నేపథ్యంలో గుమ్మలక్ష్మీపురం జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో శనివారం గుమ్మలక్ష్మీపురంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి జర్నలిస్టుంతా పాలాబిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా, పత్రికా విలేకర్లంతా పాల్గొని సీఎంకు థాంక్స్ చెబుతూ పాలాభిషేకం నిర్వహించారు.

## దేవస్థానం భూముల వేలం ఆపాలి



గజపతినగరం, నవంబర్ 4, ప్రభాతవార్త

తాము ఎన్నోఏళ్ళుగా సాగు చేసుకుంటున్న శ్రీ సీతారామ దేవస్థానం భూములను వేలంపాట వేయడానికి సిద్దమవుతున్న అధికారులు తమ నిర్ణయాన్ని ఎనుక్కి తీసుకోవాలని ఆ భూముల సాగు రైతులు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహశీల్దార్ అరుణ్‌కుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ భూములను గత 30 ఏళ్ళుగా సాగు చేసుకుంటూ, ఆ ఆదాయంతో తాము జీవనం సాగిస్తున్నామని, తమ బతుకులు రోడ్డు పాలు చేయవద్దని కోరారు. వేలంపాట నిర్ణయాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి రాకోటి రాములు, సాగు రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులంతా సహకరించాలి



గుర్ల, నవంబర్ 4, ప్రభాతవార్త

మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సహకారంతో అభివృద్ధికి సహకరించాలని ఎంపిపి పొట్నూరు ప్రమీల కోరారు. శనివారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి పొట్నూరు ప్రమీల అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2023-24 సవరణ బడ్జెట్ 2024-25 అంచనా బడ్జెట్ చదివి వినిపించారు. సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సభ్యులు తెలపాలని ఎంపిడిఒ కల్యాణి కోరారు. అభ్యంతరాలు లేకపోవడంతో బడ్జెట్ ఆమోదించారు. ఈ మేరకు ఎంపిపి సభ్యులకు కృతజ్ఞత తెలిపారు. వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పీటీసీ అప్పలనాయుడు, వైస్ ఎంపిపి అంబళ్ళ లక్ష్మి, తోట తిరుపతిరావు, ఎంపిడిఒ కల్యాణి, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తుకి భరోసా



గరివిడి, నవంబర్ 4, ప్రభాతవార్త

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్‌కు భరోసా అని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగారున అన్నారు. శనివారం గరివిడి పట్టణం వినాయక కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ మ్యాన్‌ఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మ్యానోఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి పథకం రాష్ట్ర మహిళలకు అన్ని విధాలుగా అలంబనగా నిలుస్తుందని అన్నారు. ప్రతీ మహిళకు 1500 రూపాయలు ఆర్థిక సహయం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు వంటి ఉచిత పథకాలతో వైసిపి నాయకులు గుండెల్లో రైళ్లు పెరుదుతున్నాయన్నారు. ఖచ్చితంగా ఈ పథకాలు రాష్ట్ర మహిళా లోకాన్ని ఆకట్టుకుంటాయని, వారిని ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోనూ, చీపురుపల్లి నియోజకవర్గంలోనూ వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి అత్యధిక మెజారిటీ రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు సారిపాక సురేష్‌బాబు, రెడి గోవింద, గొట్టిముక్కల సత్తిరాజు, తూట శ్రీను, టేకు నరసింగరావు, రాగోలు సత్యం, శీరపు శ్రీను, వి.సత్యం, జి.సంతోష్, పద్మ, గరివిడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 విజేత ఉదయ పావనికి ఘన సత్కారం



నెల్లిమర్ల, నవంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని అలుగోలు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని, తాజాగా గ్రూప్ 1 విజేతగా నిలిచి డిఎస్‌పి ఉద్యోగాన్ని సాధించిన కెల్ల ఉదయ పావనికి ఆ పాఠశాల ఉపాధ్యాయులు శనివారం ఘనంగా సత్కరించారు. పాఠశాలలో జరిగిన కార్యనక్రమంలో హెచ్‌ఎం జిఎస్ కాంతారావు ఉపాధ్యాయుల తరపున ఉదయ పావనికి దుశ్శాలువతో ఘన సత్కారం చేసి అనంతరం జ్ఞాపిక అందజేశారు. అలాగే ఆమె తల్లిదండ్రులు కెల్ల నారాయణప్పలనాయుడు, భారతిని కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కాంతారావు మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో విద్యను అభ్యసించి కఠోర శ్రమ, పట్టుదలతో చదివి ఉదయ పావని ప్రతిష్టాత్మక గ్రూప్ 1 పరీక్షల్లో విజేతగా నిలిచి డిఎస్‌పి ఉద్యోగాన్ని సాధించడం గొపన్ప విషయమని అన్నారు. గ్రూప్ 1 విజేతగా నిలిచి తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు ఎంతో కీర్తిన్రప్రతిష్టలు పెంచిందని అన్నారు. ఉదయ పావనిని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ పావని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులను గౌరవిస్తూ, క్రమశిక్షణను అలవరుచుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. గ్రామానికి చెంది పలువురు ఇప్పటికే ఉ న్నత ఉద్యోగాల్లో స్థిరపడి గ్రామానికి పేరు తెచ్చారని అన్నారు.

# వీటితో శక్తి పెరుగుతుంది



## దహీ తడ్కా..

**కావలసినవి :** పెరుగు-మూడు కప్పులు, ఉల్లిపాయలు-రెండు, టొమాటో-ఒకటి, అల్లంవెల్లుల్లి పేస్టు-రెండు టీస్పూన్లు, ఆవాలు-ఒక టీస్పూన్, కారం ఒక టీస్పూన్, పసుపు - అర టీస్పూన్, కరివేపాకు-కొద్దిగా, కొత్తిమీర-కొద్దిగా, పచ్చిమిర్చి-రెండు, ధనియాలు- ఒక టీస్పూన్, మిరియాలు-ఒక టీస్పూన్, ఎండుమిర్చి-రెండు, ఉప్పు-తగినంత, పుదీనా పొడి-కొద్దిగా.

**తయారీ :** పెరుగులో సన్నని క్లాత్‌తో వడబోసి పక్కన పెట్టుకోవాలి.
- పసుపు, ఉప్పు, కారం, గరంమసాల, పుదీనాపౌడర్ వేసి నిమిషం పాటు వేగనివ్వాలి. - తరువాత ఉల్లిపాయలు, టొమాటో, పచ్చిమిర్చి వేయాలి. -మసాల చిక్కగా అయ్యే వరకు వేగించాలి.
- చివరగా పెరుగు వేసి కలుపుకోవాలి.
- ఎండుమిర్చిని దంచి చల్లాలి. కరివేపాకు కొత్తిమీరతో గార్నిష్ చేసి, అన్నం లేదా చపాతీతో తింటే రుచిగా ఉంటుంది.



## కాకరకాయ పెరుగు కర్రీ..

**కావలసినవి :** కాకరకాయలు - ఎనిమిది, పెరుగు-అరకప్పు, పసుపు-అరటీస్పూన్, అల్లంపొడి - అర టీస్పూన్, ధనియాల పొడి- ఒక టేబుల్ స్పూన్, ఉప్పు-తగినంత, జీలకర్ర-ఒకటీస్పూన్, ఇంగువ - చిటికెడు, మెంతులు - అర టీస్పూన్, ఆవాల నూనె-పావు కప్పు.

**తయారీ :** ముందుగా జీలకర్ర, మెంతులను వేగించాలి. - కాకరకాయలపై గరుకుగా ఉనన పొట్టు తీసేసి, ముక్కలను ఉప్పువేసి బాగా కలిపి అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. కాకరకాయలను పిండి నీటిని తీసేస్తే చేదు పోతుంది. -పాత్రలో పెరుగు తీసుకొని అందులో పసుపు, కారం, వేగించిన జీలకర్ర, మెంతులు, ఉప్పు, ఇంగువ వేసి కలుపుకోవాలి. - స్టవ్‌పై పాన్ పెట్టి నూనె వేసి కాస్త వేడయ్యాక కాకరకాయలు వేసి కాసేపు వేగించుకుని పక్కన పెట్టాలి. - అదే పాన్‌లో కాస్త నూనె వేసి పెరుగు మిశ్రమం వేయాలి. తరువాత కాకరకాయ ముక్కలు వేసి కలుపుకొని వేగించాలి. - ఉడుకుతున్న సమయంలో మధ్యమధ్యలో కలియబెడితే రుచికరమైన పెరుగు కర్రీ రెడీ అవుతుంది. - అన్నంలోకి ఈ కర్రీ రుచిగా ఉంటుంది.



## పెరుగు కబాబ్ ..

**కావలసినవి :** పెరుగు - 400 గ్రాములు, పనీర్-100 గ్రాములు, ఉల్లిపాయ-ఒకటి, అల్లం- చిన్న ముక్క, కొత్తిమీర - ఒక కట్ట, బాదం పలు యాలకుల పొడి - అర టీస్పూన్, ఉప్పు-రుచికి తగినంత,నూనె- సరిపడా, మొక్కజొన్న పిండి-కొద్దిగా, ఓట్స్ - ఒక కప్పు.

**తయారీ :** పెరుగును సన్నటి గుడ్డలో వేసి నీళ్ల వార్చాలి. - పాన్‌లో నూనెవేసి కాస్త వేడి అయ్యాక ఉల్లిపాయలు వేసి వేగించి పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో పెరుగు తీసుకుని, పనీర్ ముక్కలు వేయాలి. ఎండు ద్రాక్ష, బాదం పలుకులు, వేగించిన ఉల్లిపాయలు వేసి కలుపుకోవాలి. మిరియాల పొడి, యాలకుల పొడి, ఉప్పువేయాలి. - ఇప్పుడు మిశ్రమాన్ని కొద్ది కొద్దిగా చేతుల్లోకి తీసుకుని వత్తుకుంటూ మొక్కజొన్న పిండి అద్దుకోవాలి. తరువాత ఓట్స్‌ను అద్దాలి. -పాన్‌లో నూనె వేసి వేడి అయ్యాక కబాబ్‌లను వేసి గోధుమ రంగులోకి మారే వరకు వేగించాలి.- చట్నీలో సర్వ్ చేసుకుంటే కబాబ్‌లు కరకరలాడుతూ రుచిగా ఉంటాయి.



## బంగాళదుంప యోగర్ట్ ..

**కావలసినవి :** బంగాళదుపంలు-అరకేజీ, పెరుగు - 200 ఎంఎల్, నూనె-ఒక టేబుల్‌స్పూన్, జీలకర్ర-టీస్పూన్, ఆవాలు - టీస్పూన్, ఉప్పు-తగినంత ల్లిపాయలు - రెండు, ఫైనాపిల్ ముక్కలు-కొన్ని, పుదీనా-కొద్దిగా,పచ్చిమిర్చి-రెండు, బ్రెడ్‌ముక్కలు-నాలుగు. **తయారీ :** బంగాళదుంపలను ఉడికించాలి. తరవాత పొట్టు తీసి సన్నటి ముక్కలుగా కట్ చేసుకోవాలి. - పాత్రలో బంగాళదుంపల్ని వేసి, పెరుగు పోయాలి. -స్టవ్‌పై పాన్‌లో నూనెపసి కాస్త వేడయ్యాక ఆవాలు, జీలకర్ర వేసి వేగించాలి. ఈ పోపుని బంగాళదుపల ముక్కలపై పోయాలి. - ఉల్లిపాయలు, ఫైనాపిక్ ముక్కలు వేయాలి. - బ్రెడ్ ముక్కలు పొడిపొడిగా చేసి చల్లాలి. - పచ్చిమిర్చి సన్నగా తరిగి వేయాలి. పుదీనాతో గార్నీ చేయాలి. - తర్వాత ఫ్రిజ్‌లో పెట్టి చల్లచల్లగా సర్వ్ చేయాలి. ❑

అంతర్వాణి

# శాంతి కోసం ప్రార్థిద్దాం



'విల్లును ఖడ్గమును యుద్ధమును దేశ ములో ఉండకుండా మాన్పించి వారిని నిర్భయముగా నివసింపజేయుదును' **(హోషేయ 2:18).** గత సంవత్సరం ఫిబ్రవరి నెల నుంచి రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కొనసాగు తూనే ఉంది. దాదాపు నెల రోజుల నుంచి ఇజ్రాయెల్, పాలస్తీనా దేశాల మధ్య యుద్ధం జరుగు తుంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కంటే ఇజ్రాయెల్, పాలస్తీనా యుద్ధంలోనే అధికసంఖ్యలో ప్రజలు, సైనికులు మరణిస్తున్నారు. ప్రజలు, సైనికులు పిట్టల్లా నేలకు రాలిపోతున్నారు. క్షణాల్లో వారి ప్రాణాలు పోతున్నాయి. గాజాలో ప్రజలు మానసిక ధైర్యాన్ని కోల్పోయి, ఆహారం, నీరు, విద్యుత్ లేమితో అల్లాడుతున్నారు. ఎక్కడ చూసినా కన్నీరు, ఆందోళన, భయం, వేదనలే కనిపిస్తున్నాయి. 2020 సంవత్సరం ఆరంభం నుంచి ప్రపంచవ్యాప్తంగా యేసుక్రీస్తు రెండవ రాకడ సూచనలు బహువేగంగా కనిపిస్తు న్నాయి. మొరాకో, అఫ్ఘానిస్తాన్‌లో భారీ భూకంపం తో అనేకులు మరణించారు. లిబియా దేశంలో ప్రాజెక్టులు కూలిపోయి భారీ వరదనీరు రావడంతో వేలాది మంది మరణిం చారు. కరోనా మొదటి, రెండవ వేవ్‌లో ఉప్పెనలా ప్రజలు మరణించారు. ఎక్కడ చూసినా రోగాలు, యుద్ధాలు, ప్రకృతివైపరీత్యాలే మనచుట్టూ కనిపిస్తున్నాయి. అయినా మనలో ఆధ్యాత్మిక నిర్లక్ష్యమే కనిపిస్తుంది. దేవుడిపై దృష్టిని పెట్టేందుకు బదులుగా, వ్యర్థమైన వాటికోసం పోరాడుతున్నాం. ఇజ్రాయేలు దేశం గురించి చెప్పు కోవాలంటే, ఆ దేశంలోని యూదులు చాలామంది నేటికీ యేసుక్రీస్తును 'రక్షకుడి'గా అంగీకరిం చడం లేదు. యేసుక్రీస్తు ఈ లోకంలో జన్మించి, ముప్పైమూడున్నర సంవత్సరాలు జీవించాడు అంటే నమ్మడం లేదు. దేవుడు ఇచ్చిన వాగ్దానాన్ని నమ్మి, యుద్ధాన్ని ఆపి వేయమని వేడుకోవాలి. అందరూ అంతటా మారు మనసు పొందాలనే క్రీస్తు మనసు మనమూ కలిగి ఉండాలి. అందరి క్షేమం కోసం ప్రార్థిద్దాం.

- పి.వాణీపుష్ప



# అర్ధరాత్రి వరకు మూడు షిఫ్టుల్లో ఆటో నడుపుతూ..

**ఓ యువకుడు యాచకుడి వేషంలో, కేజీల మొత్తంలో కరెన్సీ నాణేలను తీసుకుని ఐఫోన్ కొనడానికి వెళ్లిన వార్త ఇటీవల సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. మంచి వయసు, ఓపిక ఉన్న వారే ఇలా చేస్తుంటే..** ఓపిక లేకపోయినా సమాజంలో గౌరవంగా బతికేందుకు బురఖా వేసుకుని ఆటో నడుపుతోంది నజ్మా అన్సారీ. అయినా ఇతరుల ముందు చేయి చాచే కంటే.. కష్టపడడమే గౌరవం అనుకుంది. 'గేర్లు మార్చేయండి చాలు గౌరవంగా బతకవచ్చు అని చెబుతూ ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తోంది. నజ్మా అన్సారీ వయసు 45. ఉత్తరప్రదేశ్, మొరాదాబాద్ నగరంలోని కట్‌ఘర్‌లో ఆమె నివసిస్తోంది. ఆమెకు ఇద్దరు పిల్లలు. 2010లో భర్తమరణించడంతో ఇంటి భారం ఆమె మీద పడింది. అప్పటిదాక గృహిణిగా ఉన్న నజ్మాకు తన కొడుకు కూతురును ఎలా పెంచాలో అర్థం కాలేదు. భర్త నడిపిన టీషాపును అద్దె కట్టలేక వదిలేసింది. ఇంట్లోనే తయారు చేసి విక్రయించింది. అలా పిల్లల అవసరాలు చూసుకుంటూ ఉండగానే భర్త ఇన్సురెన్స్ డబ్బులు రూ.4.35 లక్షలు వచ్చాయి. మూడు లక్షల రూపాయలతో 2015లో కూతురికి పెళ్లి చేసింది.

**ఆదాయం సరిపోక...** టీ స్టాల్ నడుపుతూ కుటుంబాన్ని లాక్కొస్తున్న నజ్మాకు డబ్బులు సరిపోయేవి కావు. కూతురి పెళ్లి తరువాత ఆర్థిక ఇబ్బందులు పెరిగాయి. దీంతో భర్త ఇన్సురెన్స్ డబ్బుల్లో మిగిలిన మొత్తంతో ఎలక్ట్రిక్ ఆటో కొనుక్కుంది. ఇంటి పనులన్నీ పూర్తిచేసి ఆటో తోలుతూ సంపాదిస్తోంది.

**అర్ధరాత్రినే భయం లేదు...** నజ్మా మూడు షిఫ్టుల్లో ఆటో నడుపుతోంది. బురఖా ధరించి ఉదయం తొమ్మిది గంటలకు ఆటో స్టార్ట్ చేస్తుంది. ఎండ వేడికి బురఖాలో ఎక్కువ సమయం ఉండలేక మధ్యాహ్నం ఒంటి గంటకు ఇంటికి వచ్చేస్తుంది. తిరిగి సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి ఎనిమిది వరకు ఆటో నడుపుతోంది. మళ్లీ రాత్రి తొమ్మిది నుంచి రెండుగంటల వరకు విరామం లేకుండా నడుపు తుంది. ఇలా మూడు షిఫ్టుల్లో మొత్తం మీద రోజుకి ఐదు నుంచి ఆరు వందల వరకు సంపాదిస్తోంది. స్థానిక ట్రాఫిక్ పోలీసుల నజ్మా ధైర్యాన్ని మెచ్చుకుని ప్రోత్సహిస్తున్నారు. అయితే నజ్మాను చూసిన ఓ హిందూ మహిళ కూడా ఆటో నడపడం మొదలు పెట్టింది. దీంతో ఆ మహిళ ఆర్థిక పరిస్థితులు కూడా మెరుగుపడ్డాయి. ఇలా ఇతరులకు స్ఫూర్తి నిలుస్తూనే, తన కష్టార్జితంతో హజ్ యాత్రకు వెళ్తానని చెబుతోంది నజ్మా.

**అడుక్కునే కంటే...** పేదరికం ఉందని అక్కడా ఇక్కడా చేయి చాచకుండా కష్టపడి ఏ పనైనా చేసి గైరవంగా బతకమచ్చు. ఆటో గేర్లు మారుస్తూ, ప్రయాణికులను గమ్యాలకు చేరుస్తున్నాను. ఇక మహిళ డ్రైవర్‌గా నాకు రాత్రి సమయాల్లో కూడా ఎటువంటి ఇబ్బంది ఎదురు కాలేదు. ముఖ్యమంత్రి యోగి ప్రభుత్వం వచ్చాక అర్థరాత్రి బయటకు రావడానికి కూడా భయం వేయడం లేదు. ప్రభుత్వ అధికార యంత్రాంగం మాకు రోణ కల్పిస్తోంది. పరిస్థితులు మరింత దిగజారినప్పుడు అల్లా కాపాడతాడు అని నజ్మా అన్సారీ ధైర్యంగా చెబుతోంది. ❑

# కొబ్బరి నీళ్లతో ఆరోగ్యమస్తు

రోజువారీ ఆహారంలో కొబ్బరి నీళ్లను కూడా చేర్చడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చంటున్నారు వైద్య నిపుణులు. వాటిల్లో ముఖ్యమైన ప్రయోజనాలివి..



**అధిక బరువు ..** ఇందులో ఉండే బయో యాక్టివ్ ఎంజైమ్స్ జీవ, జీర్ణక్రియలను మెరుగు పరచడానికి తోడ్పడ తాయి. తద్వారా బరువు తగ్గే ప్రక్రియ వేగవంత మవుతుంది.

**ఎసిడిటీ :** కొబ్బరి నీళ్లలోని బయోయాక్టివ్ ఎంజైమ్స్‌తో పాటు అధికమొత్తంలో లభ్యమయ్యే ఫైబర్.. పేగుల కదలికను నియంత్రి స్తుంది. ఎసిడిటీ, అజీర్ణం, ఇతర పేగు సంబంధిత సమస్యల ను దూరంగా ఉంచు తుంది.

**డీహైడ్రేషన్ ..** శరీరంలో ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి నింపడంలో కొబ్బరినీళ్లు ఎంతో ఉపకరిస్తాయి. తద్వారా శరీరానికి అవసర మైన నీటిని అందించి, డీహైడ్రేషన్‌కు గురికాకుండా చేస్తాయి.

**బిపి :** రోజూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల హైపర్‌టెన్షన్ నియంత్రణలో ఉంటుందన్నది ఓ పరిశోధన సారాంశం. కొబ్బరి నీరు రక్తపోటును సరైన స్థాయిలో ఉంచడానికి దోహదపడుతుంది.

**డీటాక్సిఫికేషన్ :** కొబ్బరి నీళ్లలోని యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని విష పదార్థాలను పంపించి కడుపులో మంటను తగ్గిస్తాయి. ❑



# నిద్రతో చర్మసోయగం

చర్మం ఆరోగ్యంగా, అందంగా ఉండేందుకు సౌందర్య ఉత్పత్తులు ఎక్కువగా వాడాల్సిన అవసరం లేదు. చక్కగా వేళకు నిద్రపోతే చాలు అంటున్నారు చర్మనిపుణులు

- నిద్ర అనేది శరీరం, శరీర అవయవాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మన శరీరంలో అతిపెద్ద అవయవం అయిన చర్మ ఆరోగ్యం, తాజాదనం, నిగారింపు మీద నిద్ర ప్రభావం చూపుతుంది.
- కంటి నిండా నిద్రపోవడం వల్ల చర్మం తనను తాను మరమ్మతు చేసుకుంటుంది. కొత్త చర్మ కణాలు ఉత్పత్తి అవుతాయి. దాంతో ఫ్రీరాడికల్స్ తొలగిపోతాయి. నల్లమచ్చలు, ముడతలు మాయమవుతాయి.
- చక్కని కునుకు తీస్తే మూత్రపిండాల్లో సోడియం, నీటి మోతాదు ఒకేస్థాయిలో ఉంటుంది. దీని ఫలితంగా శరీరం తొందరగా నీటిని కోల్పోదు. చర్మం తాజాగా, ఆరోగ్యంగా మారుతుంది.
- రక్త సరఫరా చక్కగా జరిగితే చర్మ కణాలన్నిటికి పోషణ అందుతుంది. ఈ చర్యతో చర్మం రంగు అంతటా ఒకేలా ఉంటుంది. ❑

# జుట్టు సమస్యలకు పరిష్కారాలు



**మసాజ్ ఎలా చేయాలంటే?**

చాలామంది మసాజ్ అనగానే.. జుట్టుకు నూనె బాగా పట్టించి కాసేపు రుద్దుతుంటారు. కానీ అలా పైపైన మసాజ్ చేయడం కాకుండా ఒక పద్ధతి ప్రకారం చేయడం వల్ల దాన్నుంచి పొందాల్సిన ప్రయోజనాలన్నీ కుదుళ్లకు అందుతాయి. ఈ క్రమంలో...

- ముందుగా తల మధ్య భాగంలోని కుదుళ్ల వద్ద కొద్దిగా నూనె పోసి అరచేత్తో ముందుకి, వెనక్కి అనాలి.
- ఆ తర్వాత అదే అరచేతితో పదిసార్లు నెమ్మదిగా ఇవ్వాలి.
- ఇప్పుడు చేతి మునివేళ్లకు నూనె రాసుకొని.. రెండు బొటనవేళ్లను చెవుల వెనకాల ఉంచాలి.
- ఆ తర్వాత మెడ వెనక భాగంలో మధ్య వేళ్లతో కింది నుంచి పైకి నాలుగైదు సార్లు మసాజ్ చేయాలి.
- ఇప్పుడు ఇంతకుముందు లాగే మునివేళ్లకు నూనెను అప్లై చేసుకొని.. రెండు బొటన వేళ్లను చెవుల ముందు భాగంలో ఉంచాలి. మిగతా వేళ్లతో జుట్టు ముందు నుంచి కుదుళ్ల మధ్య దాకా గుండ్రంగా తిప్పుతూ మర్దన చేయాలి.
- ఆపై చూపుడు వేలితో చెవుల ముందు నుంచి వెనక వరకూ మసాజ్ చేయాలి. ఇలా నాలుగైదు సార్లు చేయాలి.
- ఆ తర్వాత రెండు చేతులకు నూనె రాసుకొని ఇరువైపులా మెడ వెనక నుంచి ముందు వరకు సున్నితంగా మసాజ్ చేయాలి.
- ఇక ఆఖరుగా.. చేతులకు నూనె అప్లై చేసుకొని.. మెడ కింద భాగంలో, ఛాతీకి పైభాగంలో రుద్దుకుంటూ భుజాల దాకా నెమ్మదిగా మర్దన చేసుకోవాలి. ఇలా వారానికోసారి ఈ మసాజ్ ప్రక్రియను పాటించడం వల్ల జుట్టు సమస్యలన్నీ తొలగిపోతాయి.

**జుట్టు సమస్యలను పరిష్కరం:**

- కొంతమందికి కుదుళ్ల వద్ద చర్మం పొలుసులుగా ఊడిపోవడం, జుట్టు పొడిబారిపోవడం, అలోపేసియా (కుదుళ్ల వద్ద జుట్టు ప్యాచుల్లా ఊడిపోవడం), చుండ్రు.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. వీటన్నింటికీ ఒకేసారి చెక్ పెట్టాలంటే అందుకు మసాజ్ చక్కటి పరిష్కారం.
- నిర్జీవమైన జుట్టును తిరిగి ప్రకాశవంతంగా, పట్టులా మెరిపించేలా చేస్తుంది ప్రక్రియ.
- జుట్టు చివర్లు చిట్లిపోవడం, కేశాలు ఎక్కువగా రాలిపోవడం.. వంటి సమస్యలనూ మసాజ్‌తో దూరం చేసుకోవచ్చు.
- జుట్టు సమస్యలకు ఒత్తిడి, ఆందోళనలు కూడా కారణం కావచ్చు. మరి, ఈ మానసిక సమస్యలను దూరం చేసుకోవాలంటే మసాజ్‌ను మించింది లేదు.
- మసాజ్ చేసే క్రమంలో కుదుళ్ల చర్మానికి రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. తద్వారా కుదుళ్ల ఆరోగ్యం మెరుగుపడి జుట్టు బాగా పెరిగేందుకు దోహదం చేస్తుంది.
- చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోయి బాధపడుతున్న వారూ ఈ మసాజ్ ప్రక్రియతో ఉపశమనం పొందచ్చు.
- ఇక ఈ మసాజ్ కోసం మనం ఉపయోగించిన ఆలివ్ గింజల్లో ఫోలికామ్లం, ఐరన్‌తో పాటు కుదుళ్ల ఆరోగ్యాన్ని పెంచే పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. తద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు.
- మెంతుల్లో ఉండే ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్ మొదలైనవి ఇటు కుదుళ్లు, అటు జుట్టు ఆరోగ్యానికి చాలా అవసరం.
- కొబ్బరి నూనె కుదుళ్లకు తేమనందించి, జుట్టు పొడిబారడాన్ని తగ్గిస్తుంది.
- మందార పువ్వు కుదుళ్ల పిహెచ్ స్థాయుల్ని బ్యాలన్స్ చేయడంతో పాటు కుదుళ్లు జిడ్డుగా మారకుండా, తెల్లజుట్టు రాకుండా కాపాడు తుంది.
- కరివేపాకులో ఉండే యాంటీ ఆక్సి డెంట్లు, ప్రొటీన్లు.. ఫ్రీ రాడికల్స్ నుంచి కుదుళ్ల ను కాపాడి.. జుట్టుకు పట్టుత్వాన్ని అందిస్తాయి.

.... ఇంట్లోనే ఎంత సులభంగా మసాజ్ చేసుకోవచ్చో! మరి, మనమూ ఈ సారి కుదుళ్లకు మర్దన చేసుకునే క్రమంలో ఈ చిట్కాలు పాటించేద్దాం.. తద్వారా కేశసౌందర్యాన్ని కాపాడుకుందాం. ❑

# పార్శ్వనొప్పి నివారణ

- కొంతమందికిసూర్యోదయంతో మొదలు పెట్టి సూర్యాస్తమయం తర్వాతగాని తగ్గదు నొప్పి.
- నారింజకాయపై చర్మం తీసుకొని, ఒక పింగణి పాత్రలో దానిని పిండితే నూనెలాంటి పదార్థం వస్తుంది. కోడిఈకను కాని కాకిఈకనుగాని నూనెతో తడిపి ఎడమ వైపు పార్శ్వనొప్పి ఉన్నవారు కుడి చెవిలోనూ, కుడివైపు నొప్పి ఉంటే ఎడమ చెవిలోను, నూనెతో తడిపిన ఈకను త్రిప్పితే ముందు భరించలేనంతగా మంట పోటు వస్తుంది. ఆ వెంటనే చెవిలో రెండు చుక్కల ఆముదం వేస్తే పార్శ్వ నొప్పి మరిరాదు. ❑

# బీరకాయ ముక్కల పచ్చడి



**కావలసిన వస్తువులు :** బీరకాయ ముక్కలు - 2 కప్పులు, పచ్చిమిర్చి - 4-5, జీలకర్ర - 1 టీ స్పూన్, మినపప్పు- 1 టీ స్పూన్, సెనగపప్పు- 2 టీస్పూన్ సెనగపప్పు-2 టీస్పూన్‌లు, నువ్వులు : 3 టీస్పూన్‌లు పుదీనా ఆకులు - 8-10 చింతపండు - నిమ్మకాయంత, ఉప్పు - తగినంత, నూనె - 4 టీస్పూన్‌లు పసుపు - చిటికెడు , ఆవాలు/జీలక ర - 1/4 టీస్పూన్, కరివేపాకు - 2 రెబ్బలు

**తయారుచేసే విధానం :** బీరకాయ పొట్టు తీసి చిన్న ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. కడాయి వేడిచేసి జీలకర్ర, మినపప్పు, నువ్వులు దోరగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. రెండు చెంచాల నూనె వేసి కాగిన తర్వాత బీరకాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, పుదీనా ఆకులు, పసుపు, చింతపండు రెక్కలు వేసి కలిపిమూత పెట్టి చిన్నమంట మీద మగ్గనివ్వాలి. ముక్కలు పూర్తి మగ్గిన తర్వాత దింపేయాలి. చల్లారిన తర్వాత ముందుగా వేయిం చుకున్న దినుసులు బరకగా పొడి చేసుకుని బీరకాయ మిశ్రమం వేసి కొద్దిగా కచ్చాపచ్చాగా రుబ్బుకోవాలి. చిన్న గిన్నెలో మిగిలిన నూనె వేడి చేసి ఆవాలు, జీలకర్ర వేసి చిటపటలా డాక కరివేపాకు వేసి పచ్చడిలో కలపాలి. ❑







# అందమైన బ్యాక్‌స్టైల్ జ్యుయెలరీ

హారాలు, గొలుసులు, నెక్‌లెస్‌లు ఇలా నగలన్నీ మెడలో వేసుకుని మురిసిపోతాం. అయితే అవన్నీ గుండెలమీదుగా వేలాడేవే. కానీ ఇప్పుడు ట్రెండ్ .. బ్యాక్‌స్టైల్ జ్యుయెల్లరీదే. ప్రత్యేకంగా తయారు చేసిన ఈ జ్యుయెలరీ డీప్‌నెక్ బ్లవుజులు, గౌనులు క్రాప్‌టాప్‌లు.. లా అన్నింటిమీదకూ నప్పేస్తుంది.











## సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటాలు ఆపే ప్రసక్తే లేదు : సిర్ల



కొత్తూరు, నవంబర్ 4, ప్రభాతవార్త

అలికాం-బత్తిలి ఏబి ప్రధాన రహదారిపై గత సంవత్సర కాలంగా నిలిచిపోయిన మురికినీటి సమస్య పరిష్కారం అయ్యేంత వరకు స్థానిక నివాస ప్రజలతో కలిసి చేస్తున్న పోరాటాలు ఆపే ప్రసక్తే లేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిర్ల ప్రసాద్ అన్నారు. శనివారం ఉదయం మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డులో రాస్తారోకో చేసి ఏబి రహదారిని కొంతసేపు దిగ్బంధనం చేశారు. రహదారి దిగ్బంధన కార్యక్రమాన్ని నిలువరించడంలో ఒకానొక దశలో స్థానిక పోలీసులే తలలు పట్టుకున్నట్లు తెలిసింది. అంతలా పెద్దఎత్తున స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొన్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల గత సంవత్సరం నుంచి ప్రధాన రహదారిపై మురికినీరు పారుదల వల్ల స్థానిక ప్రజానీకం రోడ్డు మార్గం గుండా వెళ్లే వివిధ గ్రామ ప్రజానీకం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా స్థానిక నివాస ప్రజానీకం వివిధ రకాల అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తుండడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది పెద్దలు, పెత్తందారుల అండదండలతో ప్రధాన రహదారిపై ఉన్న ప్రభుత్వ మురికి ఖానాను మూసి వేయడం వలన వర్షపు నీరు, మురుగునీరు ప్రధాన రహదారి ఇరువైపులా పారుతుందన్నారు. సమస్యని తక్షణమే ప్రభుత్వం పరిష్కారం చేయాలని మరియు ప్రధాన రహదారిపై నిత్యం మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రభుత్వం శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని ఆందోళనకారులతో పాటు సిర్ల ప్రసాద్ పెద్దఎత్తున డిమాండ్ చేశారు. అధికారులు మత్తు నిద్ర వదిలే వరకు పోరాటాలను మరింత తీవ్రతరం చేస్తామని ఆయన మరో ప్రకటనలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రహదారి దిగ్బంధనం కొనసాగుతున్న సందర్భంలో కొత్తూరు పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో స్థానిక నివాస ప్రజలు వైశ్యరాజు పైడిరాజు, బిళ్లసొంటి మహేష్, వాసు, బోగి రమేష్, బోగి సాయి, వి.ప్రమీలకుమారి, జయకుమారి, శ్రీకాంత్ శ్రీనివాస్, యతిరాజు, బి.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించిన సర్పంచ్, సచివాలయ సిబ్బంది

కొత్తూరు, నవంబర్ 4, ప్రభాతవార్త



కొత్తూరు మండలం పరిధిలోని గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక సర్పంచ్ పెదకోట సాధుబాబు సచివాలయ కార్యదర్శి, వీఆర్వోలు శనివారం సంయుక్తంగా ఆకస్మిక పర్యవేక్షణ చేపట్టారు. ఈ మేరకు మధ్యాహ్న భోజన నిర్వాహకులు కార్యక్రమాన్ని ఏ విధంగా చేపడుతున్నారు, విద్యార్థులకు అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతుందా లేదా క్వాంటిటీ, శానిటేషన్ తదితర అంశాలను పర్యవేక్షించారు. పాఠశాల పరిధిలో మధ్యాహ్న భోజన కార్యక్రమం సక్రమంగా నడుస్తుందని తెలియజేశారు. అలాగే విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. అనంతరం భోజన రుచి పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడం విశేషం, పాఠశాల పర్యవేక్షణ చేసిన సందర్భంగా సర్పంచ్‌కు సచివాలయ కార్యదర్శి వీఆర్వోలకు పాఠశాల హెచ్ఎం, సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పకడ్బందీగా ఓటర్ నమోదు కార్యక్రమం : తహశీల్దార్



సంతబొమ్మాళి, నవంబర్ 4, ప్రభాతవార్త

మండలంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తహశీల్దార్ చలమయ్య తెలిపారు. సంతబొమ్మాళి సచివాలయం 1లో ఓటరు నమోదు కేంద్రంను శనివారం ఆయన పరిశీలించారు. మండలంలో 73 పోలింగ్ కేంద్రాలలో శనివారం, ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టామని ఆయన చెప్పారు. శనివారం సంతబొమ్మాళి, చిన్న తుంగం, తాళ్లవలస, పెద్ద తుంగం ఓటరు నమోదు కేంద్రాలను తహశీల్దార్ స్వయంగా పరిశీలించారు. ఓటరు కార్డులో తప్పులుంటే ఫారం 8లో సవరణ చేయాలని, అలాగే కొత్త ఓటరు నమోదు కోసం ఫారం 6లో నమోదు చేయాలని, చనిపోయిన వారి ఓట్లును ఫారం 7లో నమోదు చేసి ఓటరు జాబితా నుంచి తొలగించాలని సిబ్బందికి తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అలసత్వం చేయకుండా పక్కాగా పని చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సీనియర్ సహాయకులు సీతమ్మ, సంతబొమ్మాళి సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం జరిగితే ఒడిశాపై ఆధారపడాలా?

### దశాబ్ధాలుగా నియోజకవర్గాన్ని పాలిస్తున్న వలస, వారసత్వ నాయకులకు ఈ సమస్య పట్టదా? అగ్నిమాపక కేంద్రం సాధన కోసం పోరాడుతానని వెల్లడి

పాతపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త



పాతపట్నంలో అగ్నిప్రమాదం జరిగితే మంటలు ఆర్పేందుకు ఒడిశా నుంచి ఫైర్ ఇంజన్‌లు రావాలా? పర్లాకిమిడి అగ్నిమాపక కేంద్రం నుంచి ఫైర్ ఇంజన్‌లు పంపించేందుకు ఒడిశా వారు నిరాకరిస్తే ఇక్కడ అన్నీ కాలి బూడిదవ్వాల్సిందేనా? ఇంకెన్నాళ్లీ దుస్థితి అని పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. దశాబ్దాలుగా నియోజక వర్గాన్ని పాలిస్తున్న వలస, వారసత్వ పాలకులకు పాతపట్నంలో ఒక అగ్నిమాపక కేంద్రం పెట్టాలన్న ఆలోచన లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇక్కడి ప్రజల కనీస, దీర్ఘకాలిక సమస్యలు వారికి ఎందుకు పట్టవని నిలదీశారు. పాతపట్నం ఎస్సీ కాలనీకి చెందిన బెనియా సత్యన్నారాయణ ఇంట్లో గ్యాస్ సిలెండర్ పేలి అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఆయన నివాసం పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న సిరిపురం తేజేశ్వరరావు శనివారం ఉదయాన్నే ఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితులను పరామర్శించారు. తక్షణ సాయం కింద బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరు తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే తాము ఒడిశాలోని పర్లాకిమిడి అగ్నిమాపక కేంద్రానికి సమాచారమిచ్చామని అయితే తాము రాలేమంటూ వారు సమాధానమిచ్చారని స్థానికులు సిరిపురం తేజేశ్వరరావుతో చెప్పారు. ఇంట్లోని విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు, ధృవపత్రాలు, రూ.50వేల నగదు అగ్నికి ఆహుతైందని బాధితులు వాపోయారు. ఈ సందర్భంగా సరిపిఉరం తేజేశ్వరరావు మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా అనేక సమస్యలున్నాయని, వాటిల్లో అగ్నిమాపక కేంద్రం ఒకటని పేర్కొన్నారు. అగ్నిమాపక కేంద్రం సాధన కోసం తన వంతుగా పోరాడుతానని పేర్కొన్నారు.

## గ్యాస్ లీకవ్వడంతో ఇల్లు దగ్ధం

పాతపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త

పాతపట్నం, ఎస్సీ కాలనీలో శుక్రవారం రాత్రి 7 గంటలకు గ్యాస్ లీకయ్యి ఒక ఇల్లు దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే ఎస్సీ వీధిలో బి.సత్యన్నారాయణ నివాసం ఉంటున్న ఇంటిలో గ్యాస్ లీకయ్యింది. ప్రమాదం సమయంలో ఇంటిలో ఎవరు లేని కారణంగా విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు, పిల్లల తాలుకా విలువైన ధృవపత్రాలు, అదేవిధంగా 50వేలు నగదు అగ్నికి ఆహుతి అయినట్లు ఇంటి యజమాని సత్యన్నారాయణ తెలిపారు. ముందుగా గ్యాస్ లీక్ అయ్యి కొంత సమయం తర్వాత సిలెండర్ పేలి పైకి ఎగిరినట్లు వీధివాసులు తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్సై మహమ్మద్ యాసిన్, రెవెన్యూ సిబ్బంది వచ్చి పరిశీలించారు. మంటలు మండుతున్న సమయంలో వీధివాసులు పక్కనే గల ఒరిస్సా రాష్ట్రం పర్లాఖిమిడికి చెందిన అగ్నిమాపక సిబ్బందికి సమాచారం తెలియజేయగా మేం రామంటూ నిరాకరించారని, టెక్కలికి చెందిన అగ్నిమాపక సిబ్బందికి తెలియజేయగా వీరు రావడం ఆలస్యం కావడంతో గ్రామానికి చెందిన ప్రజలు మంటలను ఆర్పి వేశారు. నిరుపేద కంద్ర కులస్తులు కావడంతో రోధిస్తూ మమ్మల్ని ఆదుకోవాలని కుటుంబమంతా ఏడ్చి గోల పెడుతున్న సంఘటన అందరికీ కలత వేసింది.

## నేడు పాతపట్నం-టెక్కలి మధ్య రాకపోకలకు అంతరాయం

పాతపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త

పాతపట్నం మండలం గంగువాడ రెండవ రైల్వేగేట్ వద్ద మరమ్మతు పనులు కారణంగా ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రైల్వే మరమ్మతు పనులు జరుగుతాయని రైల్వే అధికారులు తెలిపారు. ఈ పనులు కారణంగా పాతపట్నం-టెక్కలి మధ్య రాకపోకలకు అంతరాయం ఉంటుందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించేవారు గమనించాలని తెలిపారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

టెక్కలి, నవంబర్ 4, ప్రభాతవార్త

16వ నెంబరు జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కళింగపట్నం కృష్ణ (55) రోడ్డు దాటుతుండగా విశాఖ నుంచి పలాసవైపు అతి వేగంగా వెళ్తున్న కారు ఢీకొన్న ఘటనలో అక్కడికక్కడే రోడ్డుపై పడి మృతి చెందారు. స్థానిక ఎస్సై రామకృష్ణ కొద్ది దూరం వెంబడించి ప్రమాదానికి కారణమైన కారును అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డొంకూరులో భవిష్యత్ గ్యారంటీ

ఇచ్ఛాపురం, నవంబర్ 4, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డొంకూరు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి బూర్జపాడు, డొంకూరు గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సదానంద రౌళో, సాడి సహదేవరెడ్డి, లోపింటి పద్మనాభం, మేరుగు సూర్యనారాయణ, పెదిని బాబ్జీ, దూపాన సూర్యనారాయణ, నందికి జాని, రెయ్యి జాని, పరపటి పరశురాం, దక్కత రామారావు, ప్రకాష్‌చంద్రనాయక్, లోకనాధం, చీకటి సూర్యనారాయణ, గురుమూర్తి, పెదిని దుర్యోధన, శివంగి గణపతి, శ్రీను, కాంతమ్మ, కోట రామారావు, కూర్మారావు, చంద్రశేఖర్, గణపతి, సారధి, లోహిదాసు, కృష్ణయ్య, ఈశ్వరరావు, ఢిల్లీరావు, నారాయణరెడ్డి, ధర్మరాజు, హేమరాజు, శేఖర్, పురుషోత్తం, దుర్యోధన, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యక్రమాలతో ఆనందం



ఆముదాలవలస, నవంబర్ 4, ప్రభాతవార్త

సామాజిక కార్యక్రమాలతో ఆనందం కలుగుతుందని కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్ను అన్నారు. శ్రీకాకుళంకి చెంది సీపాన కేదారి పుట్టినరోజు శుభసందర్భంగా కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధలకు, వృద్ధులకు వికలాంగులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఆముదాలవలస గ్రామదేవత పాలపోలమ్మ ఆలయ సన్నిధిలో కార్యక్రమం నిర్వహించారు. సేవా కార్యక్రమంలో బొడ్డేపల్లి అశోక్, చిగురుపల్లి ఈశ్వర్, పవన్, తేజ, సాయి, రాజేష్ పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్ ఫెడరేషన్ స్విమ్మింగ్ పోటీలకు స్వర్ణభారతి విద్యార్థులు

ఇచ్ఛాపురం, నవంబర్ 4, ప్రభాతవార్త



స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 19 విభాగంగా ఇంటర్ జూనియర్ కళాశాల స్విమ్మింగ్ పోటీలకు స్వర్ణభారతి విద్యార్థులు ఎంపికయ్యారు. నిరాకరబెహరా, తరుణ్ బెహరాలు ఈ నెల 11, 12 తేదీల్లో తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ స్విమ్మింగ్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జయప్రకాష్, పిఇటి బర్ల ప్రసాద్‌రెడ్డిలు అభినందించారు.

## ధాన్యం సేకరణలో తేమశాతం గుర్తించాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 4, ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరించేటప్పుడు తేమ శాతం నిబంధనల ప్రకారం గుర్తించాలని వ్యవసాయాధికారి తిలక్‌వర్మ చెప్పారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సివిల్‌సప్లయ్స్ విభాగం సాంకేతిక బృందం అందించిన తేమ శాతం గుర్తించే పరికరాలను పరిశీలించారు. రైతు భరోసా కేంద్రాల్లో మీటర్ల వినియోగంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ప్రవీణ్, మల్లేశ్వరరావు, భవానీ, సోని తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల తనిఖీ చేసిన ఆర్డీఓ

ఇచ్ఛాపురం, నవంబర్ 4, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్‌కేంద్రాలను పలాస ఆర్‌డిఓ ఎస్.భరత్‌నాయక్ పరిశీలించారు. రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం జరుగుతుండడంతో ఎఎస్‌పేట, బెల్లుపడ కాలనీ బాలికోన్నత పాఠశాలలో కేంద్రాలను పరిశీలించారు. బిఎల్‌ఓలకు సూచనలు చేశారు. నియోజకవర్గంలో మొదటిరోజు కొత్తఓటర్ల నమోదు కోసం 543 ధరఖాస్తులు వచ్చాయి.చేర్పుల కోసం 41, తొలగింపునకు 83 ధరఖాస్తులు వచ్చాయి. ఈ పర్యటనలో ఎన్నికల అధికారి సుమబాల, తహశీల్దార్ గురుప్రసాద్, ఎలక్షన్ డిటీ శ్రీహరి పాల్గొన్నారు. అలాగే 11వ వార్డులో ఎలక్షన్ డిటి శ్రీహరికి బిఎల్‌ఓలు నర్తు కృష్ణ, రాజేశ్వరిలకు ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలను కౌన్సిలర్ ఆశి లీలారాణి అందజేశారు.

## మాస్టర్ శిక్షకులు ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగం

కొత్తూరు, నవంబర్ 4, ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని కడుము గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతు వలురౌతుషన్ముఖరావు నవార దేశీ రకం వరిలో శనివారం మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ మేరకు ప్రకృతి వ్యవసాయ రైతు వలురౌతు షన్ముఖరావు మాట్లాడుతూ పంట పొలంలో పిఎండిఎస్ వేసిన నాటి నుంచి పొలంలో ఎటువంటి రసాయన పురుగు మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతిని అవలంభించినట్లు రైతు తన ప్రకృతి వ్యవసాయ సాగు అనుభవాలను తెలియజేశారు. ఒక ఎకరానికి 16 బస్తాలు దిగుబడి వచ్చినట్లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఇదిలా ఉండగా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించడం పట్ల రైతు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ బి.జనార్ధనరావు, ఐసిఆర్‌పిలు కేశవ, సంజీవ్, కృష్ణవేణిలతో సహా ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## ఉద్దండపాలెంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ



సంతబొమ్మాళి, నవంబర్ 4, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం పాలతలగాం పంచాయతీ లోని ఉద్దండపాలెం, పాలతలగాం గ్రామాల్లో భవిష్యత్తు గ్యారెం టీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టో లో ఉన్న పథకాలు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి వచ్చిన వెంటనే అమలు చేయబోయే పథకాలు వివరిస్తూ ప్రమాణపత్రం అందజేశారు. బూత్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొరపాం ఆర్‌బికెకెలో వ్యవసాయ సలహా మండలి సమావేశం

ఆముదాలవలస నవంబర్ 4, ప్రభాతవార్త



ఆముదాలవలస మండలంలోని కొరపాం రైతు భరోసా కేంద్రంలో శనివారం వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ధాన్యం కొనుగోలులో రవాణా కోసం ఉపయోగించే వాహనాలను జిపిఎస్ కోసం ముందుగానే ఆర్‌బికెలో రిజిస్ట్రేషన్ చేసుకోమని తెలిపారు. 7న రెండవ విడత విడుదల చేయడం జరుగుతుందని, రబీ సీజన్‌లో వేసే పంటలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

ఆముదాలవలస, నవంబర్ 4, ప్రభాతవార్త



పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందజేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలసలో సుమారు 75.5 లక్షలు నిధులతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవన నిర్మాణానికి శనివారం స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి జెడ్పీటీసీ బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, సర్పంచ్‌లు గొంటి కృష్ణ,ఎన్ని రామచంద్రయ్య, దశరథ, గురుగుబెల్లి నీలారావు, కనుగుల కిషోర్, నాయకులు గురుగుబెల్లి ప్రభాకర్, చంద్రయ్య, వసంత, పొన్నాడ రాము, కన్నబాబు, సతీష్, టి.రామారావు, గిరి తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పులా ...! అడవి పిల్లా....!!

### సందిగ్ధంలో అధికారులు, వణుకుతున్న ఉద్దానం ప్రజలు

### -రోజుకో సంఘటనతో భయం భయంతో గడుపుతున్న ప్రజలు



కంచిలి, నవంబర్ 4, ప్రభాతవార్త

కంచిలి మండలంలో ఉద్దానం ప్రాంతానికి ఆనుకుని ఉన్న గ్రామాల్లో జంతువుల దాడిలో పశువులు మతి చెందడంతో ఈ ప్రాంత ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. శుక్రవారం రాత్రి కంచిలి మండలం జాడుపూడి గ్రామానికి చెందిన ఎంపీటీసీ జామి జయ పెరటిలో ఒక ఆవు దూడను అడవి జంతువు చంపడంతో అధికారులు పులి దాడా, అడవి పిల్లి దాడా అని సందిగ్ధంలో పడ్డారు. వారం రోజులుగా ఈ ప్రాంతంలో పులి తిరుగుతున్నట్లు పాదముద్రల ద్వారా నిర్ధారించినప్పటికీ జాడుపూడి గ్రామంలో జరిగిన సంఘటనతో పులి దాడి కాదని పాదముద్రలు బట్టి చూస్తే అడవి పిల్లి చంపి ఉంటుందని సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారి రవికుమార్, ఎఫ్‌బిఓ మూర్తి, రవికుమార్‌లు తెలిపారు. 5 నెలల లేగ దూడను పులి కాదని, అడవి పిల్లి చంపి ఉంటుందని పాదముద్రల ద్వారా ప్రాథమిక నివేదికలో గుర్తించినట్లు తెలిపారు. అయితే ఈ పాదముద్రలను పైకి పంపి పరిశీలించి వివరాలు తెలియజేస్తామని అన్నారు. ఇటీవల మండపల్లిలో పెద్దపులి దాడిలో ఆవు చనిపోయిన విషయం మరువకముందే మరలా ఇటువంటి సంఘటన జరగడంతో ప్రజలు భయంతో వణుకుతున్నారు. ముఖ్యంగా ఉద్దానం ప్రాంత రైతులు వరుస సంఘటనలతో తామంతా ఎలా బతుకుతామోనని క్షణ క్షణం భయంభయంగా గడుపుతున్నారు. ఎప్పుడు ఇటువంటి సంఘటన జరగకపోవడం గ్రామ పొలిమేరలకు పులి వంటి జంతువు రావడం భయపడాల్సి వస్తుందని అన్నారు. చాలా విలువ గల పశువులు మృత్యువాత పడుతుండడం రైతులకు కోలుకోలేని దెబ్బ అని పలువురు రైతులు వాపోతున్నారు. పంటలు లేక ఒక పక్క బాధ పడుతుంటే పశువులపై ఆధారపడి జీవిస్తుంటే పశువులను అటవీ జంతువులు చంపేయడంతో ఎలా బతకాలో అని రైతులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

శ్రీకాకుళం వార్త 25



## ఎండిన వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి

కంచిలి, నవంబర్ 4, ప్రభాతవార్త

కంచిలి మండలంలో నీరు లేక ఎండిపోయిన వరి పొలాలను సోంపేట అసిస్టెంట్ డైరెక్టర్ కె.జగన్మోహన్‌రావు పరిశీలించారు. శనివారం ఆయన ఎంఎస్‌పల్లి, కొల్లూరు పంచాయతీలో ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. ఇటీవల మండల సమావేశంలో కంచిలి మండలంను కరువు మండలంగా ప్రకటించాలని ఎంపీపీ పైల దేవదాసురెడ్డి మండల సమావేశంలో తీర్మానించి ఉన్నతాధికారులకు తెల్పడంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు జగన్మోహనరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయనతో పాటు మండల వ్యవసాయాధికారి ధనుంజయరావు, ఎంఎస్‌పల్లి, కొల్లూరు సహాయాధికారులు పాల్గొన్నారు.

## సంతకవిటి తహశీల్దార్‌గా రాజారావు

సంతకవిటి, నవంబర్ 4, ప్రభాతవార్త

సంతకవిటి మండల నూతన తహశీల్దార్‌గా ఎన్.రాజారావు శనివారం విధుల్లో చేరారు. ఇక్కడ గతంలో పని చేసిన సులోచనరాణి రామభద్రాపురం బదిలీ కాగా డీటీగా పని చేస్తున్న రంజిత్‌కుమార్‌కు తాత్కాలికంగా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. అయితే పూర్తిస్థాయి తహశీల్దార్‌గా ఎన్.రాజారావును నియమించడంతో ఆయన విధుల్లో చేరారు. ఈయన గతంలో రామభద్రాపురం తహశీల్దార్‌గా పని చేశారు.

## ఓటర్ల స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించిన తహశీల్దార్

సంతకవిటి, నవంబర్ 4, ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఓటర్ల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని శనివారం ఆదివారం రెండురోజులు పాటు జరుగుతుండడంతో శనివారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని తహశీల్దార్ ఎన్.రాజారావు పరిశీలించారు. శనివారం మందరాడ, చిన్నయ్యపేట, గరికపాడు తదితర పోలింగ్ స్టేషన్‌లలో సిబ్బంది పని తీరును పరిశీలించారు. రెండు రోజుల పాటు ఓటర్ల నమోదు, ఇతర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈయన వెంట ఆర్ఐ, వీఆర్ఓ పద్మ, బిఎల్‌ఓలు ఉన్నారు.

## క్రోమాస్ ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్‌తో పలు ఉత్పత్తులపై రాయితీలు

సరుబుజ్జిలి, నవంబర్ 4, ప్రభాతవార్త

టాటా ఎంటర్‌ప్రైజస్ అయిన క్రోమా తమ వార్షిక, ప్రతిష్టాత్మక ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ క్యాంపెయిన్‌తో అనేక డ్రీమ్‌న డీల్స్ మరియు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఆఫర్‌లతో తిరిగి వచ్చింది. ఈ ఆఫర్‌లు క్రోమా స్టోర్‌లు మరియు క్రోమా వెబ్‌సైట్ క్రోమా డాట్‌కామ్ అంతటా లభిస్తాయి. స్మార్ట్ టీవీల నుంచి ల్యాప్‌ట్యాప్‌లు, వాషింగ్ మెషీన్‌లు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, స్మార్ట్ ఫోన్‌లు మరియు మరెన్నో విభాగాలలో 15 నవంబర్ 2023 వరకు ఇవి అందుబాటులో ఉంటాయి. వినియోగదారుల కేంద్రీకృత సంస్థగా ఉండాలనే తమ నిబద్ధతకు అనుగుణంగా ఈ ఆఫర్స్, డీల్స్ క్రోమా స్టోర్‌లు మరియు వెబ్‌సైట్ క్రోమా డాట్ కామ్ మరియు టాటా న్యూలో అందుబాటులో ఉంటాయి. అద్భుతమైన డిస్కౌంట్‌లు మరియు ఆఫర్‌ల శ్రేణితో మీ కలలను నిజం చేయడానికి క్రోమా సిద్ధంగా ఉంది. అన్ని ఆఫర్‌లు షరతులకు లోబడి ఉంటాయని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

## పథకాల గురించి వివరిస్తున్న బోయిన

కోటబొమ్మాళి, నవంబర్ 4, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాల వివరాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు శనివారం మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని పట్నాయకుల వీధిలో వివరించారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని హామీలన్ని తప్పక అమలుపరుస్తామని ఆయన వివరించారు. పలువురికి ప్రమాణపత్రాలు అందజేశారు. పట్టణ అధ్యక్షుడు కోరాడ గోవింద, మాజీ సర్పంచ్ కమ్మకట్టు అప్పలరాజురెడ్డి, సకలబత్తుల రాంకుమార్, జీవిరెడ్డి, నౌగాపు నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

**ఊడికలపాడులో..:**

చీపుర్లుపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ గుండ లక్ష్మణరావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ మేనిఫెస్టోలో పథకాలు గురించి ఇంటింటికి వివరించారు. ప్రమాణపత్రాలు అందజేశారు. ఈయనతో పాటు వెలమల చిన్నారావు, బొడ్డు వెంకటరమణ ఉండగా హరిశ్చంద్రపురంలో హనుమంతు అప్పలరాజు ఆధ్వర్యంలో దంతలో మండవెల్లి మోహనరావు ఆధ్వర్యంలో దుప్పలపాడు తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## దువ్వాడకు జన్మదిన శుభాకాంక్షలు

కోటబొమ్మాళి, నవంబర్ 4, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు కోటబొమ్మాళి మండలంకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం దువ్వాడకు జన్మదిన శుభాకాంక్షలు తన నూతన క్యాంపు కార్యాలయం వద్ద తెలియజేశారు. ఈ మేరకు జెసిఎస్ మండల కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, కోటబొమ్మాళి, చిట్టివలస సర్పంచ్‌లు కాళ్ల సంజీవరావు, సంపతిరావు వెంకటరమణమూర్తి తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## కడుము పంచాయితీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

కొత్తూరు, నవంబర్ 4, ప్రభాతవార్త



కొత్తూరు మండలం కడుము గ్రామ పంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు శనివారం రాష్ట్ర తెదేపా కార్యదర్శి కలమట సాగర్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని అనినపురవీధుల్లో ప్రతి ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని సాగర్ ప్రజలకు వివరించారు. అలాగే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను తెలుగుదేశం పార్టీ రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు యువతకు, మహిళలకు ఇచ్చిన హామీలను ప్రతి వీధికి వెళ్లి హామీలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. తదుపరి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ వెంట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యనేతలు కొత్తూరు మండల క్లస్టర్ మరియు యూనిటీ ఇన్‌చార్జ్‌లు బూత్ కన్వీనర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ల నమోదుపై సమావేశం

జలుమూరు, నవంబర్ 4, ప్రభాతవార్త



స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి.సత్యం ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం జరుగు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, టిడి శ్రీనివాసరావు, ఆర్.ఐ సతీష్ వీఆర్వోలు, బిఎల్‌ఓలు పాల్గొన్నవారిలో ఉన్నారు.


**బహిరంగ ప్రకటన**

శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలం, నారువ గ్రామం, సర్వేనెంబర్ 12/1-3, 13, 14/2-20, 19, 20, 21(pt), 22(pt), 26(pt), & 27(pt) నందు ఎన్.ఎ.సి.ఎల్ మల్టీకెమ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆగ్రో కెమికల్, సింథటిక్ ఆర్గానిక్ కెమికల్స్, ఫ్లోరిన్ కెమికల్స్ తయారు చేయుటకు ప్లాంట్ ఏర్పాటు చేయుటకు కొరకు పర్యావరణ మరియు అడవుల మంత్రిత్వ శాఖ (MOEF) ద్వారా పర్యావరణ అనుమతి మంజూరు చేయబడినదని సమాచారం నిమిత్తం ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు పర్యావరణ అనుమతి కాపీ ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నందు మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ వారి వెబ్ సైటు http://appcb.ap.nic.inనందు చూడవచ్చును.

ఇట్లు

ఎన్.ఎ.సి.ఎల్ మల్టీకెమ్ ప్రైవేట్ లిమిటెడ్

తేదీ : 25.09.2023 అధీకృత సంతకం దారుడు

5-11Pg10:Layout 1 1/1/02 1:49 PM Page 1






# వరుణుడు తెచ్చిన గెలుపు

## పాకిస్థాన్ -న్యూజిలాండ్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం

## డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో పాకిస్థాన్ విజయం

**బెంగళూరు:** ప్రపంచకప్‌లో పాకిస్థాన్ నాలుగో విజయాన్ని అందుకుని సెమీస్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పాక్‌డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 21పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత 50ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 401 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈకొండంత లక్ష్యఛేదనలో పాకిస్థాన్ ధీటుగా బదులిచ్చింది. 21.3 ఓవర్ల ఆట ముగిసిన తర్వాత వర్షం రావడంతో మ్యాచ్‌ను నిలిపివేశారు. కొద్దిసేపటి తర్వాత వరుణుడు శాంతించడంతో పాక్ లక్ష్యాన్ని 41 ఓవర్లలో 341 కుదించి ఆటను కొనసాగించారు. 25.3ఓవర్ల ఆట పూర్తయిన తర్వాత మరోసారి వర్షం అంతరాయం కలిగించింది. అప్పటికీ పాకిస్థాన్ 200/1 స్కోర్ చేసింది. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం పాక్ 25.3 ఓవర్లకు 179 పరుగులు చేయాలి. ఈలెక్కల పాకిస్థాన్ అప్పటికే 21 పరుగుల ముందంజలో ఉండటంతో ఆజట్టును విజేతగా ప్రకటించారు. పాక్‌ఆటగాళ్లలో ఓపెనర్ ఫకార్ జమాన్ (126: 81బంతుల్లో 8ఫోర్లు,11సిక్స్‌లు) దూకుడుగా ఆడి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. బాబర్ అజామ్ (66: 63బంతుల్లో 6ఫోరున్ల ,2సిక్స్‌లు ) ఆఫ్‌సెంచరీ చేశాడు. అబ్దుల్లా షఫీక్ (4) ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఔటైనా..వీరిద్దరూ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. ముఖ్యంగా ఫకార్ జమాన్ ఫోర్లు, సిక్సర్లతో కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అతడు 63బంతుల్లోనే సెంచరీ చేశాడు. ఈక్రమంలోనే ప్రపంచకప్‌లో పాక్ తరపున వేగవంతమైన సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. కొద్దిసేపటికే ఇష్ సోథీ బౌలింగ్‌లో బాబర్ వరుసగా రెండు ఫోర్లుతో ఆఫ్ సెంచరీ చేశాడు. సోథీ వేసిన తర్వాతి ఓవర్‌లో ఫకార్ జామాన్ రెండు, బాబర్ ఒక సిక్స్ బాదారు. కాసేపటికే వర్షం వల్ల మ్యాచ్ నిలిచిపోయింది. రచిన్ రవీంద్ర (108: 94బంతులోన్ల 15ఫోర్లు, ఒకసిక్స్ )కెప్టెన్ కేన్ విలియమ్సన్ (95: 79బంతులోన్ల ,10ఫోర్లు, 2సిక్స్‌లు) దంచికొట్టడంతో భారీ స్కోర్ చేసింది. ప్రపంచకప్‌లో కివీస్‌దే అత్యధిక స్కోరు. ఓపెనర్ దేవాన్ కాన్వే (35), మార్క్ చాప్‌మన్ (39), డారిల్ మిచెల్ (29) పరుగులు చేయగా..చివర్లో గ్లెన్ ఫిలిప్స్(41: 25బంతుల్లో 4ఫోర్లు ,2సిక్స్‌లు ),మిచెల్ శాంట్నర్ (26: 17బంతుల్లో 2సిక్స్‌లు)మెరుపులు మెరపించడు. పాక్‌బౌలర్లలో మహ్మద్ వసీమ్ 3,హసన్ అలీ, ఇఫ్తికార్ అహ్మద్ ,హారీస్ రవూఫ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# నేడు భారత్ -సౌతాఫ్రికా మ్యాచ్

## ఈడెన్ గార్డెన్ వేదికగా మధ్యాహ్నం

## 2 గంటలకు మ్యాచ్ ప్రారంభం

**కోల్‌కతా:** ఇప్పటికే సెమీస్‌కు చేరిన టీంఇండియా జట్టు సౌతాఫ్రికాతో మరోపోరుకు సిద్ధమైంది. ఆదివారం కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్‌లో ఇరుజట్లు తలపడనున్నాయి. ఇప్పటికే ఆడిన అన్నిమ్యాచ్‌లలో గెలిచి టాప్‌లో ఉన్న టీమిండియా మంచి జోరుమీదుంది. అటు సౌతాఫ్రికా సైతం మంచి ప్రదర్శన కనబరుస్తుంది. ఈమ్యాచ్‌కోసం ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్సాహం ,ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉంటే ఇండియా -సౌతాఫ్రికా మ్యాచ్ రసవత్తరంగా సాగనుంది. గతవరల్డ్‌కప్‌లో గెలుపోటములు చూసుకుంటే ఆడిన 3మ్యాచ్‌లలో టీమిండియా రెండు గెలుపొందగా..ఒకటి సౌతాఫ్రికా విజయం సాధించింది. అయితే ఈడెన్ గార్డెన్ వేదికగా జరుగుతున్న ఈమ్యాచ్‌లో అందరి చూపు కోహ్లీపైనే పడింది. ఎందుకంటే ఆయన బర్త్‌డే కాబట్టి. ఈనేపథ్యంలో స్టేడియంలోకి వచ్చే అందరికీ కోహ్లీ మాస్కులు ఇస్తారని అందుకు ఇప్పటికే 70వేల మాస్కులను బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ తెప్పించినట్లు తెలుస్తుంది.

**బూమ్రాకు రెస్ట్..**

ఈమ్యాచ్‌లో ఇండియా పలు మార్పులతో బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తుంది. ఇప్పటికే సెమీస్‌కు చేరడంతో పలువురు కీలక ఆటగాళ్లకు రెస్ట్ ఇచ్చే ఆలోచనలలో రోహిత్ శర్మ ఉన్నట్లు తెలుస్తుంది. భారత్ బౌలింగ్ దళాన్ని ముందుండి నడిపిస్తున్న పేసర్ బూమ్రాక ఈమ్యాచ్‌లో రెస్ట్ ఇచ్చే ఛాన్స్‌లు కనిపిస్తున్నాయి. అటు వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌కు కూడా కాస్త విశ్రాంతి ఇవ్వాలని జట్టుమేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే జరిగితే బుమ్రా స్థానంలో అశ్విన్, రాహుల్ స్థానంలో ఇషాన్‌కిషన్‌లు ఆదే అవకాశంఉంది.






## డిఫెండింగ్ ఛాంపియన్‌ను

# చిత్తుచేసిన ఆస్ట్రేలియా

## ఇంగ్లాండ్‌పై 33పరుగులతో తేడాతో గెలుపు

**అహ్మదాబాద్:** భారత్ వేదికగా జరగుతున్న వన్డే ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్ జట్టు పోరాటం ముగిసింది. శనివారం ఆస్ట్రేలియాతో జరిఇన మ్యాచ్‌లో బట్లర్ సేన 33పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఫలితంగా అధికారికంగా సెమీస్‌రేస్ నుంచి తప్పుకుంది. అసీస్ నిర్దేశించిన 287 పరుగుల లక్ష్యఛేదనలో ..ఇంగ్లీష్ బ్యాటర్లు 253 పరుగులకే కుప్పకులారు. ఇంగ్లాండ్ జట్టుకు ఇది వరుసగా ఐదో ఓటమి కావడం గమనార్హం. ఆస్ట్రేలియా నిర్దేశించిన 287 పరుగుల సాధారణ లక్ష్యాన్ని ఇంగ్లాండ్ ఛేదించలేకపోయింది. బెన్‌స్టోక్ (64), డేవిడ్ మలాన్ (50), హాఫ్‌సెంచరీలు చేయగా..మెయిన్ అలీ (40) పర్వాలేదనిపించారు. జానీ బెయిర్ స్టో (0), జోరూట్ (13), జోరూట్ (13) జోస్ బట్లర్ (1), లివింగ్ స్టోన్ (2) మరోసారి విఫలమయ్యారు. ఆఖరిలో అదిల్ రషీద్ (20), క్రిస్ వోక్స్ (32) జోడి పోరాడినా..ఇంగ్లాండ్‌కు ఓటమి తప్పలేదు.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన అసీస్ 49.3ఓవర్లలో 286 పరుగుల వద్ద ఆలౌట్ అయ్యింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో మార్నస్ లబూషేన్ (71: 83బంతుల్లో 7ఫోర్లు ), కామెరూన్ (47: 52 బంతులోన్ల 5ఫోర్లు), స్టీవ్ స్మిత్ (44) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో క్రిస్‌వోక్స్ 4వికెట్లు తీయగా ..మార్క్‌వుడ్, ఆదిల్ రషీద్ చెరో 2వికెటున్ల పడగొట్టారు.

# అమెరికాలో ఇన్సులిన్‌తో 17 మందిని చంపిన నర్సు

**వాషింగ్టన్, నవంబరు 4:** సాధారణంగా ఇన్సులిన్ ఇంజెక్షన్లను డయాబెటిస్ వ్యాధి ఉన్నవారి ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగిస్తాం. కానీ అమెరికాకు చెందిన ఓ నర్సు మాత్రం మనుషుల ప్రాణాలు తీసేందుకు ఉపయోగించింది. మోతాదుకు మించి ఇన్సులిన్ ఇవ్వడం మూలంగా 17 మంది పేషెంట్ల మరణాలకు కారణమైంది. పెన్సిల్వేనియాకు చెందిన హీథర్ ప్రెస్‌డీ (41) ఇన్సులిన్‌తో 19 మందిని చంపడానికి ప్రయత్నించినట్లు ఒప్పుకుంది.

ఈ యేడాది మరో ఇద్దరి మరణాల్లో ఆమెపై ఇప్పటికే ఆరోపణలు వచ్చాయి. నర్సింగ్‌హోమ్ మరణాలకు సంబంధించి ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. మే నెలలో, హీథర్ ప్రెస్‌డీ అనే నర్సు తన సంరక్షణలో ఉన్న ముగ్గురు రోగులను చంపాలని భావించినట్లు అంగీకరించింది. ఆమెపై రెండు హత్యలు, ఒక హత్యాయత్నం ఆరోపణలతో అరెస్ట్ చేశారు. పెన్సిల్వేనియా అటార్నీ జనరల్ ఆఫీస్ ప్రకారం, ఆమె రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5 రిహాబిటేషన్ సెంటర్లలో 19 మందిని చంపడానికి ప్రయత్నించినట్లు అంగిరించింది. మొత్తం మీద 17 మంది పేషెంట్లు ప్రెస్‌డీ ఆధ్వర్యంలో మరణించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ 17 మంది ఎలా మరణించారనే కారణాల్ని గుర్తించలేకపోయినప్పటికీ హత్యాయత్నం ఆరోపణలు దాఖలు చేయబడ్డాయి. 2 హత్యలు, 17 హత్యాయత్నాలు, 19 మంది ప్రాణాలను నిర్లక్ష్యం చేయడం వంటి కేసులు నమోదయ్యాయి. మరణించిన వారు 43 నుంచి 104 యేళ్ల వయసు ఉన్నవారే. మొత్తం 22 మంది రోగులపై ఆమె దుర్మార్గంగా వ్యవహారించిందని ఆరోపించబడింది. ఒక నర్సు తన రోగుల పట్ల శ్రద్ధ వహిస్తుందని నమ్ముతారు. కానీ ఉద్దేశపూర్వకంగా ఇలా హాని చేయడాన్ని అర్థం చేసుకోవడం చాలా కష్టమని అటార్నీ జనరల్ హెన్నీ అన్నారు.

# మణిపుర్ ప్రభుత్వానికి కొత్త సమస్య

## ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ఎమ్మెల్యేల తిరుగుబాటు

**ఇంఫాల్, నవంబర్ 4:** ఈ యేడాది మే నెలలో మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. రిజర్వేషన్ల విషయంలో రెండు వర్గాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పెద్ద వివాదంగా మారింది. కుల హింస మంటల్లో ఆ రాష్ట్రం తగలబడిపోతోంది. ఈ వివాదమే ఆ రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారితే ఇప్పుడు ఆ ప్రభుత్వాన్ని మరింత ఇరకాటంలో పడేసే మరో కొత్త సమస్య వచ్చిపడింది. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ ప్రభుత్వంలోని కుకీ వర్గానికి చెందిన 10 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేశారు. బీరేన్‌సింగ్ నాయకత్వాన్ని ముక్తకంఠంతో ఖండించిన వాళ్ల పార్టీకి శ్రేణికి దూరంగా ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండ్ చేశారు.' కాంగ్‌పోక్సి జిల్లాకు చెందిన యునైటెడ్ పీపుల్స్ ఫ్రంట్, కుకి నేషనల్ ఆర్గనైజేషన్ అనే రెండు కుకీ సంస్థలు శాంతి చర్చల కోసం మధ్యవర్తులుగా కేంద్రం పంపిన ఎకె మిశ్రా, హోంమంత్రిత్వశాఖ అధికారులను కలిశాయి. రాష్ట్రంలోని కుకీ ప్రాబల్యం ఉన్న జిల్లాలో ప్రత్యేక పరిపాలన ఉండాలని ఆ రెండు సంస్థలు కోరాయి. ఆ తర్వాత 10 మంది కుకీ నేతల సంతకంతో కూడిన ప్రకటన వెలువడింది. వీరిలో ఇద్దరు మంత్రులు, ఇద్దరు కుకీ పీపుల్స్ అలయన్స్, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే సహా ఏడుగురు బిజెపికి చెందిన వారున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం తమకు ప్రత్యేక అడ్మినిస్ట్రేషన్ ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రం మమ్మల్ని రక్షించడంలో ఘోరంగా విఫలమైంది. కాబట్టి మేము భారత రాజ్యాంగం ప్రకారం యూనియన్ ఆఫ్ ఇండియా నుండి ప్రత్యేక అడ్మినిస్ట్రేషన్ డిమాండ్ చేస్తున్నాం. మేము ప్రశాంతంఆ ఉండాలనుకుంటున్నాం అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# వాణిజ్యం

# ఎస్‌బిఐ లాభం రూ.16వేల కోట్లు

**న్యూఢిల్లీ, నవంబర్ 4:** త్రైమాసిక ఫలితాల్లో ఎస్‌బీఐ రాణించింది. రూ.16వేల కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది కంటే 9 శాతం వృద్ధి నమోదైంది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెరుగైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.16,099.58 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.14.7 52 కోట్ల నికర లాభంతో పోలిస్తే 9.13 శాతం వృద్ధిని నమోదు చేసింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.18,356 కోట్లతో పోలిస్తే లాభం స్వల్పంగా తగ్గింది. స్టాండ్‌లోన్ పద్ధతిన నికర లాభం రూ.13,264 కోట్ల నుంచి రూ. 14,330 .02కోట్లకు పెరిగింది. దేశంలో ఐదోవంతు మార్కెట్ వాటాను కలిగి ఉన్న ఎస్‌బిఐ మొత్తం ఆదాయం సైతం సమీక్షా త్రైమాసికంలో రూ. 88,733 కోట్ల నుంచి రూ.1.12 లక్షల కోట్లకు పెరిగింది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 3.52 నుంచి 2.55 శాతానికి తగ్గింది. తొలి త్రైమాసికంలో ఎన్‌పిఏలు 2.76 శాతంగా ఉన్నాయి. కేపిటల్ అడిక్వ్ 14.28 శాతంగా ఉంది. శుక్రవారం మార్కెట్ ముగిసే సమయానికి ఎస్‌బీఐ షేర్లు ఎన్ఎస్ఈలో 1శాతం లాభంతో రూ.578.15 వద్ద ముగిశాయి.




# ఎయిరిండియా నుంచి 30 కొత్త విమానాలు

**ముంబై, నవంబరు 4:** భారత విమాన రంగంలో కొత్త చరిత్ర సృష్టించేందుకు టాటా గ్రూప్ అవిశ్రాంతంగా పనిచేస్తోంది. తమ మహారాజా ఎయిరిండియాను తిరిగి కొనుగోలు చేసిన తర్వాత భారీగా ఫ్లీట్ సంఖ్యను పెంచుతోంది. ఈ క్రమంలోనే ఏవియేషన్ కంపెనీ ఎయిండియా వచ్చే ఆరు నెలల్లో 30కి పైగా విమానాలను ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం ఉన్న నెట్‌వర్క్, ఫ్లీట్‌ను విస్తరించేందుకు చేస్తున్న ప్రయత్నాల గురించి సమాచారాన్ని అందజేస్తూ టాటా గ్రూప్ ఎయిర్‌లైన్స్ ఉత్తర అమెరికా, యూరప్, ఆగ్నేయాసియాలో అంతర్జాతీయ విస్తరణకు ప్రణాళికలు వేసినట్లు ప్రకటించింది. వింటర్ కార్యక్రమంలో భాగంగా మార్చి 2024 నాటికి దేశీయ-అంతర్జాతీ నెట్‌వర్క్‌కు 400కంటే ఎక్కువ వారపు విమానాలను జోడించాలని భావిస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. ఈ ఏడాది శీతాకాలపు షెడ్యూల్ అక్టోబర్ 29 నేంచి వచ్చే ఏడాది మార్చి 30వరకు అమల్లో ఉంటుంది. రాబోయే ఆరు నెలల్లో ప్రతిపాదిత కొత్త ఎయిర్‌క్రాఫ్ట్ ఇండక్షన్ ఆధారంగా, ఎయిర్ ఇండియా అనేక దేశీయ మార్గాల్లో200 వారానికి పైగా విమానాలను, అంతర్జాతీయ నెట్‌వర్క్‌లో 200 వారానికి పైగా విమానాలను జోడించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వీటిలో 80కి పైగా వారపు విమానాలు ఇప్పటికే సర్వీసులు అందజేస్తున్నాయి. ఇప్పటి నుంచి మార్చి 2024 మధ్య కాలంలో ఎయిర్ ఇండియా 30 కొత్త విమానాలను ప్రవేశ పెట్టనుంది. కంపెనీ వారానికి 400 విమానాల సర్వీసులను సైతం జోడించవచ్చు. దేశం వెలుపల నాలుగు కొత్త గమ్య స్థానాలకు కంటే ఎక్కువ వైడ్-బాడీ, నారోబాడీ విమానాలను తన ఫ్లీట్‌లో చేరుకోవాలని భావిస్తున్నట్లు విమానాలు ఉండనున్నాయి. అలాగేఎయిర్ ఇండియా ఈ ఏడాది ఎయిర్ బస్, బోయింగ్ నుంచి 470 కొత్త విమానాలను ఆర్డర్ చేసింది.



# ఇన్ఫోసిస్‌లో సైబర్ దాడుల కలకలం

**వాషింగ్టిన్,నవంబర్ 4:** ప్రముఖ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్‌లో కలకలం రేగింది. నవంబర్ 3న అమెరికా ఇన్ఫోసిస్ యూనిట్ 'ఇన్ఫోసిస్ మెకామిష్ సిస్టమ్స్‌లో సైబర్ దాడి జరిగినట్లు తెలుస్తోంది. దీంతో సంస్థలోని కొన్ని యాప్స్, కంప్యూటర్ల తీరు సరిగా లేదని తెలిపింది. అయితే, సంస్థలో ఏం జరిగిందనే అంశంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమస్యను పరిష్కరించడానికి సైబర్ సెక్యూరిటీ కంపెనీతో కలిసి పనిచేస్తున్నామని, సిస్టమ్‌లు, డేటాపై ఎంతమేరకు ప్రభావం చూపిందనే అంశంపై దర్యాప్తు చేస్తున్న ఇన్ఫోసిస్ వెల్లడించింది.'డేటా రక్షణ, సైబర్ సెక్యూరిటీ మాకు అత్యంత ముఖ్యమైనవి. మేము దీన్ని పరిష్కరించడానికి ప్రముఖ సైబర్ సెక్యూరిటీ ఉత్పత్తుల ప్రొవైడర్‌తో కలిసి పని చేస్తున్నాము. సిస్టమ్‌లు, డేటాపై ఎలంటి ప్రతికూల ప్రభావం ఏర్పడే అవకాశం ఉందనే అంశాన్ని నిర్ధారించేందుకు స్వతంత్ర దర్యాప్తును కూడా ప్రారంభించాము అని కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఇన్ఫోసిస్ పేర్కొంది.




# పర్సనల్ లోన్స్‌పై పెరిగిన ఆర్‌బిఐ నిఘా

**న్యూఢిల్లీ, నవంబర్ 4:** దేశంలో ప్రస్తుతం ప్రజల్లో డబ్బును దాచుకోవటం కంటే రుణాలు తీసుకుంటున్న ధోరణి పెరుగుతోంది. ఇటీవల వెలువడిన అనేక నివేదికలు సైతం ఇదే విషయాన్ని చెబుతున్నాయి. ప్రస్తుతం పెరుగుతున్న మొండి బకాయిలపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కొంత ఆందోళనగా ఉంది. ఉన్నట్లు వెల్లడైంది. గత నెలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ ఆర్థిక స్థిరత్వానికి సంబంధించిన నష్టాలను ప్రస్తావిస్తూ సెక్యూర్డ్ రుణాలపై మరింత శ్రద్ధ వహించాలని బ్యాంకులను కోరారు. ఇందులో భాగంగా రుణ సంస్థలు తమన అంతర్గత పర్యవేక్షణ మేకానిజమ్‌లను బలోపేతం చేయాలని సూచించారు. దీనివల్ల ఇబ్బందుల్లో పడకుండా ముందుగానే నియంత్రించవచ్చని సూచించారు. పర్సనల్ లోన్స్, క్రెడిట్ కార్డ్‌లు మినహా అన్నిరకాల రుణ డిఫాల్ట్‌లలో మెరుగదల ఉన్నట్లు తాజా డేటా వెల్లడించింది. వ్యక్తిగత రుణాలలో డిఫాల్ట్ ఖాతాలు గత సంవత్సరం 0.44 శాతం నుంచి 0.84 శాతానికి పెరిగాయి. క్రెడిట్ కార్డ్ డిఫాల్ట్‌లు 1.46 శాతం నుంచి 1.63 శాతానికి పెరిగాయి. అయితే ఆస్తి డిఫాల్ట్‌లపై రుణం మెరుగుపడి 3.19శాతం నుంచి 2.18 శాతానికి తగ్గింది.

అయితే ఈ క్రమంలో మధ్య, చిన్న విలువలు కలిగిన పర్సనల్ లోన్స్‌పై ఎక్కువ నిఘా ఉంచాల్సిందిగా ట్రాన్స్ యూనియన్ సిఐబిఐఎల్ నివేదిక నొక్కి చెప్పింది. జనవరి 2022 నుంచి జూన్ 2023 మధ్యకాలంలో మొత్తం రిటైల్ రుణాల్లో నాలుగింట ఒక వంతు చిన్న పర్సనల్ లోన్స్ ఉన్నాయని వెల్లడించింది. ఈ రుణాల్లో ఎక్కువ భాగం రూ.50,000 కంటే తక్కువ విలువైవిగా పేర్కొనటం జరిగింది. ఇదే క్రమంలో జూన్ 2023 త్రైమాసికంగా చిన్న పర్సనల్ లోన్స్ విభాగంలో కొత్త రుణాలు తీసుకున్న సగానికి పైగా కస్టమర్‌లు ఇప్పటికే నాలుగు రుణాలను కలిగి




# రెండు బ్యాంకులకు ఆర్‌బిఐ పెనాల్టీ

**న్యూఢిల్లీ, నవంబర్ 4:** దేశంలో బ్యాంకింగ్ విధానాన్ని పూర్తిగా రెగ్యులేట్ చేసే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిరంతర పర్యవేక్షిస్తూనే ఉంది. ఈ క్రమంలో నిబంధనలు ఉల్లంఘిస్తున్న బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలపై కఠిన చర్యలను తీసుకుంటోంది. తాజాగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఫెడరల్ బ్యాంక్, కొసమట్టం ఫైనాన్స్, మెర్సిడెస్ బెంజ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియాలపై భారీ మొత్తంలో పెనాల్టీని విధించినట్లు ప్రకటించింది. కొన్ని రెగ్యులేటరీ నిబంధనలను పాటించనందుకు ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్‌పై రూ.72లక్షలు, ప్రైవేట్ రంగ ఫెడ రల్ బ్యాంక్‌పై రూ.30లక్షలు చొప్పున జరిమానా విధించింది. అలాగే కేవైసీ నిబంధనలు పాటించనందుకు సెంట్రల్ రిజర్వ్‌బ్యాంక్ మెర్సిడెస్-బెంజ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా ప్రైమేట్ లిమిటెడ్‌పై జరిమానా విధించింది. ఎన్‌బిఎఫ్‌సిలపై కూడా జరిమానా రిజర్వ్ బ్యాంక్ కొసమట్టమ్‌కు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ కొన్ని నిబంధనలు పాటించిందుకు జరిమానా విధించింది. వ్యవస్థాత్మకంగా ముఖ్యమైన నాన్-డిపాజిట్ టేకింగ్ కంపెనీలు, డిపాజిట్ టేకింగ్ కంపెనీలు (రిజర్వ్‌బ్యాంక్) మార్గదర్శకాలు 2016 ప్రకారం కొట్టా ఫైనాన్క్స లిమిటెడ్ రూ.13.38 లక్షల జరిమానా విధించబడింది. రిజర్వ్‌బ్యాంక్ అధికారిక ప్రకటన ప్రకారం పంజాబ్ నేషన్ బ్యాంక్ రుణాలపై వడ్డీ రేటు, కస్టమర్ సేవకు సంబంధించిన కొన్ని కేవైసీ నిబంధనలను ఉల్లంఘించింది. రెగ్యూలేటరీ సమ్మతిలో లోపాలపై పెనాల్టీ ఆధారపడి ఉంటుందని రిజర్వు బ్యాంక్ పేర్కొంది.




# అంబానీకి మరోసారి బెదరింపులు

**ముంబై, నవంబర్ 4:** ముఖేష్ అంబానీకి బెదరింపులు మెయిల్స్ కొనసాగుతున్నాయి. గతంలో మాదిరిగానే మాదిరిగానే అక్టోబర్ 31, నవంబర్ 1న మరో రెండు మెయిల్స్ వచ్చాయని పోలీసులు వెల్లడించారు. ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ బెదరింపులు మెయిల్స్ కొనసాగుతున్నాయి. అడిగినంత ఇవ్వకపోతే తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ తాజాగా ఆ మెయిల్స్‌లో నిందితుడు పేర్కొన్నాడు. గతంలో మెయిల్ చేసిన షాదాబ్ ఖాన్ అనే వ్యక్తిన ఉంచి ఈసారి కూడా మెయిల్స్ వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. అక్టోబర్ 31న ఈ రెండు మెయిల్స్ వచ్చినట్లు తెలిపారు. ముఖేష్ అంబానీకి తొలుత అక్టోబర్ 27న ఓ మెయిల్ వచ్చింది. రూ.29 కోట్లు ఇవ్వాలని, లేకపోతే అంబానీని అంత మొందిస్తామని అందులో నిందితుడు పేర్కొన్నాడు. ఆ తర్వాత మరో రెండు సందర్భాల్లోనూ ఈ తరహా మెయిల్స్ వచ్చాయి. తొలుత రూ.20కోట్లు ఇవ్వాలని పేర్కొన్న నిందితుడు, ఆ మొత్తాన్ని దుండగుడు పెంచుకుంటూ పోతున్నాడని పోలీసులు తెలిపారు. ముఖేష్ అంబానీ సెక్యూరిటీ ఇన్‌ఛార్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని వ్యక్తిపై ముంబై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గతేడాది సైతం ఇలా అంబానీని, ఆయన కుటుంబాన్ని అంత మొందిస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు రిలయన్స్ పౌండేషన్ నిర్వహిస్తున్నా హాస్పిటల్‌కు ఫోన్ చేసి బెదిరించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.